# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమవారము, జూలై 19, 2004

12 వ శా. స. I (II) స. వాల్యూం -- V నంబరు -- 2

శక సంవత్సరము - 1926, ఆషాఢం - 28

**MONDAY, THE 19th JULY, 2004**

**12 L.A. I (II) S. VOL-- V No. - 2**

**28 - Ashada , 1926 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పన్నెండవ శాసనసభ)
## ( మొదటి సమావేశం కాలంలోని రెండవ సమావేశపు ఇరవయ్యవ రోజు )

**సోమవారము, జూలై 19, 2004**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

**19-7-2004**

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. 2004-2005 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన
   అభ్యర్థన నెం . VI (6) - ఆబ్కారీ పాలన

అభ్యర్థన నెం . X (10) – హోం పాలన
అభ్యర్థన నెం . VII (7) – వాణిజ్యపన్నుల నిర్వహణ
అభ్యర్థన నెం . V (5) – రెవిన్యూ, రిజిస్ట్రేషను, సహాయం
అభ్యర్థన నెం . VII(8) – రవాణా నిర్వహణ

(ప్రతిపాదించబడినది)

6. లఘుచర్చ

రాష్ట్రంలో కరువు పరిస్థితి గురించి

7. 2004–2005 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)పై సాధారణ చర్చ

(కొనసాగింపు)

----------

## సభా కార్యక్రమము

MR.SPEAKER: Adjournment Motion given notice of by Sri N.Narasimhaiah and others regarding excess payment of Rs. 2256 crores to Lanco Kondapally Projects as against the payment originally agreed to Rs. 1240 and hike of Rs.1288 crores thereby causing huge financial burden on the people of the state is disallowed. Second Adjournment Motion given notice of by Sri Ch.Venkat Reddy and others regarding eventhough the Electricity Regulatory Commission advised the Government to reduce the electricity charges collected by gas based projects, GVK and Lanco, the government has not reduced the subsidy that is being paid to those concerned is also disallowed. Last Adjournment Motion given notice of Sri G.Kishan Reddy regarding agitation and concern amongst the students and their parents in the state due to tragedy occurred in Krishna Nursery School in Kumbakonam, Tamilnadu whereby about 90 students died in a fire accident as the most of the schools in our State are established against the rules and regulations which do not have the necessary basic facilities is also disallowed.

I request three of your to please come under a different rule, so that I will examine the same. Now let us go to the Question Hour.

శ్రీ ఎం.ఎ.గఫూర్ (కర్నూలు):- అధ్యక్షా, కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారు. గత ప్రభుత్వం అనేక పద్ధతుల్లో చాలా అన్యాయాలు చేసింది. ఈ రోజు విచారణ జరిపిస్తే వారేమి చేశారో తెలుస్తుంది. విద్యుత్ ఛార్జీలు పెంచినప్పుడు, ప్రజలు త్యాగాలు చేయాల్సి వచ్చింది.

మిస్టర్ స్పీకర్ :- ఈ రోజు పవర్ డిమాండ్స్‌పై చర్చ ఉంది. దాంట్లో మీరు మాట్లాడండి. You please meet me in my chambers, so that I will advise you under what rule you have to come and on what date it will be taken-up.

(అంతరాయం )

Even the Government will not get the mike during Adjournment Motions. You please come to my chambers, I will sort it out. We are loosing the important time of the House. Kindly cooperate with the Chair.

శ్రీ ఎం.ఎ.గఫూర్ :- అధ్యక్షా, డిమాండ్స్ పై ఏమి జరుగుతుందో అందరికి తెలుసు. దయచేసి మంత్రి గారిచే సమాధానం ఇప్పించండి. పవర్ ప్రాజెక్టులపై ఎప్పుడు చర్చిస్తారో మంత్రి గారు ఒక నిమిషంలో చెప్పవచ్చు కదా. సమస్యకు పరిష్కారం లభ్యమౌతుంది.

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ :- మీరు నా ఛేంబరుకి వచ్చి కలవండి. ఈ సమస్యకు పరిష్కారానికి ఏ రూల్ క్రింద సభలో చర్చించాలో ఆలోచిద్దాం. గఫూర్ గారు, కిషన్‌రెడ్డి గారు, వెంకటరెడ్డి గారు మీరు నా ఛేంబర్‌కి వచ్చి కలవండి. క్వశ్చన్ అవర్ తీసుకొందాము. సమయం వృధా చేయవద్దు.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి (ఇందుర్తి):- అధ్యక్షా, కోట్లాది రూపాయల దుర్వినియోగం జరిగినట్లు తెలుస్తోంది. ప్రజలపై భారం పడుతోంది. ప్రభుత్వం నుండి సమాధానం ఇప్పించాల్సిన బాధ్యత మీ పైన ఉంది. శాసనసభ జరుగుతున్న సందర్భంలో ఇటువంటి ముఖ్యమైన అంశాలను చర్చించాల్సిన అవసరం ఉంది. విద్యుత్ ఛార్జీల పెంపుని నిరశిస్తూ పెద్దఎత్తున ఉద్యమాలు చేశాము.

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ :- మీరు ఇచ్చిన అడ్జర్‌మెంట్ మోషన్‌ని డిజ్ అలౌ చేశాను. డిజ్ అలౌ చేసిన తరువాత, సభ్యులకు, మంత్రులకు మైక్ ఇవ్వబడదు. దయచేసి కూర్చోండి. మీరు వేరే రూల్ క్రింద ప్రస్తావించండి. ఏ రూల్ క్రింద, ఏ రోజు, ఏ సమయం అన్న వాటి నిమిత్తం మీరు నా ఛేంబర్‌కి రండి. నేను సార్టౌవుట్ చేస్తాను. దయచేసి కూర్చోండి.

(అంతరాయం )

శ్రీ జి. కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్):-  అధ్యక్షా, రాష్ట్రంలోని వేలాది పాఠశాలలు సక్రమమైన బిల్డింగ్స్‌లో లేవు.  రోజూ పేపర్‌లో చూస్తున్నాము.  తల్లిదండ్రులు భయాందోళనలకు గురౌతున్నారు.  ఈ స్కూల్స్ విషయమై వెంటనే చర్చించాలి.  చీకటి గదుల్లో పాఠశాలలు ఉన్నాయి. ప్రధానంగా, హైదరాబాద్‌లోని పాఠశాలల భవనాలు కూలిపోయే స్థితిలో ఉన్నాయి. ఆంధ్ర ప్రదేశ్ లో కూడా కుంభకోణం లో జరిగిన విధంగా జరిగే పరిస్థితులు ఉన్నాయి.  విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దు.

మిస్టర్ స్పీకర్ :-  ఈ సభకు కొన్ని రూల్ అండ్ రెగ్యులేషన్స్ ఉన్నాయి.  చర్చకు ఎప్పుడు అనుమతించాలన్నది నేను ఇప్పుడే చెప్పలేను. ఈ సమస్యను ఎప్పుడు చర్చించాలని అడుగుతున్నారు, కాబట్టి, మీరు నా ఛేంబరుకి వచ్చి నన్ను కలవండి. I will definitely look into it.  Nothing more than that.  Already 15 minutes are over.  You cannot insist.  It will not be permitted.  You please come to my chambers, I will sort it out.  You Three of you please come to my chambers so that I will sort it out.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి :-  రేపు చర్చకు అనుమతిస్తారా?  మా ఆవేదనను అర్థం చేసుకోండి.  మంత్రి గార్ని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

MR. SPEAKER : I have made myself very clear. You please come under different rule, so that I will allow.  During the course of Adjournment Motions, I will not give mike to anybody.  I request you to kindly come in a different form.

Question No. 85  is postponed at the request of the Member. Question No. 269 Minister for Revenue.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## మాదాపూర్‌లోని అత్యంత ప్రధానమైన భూమి విక్రయం

ప్రశ్న నెం.172(269)

సర్వశ్రీ  పి. జనార్ధనరెడ్డి(ఖైరతాబాద్), బస్వరాజు సారయ్య(వరంగల్), కాటసాని రాంభూపాల్ రెడ్డి(ప్యాణం), పెద్దిరెడ్డి గారి రామచంద్రారెడ్డి (పీలేరు)– గౌరనీయులైన రెవెన్యూ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

ఎ)  రంగారెడ్డి జిల్లా, మాదాపూర్‌లోని హైటెక్ సిటీ దగ్గర గల 110 ఎకరాల విలువైన భూమిని ప్రభుత్వం రహెజా సహకార ప్రయివేటు లిమిటెడ్ వారికి మార్కెటు రేటులో సగం ధరకు విక్రయించిన విషయం వాస్తవమేనా?
బి)  అయితే, దానికి గల కారణాలు ఏమిటి ?

**రెవెన్యూ శాఖ మంత్రి (శ్రీ డి. ప్రసాదరావు)**

ఎ)  లేదండి.
బి)  ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి.జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, మూడు రోజుల నుండి శేరిలింగంపల్లి మునిసిపాలిటీ, రాజేంద్రనగర్ మునిసిపాలిటీల్లోని భూములకు సంబంధించి విషయాలు సభలో చర్చకు రావడం జరిగింది.  ఇది నా నియోజకవర్గం.  హరిజన, గిరిజన బలహీన

వర్గాలకు సంబంధించిన చిన్న రైతులు వ్యవసాయం చేసుకొంటుంటే, గత ప్రభుత్వం వారి నుండి భూమిని తీసేసుకొంది. వారికి ఆల్టర్నేటీవ్‌గా ఏమీ చేయలేదు. అందువల్ల వారు ఆకలిచావులు చస్తున్నారు. 1996 వ సంవత్సరంలో ఈ విషయానికి సంబంధించి మీరు కూడా ధర్నాలు చేశారు. సంబంధిత ప్రెస్ క్లిప్పింగ్స్, ఫొటోలు, తదితర వివరాలు నా దగ్గర ఉన్నాయి. కావేజ్ గురించి అడిగితే క్యాబినెట్ సబ్ కమిటిలో చర్చించి చెపుతామన్నారు. గత ప్రభుత్వం, క్యాబినెట్ సబ్ కమిటిలో, సీనియర్ మంత్రైని దేవేందర్ గౌడ్ గార్కి, ల్యాండ్ అక్వయిర్ చేసే పనిని అప్పజెప్పడం జరిగింది. కాదని ఆయన అంటే, ఆనాడు ముఖ్యమంత్రి గారి ఇంట్లో జరిగిన క్యాబినెట్ సబ్‌కమిటి మినిట్స్ నా దగ్గర ఉన్నాయి. మంత్రి గారు కాదం టే వాటిని నేను చూపిస్తాను. అదే విధంగా ఎల్ అండ్ టి సంస్థకు 11 శాతంకే ల్యాండ్ అలాట్‌మెంట్ చేయడం జరిగింది. అక్కడ 40శాతం, 30 శాతం ఎవరైతే ల్యాండ్ ఓనర్స్‌కి ఇవ్వడం జరిగింది. అతి తక్కువ ధరకు ఇచ్చారు. ఆనాడు ధర్నాలు, నిరాహార దీక్షలు చేయగ అరెస్టు చేయడం జరిగింది. శుక్రవారం సభలో మేము అనేక విషయాలు చెపితే, లేదండి, లేదండి అని జవాబు ఇచ్చారు. సరైన రిప్లై రాలేదు. పెద్దలు, రోశయ్య గారు మాట్లాడుతూ, వంద ఎకరాల మాదాపూర్‌లోని భూమిని అమ్మితే వచ్చే సొమ్మును బ్యాంకులో డిపాజిట్ చేస్తే, దానిపై వచ్చే వడ్డీతో కౌన్సిల్‌ని నడపవచ్చని చెప్పారు. అంటే ఎంత విలువైన భూములో అర్థం చేసుకోవచ్చు. అటువంటి భూములను రహేజా గ్రూప్ కి ఇచ్చారా అని అడిగితే, లేదు, లేదని మంత్రి గారు సమాధానం చెపుతున్నారు. వారు కన్‌స్ట్రక్షన్ వర్క్ స్టార్ట్ చేశారు. అసలు ఇవ్వలేదా? ఇస్తే క్యాన్సిల్ చేస్తారా? చెప్పాలి. దీనికి గవర్నమెంట్ 11శాతం షేర్ తీసుకోవడం వల్ల ప్రభుత్వానికి బాగా నష్టం వస్తుంది. 89శాతం వారికి షేర్ క్రింద ఇవ్వడం జరిగింది. ఎల్ అండ్ టి, రహేజా లు కేవలం బిల్డర్స్. వారు కన్‌స్ట్రక్షన్ చేసి రూ. 2700 లకు స్క్వేర్ ఫీట్ చొప్పున అమ్మడం జరుగుతోందా, లేదా, మంత్రిగారు చెప్పాలి. వీరి వల్ల ఏమైనా ఇండస్ట్రీస్ వస్తున్నాయా అంటే అవీ రావడం లేదు. చిన్న చిన్న రైతుల నుండి ఎకరం, ఎకరం భూమిని లాక్కోవడం వల్ల, వారు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. నా నియోజకవర్గంలో మేము వెళ్లి వారికి ముఖం చూపించలేకపోతున్నాం. వారికి వారి భూమిని ఇప్పిస్తారా? లేదా? చెప్పండి.

ఉ.8.50

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, నేను లేదు అనేటువంటిది డైరెక్టుగా ప్రశ్నకు ఆన్సర్ ఇచ్చేప్పుడు అనడం జరిగింది. ఈ ' రెహెజా ' కంపెనీతో ఎపి ఐఐసి కి జాయింట్ అగ్రిమెంట్ ఎంట్రీ అయినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో 110 ఎకరాల ప్రాజెక్టు నడుస్తున్నది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన, అగ్రిమెంట్‌కు సంబంధించిన వివరాలు ప్రభుత్వం వద్ద ఉన్నాయి. గతంలో కూడా ఇటువంటి కొన్ని ఆరోపణలు సభలో రెయిజ్ చేయడం జరిగిందని గౌరవ సభ్యులు ఇప్పుడే చెప్పారు. అక్కడున్న లోకల్ వారికి అన్యాయం జరిగిందని, దీనివల్ల ఎటువంటి ప్రయోజనాలు వారికి కలుగలేదనే ఆరోపణలు ఉన్నాయి. అందువల్ల దీనిపై క్యాబినెట్ సబ్ కమిటీ వేసి, దానికి ఈ విషయాలను రెఫర్ చేయమని చెప్పడం జరిగింది. సమీక్ష జరుగుతున్నది .

వారు ఈ కంపెనీ గురించి చెప్పారు. కేవలం ఇన్‌ఫ్రాక్‌స్ట్రక్చర్ క్రియేట్ చేసేటటువంటి కంపెనీ అది. దీనిలో ఎపిఐఐసి కి ఈ అగ్రిమెంట్ ప్రకారం 11 పర్సెంట్ వాటా ఉంటుంది. వివరాలన్నీ క్లియర్‌గా ఉన్నాయి. గతంలో ప్రభుత్వం ఉన్నపుడు ఎక్కడైనా ప్రభుత్వ అధికారులు నియమ నిబంధనలకు వ్యతిరేకంగా చేశారని, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఐసి పాలసీ కింద సంబంధించిన విధంగా నే ఇది కూడా ఉంది. గతంలో ఎల్ అండ్ టి ప్రాజెక్ట్‌లో ఎలా అయితే ఇచ్చారో అలాగే ఇది కూడా ఉంది. రెహెజా కంపెనీకి అదేప్రాతిపదికపై 11 శాతం ఈ క్విటీ జాయింట్ వెంచర్ కంపెనీలో ఎపి ఐఐసికి ఉండేట్లుగా ఇవ్వడం జరిగింది. దానితోబాటు మిగతా కంపెనీలకు ఇన్‌ఫ్రాక్‌స్ట్రక్చర్ క్రియేట్ చేయడం జరుగుతున్నది. ఇవన్నీ క్లియర్‌గా ఉన్నాయి. చెప్పడానికి ఇంత కంటే ఎక్కువ వివరాలు ఏమీ లేవు. క్యాబినెట్ సబ్ కమిటీ ముందు ఇవన్నీ వస్తాయి. దీని మీద క్షుణ్ణంగా పరిశీలన చేసే కార్యక్రమం ఉంది. ఇంకా ఏమైనా వివరాలు కావాలంటే నాకు ఇవ్వడానికి ఎటువంటి అభ్యంతరం లేదు. చౌక ధరకు ఇచ్చారు. ఎక్కువ ధరకు ఇచ్చారు అన్న విషయమై నేను కమిట్‌మెంట్‌కు రాదలచుకోలేదు. క్యాబినెట్ సబ్ కమిటీ ఎగ్జామిన్ చేసిన తర్వాత , అన్ని వివరాలూ సభముందుకు తెస్తామని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : జనార్ధన రెడ్డి గారూ క్యాబినెట్ సబ్ కమిటీ ముందు ఉందని మినిస్టర్ గారు చెప్పారు. కమిటీలో ఫైనలైజ్ చేసిన తర్వాత దానిపైన ఫైనల్ నిర్ణయం తీసుకుంటామని, దానిని ఇక్కడ చెబుతామని వారు చెబుతున్నారు.

శ్రీ పి. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, ' మాదాపూర్‌లో ' ఎల్ అండ్ టి కి 1997 సంవత్సరంలో ఇచ్చారు. దీనికి 2003 సంవత్సరంలో ఇచ్చారంటున్నారు. నా మనవి ఏమంటే ఎవరికైనా 500 గజాల భూమి ఉంటే దానిని వారు డెవలప్‌మెంట్‌కు ఇచ్చుకుంటే కనీసం గల 500 గజాల భూమిలోనే 40 – 60 పర్సెంట్ షేర్స్‌ను బిల్డర్ యజమానికి ఇవ్వడం జరుగుతుంది. ఈరోజు అక్కడ ఎకరానికి 3 కోట్ల రూపాయలు విలువ ఉంది. ఏపిఐఐసి వారు 40 పర్సెంట్ తీసుకుని 11 శాతం చేసి తీసుకోవడం అన్నది గత ప్రభుత్వం చేసింది. గత ప్రభుత్వం ఈ విధంగా ఇచ్చినప్పుడు ఆందోళన కార్యక్రమాలు చేశారు. అందరూ ఇందులో పాల్గొన్నారు. నేను మనవి చేసేదేమంటే అంత తక్కువ ధరకు ఇచ్చిన తర్వాత మనం ఏమీ మాట్లాడకుండా ఎలా అయినా సరే చేయిస్తామంటే ఎలాగ? కనీసం తక్కువ ధరకు ఇవ్వడం జరిగింది అని కూడా మీరు ఒప్పుకుంటారా? లేకపోతే ఎవరికి ఏ విధంగా ఇస్తున్నారన్న విషయమై అక్కడ మార్కెట్‌ను ఎగ్జామిన్ చేస్తారా? హైటెక్ సిటీ అవీ రాకముందు ' జన్మ భూమి , జయభేరి ' అనే పేరుతో వారికి కావలసిన వాళ్లను ల్యాండ్స్ కొనమని వారు చెప్పారు. ఆ విధంగా భూములను కొని ఈ రోజు ఆ భూములను అమ్ముకొని వాళ్లు లాభాలు కొడుతున్నారు. ఆ రోజు ప్రభుత్వంలో ఉన్న పాత విషయాలలోకి పోతే బాగుండదు. కానీ ఇప్పుడు వాళ్లంతా ఎంజాయ్ చేస్తున్నారు.

అక్కడ వ్యవసాయం చేసుకొనే పేద రైతులు ఉన్నారు. వాళ్లంతా వెళ్లిపోయారు. వాళ్ల పిల్లలు ఈ నాడు ఉన్నారు. వారు విద్యావంతులయ్యారు. కానీ ఏ ఒక్కరికీ కూడా అక్కడ హైటెక్ సిటీలో ఉన్న వారికి ఉద్యోగం ఇవ్వడం జరగలేదు. ఉద్యోగాలు ఇచ్చారా? చెప్పమనండి? ఇండియన్ బిజినెస్ ను తీసుకున్నట్లయితే 250 ఎకరాలు భూమిని వారికి ఇచ్చారు. అక్కడ ఆ ప్రాంతం వారికి , లోకల్‌గా ఉండే విద్యావంతులైన విద్యార్థులకు 5 శాతం రిజర్వేషన్స్ ఇవ్వమని చెప్పడం జరిగింది. మహారాష్ట్ర , కర్ణాటక , తమిళనాడు ప్రభుత్వాలు 5 శాతం అడిగారు. కానీ మన వాళ్లు ఇవ్వడం జరగలేదు. ఈ భూములను ఇలా పంచి, వారి స్వార్థం కొరకు చేస్తున్నారు. కోట్లాది రూపాయల లంచాలు తీసుకుని చేస్తున్నారు.

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, ఈ 'రెహెజా' కంపెనీకి ఇచ్చిన భూమి 110 ఎకరాలు. ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్స్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ పాలసీ ప్రకారం ఎకరం భూమికి రూ. 50 లక్షలు ధర కట్టి ఇవ్వడం జరిగింది. టోటల్ ప్రాజెక్ట్ కంప్లీట్ చేయడానికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను వాళ్లు బిల్డప్ చేస్తారు. ఇక్కడ 11 శాతం ఏపి ఐఐసికి వాటా ఉంటుంది. తక్కువకు ఇచ్చారు అని వారు అంటున్నారు. ఎక్కువకు ఇచ్చారా, తక్కువకు ఇచ్చారా అన్న విషయాలను పరిశీలించవలసి ఉంది. ఆ విధంగా ఎగ్జామిన్ చేసిన తర్వాత గానీ ప్లేస్‌ను వారికి ఇవ్వడం జరగదు. కొందరు ఆ ప్లేస్‌ను ఆక్యుపై చేశారు. కొందరు చేయవలసి ఉంది. ఈ యాక్టివిటీ అన్నది బాగానే జరుగుతున్నది. ఉద్యోగాలకు సంబంధించి వస్తే, అందులో ఒక కండిషన్ పాలసీ ఉంది. వారికి ఇచ్చినటువంటి టోటల్ ల్యాండ్ కాస్ట్ ప్రతి ఎకరానికి 20 వేల రూపాయలు రిబేట్ ఒక వ్యక్తికి ఇచ్చేందుకు, అలాగే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి వ్యక్తికి జాబ్ ఇవ్వడం అనేది ప్రధాన మైన విషయం . రైతులు నష్టపోయారు. పాలసీ నియమ నిబంధనలను బ్రేక్ చేసి చేయడం జరిగిందనే విషయాలను క్యాబినెట్ సబ్ కమిటీలో తప్పకుండా క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుంది. ఆ విధంగా పరిశీలించిన తర్వాత ఆ విషయాలను సభ దృష్టికి తీసుకురావడం జరుగుతుంది.

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం) : అధ్యక్షా, ప్రతి రోజూ ఏదో ఒక విధంగా ఇక్కడ ప్రశ్నలు రావడం జరుగుతోంది. ప్రశ్న ఒకటి ఉంటోంది. అడుగుతున్న విధానం ఒకటిగా ఉంటోంది. ఫార్మూలా వన్‌కు భూమి ఇచ్చారా? ఎలక్ట్రిసిటీకి భూమి ఇచ్చారా ? అంటూ రోజూ......

మిష్టర్ స్పీకర్ : మీరు కూర్చోండి . మళ్లీ మీకు అవకాశం ఇస్తాను. ప్రభుత్వాన్ని ప్రశ్నలు అడగడం అన్నది సభ్యులకు ఉన్న అవకాశం . మీరు, వారు ఎవరైనా ప్రశ్నలు అడగ వచ్చు. నోట్‌లో ఉన్న విధంగా ప్రశ్నలు అడుగుతారు. మీరు అనుబంధ ప్రశ్న మాత్రమే అడగాలి. ఆ విధంగా అడిగితే అడగండి.

శ్రీ కె. అచ్చన్నాయుడు : ప్రభుత్వ భూములను ప్రయివేట్ సంస్థలకు ఇచ్చే విధానం ఒక్క మన రాష్ట్రంలోనే ఉందా? ఇతర రాష్ట్రాలలో కూడా ఉందా? ఈ రోజు ప్రయివేటు సంస్థల విషయంలో ఏదయితే మన రాష్ట్రానికి ఇచ్చే రేట్ విధానంలో ,మనకు రిజర్వేషన్స్ కల్పించే విషయంలో , ఉద్యోగాలు ఇవ్వడంలో గానీ మిగతా రాష్ట్రాలకు ఇవ్వడం గురించి గానీ గతంలో చర్చించి ఇక్కడికి తీసుకు రావడం జరిగిందా? ప్రభుత్వం యొక్క సమయం వృధా కాకూడదు. నేను చెప్పింది అర్థం చేసుకోండి. విధానం ఒకటి. మీరు ప్రతి రోజూ చూస్తున్నారు. ల్యాండు ప్రభుత్వం ఫలానా ప్రయివేట్ సంస్థలకు ధారాదత్తం చేసింది, కోట్లాది రూపాయల మంజూరు అంటూ ... వారు మాట్లాడుతున్నారు.

శ్రీ ఎమ్. ఏ. గఫూర్ : అధ్యక్షా, ఇప్పుడు ఇక్కడ ఈ హౌస్‌లో చాలా సందర్భాలలో మాదాపూర్‌కు ల్యాండుకు సంబంధించిన విషయం, రెహెజా కంపెనీకి సంబంధించిన విషయం, ఎల్ అండ్ టి కంపెనీకి సంబంధించిన విషయం వచ్చాయి. గతంలో హైదరాబాదు పట్టణ ప్రాంతంలో ఉండే కొన్ని వందల ఎకరాల భూములను ఈ విధంగా ధారాదత్తం చేస్తూనే ఉన్నారు అన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడ కంపెనీలు ఎంతకాలం కడతారు? పోలీసు వారు, ప్రభుత్వ విధానం ఏదీ ఉపయోగం లేకుండా పోయింది. మీ ద్వారా మంత్రి గారిని అడిగేది, మంత్రి గారు ఇప్పుడు క్యాబినెట్ సబ్ కమిటీ వేశామనీ, దానిలో చర్చిస్తామనీ అన్నారు. ఈ విధానంలో మీరు తీసుకునే పాత్ర ఏమిటి? మీరు మాత్రమే చర్చిస్తారా? కేవలం సభలో ఉండే ఇద్దరు, ముగ్గురు మంత్రులు మాత్రమే సబ్ కమిటీ ముందు చర్చించడం వల్ల ఉపయోగం పెద్దగా ఉండదని మా అభిప్రాయం . వందల ఎకరాల భూములను ధారాదత్తం చేయడం వల్ల జరిగిన పద్ధతి ప్రజలకు తెలియాలి. కాబట్టి ఒక హౌస్ కమిటీ వేస్తే అక్కడ సరైనపద్ధతిలో జరిగిందా లేదా అన్న విషయాలు సభ వారికి తెలుస్తాయి.

ఉ.9.00

శ్రీ సిహెచ్.వెంకటరెడ్డి: అధ్యక్షా, రహెజా కార్పొరేషన్ అలాంటి కార్పరేట్ సంస్థలకు సంబంధించి కోట్ల రూపాయల విలువైన భూములు గత ప్రభుత్వం ఇచ్చిందని ఒకచర్చ జరుగుతావున్నది. దీనికి సంబంధించి క్యాబినెట్ సబ్ కమిటి వేశామని ప్రభుత్వం వారు చెబుతున్నారు. గత ప్రభుత్వం సంస్థలకు ఇచ్చిన భూములు ఎన్ని ఎకరాలు భూమిలు ఏ కంపెనీకి ఎంత ఇచ్చారు. వివరంగా దాని మీద దర్యాప్తు , దీని మీద సబ్‌కమిటి కాకుండా ప్రజల ప్రాపర్టీ కోట్ల రూపాయల విలువైన భూములు కాబట్టి ఒక హౌస్ కమిటి వేసి సుదీర్ఘంగా చర్చిస్తే బాగుంటుంది.

శ్రీ డి.ప్రసాదరావు: అధ్యక్ష, ప్రశ్న ఒకసారి అడ్మిట్ అయిన తరువాత జ వాబు చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంటుంది. ప్రశ్న అడ్మిట్ చేయడం జవాబు కోసం పంపించడం అనేది ఈ హౌస్‌కి సంబంధించిన వ్యవహారం మీరు చూడాల్సిన విషయం . ఒక ప్రశ్న వస్తే దానికి సంబంధించి జవాబు చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంటుంది. ఎన్నిసార్లు వచ్చిన జవాబు చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము.

మిష్టర్ స్పీకర్: ప్రశ్న అడ్మిట్ అయిన తరువాత ఏ ప్రశ్న ఏ రోజు వస్తుందో అవి లాటరీలో వస్తాయి.

శ్రీ డి.ప్రసాదరావు: అధ్యక్షా, ఐ.టి. కంపెనీలకు భూములు భారీ ఎత్తున ఇవ్వడం జరిగింది. ఇచ్చినటువంటి భూముల మీద గతంలోకూడా రాజకీయ పక్షాలు కొన్ని ఆరోపణలు చేశాయి. ప్రయోజనం లేదనే వాదన వచ్చింది, ప్రయోజనం ఉందని ఆ నాడు అధికార పార్టీఅన్నది కొన్ని యాజిటేషన్సు కూడా నడిచాయి. వీటి అన్నిటి మీద సమగ్రంగా దర్యాప్తు చేయాలని, సమీక్షించాలని ఒక నిర్ణయం తీసుకొన్నదని గౌరవ సభ్యులందరికి తెలుసు. క్యాబినెట్ చూస్తున్న వ్యవహారంలో మళ్లీ ఒకసారి హౌస్ కమిటి వేయడం అనేది అవసరం లేదని ప్రభుత్వం భావిస్తున్నది. తప్పనిసరిగా క్షుణంగా అన్ని విషయాలు పరిశీలన చేసి క్యాబినెట్ సబ్ కమిటి మరింత లోతుగా పరిశీలించవల్సిన అవసరం వస్తే మళ్లీ సమావేశము అవుతుంది, అప్పుడు నిర్ణయం తీసుకుంటాము కాని ఇప్పుడు యాజ్ ఇట్ ఈజ్ మాత్రం హౌస్ కమిటి అవసరం లేదని ప్రభుత్వం భావించింది, ఇది విరమించుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు(సిరిసిల్ల): అధ్యక్షా, మంత్రిగారు సమాధానంలో వాస్తవాన్ని స్పష్టంగా సభకు చెప్పారు. అయినా 50 లక్షలరూపాయలు చొప్పున ఎకరం అమ్మినప్పటికిని దాని విలువ 2,3 కోట్ల రూపాయాలు పెరిగింది. దానికి కుంభకోణాలు జరిగినాయి అనే అభిప్రాయలు వస్తున్నప్పుడు , ఇతర విషయాలు వస్తున్నప్పుడు కేవలం క్యాబినెట్ సబ్ కమిటి పరిశీలించినంత మాత్రాన క్రియేట్ చేయబడిన ప్రచారంలో వచ్చిన అపోహలకు సమాధానం రాదు. క్యాబినెట్ సబ్ కమిటి కాదు, హౌస్ కమిటి కుడా సరిపోదు, నా అభిప్రాయంలో హై టక్ కానీయండి ఎన్ని ఎకరాలు భూములు హైద్రాబాదు,రంగారెడ్డి ప్రాంతాలలో ముఖ్యమైనవి ఇచ్చానారో దయచేసి క్యాబినెట్ సబ్‌కమిటి దానిని ఐడింటిఫై చేసి వాటిని నిస్పక్షపాతంగా విచారణ కొరకు జ్యుడిషియల్ ఎంక్వైరీకి ప్రభుత్వం అంగీకరిస్తుందా?

శ్రీ టి.దేవేందర్‌గౌడ్(మేడ్చల్): అధ్యక్షా, ల్యాండ్ ఎలాట్‌మెంటుపైన ప్రతి గవర్నమెంటుకు ఒక పాలసీ ఉంటుంది. మొత్తం దేశంలో చాలా రాష్ట్రాలలో బికాజ్ టెక్నాలజీలో వస్తున్న మార్పులుయొక్క అడ్వాంటేజి తీసుకొని ఎకానమి మన ఆర్థిక పరిస్థితిని బాగా పెంచుకోడానికి, ఉద్యోగావకాశాలు పెంచుకోడానికి, రకరకాలైన పాలసీలు ప్రభుత్వాలు అన్నీ కూడా అనౌన్సు చేస్తున్నాయి. అదే పద్ధతిలో మేము ఆ రోజు ఒక పాలసీని అనౌన్సు చేశాము. ఎలాంటి పాలసీ లేకుండా ఈ భూములను ఎలాట్ చేశారా? లేకపోతే బేస్డు ఆన్ పాలసీ ప్రకారంగా అనౌన్సు చేశారా అని మంత్రిగారు చెప్పాలని తెలియచేస్తున్నాను. ఎంటైర్ ల్యాండ్ ఎలాట్ మెంటు జరిగాయి, దానిపైన అనేక రకాలుగా అపోహలు కూడా గత ఎన్నికలప్పుడు చేశారు, ఇప్పుడు చేస్తున్నారు. కనుక ఒక ఇండిపెండెంట్ అథారిటితో ఎలాంటి పాలసీ లేకుండా, నిజంగా ఎవరి ఫేవర్ చేసినారు సందర్భాలు ఉన్నాయి. ఎవరెవరికి ఎంత సంఖ్యలో ఎలాట్ చేశారు. దానిపైన థరో ఎంక్వైరీ చేసి సభలో పెట్టమని మేము రిక్వెస్టు చేశాము. దీని మూలంగా ఒక రాంగ్ మెసేజ్ పోతావున్నది. దీని మూలంగా వచ్చే ఇన్వెస్టుమెంటు ఈపాటికే ఆగిపోయాయి, ఇంకా ఆగిపోయే ప్రమాదం ఉన్నదని మాయొక్క ఆంధోళన. దీనిపైన టోటల్ క్లారిటి ఉండవలసిన అవసరం వున్నది, ప్రభుత్వానికి కూడా మంచిది. వాళ్లు ప్రభుత్వంలో ఉన్నారు. రేపు ప్రభుత్వం లోపల చాలా నిర్ణయాలు తీసుకొని ఏ పద్ధతుల్లో తీసుకుంటున్నారో అనే విషయం అందరికి తెలియాలి. గతంలో తీసుకున్న నిర్ణయాలపైన ఇండిపెండెంట్‌గా మీరు కంప్లీట్‌గా ఎంక్వైరీ చేయించి ఒకసారి ఈ పాలసీ కరెక్టా? కాదా? ఈ పాలసీ మూలంగా నిజంగా రాష్ట్రానికి అన్యాయం జరిగిందా? లాభం ఏమైనా జరిగిందా? దీనిమూలంగా ఈ ప్రాంతంలో ఎకానమీ పెరిగిందా? తగ్గిందా? ఈ విషయాలపైన థరో ఎంక్వైరీ చేయించాలని దానిపైన మీరు హౌస్‌లోపెట్టండి.

శ్రీ నారా చంద్రబాబునాయుడు(కుప్పం): అధ్యక్షా, ఇది కూడా ఐ.టి.పాలసీ క్రింద తీసుకొచ్చిన మాట వాస్తవం . దేశంలో 2008కి 20 నుంచి 25 యుఎస్ బిలియన్సు డాలర్ల వ్యాపారం వుంటుంది. అందులో కూడా 20 లక్షల ఉదోగావకాశాలు ఉంటాయని ఒక ఎస్‌స్‌మెంటు దేశంలో చేయడం దానిలో ఎక్కువ భాగం బెంగుళూరు, మద్రాసు, హైద్రాబాదు, ఢిల్లీ, గురుగాం, ప్రాంతాల్లో వస్తున్నాయి . మనం కూడా పోటిపడాలని ఒక ఐ.టి.పాలసీ తయారు చేసిన మాట వాస్తవము. ఇది కూడా ఐ.టి. పాలసీ క్రింద ఎంప్లాయిమెంటు లింక్ చేసి ఒక ఎకరానికి 333 ఉద్యోగాలు ఇవ్వాలని ఆ విధంగా 20 వేల రూపాయలు చొప్పున ఒక

ఎంప్లాయిమెంటు లింక్ చేసి పాలసీ పెట్టింది వాస్తవమే. అంతేకాకుండా ఇలాంటివి అన్ని కూడా బెంగుళూరులో చేస్తున్నారు, తమిళనాడులో చేశారు. 44 లక్షలకి బెంగుళూరులో పై టఫేల్డు ల్యాండ్ ఇచ్చారు. 13 లక్షలకి తమిళనాడులో ఇచ్చారు. ఆ విధంగా చేసి ప్రమోట్ చేస్తున్నారు. నేను మంత్రిగారిని అడుగుతున్నాను. ప్రతిరోజు ఒక్కొకటి పెడుతున్నారు. ఇది ఐ.టి.పాలసీ ఒకటి క్రియేట్‌చేసి ఎవరైనా పాలసీ ప్రకారం అందరికి యూనిఫార్మంగా ఇవ్వమని చెప్పి పాలసీ పెట్టాము. ఆ రోజు చాలా స్పష్టంగా చెప్పాము. హైద్రాబాదులో ఇండస్ట్రీస్ డెవలప్ చేయాలంటే ఇన్‌వెస్టుమెంటు మీరు కూడా ప్రమోట్ చేయమని దీనివల్ల కొంతమంది ఎకానిమి డెవలప్ అవుతుంది ల్యాండ్ వ్యాల్యు పెరిగింది, ఆ విధంగా ల్యాండ్ వ్యాల్యు పెరిగింది ఎంప్లాయిమెంటు వచ్చింది, ఎకనమిక్ యాక్టివిటిస్ పెరిగాయి ఇవి అన్ని వాస్తవం . ఈరోజు మీరు క్యాబినెట్ సబ్ కమిటి ఇవి అన్ని క్యాన్సిల్ చేయాలని ఆలోచిస్తున్నారు. నేను అడిగేది ఇలాంటివి అన్నీ కూడా దేశ వ్యాప్తంగా ఇస్తున్నారు. మీరు పాలసీ ఎవాల్యు చేయడం కోసం ఇంపార్షియల్‌గా వేరే రాష్ట్రాలో ఏలాంటి ఇన్‌సెంటీవస్ ఇచ్చారు. మనం ఎలాంటి ఇన్‌సెంటివీస్ వాళ్ల కంటే ఎక్కువ ఇన్‌సెంటీవ్స్ ఇచ్చామా, తక్కువ ఇచ్చామా, ఇంకా ఏవిధంగా చేయాలి? మీ ఉద్దేశ్యం కాని మా ఉద్దేశ్యం కాని గవర్నమెంటు మారవచ్చు పాలసీ అనేది కాబట్టి ఇన్‌వెస్టుమెంటు తేవడానికి, ఇండస్ట్రీస్ రావవడానికి ఉద్యోగావకాశాలు క్రియేట్ చాలా అవసరం .దాని కోసం లేనిపోని అనుమానాలు వస్తున్నాయి. ఒక జ్యుడిషియల్ ఎంక్వైరీ, లేదా ఏజన్సీ ఒకటి పెట్టండి. ఏపాలసీ అదర్ స్టేట్సు ఏ విధంగా చేస్తున్నాయి. ఒక ఇన్‌ఫర్మేషన్ తెప్పించండి. వాళ్ల రిఫరెన్సులో పెట్టి కర్నాటక ఎట్లా వున్నది? తమిళనాడు, హర్యానా, యు.పి. ఎట్లా ఇచ్చారు. మనం ఎట్లా ఇచ్చాము. ఆ విధంగా చేసినా ఆ రిపోర్టు పెట్టండి. మన చర్చ తరువాత దీని కంటే బెటర్‌గా మనం చేయగల్గితే నేను అభినందిస్తాను. అట్లా కాకుండా ప్రతి రోజు క్వొశ్చన్ వేయడం కావాలని దానిని ఇస్యూ చేయడం రాంగ్ మెసేజ్ పోతుంది. ఇప్పుడు కూడా ఫార్మాలా ఒన్ చెప్పారు. ఆ రోజు ఫార్మాలా వన్ వేస్తు అన్నారు. ఫార్మాలా వన్ లక్ష మందికి డైరక్టుగా ఇన్‌డైరక్టుగా ఎంప్లాయిమెంటు వస్తుంది. దాని మీద డిస్‌కషన్ చేసిన మాట వస్తాము. ల్యాండ్ ఇంకా ఎక్వైరీ చేయలేదు. అది కూడా ఇస్యూ చేస్తున్నారు. ఇప్పుడు కాదు ఇంతకుమునుపు కూడా ఇదే మాదిరిగా హౌస్‌లో రైజ్ చేశారు. జనార్ధనరెడ్డిగారు 1999 ఎన్నికల కంటే ముందే రైజ్ చేశారు.

ఉ.9.10

ప్రజలు చాలా క్లియర్‌గా మ్యాన్‌డేట్ ఇచ్చారు. హైదరాబాద్ చుట్టుప్రక్కల ప్రాజెక్ట్ ఏవిధంగా ఇచ్చారు, ఆల్ ఇండియా లెవెల్లో ఏవిధంగా ఇచ్చారో ఒక ఇండిపెండెంట్ ఏజన్సీద్వారా ఎంక్వైరీ చేయించి రిపోర్ట్ తీసుకుని సభలో పెట్టమనండి, చర్చిద్దాము. ఈవిధంగా లేనిపోని అపోహలు క్రియేట్ చేయటం బాగోలేదు. ప్రభుత్వానికి క్లారిటి ఉండాలి. అలా ఉండాలంటే ఇండిపెండెంట్ ఏజన్సీ ద్వారా ఎంక్వైరీ చేయించి ఆ రిపోర్ట్ హౌస్ ముందు పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, హౌస్ కమిటి అనేది ప్రభుత్వం నిర్ద్వందంగా తిరస్కరించిన తరువాత గౌరవసభ్యులు రాజేశ్వరరావుగారు జుడిషియల్ ఎంక్వైరీ జరిపించమని అడిగారు. గౌరవసభ్యులు దేవేందర్‌గౌడ్‌గారు ఒక ఇండిపెండెంట్ అథారిటి అన్నారు. వామపక్ష సభ్యులు హౌస్ కమిటి కావాలన్నారు. ఈవిధంగా భిన్నమైన అభిప్రాయాలు సభలో వచ్చాయి. ఇవి ఇప్పుడు వచ్చిన ఆరోపణలు కాదు. గత ప్రభుత్వంపై వచ్చిన ఈ ఆరోపణలపై గతంలో సభలో చర్చ జరిగింది. మీరు ఆనాడు జుడిషియల్ ఎంక్వైరీ, ఇండిపెండెంట్ అథారిటిపెట్టి ఎంక్వైరీ వేయలేదు. జనానికి తేటతెల్లం చేసే పనులు చేయలేదు. కేబినెట్ సబ్‌కమిటి కాన్‌స్టిట్యూట్ చేయటం జరిగింది. వారికి రిఫర్ చేయటం జరిగింది. ఇప్పటికి ఇది చేయాలని అనుకున్నాము. ఐ.టి. పాలసీలో కొంతమంది వ్యక్తులకు ప్రయోజనం కల్పించటం వేరు, ఐ.టి.కి పూర్తిగా ప్రభుత్వం వ్యతిరేకమని చెప్పేది వేరు. ఐ.టి.ని ఎంకరేజ్ చేయటంలో ఈ ప్రభుత్వం వెనుకంజ వేసే ప్రశ్నే లేదు. దేశంలోనే ఇతర రాష్ట్రాలతో ధీటుగా ఇక్కడ ఐ.టి.ని ప్రమోట్ చేసే కార్యక్రమం ప్రభుత్వం తీసుకోబోతోంది. కొంతమంది వ్యక్తులకు ప్రయోజనం కలిగించేది ఒకవేళ ఉంటే అది తప్పని ఎవరైనా అంటారు. అది ఈ ప్రభుత్వం కంట్రోల్ చేస్తుంది లేదా చర్చిస్తుంది. దానికి అవసరమైన పకడ్బందీ పాలసీలు తీసుకుంటుంది. అందుచేత ఈ ప్రభుత్వం ఐ.టి.ని ప్రమోట్ చేయదని ఎవరైనా అంటే అది తప్పని చెబుతున్నాము. ఐ.టి.ని బ్రహ్మాండంగా

ప్రమోట్ చేస్తాము. గతంలోకంటే ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుంది. ఇతర రాష్ట్రాలకంటే కూడా ఎక్కువ ఇన్సెంటివ్స్ ఇచ్చే విషయమైన ముఖ్యమంత్రిగారు ఆలోచన చేస్తున్నారు. ఇన్సెంటివ్స్ ఇచ్చే పద్ధతి కొంతమంది వ్యక్తులకు ప్రయోజనం కలిగించేదిగా ఉంటే ఆ ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నం ఎక్కడైనా జరుగుతుంది. ఇటువంటివి ఏమైనా ఉంటే కేబినెట్ సబ్‌కమిటి ముందు చర్చిద్దాము. అవసరమైతే అందరూ కోరినట్లుగానే వెళదాము. ప్రధాన ప్రతిపక్షానికి సంబంధించి గత కొన్ని రోజులుగా నేను అబ్జర్వ్ చేసినప్పుడు వేసిన కమిటీలమీదగాని, ఎంక్వైరీలమీదగాని బయట వారు ఒక మాట చెబుతున్నారు. ఎంక్వైరీల పేరుతో మమ్మల్ని హింసించే కార్యక్రమం చేస్తున్నామని బయట చెబుతున్నారు. మరల ఇక్కడ హౌస్‌లో ఎంక్వైరీలు వేయమని, ఇండిపెండెంట్ ఎంక్వైరీలు, జుడిషియల్ ఎంక్వైరీలు జరపమని చెబుతున్నారు. దీనిపై కాంట్రడిక్షన్ ఉంది. మీరు బయట ఒక మాట, హౌస్‌లో ఒక మాట చెబుతున్నారు. హౌస్ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని ప్రజలయొక్క అనుమానాలను నివృత్తిచేయటానికి అవసరమని భావిస్తే ఇండిపెండెంట్ ఏజన్సీతో ఎంక్వైరీగాని, జుడిషియల్ ఎంక్వైరీగాని, హౌస్ కమిటి అవసరమనుకుంటే హౌస్ కమిటి వేస్తాము. దీంట్లో వెనక్కు వెళ్లే ప్రశ్నే లేదు. ప్రజలకు అవసరమైన సమాచారం ఇవ్వటం కోసం శాసనసభలో ప్రభుత్వం ఎప్పుడూ బాధ్యతాయుతంగా నిర్ణయాలు తీసుకుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి: అధ్యక్షా, ఇన్ని భూములు ఇచ్చిన తరువాత ఐ.టి.లో మన రాష్ట్రం ఏ స్థానంలో ఉంది? ముఖ్యంగా ఈ భూములన్న ఎల్ అండ్ టి వారికిగాని, వేరెవరికిగాని ఇచ్చేప్పుడు గ్లోబల్ టెండర్స్ పిలిచారా? గత ప్రభుత్వం ఏవిధంగా ఇవ్వటం జరిగింది? ఆవిధంగా ఇవ్వటంవల్ల భూమి విలువ పెరిగిందని అన్నారు. ఆ భూములు ఎవరివి? చంద్రబాబునాయుడు పేరు మీద, వారి మిసెస్ పేరు మీద ఉన్నాయి. ఎంక్వైరీ చేయండి. ఈ భూములవల్ల వారికే లాభమైనది. ఎంక్వైరీ చేయండి, న్యాయ విచారణ చేయండి. చంద్రబాబునాయుడుగారి భూములు ఉన్నాయి. వారి కుటుంబసభ్యుల భూములు ఉన్నాయి.

MR. SPEAKER: Please take your seat now. ప్రశ్న ఏమిటి మీరు అడిగేది ఏమిటి?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, హైదరాబాద్ మొత్తం మా భూములే ఉన్నాయి కాబట్టి వాటన్నింటికీ వేల్యూ పెంచటానికి ప్రయత్నం చేశాము. రంగారెడ్డి జిల్లా అంతా మా భూములే ఉన్నాయి కాబట్టి వాటన్నింటికీ వేల్యూ పెంచటానికి ప్రయత్నం చేశాము. వారి ఆర్గ్యుమెంట్ ఆవిధంగా ఉంది. దానిపై నేను మాట్లాడను. అదేదైనా ఉంటే వారే యాక్షన్ తీసుకుంటారు. మంత్రిగారిని ఒక మాట అడుగుతున్నాను. వారు ఐ.టి.ని ప్రమోట్ చేస్తామని, క్లియర్ కట్ పాలసీ పెడతామని అంటున్నారు. ఐ.టి. పాలసీ పెట్టే ఈ ల్యాండ్స్ అన్నీ ఇచ్చాము. ఎవరు వచ్చినా అందరికీ ఇచ్చాము. గడచిన 9 సందర్భాలలో ఐ.టి. పాలసీ పెట్టిన తరువాత ఎవరైనా వస్తే వారికి ఇవ్వకుండా పోయిన సందర్భాలు ఉన్నాయా? వయొలేట్ చేసిన సందర్భాలు ఉన్నాయా? అటువంటి సందర్భాలు ఏవైనా ఉంటే మీరు స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. మీరు చాలా ఎంక్వైరీస్ వేస్తున్నారు. మేమేమీ అబ్జక్ట్ చేయటంలేదు, వేయమంటున్నాము. మీ ప్రభుత్వం ఉంది, మీకా అధికారం ఉంది. ఎంక్వైరీస్, రెవ్యూస్ చేయవచ్చు. మీరు ఒక సమాధానం చెబుతున్నారు, మీ మెంబర్స్ మరొకటి చెబుతున్నారు. ఒక్కొక్క రోజున ఒక్కొక్కటిగా కాకుండా ఒక ఇండిపెండెంట్ ఏజన్సీద్వారా అన్నీ రెవ్యూ చేయించి, ఇతర రాష్ట్రాలకు మరియు మన రాష్ట్రానికి కంపేర్ చేయించి ఒక రిపోర్ట్ తయారుచేయించి దానిని హౌస్‌లో పెడితే క్లారిటీ వస్తుంది. దీనికంటే మీరు బాగాచేస్తే ప్రజలు కూడా మిమ్మల్ని నమ్ముతారు. మీరు రెవ్యూల పేరుతో ప్రతిరోజు ఇక్కడ ఈ విషయం చర్చించటం మంచిది కాదు. మీరు ఎంక్వైరీలు వేయవచ్చు, రెవ్యూలు చేయవచ్చు. మేము ఏదీ కాదనటంలేదు.

(అంతరాయం)

మిష్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్‌లో ఏమిటండీ?

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: స్పెసిఫిక్‌గా క్వశ్చన్ వస్తే వారువారు ఆరోపణలు చేసుకోవటం ఏమిటండీ?

శ్రీ నోముల నరసింహయ్య(నక్రెకల్): అధ్యక్షా, .................. (అంతరాయం)

మిష్టర్ స్పీకర్: గఫూర్‌సాబ్, మీరు కూర్చోండి. ఇది క్వశ్చన్ అవర్. జవాబు వచ్చిన తరువాత మీరు కొన్ని డిమాండ్స్ పెడుతున్నారు. మీరు హౌస్ కమిటి అడిగారు. వారు జుడిషియల్ ఎంక్వైరీ, ఇండిపెండెంట్ ఏజన్సీతో ఎంక్వైరీ అడిగారు. మీమీ డిమాండ్స్ అన్నింటిపైన మినిష్టర్‌గారు జవాబు చెప్పారు. Government says that it is before the Cabinet Sub-committee. కేబినెట్ సబ్‌కమిటి నిర్ణయం తీసుకున్న తరువాత again we will come back to the House అని మినిష్టర్‌గారు చెప్పారు. The demand is whether you want to go for a House Committee or Judicial Enquiry?

శ్రీ ధర్మాన ప్రసాదరావు: ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవటంజరిగింది. ఇప్పటికే సభ్యులు అడిగిన దానిపై సమాధానం చెప్పాము. కేబినెట్ సబ్‌కమిటి అన్ని విషయాలను పరిశీలన చేసిన తరువాత అవసరమైన మేరకు తదుపరి చర్యలు తీసుకోవటం జరుగుతుంది. దీనికంటే ఈ ప్రశ్నలో ఏ సమాధానం కోరుతున్నారు?

శ్రీ నోముల నరసింహయ్య: రిపోర్ట్ హౌస్ ముందు పెడతారా?

MR. SPEAKER: The government has made its stand very clear. The issue is before the Cabinet Sub-committee. Once the issue went before the Cabinet Sub-committee, it is for the government to look into the issue. Government is examing the issue. Please take your seats.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: మాకు అడిగే హక్కు లేదా? ఆ హక్కు కూడా మాకు లేకపోతే ఈ హౌస్ ఎందుకు?

మిష్టర్ స్పీకర్: మీ డిమాండ్స్ మీరు అడిగారు కదా? Please take your seat. This is Question Hour. I cannot allow the House to go on like this.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: ఒక్క నిమిషం మైక్ ఇవ్వండి సర్. మేము ఏమీ చేయకుండా ఇక్కడ ఎందుకు?

మిష్టర్ స్పీకర్: మీరు చాలా సీనియర్ సభ్యులు. ఇది క్వశ్చన్ అవర్ అని మీకు తెలుసు. క్వశ్చన్ అవర్‌లో మీ డిమాండ్‌ను గవర్నమెంట్ ముందు పెట్టారు. గవర్నమెంట్ తరపున వారి వెర్షన్ వారు చెప్పారు. We have to close it here. క్వశ్చన్ అవర్‌లో ప్రతి ఒక్క సభ్యునికి మైక్ ఇవ్వాలంటే కుదరదు. I have to complete the Question Hour.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: అధ్యక్షా, రెహేజా కంపెనీకి స్థలం ఇచ్చారు. అందులో మాకు కొన్ని అనుమానాలు ఉన్నాయి. గత ప్రభుత్వం ఎలాట్ చేసిన ల్యాండ్స్ విషయంలో మాకు కొన్ని అనుమానాలు ఉన్నాయి. మేము ఇదే విషయాన్ని బయట కూడా చెప్పాము. ఈ రోజు కూడా దానికే మేము స్టాండ్ అయి ఉన్నాము. మా అనుమానాలు తొలగించే పద్ధతిలో సమాధానం రాలేదు. వారు కేబినెట్ సబ్‌కమిటి ముందు ఉందని చెబుతున్నారు. రెహేజా కంపెనీవారు ఇప్పుడు ఉన్న గవర్నమెంట్‌ను కూడా కలిశారు. ఎవరైనా గతంలో చేసిన అక్రమాలను అప్రూవ్ చేయించుకోవటానికి ప్రయత్నాలు చేసుకుంటారు. కనీసం హౌస్ ముందు పెట్టండని అడుగుతున్నాము. హౌస్ కమిటి కాకపోతే కనీసం హౌస్ ముందు పెట్టటానికి ఎందుకు సిద్ధంకావటంలేదు. ఇది వేల కోట్ల ప్రజాధానానికి సంబంధించిన విషయం. హౌస్ ముందు పెట్టమనండి. ఎన్ని ఎకరాలు, ఎన్ని వేల కోట్లరూపాయల విలువ చేస్తుందనేది చెప్పమనండి.

ఉ.9.20

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, కేబినెట్ సబ్ కమిటీని వేయడంలో ఉద్దేశమేమిటంటే ఈ విషయంలో ఇంకా లోతుగా పరిశీలించవలసిన అవసరముందన్న భావంతోనే. కేబినెట్ సబ్ కమిటీ నివేదిక అందగానే దానిపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఆ నివేదికను శాసన సభ ముందుంచడానికి ఏ విధమైన అభ్యంతరం లేదు. సభ్యులు కూడా దానిపై తమ దగ్గర ఇంకా అదనపు సమాచారం ఏమైనా వుంటే దానిని రెవిన్యూ పద్దులపై జరిగే చర్చ సందర్భంలో కాని మరొక సందర్భంలో కాని సభ ముందుంచినట్లయితే దానిని కూడా తప్పకుండా పరిశీలిస్తాము.

## తలసరి ఆదాయంలో పెరుగుదల

ప్రశ్న నెం. 173(426)

సర్వశ్రీ యనమల రామకృష్ణుడు(తుని), ఇ.దయాకర్ రావు(వర్ధన్నపేట),పి కేశవ్ (ఉరవకొండ)– గౌరవనీయులైన ఆర్థిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. 1990-91 నుండి 2003-04 వరకు తలసరి ఆదాయంలో పెరుగుదల వున్న మాట వాస్తవమేనా?

ఆ. అయితే వాటి వివరాలేమిటి?

**ఆర్థిక శాఖ మంత్రి(శ్రీ కె.రోశయ్య)ః**

అ. అవునండీ.

ఆ. 1993-94 సంవత్సరంలో నిలకడ ధరలపై తలసరి ఆదాయం వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

ఆంధ్ర ప్రదేశ్ తలసరి ఆదాయం
1993-94లో నిలకడ ధరలు

| వరుస సం ఖ్య | సంవత్సరం | రూపాయలలో |
|---|---|---|
| 1. | 1990-91 | 6808 |
| 2. | 1991-92 | 6822 |
| 3. | 1992-93 | 6820 |
| 4. | 1993-94 | 7416 |
| 5. | 1994-95 | 7711 |
| 6. | 1995-96 | 8071 |
| 7. | 1996-97 | 8514 |
| 8. | 1997-98 | 8191 |
| 9. | 1998-99 | 9144 |
| 10. | 1999-2000 | 9445 |
| 11. | 2000-01 రివైజ్డ్ ఎస్టిమేట్ ప్రకారం | 10195 |

| | |
|---|---|
| 12. | 2001-02 ప్రొవిజనల్ ఎస్టిమేట్ ప్రకారం10590 |
| 13. | 2002-03 క్విక్ ఎస్టిమేట్ ప్రకారం 10633 |
| 14. | 2003-04 ఎస్టిమేటెడ్ ఇన్‌కమ్ 11261 |

శ్రీ పై .రామకృష్ణుడుః అధ్యక్షా, 1993-94 ప్రైసెస్‌కు ముందు 1983-84 ప్రైసెస్ వుండేవి. మంత్రి గారు 1983-84 ప్రైసెస్‌లో చెప్పకుండా 1990, 91, 92, 93 లలో చెప్పడం జరిగింది. అలా ఎందుకు చెప్పారో క్లారిఫై చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే అంతకుముందు 1980-81 ప్రైసెస్ ప్రకారం కాలిక్యులేట్ చేసేవారు. కాని మంత్రి గారు 80-81 ప్రైసెస్ ప్రకారం చెప్పకుండా 90-91 ప్రైసెస్ ప్రకారం కాలిక్యులేట్ చేసి చెప్పారు, అలా కూడా చెప్పవచ్చా?

రెండవది, 1990-91లో గ్రోత్ ఎంత? అదేవిధంగా 2003-04లో గ్రోత్ ఎంత?

మూడవది, ఇదే పీరియడ్‌లో కరెంట్ ప్రైసెస్ గురించి వివరాలు ఇస్తారా ? నాలుగవది, ఈగ్రోత్‌లో పెరుగుదల రావడానికికారణాలేమిటి?

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, ఈ డేటా విషయానికి వస్తే ….. అది సెంట్రల్ స్టాటిస్టికల్ ఆర్గనైజేషన్ వారిచ్చిన డేటా. వారిచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారమే ఈ వివరాలు కాలిక్యులేట్ చేయడం జరుగుతుంది. మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు మనం అనుసరిస్తున్న పద్ధతులేమిటని రామకృష్ణుడు గారు అడిగారు. మనం 1960-61ని బేస్ ఇయర్‌గా పెట్టుకున్నాము, అదేవిధంగా 1970-71ని, 1980-81ని బేస్ ఇయర్స్‌గా పెట్టుకున్నాము. అంతే కాకుండా సెంట్రల్ స్టాటిస్టికల్ ఆర్గనైజేషన్ వారిచ్చిన గైడ్ లైన్ ప్రకారం స్లైసింగ్ మెథడ్‌లో కాలిక్యులేట్ చేయడం జరుగుతుంది.అంటే స్లైసింగ్ మెథడ్ ప్రకారం 1993-94లో ఎట్లా వుంటే 1990-91లో కూడా అట్లాగే వుండాలనే దానిని స్లైసింగ్ మెథడ్ అంటారు. అదే ప్రకారం వెనక్కు వెళ్లి కాలిక్యులేట్ చేయడాన్ని స్లైసింగ్‌మెథడ్ అంటారు. అధ్యక్షా, మన రాష్ట్ర ఇన్‌కమ్‌కు సంబంధించినంతవరకు పర్సెంటేజీలను వారు అడిగారు. ఆంధ్రప్రదేశ్‌లో కాంపౌండ్ గ్రోత్ రేట్……దీన్నే GAGR అంటారు. దీన్ని లెక్కవేస్తే మన రాష్ట్రంలో 11.61 శాతం వుంది.ఇది కంట్రీలో చూసినట్లయితే 11.01 శాతం వుంది. అంటే మన రాష్ట్రంలో 0.6 శాతం అదనంగా గ్రోత్ రేటు వున్న మాట వాస్తవం .ఇదంతా జాగ్రత్తగాచూస్తే మనం అధికంగా సాధించిన ప్రగతిఅనే సంతృప్తి వుంది. కాని కంట్రీలో వున్న విషయాలు ఈఒక్కసారి చూస్తే కంట్రీ పాపులేషన్ గ్రోత్ 1.9గా వుంటే మన రాష్ట్రంలో 1.2గా వుంది. మన దేశంలో ప్రభుత్వం చేసిన కృషి ఫలితంగా మనం రాష్ట్రంలో కూడా కంట్రోల్ చేసుకోగలిగాము. ఒవరాల్‌గా మన ఇన్‌కం దేశ స్థాయిలో వున్న లెక్కల ప్రకారం లేకపోయినా కొంచెం తక్కువగా వున్నప్పటికీ రాష్ట్రంలో పర్సెంటేజ్ ఆఫ్ పాపులేషన్ గ్రోత్‌ను మనం ఎఫెక్టివ్‌గా కంట్రోల్ చేసుకోవడం వల్ల పర్సెంటేజిలో కొంత గ్రోత్ అదనంగా కనపడుతోంది.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి(వాయల్పాడు)ః సర్, కంట్రీ వెల్త్‌గ్రోత్ ఎంత వుంది? ఈ పది, పద్నాలుగు సంవత్సరాల కాలంలో మన స్టేట్ వెల్త్ గ్రోత్ ఎంత, ఈ గ్రోత్ రెట్స్ గురించి మినిస్టర్ గారు చెప్పారు.ఈ పర్ క్యాపిటా ఇన్‌కం అనేది పాపులేషన్ తగ్గినందువల్ల హెచ్చిందా? లేక వెల్త్ గ్రో అయినందువల్ల హెచ్చిందా?

శ్రీ కె. రోశయ్యఃఅధ్యక్షా, నేను ఇదివరకే చెప్పాను. చేసిన ఎఫర్ట్స్ వల్ల ఇది జరిగింది. మరియు వెనక్కు వెళ్లి లెక్కించే విధానం ప్రకార మామూలుగా కంట్రీలో వున్న 1.0 కంటే మన రాష్ట్రం కొంచెం ఎక్కువగా వుంది. మన రాష్ట్రంలో 1.2 సాధించగలిగాము. అంటే కొంచెం అధికంగా మనం సాధించగలిగాము. ఇక మనం సాధించిన పెరుగుదల అంటారా, ఆ లెక్కలు

చాలా వున్నాయి. అవి ఇప్పుడు చెప్పడానికి టైమ్ సరిపోదు. తగిన సమయమిస్తే చదివి వినిపించడానికి నాకు అభ్యంతరం లేదు. కాని స్థూలంగా చెప్పవలసి వస్తే దేశంలోజనాభా పెరుగుదలను అరికట్టడంలో వారి కంటే మనరాష్ట్రం లో ఎఫెక్టివ్‌గా చర్యలు తీసుకొని క్రంటో ల్ చేయడం జరిగింది. ఈ విధంగా చేయడం వల్ల పంపిణీ అనేది పెరగడంతో పర్ క్యాపిటా ఇన్‌కం కూడా పెరిగింది. అధ్యక్షా, మామూలుగా వంద రూపాయలను పది మందికి పంచితే తలా పది రూపాయలు వస్తాయి. అదే మొత్తాన్ని ఎనిమిది మందికే పంచితే ఇంకా ఎక్కువ వస్తుంది. రాష్ట్రంలో పాపులేషన్ విషయంలో మనం ఎఫెక్టివ్‌గా చర్యలు తీసుకున్నాము. దాని వల్ల వెల్త్ పెద్దగా పెరగకపోయినా దేశ స్థాయిలో పోలిస్తే కొంచెం స్లోగానే వున్నప్పటికీ పర్ హెడ్ ఎక్కువగా కనపడుతోంది.

శ్రీ సి హెచ్ రాజేశ్వర రావు: అధ్యక్షా, గౌరవ మంత్రి గారు జనాభా తగ్గినందువల్ల తలసరి ఆదా యం పెరుగుదలకనబడుతున్నదని, దీనివల్ల స్థూలంగా అభివృద్ధి జరిగినట్లు కనపడుతున్నదని చెప్పారు. తత్ఫలితంగా వ్యవసాయం, ఇతర రంగాలలో ఇన్‌కం పెరుగుదల సంతృప్తికరంగా వుందని చెప్పారు. ఈ కాలిక్యులేషన్ అనేవి అర్థశాస్త్ర నిపుణులు అనుసరించే పద్ధతుల ప్రకారమే వుంటాయి తప్పితే మనం చేసేవి కాదు. జనాభా పెరుగుదలను అరికట్టడం వల్ల స్థూలంగా ఈ డెవలప్‌మెంట్ అనేది గ్రామీణ ప్రజల విషయంలో, పట్టణ ప్రజల విషయంలో, అదే రకంగా వివిధ వర్గాల ప్రజల అభివృద్ధి విషయంలో ప్రతిబింబిస్తున్న విషయాన్ని మనం ఈకాలిక్యులేషన్స్ వల్ల చూస్తున్నాము. ఇది రియల్ డెవలప్‌మెంట్ అనవచ్చు.
ఉ.9.30

అదే రియల్ డెవలప్‌మెంట్, దాన్నే స్థూలమైన అభివృద్ధిగా చెబుతుంటాం . సూక్ష్మ స్థాయిలో పేదరిక నిర్మూలనలో గ్రామీణ ప్రాంతాలలో జీవన ప్రమాణాల అభివృద్ధికి సంబంధించి ఏమైనా అంకెలున్నాయా? చెప్పగలుగుతారా?

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఆ డేటా నాదగ్గర లేదు. నాదగ్గరున్న డేటా Gross State Domestic Product(GSDP) 5.32%, Gross Domestic Product(GDP) 5.70% వుంది . వారు అడిగిన గ్రామీణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలనలో మనం సాధించిన ప్రగతి వాటికి సంబంధించిన ప్రశ్న వేరే వేస్తే దానికి సమాధానం చెబుతాను.

SRI N. MANOHAR(Tenali): Speaker sir, the Hon'ble Minister is aware that last year the all India industrial growth rate was 6.33%, whereas the growth rate in our state was only 4.40% for the year 2003-04. Will the Hon'ble Minister be kind enough to give us the data with regard to per capita income comparing to all India figures for the last three years?

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, పాప్యులేషన్ గ్రోత్ తగ్గడం వల్ల పర్ కేపిటా ఇన్‌కమ్ పెరిగిందని మంత్రిగారు చెప్పారు, చాలా సంతోషం . అదే విధంగా పర్ కేపిటా ఇన్‌కమ్ మన రాష్ట్రంలో కూడా పెరిగిందనే విషయాన్ని వారు ఒప్పుకున్నారు. అయితే మొట్టమొదటగా నేను అడిగిన ప్రశ్నకు వారు సమాధానం చెప్పలేదు. వారు ప్రవేశపెట్టిన ఎకనామిక్ సర్వే 2003-2004 బుక్‌లో ఈ స్లైసింగ్ అన్నది లేదు. ఎందుకంటే 1993-94 ప్రైసెస్ వెనక్కి ప్రొజెక్ట్ చేయడమన్నది చాలా చోట్ల చేయరు, సిఎస్‌ఓ చెప్పిన దాన్నే అందరమూ కూడా తీసుకుంటాం . అలా తీసుకున్నపుడు వెనక్కి ప్రొజెక్టు చేయరు, ముందుకే ప్రొజెక్టు చేస్తాం . ఒకవేళ అలాంటి ప్రొజెక్షన్ వుంటే బుక్‌లో పబ్లిష్ చేసి వుండాలి. కాని వారు ప్రవేశ పెట్టిన ఎకనామిక్ సర్వే 2003-2004 బుక్‌లో ఒక రకంగా, ఈ అసెంబ్లీలో మరొక రకంగా ఆన్సర్ చేయడంలో ఆంతర్యమేమిటో చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య ః  అధ్యక్షా, దీంట్లో నా సొంత కవిత్వం గాని, సొంత డేటా గాని లేదు.  కేంద్రంలో వున్న ఎన్‌డిఏ ప్రభుత్వం ఒక సిస్టంను ప్రవేశపెట్టారు.  దాన్ని కొన్ని రాష్ట్రాలలో అమలు చేశారు, కొన్ని రాష్ట్రాలు అమలు చేయలేదు.  గతంలో మన రాష్ట్రంలో ఈ స్లై సింగ్ మెథడ్  ద్వారా క్యాలిక్యులేట్ చేసి పెట్టారు.  ఇది నేను వచ్చిన తర్వాత చేసినటువంటి క్యాలిక్యులేషన్ కాదు.  దానికి దీనికి మధ్య పెద్ద  వ్యత్యాసం లేదు.  కొన్ని రాష్ట్రాలలో చేయని మాట నిజమే .  అధ్యక్షా, మనోహర్‌గారు ఒక విషయాన్ని అడిగారు. నా దగ్గర 2002–2003 కు సంబంధించి క్విక్ ఎస్టిమేషన్స్ వున్నాయి.  జిఎస్‌డిపి 92755 అంటే గ్రోత్ రేటు 2.43 శాతం, అలాగే దేశ స్థాయిలో  13,18,321, పర్సేంటేజ్ వైజ్ గా గ్రోత్ రేటు  3.98 వుంది.  మన రాష్ట్రంలో  జిఎస్‌డిపి గ్రోత్ రేటు 2.43 శాతం వున్న మాట వాస్తవమే.

## నిమ్స్ స్థాయి పెంపుదల

**ప్రశ్న నెం . 174(585)**

**శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి** (మలక్‌పేట)–గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

ఎ)  నిజామ్స్ వైద్య విజ్ఞాన సంస్థను క్రొత్త ఢిల్లీ లోని ఎయిమ్స్(అఖిల భారత  వైద్య విజ్ఞాన సంస్థ) స్థాయికి అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదనలు ఏమైనా ప్రభుత్వం వద్ద వున్నాయా?

బి)  ఇందుకోసం ప్రభుత్వం రూ. 100 కోట్లను మంజూరు చేసిన విషయం వాస్తవమేనా?

సి)  అయితే, ఎప్పటిలోగా దానిని పూర్తి చేయడమవుతుంది?

**ముఖ్యమంత్రిగారి తరపున ఆర్థిక మరియు శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి(శ్రీ కె. రోశయ్య)ః**

ఎ) అవునండీ.

బి,సి)  లేదండీ.  నిమ్స్‌ను ఎయిమ్స్ స్థాయికి పెంచేందుకు రూ. 100 కోట్ల సహాయాన్ని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి  వ్రాయడమయింది.  కేంద్ర ప్రభుత్వం ఎలాంటి మొత్తాన్ని ఇంతవరకు మంజూరు  చేయలేదు. ప్రాజెక్టును ఇంకనూ ప్రారంభించవలసి వుంది.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి ః  అధ్యక్షా,  ఈ నిమ్స్‌ను ఎయిమ్స్ స్థాయికి అప్‌గ్రేడ్ చేస్తున్నామని, దీనికిరూ. 100 కోట్లు ఇస్తున్నామని  డిసెంబర్, 2003లో చాలా క్లియర్‌గా చెప్పారు.  ఈవిధంగా దేశంలో పన్నెండ్ హాస్పిటల్స్‌ను  ఎయిమ్స్ స్థాయికి అప్‌గ్రేడ్ చేస్తున్నామని, దీనికి సంబంధించి ఒక్కొక్క హాస్పిటల్‌కు రూ. 100 కోట్లు ఇస్తున్నట్లుగా,  ఈ చర్యను ప్రధానమంత్రిగారే తీసుకోమన్నారని  చెప్పారు.  ఇదంతా ఎన్నికల ముందు జరిగింది.  ఆరోజు కేంద్రంలో హెల్త్ మినిస్టర్‌గా వున్న సుష్మా స్వరాజ్ గారు నిమ్స్‌కు వచ్చి  దాన్ని ఎయిమ్స్ లెవెల్‌కు అప్‌గ్రేడ్ చేస్తున్నామని చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది.  దీనికి సంబంధించిన ఫండ్స్‌ను ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుకు ఇవ్వకుండా కేంద్రంలో వుండే  వైద్య వసతి సంస్థ నుంచే నేరుగా కార్యక్రమాలు చేపట్టి  అన్ని వసతులు కల్పిస్తామని  విపరీతమైన ప్రచారం చేశారు, విపరీతంగా చెప్పారు.   ఈ రాష్ట్రంలో నిమ్స్ తప్ప మరే హాస్పిటల్ కూడా ఈ విధంగా పని చేయదు, చాలా బ్రహ్మాండంగా చేస్తామన్నారు.  ఈ నిమ్స్‌లో ఇప్పటికే కోట్ల రూపాయల అవినీతి జరుగుతోంది, ఇక అవినీతికి ఇక్కడ ఫుల్‌స్టాప్ పెడతారని అనుకున్నాం .   అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం .  మన   ఆరోగ్యానికి సంబంధించిన,  ఆంధ్రప్రదేశ్ పేద ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన విషయం .  నిమ్స్‌లో కోట్ల రూపాయల అవినీతి జరుగుతోంది.  ఏది కొన్నా, ఇంజక్షన్ కొన్నా, టేబుల్ కొన్నా, బెడ్‌షీట్ కొన్నా, మంచం కొన్నా కోట్ల రూపాయల అవినీతి అక్కడ జరుగు

తోంది. ఎన్నికల ముందు ఆరోజు నిమ్స్‌ను ఎయిమ్స్ స్థాయికి మార్చడానికి వంద కోట్ల రూపాయలు ఇస్తున్నట్లుగా కేంద్ర మంత్రి గారు వచ్చి ప్రచారం చేస్తే, ఈరోజు ఇక్కడ మంత్రిగారు సమాధానం చెబుతూ 'లేదండీ' అంటున్నారు. అటు వంట పుడు మరి ఇది ప్రచారం కోసం చేశారా? ప్రజల కోసం చేశారా? ఎందుకోసం లేదని ఈరోజు మంత్రిగారు సంకేతాలు ఇచ్చారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా తమరు ఒకసారి ప్రశ్నను చూడండి. నిజామ్స్ వైద్య విజ్ఞాన సంస్థను క్రొత్త ఢిల్లీ లోని ఎయిమ్స్(అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ) స్థాయికి అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదనలు ఏమైనా ప్రభుత్వం వద్ద వున్నాయా? అంటే 'అవునండీ ' అని సమాధానం చెప్పాను. అలాగే – ఇందుకోసం ప్రభుత్వం రూ. 100 కోట్లను మంజూరు చేసిన విషయం వాస్తవమేనా? అంటే లేదని చెప్పాను. అంతేగాని ప్రాసెస్‌లో లేదని చెప్పలేదు. ప్రధానమంత్రి స్వాస్థ్య సమాఖ్య యోజన ప్రోగ్రాము క్రింద కేంద్ర ప్రభుత్వం దేశంలో ఆరు హాస్పిటల్స్‌ను అప్‌గ్రేడ్ చేయడానికి ప్రయత్నం చేస్తోంది. అవి 1) గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, జమ్మూ–కాశ్మీర్ 2) నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్, 3) కెఎపి విశ్వనాథం గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, తిరుచిరాపల్లి, తమిళనాడు, 4) కలకత్తా మెడికల్ కాలేజ్ హాస్పిటల్, కలకత్తా, వెస్ట్ బెంగాల్, 5) రాజేంద్ర ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, రాంచి, జార్ఖండ్, 6) సంజయ్‌గాంధీ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, లక్నో . ఈ ఆరు హాస్పిటల్స్‌ను ఒక ప్రోగ్రాము క్రింద అప్‌గ్రేడ్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించి దానిపై మార్చి 26, 2004 నాడు సంబంధిత రాష్ట్ర ప్రతినిధులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో చర్చించి పాజిటివ్‌గా నిర్ణయాలు తీసుకున్నారు. మాకున్న సమాచారం ప్రకారం ప్లానింగ్ కమిషన్ కూడా దీన్ని క్లియర్ చేసిందనే మాట విన్నాను. అయితే మొన్న బడ్జెటులో ఈ అప్‌గ్రెడేషన్‌కు సంబంధించి ఫండ్స్ ప్రొవైడ్ చేస్తారేమోనని చాలా మంది ఆశించారు. బహుశా ప్రాసెస్ కంప్లీట్ కాలేదు కాబట్టి బడ్జెటులో ప్రొవిజన్స్ పెట్టలేదని నేను భావిస్తున్నాను. అయితే బడ్జెటులో ప్రొవిజన్ లేనంత మాత్రాన during the course of the year, ప్లానింగ్ కమిషన్ క్లియర్ చేసిన తర్వాత కేంద్ర ప్రభుత్వం తగినంత మేరకు నిధులు మంజూరు చేయడంలో ఎలాంటి అవరోధం, అడ్డంకి గాని పద్ధతుల్లో తప్పు గాని వుండదు. Hopefully, we will get it. నిమ్స్ అప్‌గ్రెడేషన్‌కు కేంద్ర ప్రభుత్వం తప్పని సరిగా మన నిధులు ఈ సంవత్సరం మంజూరు చేస్తుందని ఆశిస్తున్నాం . ఆ దిశలో ప్రయత్నం చేస్తున్నాం, కేంద్రప్రభుత్వంలో కొత్తగా మన రాష్ట్రం నుంచి మంత్రి అయిన వారున్నారు, వారికి కూడా చెప్పడం జరిగింది. We will make every effort.

ఉ.9.40

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు ప్రయత్నం చేస్తామన్నారు. చాలాబాగుంది. ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. కాని మంజూరు కాకముందే మంజూరు అయినట్టుగా ఎన్నికల ముందు ప్రచారం కోసం ప్రారంభించారా? పత్రికలలో చాలా క్లియర్‌గా వచ్చింది.

(అంతరాయం)

ఈ రాష్ట్రంలో ప్రచారం కోసం చాలా కార్యక్రమాలు ఇలాగే ఎన్నికల ముందు పద్ధతి లేకుండా మంజూరు లేకుండా ప్రారంభించనటువంటివి చాలా ఉన్నాయి. ఎందుకోసం ఈ కార్యక్రమాలను ప్రారంభించారు? ఎందుకు ఇవ్వలేకపోయారని మంత్రిగారిని అడిగాము.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, నిమ్స్ అప్‌గ్రెడేషన్‌కు సంబందించినంత వరకు ఎన్నికల ప్రచారం కోసం చేసినది కాదు. సుష్మాస్వరాజ్‌గారు వచ్చినప్పుడు డెవలప్ చేస్తామనే అన్నారు. అది స్టార్ట్ అయింది. కొన్ని మెటీరియలైజ్ కానివి ఉన్నాయి.

ఆమెగారు చేసిన ప్రకటన కార్యరూపం దాలుస్తుంది. తరువాత ప్రాసెస్ కమెన్స్ అయింది. మామూలుగా అనేక ప్రోగ్రామ్స్‌లాగే ఇది కూడా ఎన్నికల మాటగా మిగిలిపోతుందనే భయం అక్కరలేదు. అప్‌గ్రెడేషన్‌కు సంబంధించిన ఆర్థిక తోడ్పాటు వస్తుంది.

## ఎ.పి.బి.సి.ఎల్.లో లేబుల్ రిజిస్ట్రేషను నిలుపుదల

ప్రశ్న నెం .175(85 – జెడ్)

శ్రీ జి. ముకుందరెడ్డి (పెద్దపల్లి)– గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ. కొన్ని మద్యం కంపెనీల లబ్ది కోసం ఎపిబిసిఎల్‌లో లేబుల్ రిజిస్ట్రేషన్‌ను తాత్కాలికంగా ఆపివేసిన విషయం వాస్తవమేనా?
ఆ. లేబుల్ రిజిస్ట్రేషన్‌ను ఆపు చేసినందున ఒకే ఒక కంపెనీ లబ్ది పొందిన విషయం కూడా వాస్తవమేనా?
ఇ. అయితే, ఈ పరిస్థితికి బాధ్యులైన ముఖ్య అధికారులను గుర్తించి, వారిపై చర్య తీసుకోవడం జరిగిందా?

**ముఖ్యమంత్రిగారి తరపున వ్యవసాయ శాఖామాత్యులు (శ్రీ కె.రఘువీరా రెడ్డి)**

అ. లేదండీ.
ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జి. ముకుందరెడ్డి: అధ్యక్షా, బ్రేవరీస్ కార్పోరేషన్ ఎన్నికల సమయంలో ఏప్రిల్, మే, జూన్ నెలల్లో లేబుల్స్ రిజిస్ట్రేషన్‌ను నిలిపి వేయడం వల్ల ప్రభుత్వ రాబడి తగ్గడమే కాకుండా వినియోగదారులకు అధిక భారం పడడం జరిగింది. బ్రేవరీస్ కార్పోరేషన్‌లో 2.6 లేబుల్ రిజిస్ట్రేషన్ రూల్సు ప్రకారం ఏ కంపెనీ అయినా ప్రతి బ్రాండుకు రు.2 లక్షలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉంది. ఉదాహరణకు ఒ కేటగిరిలో కేసుకు రు.230 లు ఉంటే ఎ క్యాటగిరీ వారు రు.300లు ఉన్నా దానిని చెల్లించకపోవడం వల్ల కేవలం 1, 2 బ్రాండ్సు మాత్రమే అమ్మడానికి అవకాశం లభించడం వల్ల ప్రభుత్వానికి ఆదాయం తగ్గింది. ఇటీవల కొన్ని రోజుల క్రితం రు.350 రేటు అప్రూవల్ చేయడం జరిగింది. వాస్తవాలు బయటికి రావాలంటే మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఏప్రిల్ , మే, జూన్ నెలల్లో జరిగిన అమ్మకాలకు సంబందించిన ఏ బ్రాండ్ ఎంత అమ్మిందో పరిశీలిస్తే దీనిలో జరిగిన అవకతవకలు బయటికి వస్తాయి. దీనికిఏ అధికారులు కారకులో నిర్ధారించే అవకాశం ఉంటుంది. ఆ నెలల్లో జరిగిన బ్రాండు వైజ్ సేల్స్‌ను పరిశీలించి ఆ అధికారులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని అడుగుతున్నాను.

శ్రీ కె.రఘువీరారెడ్డి: లేబుల్ రిజిస్ట్రేషన్ అపారని గౌరవ సభ్యులు అన్నారు. ఏప్రిల్ నెలలో 14 లేబుల్సు, మే నెలలో 23 లేబుల్సు, జూన్ నెలలో 11 లేబుల్సు రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. కొన్ని కంపెనీలకు లాభం జరిగిందని అన్నారు. మెక్‌డోవెల్ కంపెనీ ఒ క్యాటగిరీలో సేల్స్ –71 శాతం ఉంటే ఎ క్యాటగిరీలో 72 శాతం పెరిగింది. అనాబ్ షాహెబ్ అనే కంపెనీ ఒ క్యాటగిరీలో సేల్స్ –71 శాతం ఉంటే ఎ క్యాటగిరీలో 88 శాతం ఉంది. అరోమా కంపెనీకి సంబందించి ఒ క్యాటగిరీలో సేల్స్ –51 శాతం ఉంటే ఎ క్యాటగిరీలో 243 శాతం పెరిగింది. కొన్ని కంపెనీలకు లబ్ది కలిగిందని కాదు. అన్ని కంపెనీలలో ఒ క్యాటగిరీకి సంబందించి సేల్స్ తగ్గాయి. ఎ క్యాటగిరీ సేల్స్ పెరిగాయి. ఓవరాల్‌గా ఒ క్యాటగిరీ సేల్స్ తక్కువయ్యాయి. ఏప్రిల్‌లో 10.58 లక్షల బాక్సులు బ్రేవరీస్ కార్పోరేషన్‌కు సప్లై చేస్తే, మే నెలలో 9.33 లక్షల బాక్సులు మాత్రమే వారు సప్లై చేశారు. జూన్ నెలలో 5.24 లక్షల బాక్సులు మాత్రమే సప్లై చేయడం జరిగింది. బ్రేవరీస్ కార్పోరేషన్ నుండి జూన్ 23న నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ విధంగా ఎందుకు చేస్తున్నారని, సప్లై చేయమని అడగడం జరిగింది. అన్ని కంపెనీల రెక్టిఫైడ్ స్పిరిట్ రేట్లు బాగా పెరిగాయి. మొలాసిస్

రేట్లు బాగా పెరిగాయి. దీనిని సరఫరా చేయలేని స్థితిలో ఉన్నామని రిప్రజెంట్ చేశారు. జనవరి నెలలో రెక్టిఫైడ్ స్పిరిట్ ధర రు.16లు, ఏప్రిల్‌లో రు.20లు, జూన్ నెలలో రు.27లు, ఈ రోజు రు.30లు అయింది. అంటే రేటు డబుల్ అయింది. మొలాసిస్ జనవరి నెలలో ధర రు.1100 ఉంటే ఏప్రిల్‌లో రు.2700లు, జూన్ నెలలో రు.4,500, ఈ రోజు రు.4,800లు అయింది. డిపార్ట్‌మెంట్ నుండి నోటీసు ఇవ్వడం వల్ల 5.24 లక్షలు బాక్సులు అయినా ఇవ్వగలిగారు.
ఉ 9.50

అదే విధంగా అ కేటగిరిలో కూడా రెండు రకాలు వున్నాయి. దానిలో తక్కువ ధరలు, ఎక్కువ ధరలని రెండు కేటగిరీలు వున్నాయి. ఈ రోజున మీకు ఇదివరకే ఇచ్చిన సమాచారం ప్రకారం అ కేటగిరిలో 48 బ్రాండ్స్‌ను, లేబుల్స్‌ను రిజిష్టర్ చేయడం జరిగింది.

శ్రీ జి. ముకుంద రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానంలోనే వారు కేటగిరిలో వున్నటువంటి మైనస్‌కు, అ కేటగిరిలో ఎక్కువ సేల్స్ జరిగాయని చెప్పడం జరిగింది. నేను కూడా అదే విషయం వారిని ప్రశ్నిస్తున్నాను. వారు నిశితంగా, ఇంకా లోతుగా పరిశీలించాలని, ఈ విధంగా జరిగినటువంటి అవకతవకలలో కొంతమంది అధికారులు కావాలని అవకతవకలకు పాల్పడినట్లు సమాచారం వుంది. వారు ఆ ఫైల్స్‌ను నిశితంగా పరిశీలించి ఏ విధంగా అయినా చర్యలు తీసుకొనడానికి సిద్ధముగా వున్నారా, లేదా అని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ యన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఇప్పటికైతే మావద్ద వున్న సమాచారం ప్రకారం ఏమైనా అవకతవకలు జరిగినట్లు ధృవపడడం లేదు. గౌరవసభ్యులు ఏవైనా ఆధారాలతో స్పెసిఫిక్‌గా సమాచారం ఇచ్చినట్లయితే ఖచ్చితంగా దాని గురించి మేము ఎంక్వయిరీ చేయడం జరుగుతుంది.

## పురపాలక సేవల ప్రయివేటీకరణ

ప్రశ్న నెం.176(167)

శ్రీ ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు), శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి (రాపూర్)– గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) మునిసిపలు సర్వీసులను ప్రయివేటీకరించే విషయం వాస్తవమేనా?
బి) అయితే, వాటి వివరాలేమిటి?

**మునిసిపలు పరిపాలన శాఖ మంత్రి ( శ్రీ కోనేరు రంగారావు ):**

ఎ) లేదండీ. కొన్ని మునిసిపలు పనులను బయటివారికి అప్పగించడమైంది.
బి) ముఖ్యంగా పారిశుద్ధ్య పనులను బయటి వారికి అప్పగించడం జరిగింది. సుమారు 98 మునిసిపాలిటీలలో బయటి వారికి అప్పగించిన పారిశుద్ధ్య పనులు 25 శాతం నుండి 75 శాతం వరకు వున్నాయి. హైదరాబాదు, గుంటూరు, విజయవాడ, కర్నూలు మునిసిపలు కార్పోరేషన్లలో కూడా పారిశుద్ధ్య పనులను బయటి వారికి అప్పగించడమయింది.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : నమస్కారం అధ్యక్షా. అధ్యక్షా, సర్వీసెస్‌ను ప్రైవేటైజ్ చేస్తున్నారా అంటే లేదంటూనే బయటి వారికి అప్పగించారని మంత్రిగారు ఒప్పుకున్నారు. అసలు బయటివారికి అప్పగించడమంటే మంత్రిగారి దృష్టిలో ఏమిటో

తెలియజేయవలసిందిగా నేను కోరుతున్నాను. దాదాపు 98 మునిసిపాలిటీలలో అన్నారు. ఇంచుమించు అన్ని మునిసిపాలిటీలలో కూడా ఈ ప్రైవేటైజ్ జరిగిపోతుందనే మాటా వాస్తవం. ఒక్క పారిశుద్ధ్య కార్మికుల విషయంలోనే కాదు, కన్స్‌ల్టెన్సీస్ పేరుతో కూడా బయటి వ్యక్తులకు అప్పగించినందువల్ల నిధుల వ్యయం చాలా ఎక్కువ అవ్వుతుంది. అదే విధంగా డి.యఫ్.ఐ. డివిజన్‌లో ప్రైవేటు వ్యక్తులకు సర్వీసెస్ చేయడానికి, డిజైన్ గీయడానికి, జోన్స్‌వైజ్ చేసే మునిసిపాలిటీలలో కూడా కన్‌స్ట్రక్ట్ చేయడానికి చాలా ఎక్కువగా కన్స్‌ల్టెన్సీ ఫీజును వసూలుచేస్తున్నారు. నెల్లూరులో పారిశుద్ధ్యం అంతా ప్రైవేటైజ్ అయింది. వర్కర్స్ ఎక్కువ మందిని రిజిస్టర్‌లో రాసి ఆ నిధులన్నీ కూడా దుర్వినియోగం అయ్యేటటువంటి పరిస్థితి వుంది. అది కాకుండా ప్రైవేటు వాళ్లు చేస్తున్నందువలన పారిశుద్ధ్యం లోపిస్తుందనే మాటను మనం వాస్తవంగా ఒప్పుకోవలసిన అవసరముంది. ఆంధ్ర రాష్ట్రంలోని ఏ మునిసిపాలిటీలోనైనా చూస్తే ఈ రోజున పారిశుద్ధ్యం సరిగా వుందా, లేదా అనే మాట మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. అదే విధంగా టెక్నికల్ సర్వీసెస్ కొరకు బయటి ఇంజనీర్ల పైనే మనం ఆధారపడుతున్నాము. ప్రైవేటైజేషన్ యొక్క కన్స్‌ల్టెన్సీస్ సర్వీసెస్‌ను మన దగ్గర ప్రపంచ బ్యాంకు నిబంధనలకు లోబడి ఎవరికివ్వమంటే వారికి ఇచ్చే పరిస్థితి ఈ రోజున మన ముందు వున్నది. అలాంటి పరిస్థితిని ఈ రోజున మనం కొనసాగించవలసిన అవసరం లేదనేది అందరి అభిప్రాయం. ఆ అభిప్రాయాన్ని కూడా మీద్వారా నేను మంత్రిగారిని అడుగుతున్నాను. అటువంటి విధానాన్ని, అటువంటి దుబారా విధానాన్ని మీరు రద్దు చేస్తారా అని నేను అడుగుతున్నాను. దేనికోసమంటే మన దగ్గర వున్న పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంట్‌లో, పురపాలక సంఘ డిపార్టుమెంట్‌లో డిజైనర్స్, డిజైన్ చేసే డ్రాయింగ్ ఇంజనీర్స్, ఫీల్డ్ ఇంజనీర్స్ చాలా మంది వున్నారు. వాళ్లు వున్నదానివల్లనే మనకు అకౌంట్‌బిలిటీ వుంటుంది. బయటివారికి ఇచ్చినందువలన అకౌంట్‌బిలిటీ వుండదు. వీరి సేవలన్నీ దుబారా అవుతున్నాయని మా అభిప్రాయం. ప్రైవేట్ పరం చేయడం వల్ల ఒక విధంగా అపాయింట్‌మెంట్స్ లేకుండా పోయాయి. నూతనంగా మనం ఇవ్వవలసిన ఖాళీలను, రిటైరైన ఉద్యోగుల ఖాళీలలో కొత్త ఉద్యోగులను భర్తీ చేయకుండా పోయినటువంటి పరిస్థితి వుంది. ఈ సమయంలో నాకు వున్న అనుమానాన్ని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. త్రాగునీరు ప్రైవేటు పరం చేసే అవకాశం వుందా? ఉత్తరోత్రా అటువంటి ఆలోచన ఏదైనా ప్రభుత్వంలో వుందా? ఎందుకంటే ఈ రోజున మనం డ్రింకింగ్ వాటర్‌కు సెస్ కలెక్ట్ చేస్తున్నాము. మరలా కొనుగోలు చేయమంటే డబుల్ టాక్సింగ్ అవుతుంది. ఇప్పటికే మనం అడ్వాన్స్ టాక్స్ ప్రజల దగ్గర నుండి కలెక్ట్ చేస్తున్నాము. అటువంటి వాటిని మీరు అనుమతిస్తారా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. అదే విధంగా పారిశుద్ధ్య కార్మికులలో వాలంటరీ రిటైర్మెంట్ విధానాన్ని ఎందుకు రద్దు చేశారని అడుగుతున్నాను. రిటైరైన పారిశుద్ధ్య కార్మికులు, వారి ప్రావిడెంట్ ఫండ్ గాని, గ్రాట్యుటీ గాని కనీసం ఒక్క సంవత్సరం పాటు...

( అంతరాయం )

వాళ్లు చాలా పేద స్థితిలో వుంటారు. వాళ్ల దగ్గర అన్నీ అప్పులు వుంటాయి. ఈ అప్పులు కూడా వడ్డీలకు, తలకు మించిన వడ్డీలకు తీసుకువస్తారు. దీనికి కారణమేమిటంటే వారి శాలరీస్ సరిగా రాకుండా వుండడం ఒకటి. కాంట్రాక్టు ఎంప్లాయిస్‌కు ఒక్కొక్క మునిసిపాలిటీలో ఈ రోజున మూడు నెలల బాకీ వుంది. అదే విధంగా సొసైటీ ఎంప్లాయిస్‌కు నాలుగు నెలల బాకీ వుంది. పొదుపు లక్ష్మి గ్రూపులకు ఇచ్చినటువంటి సొసైటీలకు కూడా దాదాపు తొమ్మిది నెలలు బాకీ వున్నారు. వీటిలో ఏమైనా క్రమబద్ధీకరణ చేసే అవకాశం వుందా అని మీద్వారా మంత్రిగారి స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. నేను ఉపోద్ఘాతం ఎక్కడా చెప్పడం లేదు. అసలు పారిశుద్ధ్య కార్మికులకు పనిముట్లు ఏవీ అందడం లేదు. దీని వలన పారిశుద్ధ్యమంతా లోపిస్తుంది. బయటి వారని మంత్రిగారు తమ జవాబులో సెలవిచ్చారు. బయటివారు కాదండీ, ఇవన్నీ ఈ పనులన్నీ కూడా పురపాలక సంఘాలలో పనిచేసే ఉద్యోగులు, కౌన్సిలర్స్ తప్ప ఇంకొకరు ఎవరూ చేయరు. వెహికల్స్ సైతం బయటివారికి అప్పగిస్తున్నాము. వెహికల్స్‌కు కూడా నియంత్రణ లేదు. గతంలో ఒక కారు, ఒక జీపు వున్నచోట ఈ రోజున నాలుగు జీపులు, నాలుగు కార్లు వుంటున్నాయి. ఆరు ట్రాక్టర్లు వుండవలసిన చోట 10 ట్రాక్టర్లు పెడుతున్నారు. వీటిని మనం పెట్టుకొని బయటవారని, ప్రైవేటైజ్ అని అడ్డం పెట్టుకొని ట్రాక్టర్లు, జీపులు, కార్లు కానివ్వండి పబ్లిక్ మనీని ప్రైవేట్ పరం చేసుకుంటున్నారు. వీళ్లను ఏవిధంగా చూసుకుంటున్నారంటే ఏనుగు నాలుగు బండ్ల చెరకు తిని ఇంకా మన వైపు చాలా అమాయకంగా చూస్తుంది. అమాయకంగా చూస్తుందంటే ఇంకా దానికి

ఆకలవుతుందని అర్థం. నటన అనే దానిని చాలా బాగా చేస్తున్నారు. అదే విధంగా మునిసిపల్ ఉద్యోగుల ఖాళీలను రాష్ట్ర వ్యాప్తంగా ఎప్పటిలోగా భర్తీ చేస్తున్నారు? అదే విధంగా పట్టణాలు పెరిగాయి, సిటీస్ పెరిగాయి. దాని మూలంగా కావలసిన స్టాఫ్, వర్కర్స్‌ను ఏ విధంగా పెంచే అవకాశముందో తెలియజేయవలసిన అవసరముంది.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, గౌరవసభ్యులు రెండు చిన్న ప్రశ్నలు వేసేది వుందని గంభీరమైన ఉపన్యాసం చెబితే అన్ని సబ్జెక్ట్స్ మీద నేను సమాధానం చెప్పడం చాలా కష్టం. నాలుగైదు ప్రశ్నలు వేస్తే గాని దీనికి సమాధానం వస్తుంది. అయితే ఈ ప్రైవేటీకరణ అనేది కేవలం పారిశుద్ధ్యం మీద ప్రైవేటీకరణ చేశారు. కారణమేమిటంటే మునిసిపాలిటీలలో ఎక్కువ పర్మినెంట్ ఉద్యోగులను రిక్రూట్ చేసే అవకాశం లేదు గనుక రిక్రూట్‌మెంటే మీద బ్యాన్ వుంది గనుక పారిశుద్ధ్య అనేది చాలా ప్రధానమైన సమస్య గనుక, ఆ బ్యాన్ వున్నందువల్ల తాత్కాలికంగా మునిసిపాలిటీలలో పారిశుద్ధ్యాన్ని కాపాడవలసిన అవసరమున్నది.
ఉ.10.00

అధ్యక్షా, డ్వాక్రా గ్రూపులకు రికమండ్ చేయబడిన యూనియన్ల ద్వారా, సొసైటీల ద్వారా ఈ పారిశుద్య కార్యక్రమాన్ని ప్రైవేటీకరణ చేయడం జరిగింది. దీని వల్ల మునిసిపాలిటీలపై అధనంగా ఏ భారం పడదు. ఈ పారిశుద్య కార్యక్రమాల వల్ల దాదాపు 60 నుండి 70 శాతం మునిసిపాలిటీలకు ఆదాయం వస్తుంది. ఉదాహరణకు హైదరాబాద్ నగరంలో ప్రభుత్వం ద్వారా పారిశుద్య కార్యక్రమాలకు ఒక కోటి ఇరవై ఆరు లక్షల ఖర్చు అయితే, ప్రైవేటీకరణ వల్ల 18 లక్షలు మాత్రమే ఖర్చు అయ్యింది. ఈ విధంగా ప్రతి మునిసిపాలిటీలోనూ ఆదాయం పెరిగింది , వ్యయం తగ్గింది. దాని వల్ల వచ్చే నష్టం ఏమి లేదు. గౌరవసభ్యులు జీతాలు, ఫించన్లు, రిక్రూట్‌మెంట్ విషయాల గురించి అడిగారు. అది సెపరేట్‌గా అడిగినట్లయితే సరైన సమాచారం తీసుకొచ్చి వారికి అందజేయడం జరుగుతుంది.

శ్రీ ఎ. వివేకానంద రెడ్డి: అధ్యక్షా, పి.ఎఫ్, గ్రాట్యుటీ వేరే విషయాలు అయితే అయ్యిండొచ్చు కాని వెహికిల్స్ విషయం ఏమిటని అడుగుతున్నాను. వెహికల్స్ ఎన్నిగా పెడుతున్నారు? టౌన్ ప్లానింగ్, హెల్త్ సెంటర్స్ అవి కూడా అమలులోకి వస్తాయా! గతంలో 2 వెహికల్స్ ఎక్కడ, ఈనాడుండే 10 వెహికల్స్ ఎక్కడ! ట్రాక్టర్స్ పారిశుధ్యానికి గతానికంటే ఇప్పుడు ఎక్కువ అవుతుందంటే చాలా అన్యాయం. గతంలో కంటే ఇప్పుడు ఎక్కువ దోపిడీకి గురవుతుంది.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, వెహికిల్స్ కొరత వల్ల, వెహికిల్స్‌ని పారిశుధ్యం నిమిత్తం కాని వాటర్ సప్లై చేసే నిమిత్తం కాని దానిని తాత్కాలికంగా వాడుతున్నాము. దాని వల్ల అధనపు భారం లేదు. వెహికిల్స్ కొని డ్రైవర్స్‌ని పెట్టడం కంటే, ప్రైవేట్ వాళ్లకు కాంట్రాక్ట్ బేసిస్ మీద ఇవ్వడం వల్ల, వాటర్ సప్లై మరొక చోటికి తరలించడం వల్ల అధనపు భారం ఏమి పడడం లేదు. అది తప్పనిసరి కూడా. ఆ కారణంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించవలసిన పరిస్థితి ఏర్పడిందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

## ఖమ్మం జిల్లాలో చంద్రవంక వాగుపై వంతెన

ప్రశ్న నెం. 177(323)

సర్వశ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం), టి. వీరభద్రం(ఖమ్మం), కె. లక్ష్మణ మూర్తి(నాగూర్), ఎం. నర్శింహా(ఇబ్రహీంపట్నం), పాటూరు రామయ్య(గిద్దలూరు), నోముల నర్శింహయ్య, ఎం.ఎ. గఫూర్, జె. రంగారెడ్డి(మిపర్యాలగుడ), కె. వెంకట నర్సయ్య(మధిర) – గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః–

అ. ఖమ్మం జిల్లా, చింతూరు మండలంలోని తుమ్మూరు, చట్టీ గ్రామాల మధ్య చంద్రవంక వాగుపై వంతెనను నిర్మించాలన్న ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఆ. అయితే, వంతెనను ఎప్పుడు నిర్మిస్తారు?

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ జె.సి. దివాకర రెడ్డి)**

అ. అవునండీ, వంతెన మంజూరును కోరుతూ ఒక అభ్యర్థన ఉంది.

ఆ. పి.ఎం.జి.ఎస్.వై క్రింద ప్రస్తుత సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వానికి పంపించేందుకు పరిశీలించడమవుతుంది.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, చంద్రవంక వాగు భద్రాచలం నియోజకవర్గంలోని చింతూరు మండలంలో ఉంది. ఈ వాగు 30 గ్రామాల గిరిజన ప్రజలకు అడ్డంకిగా ఉంది. జూన్, జూలై, ఆగష్టు, సెప్టెంబర్ నాలుగు నెలలో వర్షాలు, వరదల వస్తే గిరిజనుల బాధలు వర్ణనాతీతం. ప్రతి సంవత్సరం ఇద్దరుముగ్గురు గిరిజనులు సంతకు వచ్చి లేదా మార్కెట్లకు వచ్చి ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ వాగు సంతకు, మార్కెట్లకు అతి సమీపంలో ఉంది, చత్తీస్ఘర్ రాష్ట్రం నుండి వంద కి.మి నుండి సబరి నది వద్ద ఈ వాగు కలుస్తుంది. ఈ వాగు రెండు మండలాల మధ్య ఉంది. ముప్పై గ్రామాల గిరిజనులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. కాబట్టి తక్షణమే నిధులు మంజూరు చేసి వంతెన నిర్మించాలని మంత్రి గారిని కోరుతున్నాను. ఈ విషయమై గతంలో ఎన్నో సార్లు కలెక్టర్ గారితో, అధికారులతో అనేక పర్యాలు చర్చించం జరిగింది అదే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం కూడా జరిగింది. కాని ఇంతవరకు వంతెన నిర్మాణానికి పూనుకోలేదు. కాబట్టి, మంత్రి గారు వెంటనే స్పందించి గిరిజనుల బాధలను దృ ష్టిలో పెట్టుకొని వంతెన నిర్మాణం చేపట్టాలని కోరుతున్నాను. ఇది ఎప్పటిలోగా ప్రారంభిస్తారు? ప్రతి సంవత్సరం మంత్రి గారిని అడగడం జరుగుతుంది. ఈ ప్రభుత్వమైనా తక్షణమే ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి: అధ్యక్షా, ఈ అభ్యర్థన 2002వ సంవత్సరంలోనే వచ్చింది. ఈ ప్రతిపాదన అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రభుత్వ హయాములోనే ఉంది. ఇది చాలా ముఖ్యమైన వంతెన. ఈ వంతెనకు కేవలం యాభై మీటర్సు అబౌట్ 70-75 లక్షలు ఖర్చు అవుతుంది. తప్పకుండా రాబోయే సంవత్సరం అంటే రేపు వేసవి కాలంలో ఈ వంతెనకు నిర్మాణానికి పనులు చేపడతామని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, మంత్రి గారు గిరిజన ప్రజల బాధలకు స్పందించి వెంటనే వంతెన నిర్మాణానికి పనులు చేపడతామన్నారు. అందుకు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు భవనాలు

ప్రశ్న నెం. 178( 622)

శ్రీ పి. విశ్వరూప్(ముమ్మిడివరం), శ్రీ కె. మురళీ మోహన్ (ఎచ్చెర్ల)– గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్ల అన్నింటికి స్వంత భవనాలు లేని విషయం వాస్తవమేనా;

ఆ. అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

ఇ. రాష్ట్రంలోని అన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు భవనాలను నిర్మించేందుకు ప్రభుత్వం వద్ద ఏవేని ప్రతిపాదనలు ఉన్నాయా?

**సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు(శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్):**

అ. లేదండీ, సాంఘిక సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న 2312 హాస్టళ్లలో 1266 హాస్టళ్లు స్వంతభవనాలను కలిగి ఉండగా, 1046 హాస్టళ్లను అద్దె భవనాలలో నిర్వహించడం జరుగుతున్నది.

ఆ. స్వంతభవనాలలో నిర్వహిస్తున్న 1266 హాస్టళ్లలో 848 బాలుర హాస్టళ్లు, 418 బాలికల హాస్టళ్లు స్వంత భవనాలు కలిగి ఉన్నాయి. అద్దె భవనాలలో నిర్వహిస్తున్న 1046 హాస్టళ్లలో 843 బాలుర హాస్టళ్లు, 203 బాలికల హాస్టళ్లు ఉన్నాయి.

ఇ. అన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్ల భవనాల నిర్మాణాన్ని దశలవారీగా చేరట్టాలని ప్రతిపాదించడమయింది.

శ్రీ కె. మురళీమోహన్: అధ్యక్షా, ఈనాడు చాలా హాస్టళ్లకు స్వంత భవనాలు లేవు. ఉన్న హాస్టళ్లలో చాలా తక్కువ రూమ్స్ ఉంటున్నాయి. రీడింగ్ రూమ్స్, బాత్‌రూమ్స్ ఉండడం లేదు. దాని వ ల్ల విద్యార్థులు చదువుకోడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం గురించి ప్రభుత్వం ఒకసారి ఆలోచించాలి. ఈ హాస్టళ్లలో మూడవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు 270/- రూపాయలు, ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకుంటున్న విద్యార్థులకు 330/- రూపాయలు స్కాలర్‌షిప్స్‌గా ఇవ్వడం జరుగుతుంది. ఈ స్కాలర్‌షిప్ భృతి సరిపోవడం లేదు, దీనిని పెంచే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉందా? బి.సి వెల్ఫేర్, ఎస్.సి వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థులు చాలాఅనారోగ్యంగా ఉంటున్నారు. వారి ఆరోగ్యం గురించి ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా? పి.హెచ్ డాక్టర్లు శనివారం, ఆదివారాలలో హాస్టల్స్ విజిట్ చేసి పిల్లల ఆరోగ్య విషయంలో శ్రద్ధ కనబరిచేలా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా అనారోగ్యం పాలవుతున్న విద్యార్థులకు ప్రభుత్వం తరపున రోజుకు ఒకగుడ్డు, 200 మి.లీ పాలు సప్లై చేసే యోచన ప్రభుత్వానికి ఉందా? విద్యార్థులకు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.
ఉ.10.10

శ్రీ డిఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, హాస్పటల్ భవనాలు పూర్తి కావాలి, ఛార్జెస్ సరిపోవడం లేదు అని అంటున్నారు. 3వ తరగతి నుంచీ 7 తరగతి వరకు గల పిల్లలకు రు. 270, 8 వ తరగతి నుంచీ 10వ తరగతి వరకూ ఉండే పిల్లలకు రు. 330 చొప్పున ఇస్తున్నాము. దీనిని కూడా పరిశీలిస్తామని చెబుతున్నాను. హాస్టల్స్‌లో పిల్లల ఆరోగ్యం గురించి చెప్పారు. ప్రతి నెలా 1వ తేదీ నుండి 3వ తేదీ వరకూ పిహెచ్‌సి డాక్టర్ వచ్చి, పిల్లల ఆరోగ్యం చెక్ చేస్తారు. ఫర్దర్‌గా వారికి ట్రీట్‌మెంట్ అవసరం అనుకుంటే, పి.హెచ్.సికు పంపుతారు. వారి రికమండేషన్ ప్రకారం ఆయా హాస్పటల్స్‌కు పంపుతారు. ఫస్ట్ ఎయిడ్ కోసం కిట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఆ కార్యక్రమ జరుగుతుంది. గౌరవ సభ్యుల వద్ద ఇంకా ఇన్ఫర్మేషన్ ఉంటే, ఇచ్చినట్లయితే దానిపై చర్య తీసుకుంటాము.

## బీడీ కార్మికులకు కనీస వేతనాలు

ప్రశ్న నెం. 179 (16)

శ్రీ కె. రాములు (మెట్‌పల్లి)–  గౌరవనీయులైన కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) బీడి చుట్టే కార్మికులు, బీడీ చెకర్‌లు, బీడి ప్యాకర్లకు ఆంధ్రప్రదేశ్‌లో కనీస వేతనాల చట్టానికి విరుద్ధంగా కనీస వేతనాల కన్నా తక్కువగా చెల్లిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) గత 5 సంవత్సరాలుగా కరీంనగర్ జిల్లాలోని బీడి కార్మికుల వేతనాలను, డి.ఎను పెంచని మాట కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, బీడీ కార్మికుల వేతనాలను ప్రభుత్వం ఎప్పుడు పెంచుతుంది?

**కార్మిక, ఉపాధి శాఖ మంత్రి (శ్రీ జి. వినోద్)ః**

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) 2004, జులై నెలలో సవరించిన వేతనాల ముసాయిదా ప్రకటనను ప్రచురించడమవుతుంది.

శ్రీ కె. రాములుః అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం. బీడీ కార్మికుల సమస్య మీద మంత్రిగారికి అధికారులు సరైన సమాచారం ఇవ్వనట్లుంది. ఆంధ్రజ్యోతిలో ఒక న్యూస్ ఐటెమ్ వచ్చింది.'' మారెప్ప మాట వినని గోపాల్, జె.సిని బేఖాతరు చేస్తున్న నాగిరెడ్డి..'' ఈ రకంగా వచ్చింది. పాదయాత్రలో ముఖ్యమంత్రిగారు ఆదేశించినా కూడా అధికారులు సరైన సమాధానం ఇవ్వకుండా చేస్తున్నారు. మొదటి ప్రశ్నకు లేదు అని సమాధానం ఇచ్చారు. బీడీ చుట్టే కార్మికులు, బీడి చెకర్‌లు, బీడి ప్యాకర్లకు ఆంధ్ర ప్రదేశ్‌లో కనీస వేతనాల చట్టానికి విరుద్ధంగా కనీస వేతనాల కన్నా తక్కువగా చెల్లిస్తున్న విషయం వాస్తవమా అంటే లేదు అన్నారు. అధికారులు ఇచ్చిన జవాబు మంత్రిగారు ఇచ్చారు. 2002, 25 ఫిబ్రవరిన తమరు ఒక ప్రశ్న అసెంబ్లీలో వేశారు. అప్పుడు గల మంత్రి బాబూ మోహన్ గారు '' రెండు నెలలలో వేతనాలు సవరిస్తాము'' అని అన్నారు. వేతన ఒప్పందం జరిగింది 2002లో. అప్పుడు మూడు నెలలు గడుస్తున్నా బీడీ కార్మికులకు యాజమాన్యాలు చెల్లించడం లేదు అని మీరు అడిగారు. పి.ఎఫ్, వైద్య సౌకర్యం, గృహ వసతి కావాలని, కనీస వేతనాలు చెల్లించాలని మీరు కోరారు. వారి సమస్యలు చర్చించడానికి అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చెయ్యాలని అప్పటి సి.ఎల్.పి నాయకుడు రాజశేఖర రెడ్డిగారు డిమాండ్ చేశారు. గత ఏడు సంవత్సరాల నుంచీ వేతనాలు సవరించలేదు. కనుకనే నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలలో కూడా బీడీ కార్మికులు ఆ ఎం.ఎల్.ఎను వోడించారు. బీడి కార్మికులు అనుకుంటే ఆ ఎం.ఎల్.ఎ ఓడిపోవడం జరుగుతుంది. కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలలో తెలుగు దేశం పార్టీకి వారు దూరమయ్యారు. దాని వల్లనే ఆ పార్టీ అభ్యర్థి ఓడిపోవడం జరుగుతుంది. మంత్రిగారిని అధికారులు మిస్‌లీడ్ చేశారు.

మిస్టర్ స్పీకర్ః ప్రశ్న అడగండి.

శ్రీ కె. రాములుః ప్రశ్న వాయిదా వేసి, రేపు ఉదయం పెట్టి, సరైన సమాధానంతో రావాలి. బీడీ కార్మికుల విషయంలో 33 నెలలు అయింది. రెండు సంవత్సరాల క్రితం నుంచీ కూడా కాలేదని అంటున్నారు. అప్పుడు మంత్రిగారు ఇచ్చిన ఎస్యూరెన్స్‌ను ఆయన నిలుపుకోలేదు. సరైన సమాధానం రాలేదు.

మిస్టర్ స్పీకర్ః మీకు ఏం కావాలో ప్రశ్న రూపంగా అడగండి.

శ్రీ కె. రాములుః ఎన్ని రోజులలో బీడీ కార్మికులకు వేతనాలు ఇస్తారు? బాబూమోహన్ గారి సమాధానంలా కాకుండా ఖచ్చితంగా ఎన్ని రోజులలో ఇస్తారో చెప్పాలి.

SRI G. VINOD: Mr. Speaker, Sir, as far as the minimum wages to the beedi workers in the state are concerned, it is a fact that they are being paid less wages by certain companies thereby they are put to a lot of discomfort. The previous government held a meeting with the Members as well as with the Managements of various private companies. There are certain private companies which are unregistered. We are looking into the implementation of minimum wages to these workers. We are at it. Minimum wage is a minimum necessity. We are accepting it. By July end, we will see that there will be some progress. Certain unregistered companies are telling that they are not in a position to pay the minimum wages to the beedi workers. We are investigating the matter and we will come back.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, ఒక సజెషన్. తెలుగులో చెప్పమనండి. బీడీ కార్మికుల ఇష్యూ. తెలుగులో మాట్లాడితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ః తెలుగులో చెప్పమంటున్నారు.

శ్రీ జి. వినోద్ః ఇది అవసరం ఉంది. అట్లాగే ఇవ్వవలసి వస్తుంది.

శ్రీ ఇ. దయాకర రావుః తెలుగులో చెప్పమనండి

శ్రీ జి. వినోద్ః ఇది రివైజ్ చేసిన తరువాత మేనేజిమెంట్‌తో మాట్లాడుతున్నాము. వారికి చాలా ఇబ్బందులు ఉన్నాయి. డబ్బు జనరేట్ అయితే ఇవ్వగలమంటారు. What we are doing is that we are going to revise the minimum wages by July end. రిజిస్టర్ అయిన కంపెనీలన్నీ మినిమం వేజెస్ అమలు చేస్తున్నారని అన్నారు. But, certain un-registered companies are not paying the minimum wages. They are under investigation. "The managements are paying very regularly" అని బాబూ మోహన్‌గారు చెప్పారని అన్నారు. We will investigate the matter and come back.

మిస్టర్ స్పీకర్ః చాలా మంది సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంత్రిగారూ మనం ఒక మీటింగ్ కన్విన్ చేద్దాము. సంబంధిత శాసన సభ్యులు ఉన్నారు. వారిని పిలిచి, మీటింగ్ పెట్టాలి. ఈ బీడీ కార్మికుల వ్యవస్థకు సంబంధం గల వారిని సమావేశానికి పిలవండి. మీకు ఫీడ్‌బ్యాక్ వస్తుంది. మళ్లీ ఒక నిర్ణయం తీసుకోడానికి సౌకర్యంగా ఉంటుంది.

SRI G. VINOD; Certainly Sir.

శ్రీ కె. రాములుః ఎప్పుడు పెడతారు?

మిస్టర్ స్పీకర్ః హౌస్ ఎండ్ అయ్యేలోగా మీటింగ్ పెడతారు. గం.9.30 తరువాత సింగిల్ సప్లిమెంటరీసే. మీ సలహాలు, రిప్రజెంటేషన్ అంతా చెప్పండి. మీటింగ్ ఇక్కడే పెట్టిస్తాము. తొందరలోనే పెడతాము. మంత్రిగారు, అధికారులు ఉంటారు. మీరంత ఒక నిర్ణయానికి రావచ్చును.

శ్రీ కె. రాములుః ఏ ం మెసేజ్ పోయింది అధ్యక్షా? అర్థం అయిందా? వారికి ఏదయినా హోప్ ఇచ్చామా? గత 8 సంవత్సరాల నుంచీ ఒక్క రూపాయి కూడా లేదు.

మిస్టర్ స్పీకర్: ఈ సెషన్ లోపల మంత్రిగారు మీటింగ్ పెడతారు. I will call. I will convene a meeting. మంత్రిగారు ఉంటారు. అధికారులు ఉంటారు. బీడీ వ్యవస్థతో సంబంధం గల శాసన సభ్యులను పిలుస్తాము.

శ్రీ కె. రాములు: 2002 లో అప్పుడు గల ప్రతిపక్ష నాయకులు, ఇప్పటి ముఖ్యమంత్రి గారు అఖిల పక్ష సమావేశం పెట్టాలని అడిగారు. దాని ప్రకారం ఏర్పాటు చేసి, బీడీ కార్మికుల వేతనాలు పెంచాలని సజెస్ట్ చేశారు. తరువాత బాబూమోహన్‌గారు సమావేశం ఏర్పాటు చేశారు. ఇంద్రకరణ్ రెడ్డిగారు, తమరు, నోముల నర్సింహయ్య గారు ఉన్నారు. కానీ ఇంతవరకూ అప్పుడు చెప్పింది అసలు కాలేదు. వెయ్యి బీడీలకు రు. 100 చొప్పున కూలీ పెంచడానికి గవర్నమెంట్ చేస్తుందా? యాజమాన్యం మీద ప్రెజర్ తెస్తారా? నిజామాబాద్, కరీంనగర్ ప్రాంతాలలో పర్యటించి, బీడీ కార్మికులకు న్యాయం చేస్తారా?

శ్రీ జి. వినోద్: రాములు గారు ఇచ్చిన సూచనలు మేము తీసుకున్నాము. సర్వే చేసి బేసిక్‌గా we will check witha the management. It is a very important issue. వారి డబ్బు రియలైజేషన్ ఎట్లా ఉంటుంది, వారి ఇబ్బందులేమిటి, మినిమం వేజెస్ ఎందుకు ఇవ్వలేదు అనేది మాట్లాడతాము. రు. 100 ఇవ్వాని అంటున్నారు. రు. 100 జనరేట్ చేస్తున్నారా, లేదా అనేది కూడా చూడాలి. The managements' apprehension is that they are not able to generate the money and certain companies have also been closed. At the moment Rs. 49.10 paise is being paid. in Zone I.
ఉ 10.20

మిస్టర్ స్పీకర్:– మినిస్టర్ గారు we will convey the meeting. ఈ సెషన్ అయ్యే లోపల మీటింగ్ పెడతాము. దానికి సంబంధించిన శాసన సభ్యులను కూడా పిలిపించి వారి అభిప్రాయాలను తెలుసుకుని ఆ తరువాత ఒక అభిప్రాయానికి రండి. ఇంద్రకరణ్ రెడ్డి గారు మీరు చెప్పవలసినవి కూడా ఆ మీటింగులో మాట్లాడవచ్చు. కూర్చోండి.

## గుంటూరు జిల్లాలోని తెనాలిడ్రైయిన్‌పై వంతెన

ప్రశ్న నెంబరు 180(526)

శ్రీ గాదె వెంకట రెడ్డి (బాపట్ల)– గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) మాచవరం నుంచి కల్లూరు రహదారి మీద గుంటూరు జిల్లా పిట్టలవారి పాలెం మండలం, కప్పలవారి పాలెం వద్ద గల తెనాలి మురుగు కాలువపై ఒక వంతెనను నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉందా?
ఆ) అయితే ఎపుడు ఆ పనిని నిర్వహిస్తారు?

**రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి ( శ్రీ జె. రామమోహన రావు):**

అ) అవునండీ.
ఆ) సి.ఆర్.ఎఫ్ క్రింద పనిని చేపట్టడమవుతుంది.

శ్రీ గాదె వెంకట రెడ్డి:- మాచవరం కల్లూరు రోడ్ హై వే రోడ్. ఇది మూడు నియోజక వర్గాలకు సంబంధించిన రోడ్డు. కానీ ఈ బ్రిడ్జి ఏదైతే హైవే మీద ఉన్నదో సెప్టెంబర్, 2003 లో కొలాప్స్ అయింది. దాని ఎస్టిమేషన్ కూడా రు.1.10 కోట్లకు వేశారు. అక్టోబరు, 2003 న ఎస్.ఇ గారికి పంపించారు. ఆ తరువాత ఎస్.ఇ గారు సి.ఇ గారికి 10.10.2003 న పంపించడం జరిగింది. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కొరకు వెయిట్ చేస్తున్నారు. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఎప్పుడు ఇస్తున్నారు? ఎంత టైమ్ లోపల టేకప్ చేస్తారు? సి.ఆర్.ఎఫ్ ఫండ్ అన్నారు. ఇది ఎప్పటి లోగా పూర్తి చేస్తారు?

శ్రీ జె. రామమోహన రావు:- ఆర్ అండ్ బి లో వేరే నిధులు లేనందువల్ల సి.ఆర్.ఎఫ్ నుంచి చేయాలనుకున్నాము. సెంట్రల్ రోడ్ ఫండ్ సంవత్సరానికి ఒక్కసారే అలాట్‌మెంట్ వస్తుంది. వీలయినంత త్వరలో ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము. ఫండ్స్ రాగానే within short time లో ఆ పని మొదలు పెట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తాము.

శ్రీ గాదె వెంకట రెడ్డి:- Within short time అంటే ఎప్పుడు?

శ్రీ జె. రామమోహన రావు:- ఫండ్స్ రాగానే 6 నెలల లోపు పని మొదలు పెట్టే కార్యక్రమం చేస్తాము. రు.1.10 కోట్లు ఇతర ఫండ్స్ నుంచి ఖర్చు పెట్టడానికి అవకాశం లేదు. కనీసం 6 నెలలు టైమ్ ఇస్తే సి.ఆర్.ఎఫ్ ఫండ్స్ నుంచి చేస్తాము. ఇప్పుడు కూడా పూర్తిగా రోడ్డు ఆగిపోలేదు. రెండు కిలోమీటర్లు ఎక్కువ అవుతుంది కాని ఆల్టర్నేటివ్ రోడ్ ఉంది. అందుకని కొంత సమయం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- They are awaiting for release of Central funds. అది రావాలి. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వాలి. It takes long time. ఎన్నో గ్రామాలకు ఇబ్బంది జరుగుతోంది. సంవత్సరం నాడు పడిపోయిన బ్రిడ్జి. సి.ఆర్.ఎఫ్ ఎందుకు? అది స్టేట్ హైవే. స్టేట్ గవర్నమెంట్ ఎందుకు ఇవ్వకూడదు? సెంట్రల్ గవర్నమెంట్‌కు సంబంధం లేదు.

శ్రీ జె. రామమోహన రావు:- దొమ్మవారి పాలెం నుంచి ఆల్టర్నేటివ్ రోడ్ రెండు, మూడు కిలోమీటర్లు దూరం అయినా ఉంది. ట్రాఫిక్ ఆగిపోలేదు. అందుకని కొంత సమయం తీసుకుంటున్నాము. ఒక హెడ్ లో కొన్ని రకాలు చేయవచ్చు, ఇంకో హెడ్ లో చేయకూడదు అని మనమే రూల్స్ ఛేంజ్ చేసుకున్నాము. ఎక్కువ సమయం అక్కర్లేదు. దయచేసి ఆ ఫండ్స్ వచ్చేవరకు కొంత సమయం ఇవ్వమని అడుగుతున్నాము.

Postponed Question No. 152 (533)

## నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాలువలకు నీరు విడుదల

ప్రశ్న నెం.152(533)

శ్రీ గాదె వెంకట రెడ్డి - గౌరవనీయులైన భారీ సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) నారుమళ్లు కోసం నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద కుడి, ఎడమ కాలువలకు నీటిని విడుదల చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా?

ఆ) ఈ ప్రాజెక్టు క్రింద డ్రైనేజీ సమస్యను, పరిష్కరించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా?

ఇ) అయితే వాటి వివరాలేమిటి?

**భారీసాగునీటి శాఖ మంత్రి (శ్రీ పి. లక్ష్మయ్య):**

అ) నాగార్జున సాగర్‌లో నీటి విలువ, నీటి మట్టాలు ఉన్నప్పుడల్లా సాగు కోసం నాగార్జునసాగర్ కాలువలలోకి నీటిని విడుదల చేయడమవుతుంది.

ఆ) నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద డ్రైనేజీ సమస్య పెద్దగా లేదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గాదె వెంకట రెడ్డి:- అధ్యక్షా, దీని విషయంలో I take one or two minutes more. 1954 సంవత్సరంలోతెలంగాణకు, ఆంధ్ర ప్రాంతానికి జరిగిన ఒప్పందం ప్రకారం ఈ ప్రాజెక్టు శంకుస్థాపన 1955 లో ఆనాడు జవహర్‌లాల్ నెహ్రూ గారు చేయడం జరిగింది. 1967 లో పూర్తి అయింది. దాదాపు నాగార్జునసాగర్ కుడి కాలువ క్రింద 11.74 లక్షల ఎకరాలు, ఎడమ కాలువ క్రింద 10.39 లక్షల ఎకరాలకు ఈ రకంగా సాగునీరు రావడానికి అవకాశం ఉంది. దీనిలో ప్రధానమైన విషయం ఏమంటే బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం సాగునీటికి సంబంధించి ఎక్కువ ఇంపార్టెన్స్ ఇవ్వాలని నిర్ణయం చేయడం జరిగింది. సాగునీటి పరిష్కారం అయిన తరువాత ఈ విద్యుచ్ఛక్తికి సంబంధించి ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. నానాగార్జున సాగర్ రిజర్వాయర్ కెపాసిటీ 263.6 టి.ఎమ్.సిలు. దీనిలో ఒక చిన్న విషయం ఉంది. కృష్ణా బ్యారేజ్‌కి కూడా 23.2 టి.ఎమ్.సిల వాటర్‌కు ఎలిజిబిలిటీ ఉంది. 1.50 వేల ఎకరాల సాగుకు ఉంది. దాని గురించి అంతకన్నా ఎక్కువ మాట్లాడదలదుకోలేదు. తరువాత బచావత్ అవార్డులో ఉన్న 13 వ అధికరణలో ఏమి ఉందంటే కృష్ణానది ప్రాంతంలో నీటిని ఉపయోగించే విధానాన్ని చర్చిస్తూ వ్యవసాయ రంగానికి మించిన ఉపయోగం లేకుండా విద్యుత్ ఉత్పత్తి కోల్ ద్వారా, ఆయిల్ ద్వారా, ఆటమిక్ ఎనర్జీ ద్వారా పెట్టుకుంటే శ్రీశైలం క్రస్ట్ గేట్స్‌కు సంబంధించి కొంత లింక్ ఉంది. నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్స్ కాని, శ్రీశైలం క్రస్ట్ గేట్స్ కాని 180 టి.ఎమ్‌సి లు వాటర్ సేవ్ చేసుకోవడానికి so that we will give water for irrigation purpose. అన్నది క్రస్ట్ గేట్స్‌కు అంగీకరించడం జరిగింది. దాని తరువాత టేల్‌పాండ్ కట్టాలని ఆలోచన ఉంది. టేల్ పాండ్ 21 కి.మీ నాగార్జున సాగర్ డ్యామ్ దగ్గర నుంచి బిలో డ్యామ్ కట్టుకోవడానికి 1984-85 లో అప్రూవ్ అయినా కూడా కట్టలేదు. దాని వల్ల ఎలక్ట్రిసిటీ ప్రొడక్షన్ చేసుకుని రీజనరేట్ చేసి మళ్లీ వాటర్ నాగార్జునసాగర్ డ్యామ్‌కి తీసుకువచ్చి దాని క్రింద కృష్ణా డెల్టాకు ఉపయోగపడేలా చేయాలని ఉంది. 1984-85 నుంచి కూడా ఈ టేల్‌పాండ్ కట్టలేదు. కాని వాటర్‌కు సంబంధించినంత వరకు ఒకసారి మనవి చేయాలనుకుంటున్నాను. సాగర్ రోడ్ 496 ఫీట్లు ఉంది. 496 ఫీట్లు ఉన్న ప్పటికీఇరిగేషన్‌కు ప్రీవియస్‌గా రిలీజ్ చేసింది క్లారిఫై చేస్తున్నాను. 1989-90 లో 499 అడుగులు ఉంది. 1992-93 లో499.70 అడుగులు, 1994-95 లో 509.60 అడుగులు ఉంది. అయితే 510 అడుగులు ఉంటేనే వాటర్ రిలీజ్ చేయాలి లేకపోతే చేయకూడదు అని అంటున్నారు. శ్రీశైలం లో 854 అడుగులు వచ్చేవరకు నీళ్లు వదలడం లేదు అంటున్నారు. ఈ ఫిగర్స్ ఒకసారి పరిశీలిస్తే నాగార్జునసాగర్ వాటర్ రిలీజ్ చేసినప్పుడు కృష్ణా వాటర్ డెల్టాలో మొట్టమొదట 1984-85 జూన్ 1 వ తే నుంచి జులై 15 వరకు రిలీజ్ చేశారు. అది క్రమేపీ పెరుగుతూ వచ్చింది. 1993-94 జులై 1 న గాని, 1995-96 ఆగస్టు 1 న గాని రిలీజ్ చేశారు. ఈ విధంగా డేట్స్ మారుతూ వచ్చాయి. ఆనాటి లెవల్స్ తీసుకున్నట్లయితే శ్రీశైలం డ్యామ్‌లో ఎప్పుడూ కూడా 854 గాని, 834 గాని అడుగుల నీటి మట్టం లేదు. ఒక్క 1992 లో 822 అడుగులు ఉంది. అంతకన్నా మించి లేదు. అందువల్ల డిఫికల్టీ లేదు వాటర్ రిలీజ్ చేయడానికి అన్న పాయింట్ రెయిజ్ చేయడానికి ఈ సమాచారం అంతా ఇవ్వవలసి వచ్చింది. ఎందుకు ఈ వాటర్ డెడ్ స్టోరేజ్ లెవల్‌కి పోవలసి వచ్చిందో ఆలోచించవలసిన అవసరం ఉంది. సాగునీటికి ప్రధానంగా అవకాశం ఇవ్వకుండా జనరేషన్ ఆఫ్ కరెంటుకు అన్‌సీజన్‌లో దాదాపు 400 టిఎమ్‌సి లు 2001-2002 లో ఎప్పుడైతే వాటర్ జరిగిందో అందువల్ల డెడ్ స్టోరేజ్ లెవల్‌కు పోయి వర్షాలు పడలేదు కాబట్టి రిజర్వాయర్‌లోకి రాకుండా ఉన్నందున కృష్ణాకు కాని, సాగర్‌కు గాని ఈ పరిస్థితి వచ్చింది.

Nagarjuna Sagar Canals were opened for irrigation on 01-09-02 and closed on 06-10-02 due to non availability of adequate water. The area developed in the above period was given wettings and saved the crop. N.S. canals were not opened for irrigation during the year 2003-04. Wettings were given for rain fed crop. ఎందుకు మనవి చేస్తున్నానంటే గత ప్రభుత్వం అనుసరించిన దూరదృష్టి లేని విధానం వల్ల అన్‌సీజన్‌లో, ఎండా కాలంలో 400 టిఎమ్‌సి లు శ్రీశైలం, నాగార్జున సాగర్‌లో ఏదైతే కరెంటు ప్రొడ్యూస్ చేశారో ఈ వాటర్ అంతా వేస్ట్ అయిపోయి తరువాత వర్షాలు పడకుండా సముద్రంలో కలవడం వల్ల రిజర్వాయర్ డెడ్ స్టోరేజ్ లెవల్‌కు పోయి ఈ పరిస్థితి వచ్చింది. ఇప్పుడు కూడా నేను మనవి చేస్తున్నాను. 499-497 ఉన్నప్పుడు కూడా కనీసం సాగర్ కెనాల్స్ క్రింద ఉన్న గ్రామాలకు మంచి నీళ్లు లేక ఇబ్బంది పడుతున్న వారు ఉన్నారు.

ఉ.10.30

కృష్ణా డెల్టాలో మంచినీరు లేని గ్రామాలు వున్నాయి. సాగర్ దగ్గర వున్న మంచినీరు లేని గ్రామాలకు, కృష్ణా డెల్టాలోని మంచినీరు లేని గ్రామాలకు నీరు వదలవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోబోతోందో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

డాక్టర్ పొన్నాల లక్ష్మయ్య: గౌరవసభ్యులు అడిగిన దానికి, నీటి నిల్వ సామర్థ్యం బట్టి, యిప్పుడున్న పరిస్థితులను బట్టి విడుదల చేసే విషయం ఆలోచన చేస్తామని చెప్పాము. ఈ విషయంలో ప్రజా ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం జరపడం జరిగింది. వారి కోరిక మేరకు ఏకాభిప్రాయంతో ఆశాజనకమైన నీటినిల్వలు వచ్చిన తరువాత ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటామని, సభ్యులు గుర్తు వుంచుకోవాలని కోరుతున్నాను. డ్రైనేజ్ విషయం కూడా సభ్యులు అడిగారు. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ చివరి దశ లోపల నాగార్జునసాగర్ రైట్ కెనాల్‌కు పూర్తి స్థాయిలో నీరు విడుదల చేసినప్పుడు మాత్రమే ఆయకట్టులో రిజనరేటెడ్ వాటర్ వల్ల, నల్లమడ డ్రెయిన్ వల్ల డ్రైనేజ్ ప్రాబ్లం ఏర్పడుతుంది. ప్రభుత్వం రు. 27 కోట్లతో పనులను చేపట్టడానికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ యివ్వడం జరిగింది. ఈ విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. నరేంద్రకుమార్(పొన్నూరు): అధ్యక్షా, ఈనాడు ఆంధ్ర డెల్టా ప్రాంతంలో రైతాంగం నీటి విడుదల గురించి ఆందోళన చెందుతున్న పరిస్థితులను మనం చూస్తున్నాము. మంత్రిగారు తమ సమాధానంలో , రైట్ కెనాల్‌లో కానివ్వండి లెఫ్ట్ కెనాల్‌లో కానివ్వండి స్టోరేజ్ లెవెల్స్ కంఫర్టబుల్‌గా వచ్చిన తరువాతనే నీరు వదలడం జరుగుతుందని చెప్పారు. నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ పరిధిలో వున్న రైతుల యొక్క అవసరాలను దృష్టిలో వుంచుకొని , నీరు ఏ లెవెల్‌కు చేరినప్పుడు మంత్రిగారు కంఫర్టబుల్ పొజిషన్ అనేది అంగీకరిస్తారు? రెండు – ఈనాడు త్రాగునీటి అవసరాలు తీవ్రంగా వున్నాయి. డెల్టా ప్రాంతంలోని చాలా గ్రామాల్లో, సముద్రతీర ప్రాంతాల్లో కూడా త్రాగునీటి అవసరాలు వున్నాయి. నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాల్వల క్రింద వున్న గ్రామాలలో కూడా త్రాగునీటి అవసరాలు వున్నాయి. లెఫ్ట్ అండ్ రైట్ కెనాల్స్‌కు గతంలో నీరు లిఫ్ట్ చేస్తే అక్కడున్న రైతాంగం యొక్క అవసరాలను తీర్చడానికి అవకాశం వుండేది అనే ఆలోచన వచ్చింది. ఆ విధంగా నీటిని లిఫ్ట్ చేసే అవకాశాన్ని పరిశీలిస్తారా? మూడు – ఇందాకే మంత్రిగారు చెప్పారు అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేశాము అని. ఆ సమావేశంలో ఒక వారం రోజుల తరువాత మరలా సమావేశమై పరిశీలన చేస్తాము అని చెప్పడం జరిగింది. నిన్న గాక మొన్న పేపర్లలో చూశాము. గౌరవ ముఖ్యమంత్రిగారి యొక్క నాయకత్వంలో అఖిల పక్ష నాయకులు అందరినీ కలుపుకొని ప్రధానమంత్రిగారిని కలవాలనే ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. అటువంటి ఆలోచన ప్రభుత్వం దగ్గర వుందా అని అడుగుతున్నాను. అదే విధంగా రాష్ట్రంలో సాగర్, డెల్టా ప్రాంతంలో వున్న రైతాంగం యొక్క అవసరాలను దృష్టిలో పెట్టుకొని, కేంద్ర ప్రభుత్వం ద్వారా ఒత్తిడి తీసుకువచ్చి, కర్నాటకలోని ఆల్‌మట్టి డ్యాంలో గత సంవత్సరం కంటే ఎక్కువ నీటి నిల్వలు వున్నందున, మనకున్న గుడ్ ఆఫీసెస్ ఉపయోగించి కొంత నీటిని విడుదల చేయించుకోవాలి. ఈ మేరకు గతంలో కూడా సూచన చేయడం జరిగింది. ఈ అసెంబ్లీలో అన్ని రాజకీయ పక్షాలు కలిసి ప్రభుత్వ పరంగా ఒక తీర్మానం చేస్తే బాగుంటుందని

గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. అందరం కలిసి, ప్రభుత్వపరంగా తీర్మానం చేసి కేంద్రప్రభుత్వం పైన ఒత్తిడి తెచ్చేవిధంగా చర్యలు తీసుకుంటారా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, ఇది చాలా ప్రధానమైన అంశం . దీనిలో భిన్నాభిప్రాయం లేదు. కృష్ణా పరీవాహ ప్రాంతంలో వున్న రైతాంగమంతా చాలా ఆందోళనతో వున్నారు. మంత్రిగారు కంఫర్టబుల్ లెవెల్స్ వచ్చిన తరువాత యిస్తామని అంటున్నారు. ఎక్కడెక్క డ ఏ లెవెల్స్ అనేది వారు క్లారిఫై చేస్తే బాగుంటుంది. శ్రీశైలంలో, సాగర్‌లో ప్రాజెక్ట్ లెవెల్స్ వేరు వేరుగా వున్నాయి. ఏ లెవెల్ వరకు నీరు వచ్చిన తరువాత వాటర్ రిలీజ్ చేస్తారు? మా సభ్యుడు చెప్పినట్లుగా పై నుండి వాటర్ వస్తే ఈ సమస్యకు పరిష్కారం ఏర్పడుతుంది. ఆల్‌మట్టిలో గత సంవత్సరం కంటే ఈసంవత్సరం నీటి నిల్వలు ఎక్కువగా వున్నాయి. వారు నారాయణపూర్‌కు ఆల్‌రెడీ నీరు రిలీజ్ చేయడం మొదలుపెట్టారు. హౌస్‌లో అన్ని రాజకీయ పార్టీలు కలిసి యునానిమస్‌గా తీర్మానం చేయవలసిన అవసరం వున్నది. మేము పేపర్ల ద్వారా చూశాము. గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ఆల్‌పార్టీ డెలిగేషన్ వెళ్లాలని ఆలోచన చేస్తున్నట్లుగా వార్తలు వచ్చాయి. దానికి మేము సహకరిస్తాము. యునానిమస్‌గా తీర్మానం చేసి, కేంద్రంపై ఒత్తిడి తీసుకొని వచ్చి తద్వారా కర్నాటక ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి నీరు రిలీజ్ చేయించుకోవలసి వున్నది. కేంద్రంలో, కర్నాటకలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వాలే వున్నాయి. సోనియా గాంధీ, ఇతరులు నెగోషియేట్ చేస్తే యిదేమీ పెద్ద సమస్య కాదు. కర్నాటక వారు వాటర్ రిలీజ్ చేసే విధంగా ఒక తీర్మానం మనం ఖచ్చితంగా చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రోశయ్యగారు, ఇతర మంత్రులు సభలోనే వున్నారు. ఇది యింపార్టెంట్ యిస్యూ అయినందున ఒక తీర్మానం పెడితే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ జులకంటి రంగారెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు తమ సమాధానంలో వాటర్ లెవెల్ డ్యాంలో వున్నప్పుడు మాత్రమే , నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాల్వలకు నీరు రిలీజ్ చేయడం జరుగుతుందని చెప్పారు. కనీసం 510 మీటర్స్ లెవెల్‌కు నీరు నాగార్జునసాగర్‌లో మెయిన్‌టెయిన్ చేయాలని నిపుణుల కమిటీ, టెక్నికల్ ఇంజినీర్స్ అనేకసార్లు సూచనలు చేయడం జరిగింది. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ అనేది యిరిగేషన్ ప్రాజెక్ట్ మాత్రమే. దాన్ని పవర్ ప్రాజెక్టుగా కూడా తీసుకురావడం జరిగింది. పవర్ జెనరేషన్ కొరకు డెడ్ స్టోరేజ్ నీటిని కూడా తీసుకొని యిష్టం వచ్చినట్లు నీటిని వాడారు. నీరు వృధాగా పోయి ప్రకాశం బ్యారేజ్ ద్వారా సముద్రంలో కలవడం జరిగింది. దూరదృష్టితో, యిరిగేషన్ యొక్క ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకోకుండా, వచ్చే నీటిని నాగార్జునసాగర్ డ్యామ్‌లో నిల్వ చేయకుండా యిష్టం వచ్చినట్లు పవర్‌కు వాడడం వల్ల ఈ పరిస్థితి వచ్చింది. ముఖ్యమంత్రిగారి సమక్షంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో అందరం కలిసి ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. '' వారం రోజుల వరకు వేచి చూద్దాము. వచ్చే వాటర్‌ను బట్టి నిర్ణయం తీసుకుందాము'' అనుకోవడం జరిగింది. ఈనాడు మంచినీరు పేరుతో కొంతమంది నీరు కావాలని అడుగుతున్నారు. మంచినీరు అవసరమో, కాదో జిల్లా కలెక్టర్ల నుండి రిపోర్టులు తెప్పించుకొని , వారి రిపోర్టులను బట్టి పరిశీలించండి. మంచినీటి పేరుతో ఉన్న నీటిని రిలీజ్ చేసి , డ్యామ్‌ను ఖాళీ చేసి , నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాల్వలకు అన్యాయం చేసే విధానం చేయకండి. గత మూడు సంవత్సరాలుగా కుడి, ఎడమ కాలువలకు నీరు లేక పంటలు పండక, పనులు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఆకలిచావులకు గురిఅవుతున్నారు. కుడి, ఎడమ కాల్వల క్రింది రైతాంగం , ప్రజలు భరించే పరిస్థితిలో లేరు. కాబట్టి గౌరవసభ్యులు కోరినట్లు అఖిల పక్షం ద్వారా కర్నాటక ప్రభుత్వం మీద ఒత్తిడిని తీసుకువచ్చి , కేంద్ర ప్రభుత్వం దగ్గరకు వెళ్లి, శాసనసభలో తీర్మానం చేసి , అందరం కలిసి పట్టుపట్టి కొంత వాటర్ అయినా రిలీజ్ చేయించుకునే ప్రయత్నం చేస్తే , నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాల్వలకు నీరు అందే అవకాశం వుంటుంది. సాగర్ డ్యామ్‌లో వాటర్ లెవెల్ ఎక్కువ వుంటేనే ఎడమ కాలువకు నీరు అందుతాయి. క్రిందికి వదిలినా, పవర్‌కు తీసుకున్నా ఎడమ కాలువ క్రింది రైతాంగానికి నీరు అందదు. ఖచ్చితంగా 510 మీటర్స్ లెవెల్ మెయిన్‌టెయిన్ చేయవలసి వుంటుంది.

శ్రీమతి యం . పద్మా దేవేందర్‌రెడ్డి(రాయంపేట) : కాలువలలో పూర్తి స్థాయిలో నీటిని వొదిలితేనే డ్రైనేజ్ సమస్య ఉత్పన్నం అవుతుంది. ఎడమ కాలువ ఆయకట్‌లో డ్రైనేజ్ సమస్య ఉత్పన్నం కావడం లేదు అంటే , నీరు వొదలడంలేదు అనేది వాస్తవం . నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ క్రింద వున్న గ్రామాలకు కుడి, ఎడమ కాలువల ద్వారా నీటిని విడుదల చేసే ప్రతిపాదన వుందా అంటే ' వుంది' అని చెప్పారు. ఎడమ కాలువ ద్వారా 132 టియంసి విడుదల చేసే ప్రతిపాదన వుంది. అందులో ఎంత టియంసి విడుదల చేస్తున్నారు? దీనిమీద ఏమయినా చర్యలు చేపడుతున్నారా?

**ఉ.10.40**

శ్రీమతి ఎ.ఉమా మాధవరెడ్డి (భువనగిరి): అధ్యక్షా, నాగార్జునసాగర్ ప్రాజెక్టు మీద ఎ.ఎమ్.ఆర్. ప్రాజెక్టు ఉంది. ఎ.ఎమ్.ఆర్. ప్రాజెక్టు కింద అనేక తాగునీటి చెరువుల స్కీమ్స్ ఉన్నాయి. ఈ సంవత్సరం నల్గొండ జిల్లాలో పెద్దగా వర్షాలు లేక ప్రజలు తాగునీటికి చాలా ఇబ్బంది పడుతున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో 511 అడుగుల లెవల్‌ను మేయిన్‌టేయిన్ చేసినపుడే ఈ తాగునీటి చెరువులన్నింటికి నీరు అందుతుంది. కాబట్టి ఆ లెవల్ మేయిన్‌టేయిన్ చేసి, తాగునీటి చెరువులను నీటితో నింపేందుకు చర్య తీసుకుంటారా?

శ్రీ పి. లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు నరేంద్రకుమార్‌గారు మాట్లాడుతూ కమ్‌ఫర్టబుల్ పొజిషన్ అంటే ఏమిటి అని అడిగారు. అదే విధంగా డ్రికింగ్ వాటర్ కోసం లిఫ్ట్ చేసి ఏమైనా ఇస్తారా అని అడిగారు. తరువాత ప్రధాన మంత్రిని కలిసి చర్చిస్తారా అని కూడా అడిగారు. కమ్‌ఫర్టబుల్ పొజిషన్ అంటే a minimum of 505 feet is required for releasing of water into the canals. కాని పూర్తి స్థాయి నీళ్లు ఇవ్వాలంటే 520 అడుగుల లెవల్ వరకు నీటిని ఉంచవలసిన అవసరం ఉంది. అది కమ్‌ఫర్టబుల్ పొజిషన్ కింద అనుకోవచ్చు. తరువాత ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో డ్రికింగ్ వాటర్ కొరకు వాటర్‌ను లిఫ్ట్ చేసే అవకాశం ఉందా అని అడిగారు. నార్మల్ లెవల్ కన్నా తక్కువ లెవల్‌లో నీళ్లు ఉన్నాయి. గతంలో ప్రజాప్రతినిధుల సమావేశంలో కూడా చర్చకు వచ్చింది. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. దాని గురించి ఆలోచిస్తాము. అట్లాగే ప్రధానమంత్రిని కలిసే విషయం లేవనెత్తారు. గౌ.ముఖ్యమంత్రిగారు మొన్ననే అఖిల పక్ష నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రధానమంత్రిని కలిసి కర్ణాటక నుండి నీటిని వదిలే విషయంలో అందరినీ కలుపుకొని వెళ్లాలని నిర్ణయించడం జరిగింది. ప్రధానమంత్రి అపాయింట్‌మెంట్ కోసం వేచి చూస్తున్నాము. ఆ అపాయింట్‌మెంట్ విషయం తెలియగానే ప్రధానమంత్రినే కలిసే వీలు ఉంది. ఇందులో ఇమిడి ఉన్న అంశాలన్నింటిని గురించి ప్రధానమంత్రిని కలిసి కోరడం జరుగుతుంది. ఇకపోతే గౌరవ మాజీ మంత్రి దేవేందర్ గౌడ్‌గారు లెవల్స్ గురించి అడిగారు. దానికి ఇప్పటి నా సమాధానంలోనే వచ్చింది. కాని ఇంకొక విషయం కూడా వారు అన్నారు. వారంటే నాకు చాలా గౌరవం ఉంది. ప్రస్తుతం వారు అటు వైపు కూర్చొన్నారు. ఈ విషయాన్ని రాజకీయం చేసి చూపించే పద్ధతిలో మాట్లాడారు. గతంలో .....

శ్రీ ఇ.దయాకర్‌రావు: ఎవరు చేశారు?

శ్రీ పి. లక్ష్మయ్య : మీరు పూర్తిగా వినలేదు. నువ్వు వినకుండా, అర్థం చేసుకోకుండా అడిగితే ఎట్లా? ప్రధానమంత్రిగారు ఉన్నారు, సోనియాగాంధీగారూ ఉన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది, కర్ణాటకలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది, ఈ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది కాబట్టి ఈ ప్రభుత్వాలన్నీ ఒకటే కాబట్టి, ఆ రాష్ట్రం నుండి నీరు తీసుకొని రండి అనే విధంగా మాట్లాడుతూ, రాజకీయంగా బురద చల్లే విధంగా మాట్లాడారు. నేను ఒక మాట అడుగుతున్నాను--గత పది సంవత్సరాలుగా మీరు అధికారంలో ఉన్నారు. ప్రధానమంత్రులను నియమించే స్థాయికి, వారిని శాసించే స్థాయిలో కూడా మీరు ఆనాడు ఉన్నారు. అటువంటప్పుడు మీరు ఆల్మట్టి విషయంలో ఈ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయం గురించి మీరు ఎందుకు ఏమి చేయలేకపోయారు? ఇది ఆయా రాష్ట్రాల ప్రయోజనాలకు సంబంధించిన అంశం . ఇక్కడ మనం ఏదో రాజకీయంగా

బురద చల్లడం మంచిది కాదు. దీని విషయంలో తప్పనిసరిగా అన్ని పక్షాలతో కలిసి, మాట్లాడి, చర్చించి ప్రధానమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లడానికి చేసే ప్రయత్నంలో మీరందరూ భాగస్వాములు కావలసిందిగా కోరుకుంటున్నాను. అట్లాగే గౌరవ సభ్యులు రంగారెడ్డిగారు, శ్రీమతి పద్మగారు, ఉమా మాధవరెడ్డిగారు డ్రింకింగ్ వాటర్ గురించి అడిగారు. ఈ విషయాల గురించి కూడా గత సమావేశంలో మనం చర్చించుకున్నాము. నీటి నిల్వలే లేనప్పుడు నీటిని వదిలే అంశం, దానికి అనుబంధంగా వచ్చే మురుగునీటి పారుదల గురించి అడిగారు. వివిధ ప్రాంతాల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నప్పుడు, ప్రభుత్వం తీసుకునే నిర్ణయంలో మీరందరూ కలిసికట్టుగా ఉండి, తోడ్పడవలసిందిగా కోరుతున్నాను. ఈ విషయంలో ఆందోళన అవసరం లేదనే మాట గుర్తు చేస్తున్నాను.

శ్రీ గాదె వెంకట రెడ్డి : సార్, దీని విషయంలో నేను కాంట్రవర్సీకి పోదలచుకోలేదు. అయితే గౌ.సభ్యులు ఒక విషయాన్ని మనస్సులో పెట్టుకోవాలని కోరుతున్నాను. 1989-90 సంవత్సరంలో నాగార్జునసాగర్‌లో 499 అడుగులు ఉన్నప్పటికీ, లెఫ్ట్, రైట్, కృష్ణా డెల్టాలకు నీళ్లు వదిలారు. అంతే కాదు, 1992-93 సం .లో కూడా 499.70 అడుగులున్నా వాటర్ రిలీజ్ చేశారు. అదే విధంగా 1995-96 లో 506 అడుగులున్నా రిలీజ్ చేశారు. నేను ఏమంటున్నాను అంటే రిలీజ్ చేయడానికి ప్రాంతాల గురించి ప్రత్యేక attitude పెట్టుకోకుండా, అవసరమైన అన్ని ప్రాంతాలకు ఏ విధంగా నీళ్లు ఇచ్చి, ఆదుకోవాలి అనే ఏకాభిప్రాయానికి రావాలి. 510 అడుగులు, 854 అడుగులు ఉంటే కాని వదలడానికి వీల్లేదంటున్నారు. అక్కడ సాగు వద్దు, ఇక్కడ సాగు వద్దు అంటే రాష్ట్రం మొత్తం మీద పంటలు లేకుండా చేయడమేనా? టెక్నికల్‌గా ఫీజిబిలిటీ ఉంటే, నీళ్లు ఉంటే తప్పకుండా ఆ ప్రాంతాల్లో నీళ్లు రిలీజ్ చేయవలసిందే. ఒక ప్రాంతానికి నీళ్లు ఇవ్వవద్దని చెప్పడం మాత్రం సమంజసంగా లేదు. నా దగ్గర డేటా ఉంది కావాలంటే ఇస్తాను. కాబట్టి దీని విషయంలో పునరాలోచించి అన్ని ప్రాంతాలకు నీళ్లు ఇచ్చే విధంగా చేయండని కోరుకుంటున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : సార్ నేను రెండు అంశాలు అడిగాను. ఒకటి మీరు ఏదయితే లెవల్స్ గురించి చెప్పారో, దాని మీద వెంకటరెడ్డిగారు అడిగారు. సేఫ్టీ లెవల్స్ అంటే ఎంత అని అడిగితే దాని గురించి మంత్రిగారు జవాబు చెప్పారు. అధ్యక్షా, అదే విధంగా తీర్మానం ఒకటి ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నాము. ఎందుకంటే కంప్లీట్‌గా ప్రెజర్ బిల్డప్ చేస్తే తప్ప పని అయ్యేటట్లుగా లేదు. ఈ విషయం యొక్క సీరియస్‌నెస్ తెలియడానికి వెంటనే ఒక తీర్మానం పెట్టమని అడిగితే, దాని గురించి మంత్రిగారు ఏమీ చెప్పలేదు. రెండవది, వారు ఒకటి చెప్పారు. మేము ఏదో రాజకీయం చేస్తున్నామని. అధ్యక్షా, కృష్ణా వాటర్‌పైన గతంలో మీరు అపోజిషన్‌లో ఉండి, ఏ విధంగా రాజకీయం చేశారో మొత్తం రాష్ట్ర ప్రజలందరూ చూశారు. ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క విధానాన్ని అవలంభించి ఆందోళనలు చేశారు. అయితే ఈ ఇష్యూ యొక్క సీరియస్‌నెస్‌ను దృష్టిలో పెట్టుకునే నేను పొలిటికల్‌గా ఇందాక మాట్లాడలేదు. కాని మినిస్టర్‌గారు మాట్లాడుతూ తాము రాజకీయం చేస్తున్నట్లుగా అన్నారు. నేను ఒక సజెషన్ మాత్రమే ఇచ్చాను. కేంద్రంలోనూ, కర్ణాటకలోనూ, ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌లోనూ మూడూ కూడా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ప్రభుత్వాలే కాబట్టి మీరు ఖచ్చితంగా కొంత ప్రెజర్ తెచ్చినట్లయితే ఇది సాధ్యమవుతుంది, లేకపోతే అసాధ్యం, కాబట్టి మీరు ఆలోచించండనే ఉద్దేశ్యంతో నేను చెప్పానే తప్ప ఆల్మట్టి ఎత్తు పెంచడానికి ఎవరు పర్మిషన్ ఇచ్చారు అనే దాని గురించి చెప్పలేదు. చాలాసార్లు దీని విషయమై సభలో చర్చ జరిగింది. గతంలో ఈ విషయమై మేము కొంత సఫలమై, ఆపడానికి ప్రయత్నం చేశాము. చేయవలసినవన్నీ చేశాము. ఈ రోజున ఉన్న పరిస్థితుల్లో మనకు వాటర్ కావాలి. ఆల్మట్టిలో గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం నీటి నిల్వలు బాగానే ఉన్నాయి. ఆల్‌రెడీ వారు నారాయణపూర్‌కు రిలీజ్ చేస్తున్నారు. ఆ విధంగా చేసి, ఆల్మట్టిలో వాటర్ లెవల్ తక్కువుగా ఉందనే ఇంప్రెషన్ కలుగచేయడానికి ప్రయత్నం జరుగుతున్నది. కనుక దయచేసి మనం ఒక తీర్మానం చేయాలి. మీరు ఆల్‌పార్టీ డెలిగేషన్ అన్నారు, దానిని మేము Welcome చేస్తున్నాము. అందులో భాగంగా మనం సోనియాగాంధీగారిని కలవాలి, ప్రధానమంత్రిగారిని కలవాలి, అట్లాగే కర్ణాటక ప్రభుత్వం మీద ఖచ్చితంగా

ఒత్తిడి తీసుకుని వచ్చి, రైతాంగాన్ని ఆదుకోవాలని చెప్పి కోరుతున్నాను. దీని మీద మీరు స్పెసిఫిక్‌గా జవాబు చెప్పాలి. అయితే మీరు రాజకీయం చేసినట్లుగా మేము రాజకీయం చేయదలచుకోలేదు. మీరు చాలాసార్లు చాలా రాజకీయాలు చేశారు.

శ్రీ పి. లక్ష్మయ్య : సేఫ్టీ లెవల్స్, తరువాత వాటర్ రిలీజ్ గురించి ఆయా ప్రాంతాల శాసనసభ్యులతో సమావేశం ఏర్పాటు చేసినపుడు సాధారణంగా ఆయా ప్రాంతాల రైతుల మనోభావాలను ప్రతిబింబించే విధంగా శాసనసభ్యులంతా తమ డిమాండ్లు చెప్పారు. ఈ డిమాండ్ల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా రిజర్వాయర్లల్లో ఉన్న పరిస్థితిని పరిశీలించి, ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడానికి శాసనసభ్యులే కాకుండా రాష్ట్రంలో ఉన్న అన్ని పక్షాలతో కలిసి నిర్ణయం తీసుకుందామనే ఉద్దేశ్యంతో సమావేశాన్ని ఏర్పాటు చేశాము. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని మీరు గమనించవలసిందిగా కోరుతున్నాను. అయితే ఈ సమావేశంలో అందరి యునానిమస్ ఒపీనియన్ ఏమిటంటే, నీటి నిల్వలు పెరిగిన తరువాత, ఆశాజనకమైన నీటి నిల్వలు ఉన్నప్పుడు మాత్రమే ఈ అఖిల పక్ష సమావేశంలో నిర్ణయం తీసుకుంటే మంచిది అనే అభిప్రాయానికి వచ్చిన తరువాత ఆ సమావేశాన్ని అక్కడితో ముగించి, మరొకసారి సమావేశం ఏర్పాటు చేసుకోవాలని అనుకోవడం జరిగింది. అదే విధంగా ఆల్మట్టిలో నీటి నిల్వలు సంతృప్తికరంగా ఉన్నందు వల్ల రాష్ట్ర ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వంతో సమావేశం జరపడమే కాకుండా ప్రత్యేకంగా నేను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని, ఆ రాష్ట్ర మంత్రిని కలుసుకోవడం జరిగింది. దానికి అనుగుణంగానే ఈ రోజున గౌ.ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రిని కలుసుకునేందుకు అన్ని పక్షాల నాయకుల్ని ఢిల్లీకి తీసుకొని వెళ్లే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ప్రయత్నంలో తప్పనిసరిగా మీరందరూ భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాను. ప్రస్తుతం ప్రధానమంత్రిని కలిసి చర్చించబోతున్న తరుణంలో రిజల్యూషన్ పాస్ చేసుకోవలసిన అవసరం ఉందని నేను భావించడం లేదు.
ఉ.10.50

ఏది ఏమయినా ప్రధాన మంత్రిని కలవడానికి అని పక్షాలతో చర్చించిన తర్వాత మరొక విధంగా ఆ మేరకు చేద్దాము.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా.

శ్రీ నాగం జనార్ధన రెడ్డి : అధ్యక్షా.

MR.SPEAKER: The Government was very clear. ఆల్ పార్టీ డెలిగేషనును తీసుకువెడతామని అంటున్నారు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, సభలో ఉన్నటువంటి ఆందోళనను ప్రభుత్వం అర్థం చేసుకుంది. ప్రభుత్వం ప్రయత్నం చేయడంలో ఏ మాత్రం వైఫల్యం లేదు. ఇది సెన్సిటివ్ ఇష్యూ. డెలికేట్ ఇష్యూ. వారికి కూడా తెలుసు. అయినా దీనిని డీల్ చేయడానికి కావలసిన వివిధ మార్గాలను కొన్ని చర్చించ వచ్చు, కొన్ని చర్చించలేని పరిస్థితి ఉంది. ఎలాగైనా నీటిని తీసుకు రావాలని, నీటిని ఇవ్వాలన్నది ఉద్దేశ్యం. గౌరవ సభ్యులు చెప్పిన మాట వాస్తవం. ఆల్మట్టిలో సాగు లేదు గాని, నీటి నిల్వ ఉంది. ఈ మధ్య 10 టిఎంసి నీటిని నారాయణపూర్‌కు ఇచ్చారు. ఆల్మట్టి నీటి నిలవ తగ్గించి, ఫ్లడ్సుతో నింపుతున్నారు. నారాయణపూర్‌లో ఆయకట్టు ఉంది. సరిపడా నీరు వారి కుంది. కావేరీ వివాదం వచ్చినపుడు సుప్రీం కోర్టు తీర్పు కర్ణాటకకు సాగుకు కావలసిన నీరు ఎమౌంటు చేసుకోవచ్చు గాని, ఎక్సెస్ వాటర్ ఉంటే కావలసిన వారికి, అవసరాన్ని గుర్తించి సహాయం చేయమని చెప్పారు. అది కూడా మనసులో పెట్టుకుని అన్నీ ఆలోచన చేస్తున్నాము. ఇలాంటి సమస్యలు కాంగ్రెసు పార్టీ ఉన్న ఈ రాష్ట్రంలోనో , మరో మహారాష్ట్రలోనో, అన్ని చోట్ల ఉన్నప్పటికీ ఆ యూనిట్ ప్రజల మనోభావాలను బట్టి, చుక్క నీటిని కూడా కిందికి వదల కూడదని, మిగిలిన పార్టీలు కూడ చెప్పే పరిస్థితి. మన రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ రీజినల్ పార్టీ కాబట్టి వారికి ఇతర రాష్ట్రాలతో ఇబ్బంది లేదు. ఆ మధ్య కర్నూలు, మహబూబు నగరు వివాదం వచ్చినపుడు ప్రభుత్వం ఎంత చిక్కులలో పడిందో వారు గుర్తుంచుకోవాలి.

వాటర్ వచ్చే సరికి బంధుత్వాలు అడ్డం రావడం లేదు. పార్టీ అడ్డం రావడం లేదు. నీటి చుక్క కావాలి. నీరు కావాలన్న ధోరణితో ఎవరిమటుకు వారు ఆలోచన చేసి, పరస్పరమైన భావాలు వ్యక్తం అవుతున్నాయి. నేను మనవి చేసేది, అందరి కన్సెర్న్ ప్రభుత్వం అర్థం చేసుకుంటుంది. ప్రధాన మంత్రి గారితో ముఖ్యమంత్రి గారు ఎపాయింట్మెంటు అడిగేరు. వారు out of station అయినందున, most probably, రాబోయే బుధవారం వస్తుంది అనుకుంటున్నాము. ఇంకా ఏదైనా ఉంటే ఆలోచన చేస్తాము. ఢిల్లీ బయలుదేరి వెళ్లే లోపు అన్ని పార్టీల నాయకులతో మాట్లాడి, న్యాయపరమైన వ్యవహారం ఎలా డీల్ చేసుకోవాలో, లేదా వారన్నట్లు డిమాండు పెట్టడంలో, ఎవరికీ అభ్యంతరం అక్కర లేదు. కాని ఒక్కటే సమస్య. అందరూ అర్థం చేసుకోవాలి. మనం తీర్మానం చేయగానే ఆటోమేటిక్గా ఆ శాసనసభలో చుక్క నీరు ఇవ్వవద్దని వారు తీర్మానం చేసే అవకాశం ఉంది. అక్కడ ముఖ్యమంత్రి గాని, ప్రభుత్వం గాని, సానుకూలమైన పరిస్థితిలో లేకపోతే చిక్కులు వస్తాయి. కాబట్టి తీర్మానం గురించి వత్తిడి చేయవద్దు. We are aware. ఇంప్లికేషన్ తెలుసు. క్లియర్ ఆలోచన చేసి, మన రాష్ట్రంలో రైతాంగాన్ని, వ్యవసాయాన్ని ఇబ్బంది పడకుండా ఉండేట్లు చూద్దాము. త్రాగునీటి ఎద్దడి కూడా ఉంది. దానికి కూడా నీరు ఇచ్చేదానికి ప్రయత్నం చేద్దాము.

అధ్యక్షా, ఇది మీ కాలంలో జరిగింది, మా కాలంలో జరిగింది అంటే అది సమాధానం కాదు. గతంలో ఆలస్యం జరిగింది. సెప్టెంబరులో ఇచ్చారు, ఇప్పుడివ్వలేకపోయారు అంటే గతంలో ఇచ్చారంటే అది ఆన్సరు కాదు. ఆనాటి పరిస్థితి వేరు. ఈ నాటి పరిస్థితులలో ఎంత త్వరగా ఇవ్వడానికి వీలైతే అంత త్వరగా సకాలంలో నీటి విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. మీరందరూ కూడా రాజకీయాలకు అతీతంగా ఆలోచించి సహకరించమని కోరుతున్నాను .

(INTERRUPTIONS FROM THE MEMBERS BELONGING TO THE TELUGU DESAM PARTY)

MR.SPEAKER: One minute Devender Goud garu. Please take your seat. I will give you opportunity. Before you say, I would like to make it clear. This is the postponed question. దీని పైన డెలిబరేట్గా, వివరంగా చర్చలు జరిపి మీ అభిప్రాయాలు చెప్పారు. This is the question hour. మీకు తెలుసు. On the request of Sri Gade Venkat Reddy garu, the question was postponed. Today, it has been taken up on his request. ఆల్పార్టీ డెలిగేషన్ లీడ్ చేస్తామన్నారు. మీరు తీర్మానం అడిగేరు. రిజల్యూషన్ మూవ్ చేస్తే, దానిని గురించి గవర్నమెంటు వారి అభిప్రాయం చెప్పారు. Beyond that, if you want to add anything more, please you can.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మంత్రి గారు కర్ణాటకకు వెళ్లారు. చర్చలు జరిపారు. వాటర్ రిలీజు చేస్తారని వార్తలు వచ్చాయి. రెండు రోజుల్లో మళ్లీ లేదని, కుదరదని వార్తలు వచ్చాయి. ఢిల్లీకి వెళ్లడానికి, ప్రధాన మంత్రిని అపాయింట్మెంటు కోసం అడిగేమని అంటున్నారు. రైతాంగం లక్షలాది మంది ఇబ్బందులు పడుతున్నారు. త్రాగడానికి నీళ్లు లేక ఆందోళన జరుగుతోంది. ఈ పరిస్థితులలో ప్రధానమంత్రి ఎపాయింట్మెంటు తీసుకోలేని ప్రభుత్వమా? ఏం ప్రభుత్వం ఇది? కనీసం ప్రధానమంత్రి ఎపాయింట్మెంటు తీసుకోలేకపోతున్నామని అంటే, ఎంత సీరియస్నెస్ ఉందో? They are not even getting the appointment of the Prime Minister. They have to find a way out to solve the issue. మా ఉద్దేశం ఎంత సీరియస్నెస్ ఫీల్డులో ఉందో దానిని ఫీల్ కావడం లేదు ప్రభుత్వం. కనీసం ఆల్ పార్టీ డెలిగేషను ఎన్నడు తీసుకుపోతున్నారో కూడా చెప్పలేని పరిస్థితిలో ఉంది ప్రభుత్వం. తీర్మానం ఎందుకంటే, సఫిషియెంట్ వాటర్ వారికి ఉంది. రోశయ్య గారు చెప్పారు. కావేరి ఇష్యూలో సుప్రీం కోర్టు వివిధ సందర్భాలలో ఎక్కడైతే సఫిషియెంట్ వాటర్ లెవెల్సు ఉన్నాయో వారి కింద డౌన్ స్ట్రీమ్లో ఇబ్బంది ఉండకూడదని కామెంట్సు ఉన్నాయి. మా ఉద్దేశం సఫిషియెంట్ వాటర్ ఆల్మట్టిలో గత సంవత్సరం కంటే ఎక్కువ ఉంది.ఆల్రెడీ నారాయణపూర్కు రిలీజు చేస్తున్నారు. ఖచ్చితంగా వారు వాటర్ మనకు రిలీజు చేయాల్సిన అవసరం ఉంది. ప్రెషర్ చేయడానికి తీర్మానం పెట్టాలి. సీరియస్నెస్ కోసం తీర్మానం పెట్టాలని ప్రపోజ్ చేస్తున్నాము. ఖచ్చితంగా ఎట్టి పరిస్థితులలో ప్రధాన మంత్రి గారు గాని, సోనియా గాంధీ గారిని, మిగతా లీడర్సును కలవడానికి ఖచ్చితంగా ప్రయత్నం చేయాలి. ఎపాయింట్మెంటు కూడా

తీసుకోలేకపోవడం సిగ్గు చేటు.  Let them take the appointment and inform us about the date and time.  ఆ పరిస్థితులలో ఎప్పుడు ఎక్కడ కలవాలో డిసైడ్ చేసుకుని వెళ్లేవాళ్లం. కనీసం ఎపాయింట్‌మెంటు కోసం మీరు ఇమీడియెట్‌గా ట్రై చేయాలి.  తీర్మానం చేయాలని ఇన్‌సిస్ట్ చేస్తున్నాము.

MR.SPEAKER: Unparliamentary words, if any,  will be expunged.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్):  అధ్యక్షా, ప్రధానమంత్రి గారిని కలిసి చర్చించే ముందు అఖిలపక్ష కమిటీలో సమావేశం జరిపేటప్పుడే ప్రధానమైన, మౌలికమైన అంశం – ఆల్మట్టి పైన మనకు మౌలిక హక్కు ఉందా లేదా?  ప్రభుత్వం ఇచ్చిన స్టేట్‌మెంటు ప్రకారం, లేకపోతే, అఖిల పక్ష సమావేశంలో చర్చించిన దాని ప్రకారం ఆల్మట్టి మీద హక్కు లేదా? కర్ణాటక వారి దయాదాక్షిణ్యాల మీద నీళ్లు రావాలి కాబట్టి మనకు హక్కు లేదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.  ప్రభుత్వం వైఖరి ఈ విషయంలో ఏమిటో స్పష్టం చేయాలని కోరుతున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి  ఆల్మట్టి  నీటి మీద హక్కు ఉందా లేదా?  ఆ నీరు తెచ్చి ఆదుకుంటారా లేదా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :  అధ్యక్షా, మాజీ మంత్రి గారు చాలా సంవత్సరాలు మంత్రిగా పని చేశారు.  ముఖ్యమంత్రి గారు అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకుపోడానికి నిర్ణయం తీసుకున్నాక నిన్ననే ప్రధానమంత్రి గారి కార్యాలయంతో సంప్రదింపులు జరిగాయి. రెండవ రోజు అనగా 20వ తేదీన అడిగితే వారు ఢిల్లీలో లేరని, తర్వాత, అనగా 21 గాని, 22 గాని, 23 గాని ఎపాయింట్‌మెంటు తీసుకునే ప్రయత్నాలు జరిగాయి.  ఈ రెండు రోజులలో ఎపాయింట్‌మెంటు కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోలేని పరిస్థితిలో ఉందని, రాజకీయం చేయడం లేదని చెబుతూ, రాజకీయం చేసే పరిస్థితి తెస్తున్నారు.
ఉ 11 .00

ఇన్ని సంవత్సరాలు ప్రభుత్వంలో మంత్రిగా ఉండి  ప్రధానమంత్రికి సంబంధించిన  కార్యక్రమం విషయాలు ఎలా వుంటాయో తెలియని స్థితిలో మంత్రిపదవులు చేయడం విచిత్రంగా ఉంది .  వారు ఈ  రకంగా మాట్లాడడం ఏ మాత్రం సబబుగా లేదు .  ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది .  అందుకే కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరిపాము .  ప్రధానమంత్రిగారి దగ్గరకు  అఖిలపక్షాన్ని తీసుకుపోవడానికి  ప్రయత్నం జరుగుతున్నది .  ఆ దిశగా లీడర్స్‌తో మాట్లాడడానికి  చర్యలు తీసుకుంటున్నాము .  ఒక్కరోజులో  అపాయింట్‌మెంట్ తీసుకోలేకపోయామని వారు మాట్లాడడం వారి స్థాయికి తగింది కాదు . ప్రజలు గమనిస్తున్నారు,  ఈ విధంగా మాట్లాడడం మంచిది కాదని నా వంతుపరంగా సలహా  ఇస్తున్నాను .  ఈ విషయంలో అన్నిచర్యలు తీసుకుని  ప్రధానమంత్రిగారి  ఇంటర్‌వెన్షన్ గురించి తప్పనిసరిగా  పోతున్నాము కాబట్టి  ఈ విషయం తప్పనిసరిగా ప్రధానమంత్రిగారి దృష్టికి తీసుకుని పోవడం జరుగుతుంది .

MR.SPEAKER: Question No.473 is postponed at the request of the Member.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు :    అధ్యక్షా,  ఈ విషయం ఇంతకుముందు కూడా చర్చకు వచ్చింది .  మంత్రిగారు కూడా  ఇక్కడే ఉన్నారు . ఇదే హౌస్‌లో కమ్యూనిస్ట్ పార్టీతో కలిసి మేమంతా ఎడ్జర్నమెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది .  దానిపై ఆ రోజు స్పందించలేదు గానీ  నిన్న  లక్ష్మయ్యగారు ఫోన్‌చేసి చెప్పారు .  పార్టీ డెలిగేషన్ ఢిల్లీవెళ్లాలని  అనగానే వేరే విషయం ఆలోచించకుండా వెంటనే వస్తామని చెప్పాము .  డేట్  తీసుకోలేకపోయారు .  అదే దేవేందర్ గౌడ్‌గారు చెప్పారు .  దేవేందర్ గౌడ్‌గారు  చెప్పినట్లుగా డేట్  తీసుకోలేకపోయారు .  ఇది చాలా సీరియస్ ఇష్యూ,  ఇంకా  21, 22, 23 అనే  ఆలోచన ఉంటే అది కరక్టు కాదు .  ఇంకా  ఆలోచించాలి . ఇష్యూ చాలా సీరియస్‌గా ఉంది .  అన్ని ప్రాంతాలలో  యాజిటేషన్ ఉంది .  మీరు కర్ణాటక వెళ్లివచ్చారు .   వాళ్లు ముందు నీళ్లు ఇస్తామని  అన్నారు,  తరువాత  ఇవ్వలేమని చాలా స్పష్టంగా  చెప్పారు .

రిజర్వాయరు నిండితే తప్ప ఇవ్వలేమని చెప్పారు . ఆల్‌మట్టి నుండి నీరు విడుదల చేసి నీటిమట్టం తక్కువ వున్నట్లుగా చూపిస్తున్నారు . 129 . 7 టిఎంసి ఉండవలసింది ఈ రోజు ఉదయం 6 గంటలకు ఉన్న డాటా గమనించితే 102 . 43 ఉంది . ఇంకా 15 . 496 క్యూసెక్కుల నీళ్లు వచ్చిచేరింది . మనకు నీళ్లు రావాలంటే 20 . 29 టిఎంసి వస్తేగానీ వదిలే పరిస్థితి లేదు . అంతవరకు ఇవ్వలేని పరిస్థితి ఉంది . ఇస్యూ సెన్సిటివ్ అని అందరూ ఒప్పుకుంటున్నారు . ప్రజలలో ఆందోళన ఉంది . మీరు చెప్పినట్లు తీర్మానం పాస్ చేస్తే కర్ణాటక ఏదో చేస్తారని అనడం కరక్టు కాదు . ప్రజల ఆందోళన దృష్టిలో పెట్టుకుని ఒక తీర్మానం పాస్ చేస్తే లీడర్లందరూ ఢిల్లీ వెళ్లినపుడు రాష్ట్రమంతా ఆందోళన ఉంది కాబట్టి తీర్మానం పాస్‌చేశాము, దానిపై ఆలోచించమని గట్టిగా చెప్పడానికి అవకాశం ఉంటుంది . దయచేసి పట్టింపు కాకుండా మనం తీర్మానం పాస్ చేసుకోవడం మంచిది, మంత్రులంతా వున్నారు . రోశయ్యగారు కూడా వున్నారు . తీర్మానం పాస్‌చేసినందువలన నష్టం లేదు . లాభం వస్తుంది . రాబోయేరోజులలో సంఘటితంగా మన రాష్ట్రహక్కులను కాపాడవలసి వుంది, పంజాబ్‌లో ఏమి జరిగిందో చూశారు . అలాంటివి లేకుండా ఉండాలంటే మనమంతా ఒకటిగా ఉండాలని మరొకసారి కోరుతున్నాను . తీర్మానం పాస్ చేసి రేపు, ఎల్లుండి ఏమాత్రం డిలే కాకుండా , ఆ ల్‌మట్టి నీళ్లు వస్తే వస్తాయి గానీ ఫ్లడ్ ఫ్లో వాటర్ మాత్రం వస్తుంది . ఆ విధంగా కాకుండా 50 టిఎంసి తీసుకుంటే ఖరీఫ్‌కు కొంతవరకు శాటిస్‌ఫై చేసే అవకాశం ఉంది కాబట్టి తీర్మానం ప్రవేశపెట్టాలని గవర్నమెంట్‌ను రిక్వెస్ట్ చేస్తున్నాను .

శ్రీ ఎం ఎ గఫూర్ ః స్పీకర్ సర్, ఇస్యూ సెన్సిటివ్‌గా ఉంది . నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరేది త్వరగా ఢిల్లీవెళ్లి రిప్రజెంట్ చేయడానికి మాపార్టీ వైపు నుండి సిద్ధంగా వున్నాము . అది సమస్య లేదు . కాని రాజకీయ ప్రయోజనాల కోసం ఏ పార్టీ గానీ ప్రాంతీయతత్వాన్ని రెచ్చగొట్టడం మంచిది కాదు . మా రాయలసీమలో జివో 69 రద్దు చేయకపోతే శ్రీశైలం ప్రాజెక్టును ముట్టడిస్తామని టిడిపి వాళ్లు ఆందోళన పెట్టారు . కృష్ణా డెల్టావారు నీళ్లు రాకపోతే గొడవ చేస్తామనీ, బ్యారేజి ముట్టడిస్తామని వారు చెబుతున్నారు . మేము చెబుతున్నది, ప్రాజెక్టులు అన్నీ ఖాళీ చేశారు . ఇప్పుడు నీళ్లకోసం తగాదా పడుతున్నాము . మన దృష్టి నీళ్లు తెచ్చుకోవడం మీద కేంద్రీకరించాలి ఈ ఇస్యూ ఇంకొకవైపు మళ్లించకుండా అన్నిపార్టీలు వీలయినంత త్వరగా ఢిల్లీ వెళ్లిరావడం మంచిది .

శ్రీ సిహెచ్ వెంకట రెడ్డి ః అధ్యక్షా, ఆల్‌పార్టీ మీటింగ్‌లో సుదీర్ఘంగా చర్చించాము . అన్ని ప్రాజెక్టులు ఖాళీగా వున్నాయి . అందులో వర్షాలు రావడం ఆలస్యం అయింది కాబట్టి ఈ విధమైన ఇబ్బంది ఉంది . ఆల్‌పార్టీ మీటింగ్‌లో ఆల్‌మట్టి చర్చకు వచ్చింది . ఇది సునిశితమైన ఇస్యూ, ఒక రాష్ట్రానికి, మరొక రాష్ట్రానికి మధ్య ఉన్న సమస్య . అందువలన ప్రభుత్వపరంగా కేంద్రప్రభుత్వంతో ఏ విధంగా వీలుంటే ఆ విధంగా తన పలుకుబడిని ఉపయోగించి ఆల్‌మట్టి నుండి నీళ్లు తేవడానికి ప్రయత్నం చేయాలి . రాజకీయాలకు అతీతంగా ఏది ఏమైనా త్వరగా ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రిగారిని కలిసి, వీలయినంత త్వరగా నీళ్లు తేవడానికి ఈ ప్రభుత్వం చొరవ చూపాలి . రెండు మూడు రోజులలో ఢిల్లీ వెళ్లే కార్యక్రమం రూపొందించాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

శ్రీ పి జనార్ధన రెడ్డి ః అధ్యక్షా, ముఖ్యంగా ఇది బాగా ఆలోచించాల్సిన విషయం . ఆల్‌మట్టి డ్యాం హైట్ పెరిగేప్పుడు గతంలో మా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా వున్నారు . వారికి ఎన్నోసార్లు మేము విజ్ఞప్తి చేశాము . ఈ రోజు మాకు సిగ్గు లేదని అంటున్నారు .

( అంతరాయం )

ప్రధానమంత్రిగారి దగ్గర అపాయింట్‌మెంట్ తీసుకోలేని అసమర్థులం అని చెబుతున్నారు . అసమర్థులు వాళ్లు . ఆల్‌మట్టి హైట్ పెరిగింది అంటే , రాష్ట్రంలో కరువుకు కారణం రాష్ట్రంలో అప్పుడు ఉన్న రాష్ట్ర ముఖమంత్రి చంద్రబాబు నాయుడుగారు, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అని మీదృష్టికి తెస్తున్నాను . దేవగౌడ గారు ప్రధానమంత్రిగా వున్నప్పుడు వీరు కన్వీనర్‌గా వున్నారు . సాయంత్రం ఫ్లైట్‌లో వెళ్లి ఉదయం ఫ్లైట్‌లో వచ్చే పరిస్థితి ఉన్నపుడు, అంత ఇన్‌ఫ్లుయెన్స్ ఉన్న ఆయన ఈ విధంగా ఆల్‌మట్టి హైట్ పెరిగింది అంటే కారణం ఎవరు ? ఈ విధంగా సిగ్గు, దమ్ము, ధైర్యం ఉంటే ఆపడానికి ఎందుకు ప్రయత్నించలేదని ప్రశ్నిస్తున్నాను . ఈ రోజు పవర్ షార్టేజికి ముఖ్య కారణం, రాష్ట్రంలో కరువు రావడానికి, ఆల్‌మట్టి హైట్ పెరగడానికి పర్మిషన్ ఇచ్చారు అంటే ఎవరి నాయకత్వంలో వచ్చింది . దానికి మూల కారణం వాళ్లే . ఇంతే కాకుండా నారాయణపూర్ దగ్గర 110 టిఎంసిల వాటర్ స్టొరేజ్ ఉంచడం జరిగింది . దాని తరువాత వేరే డ్యాంలు కూడా కట్టారు . అనంతపూర్‌లో ఎందుకు ఆందోళన జరిగింది ? కృష్ణానది పై ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే దారిలో ఎన్ని ప్రాజెక్టులు కట్టారు ? అవి ఎంక్వయిరీ చేయించమనండి . దీనికి కారణం ఏమిటి ? ప్రభుత్వం ఏర్పడి రెండు మాసాలు కాలేదు, చిత్తశుద్ధి గురించి మాట్లాడుతున్నారు . దీనికి కారణం గత ప్రభుత్వం . అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కారణం . ఆ రోజులలో ఆల్‌మట్టి డ్యాం లీగర్ ఎక్స్‌పెండిచర్ తో ఒక చిన్న ప్రాజెక్టు కట్టగలిగేవాళ్లం . నేను తమద్వారా మంత్రిగారిని అడిగేది ఏమిటంటే, దీనిపై ఎవరు బాధ్యులు ఏనేది ప్రజలకు తెలియాలి . దీనిపై డీటెయిల్డ్‌గా చెప్పాలని నేను కోరుతున్నాను .
ఉ.11.10

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్, కూర్చోండి. ఎలిగేషన్స్, కౌంటర్ ఎలిగేషన్స్ వస్తూనే వున్నాయి. అటు వైపు నుంచి కాని, ఇటు వైపునుంచి కాని if anything unparliamentary is there, it will be expunged. మీరు మాట్లాడేటపుడు రిస్ట్రెయిన్‌గా వుండాలి. వారి ఒపీనియన్ వారు చెప్పారు. ప్రతి పార్టీ నుంచీ సభ్యులు వారి వారి అభిప్రాయాలను వారు చెప్పారు. Please see the reaction of the Government. Let the Minister reply. Please take your seats. ఇది ఇంపార్టెంట్ సబ్జక్ట్. దీనిపైన మీరు చెప్పారు. దానిపైన గవర్నమెంట్ రియాక్షన్ ఎట్లా వుంటుందో వినాలి కదా.

డా. నాగం జనార్ధన రెడ్డి : మరి ఆయన చెప్పిన దానిపై మా అభిప్రాయం కూడా మేము చెప్పాలి కదా.

MR.SPEAKER: I will get back to you.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, మరీ లోతుకు వెళ్లి రాజకీయాలు చేసి మీ తప్పుని, మా తప్పుని పరస్పర విరుద్ధంగా ఒకరి మీద ఒకరు ఆరోపణలు చేసుకునే స్థితికి వెళుతున్నాము. ఆ రకమైన చర్చ ప్రారంభమైతే ఇది 2 గంటల డిస్కషన్‌కు వెళుతుంది, అసలు సమస్య పక్కదారి పడుతుంది. మనకు ఇమ్మీడియట్‌గా నీరు కావాలి. ఆ నీటిని కర్నాటక వారి అంగీకారంతో తెచ్చుకోవలసిన అవసరం వుంది. దానికి అనేకమైన మార్గాలను ఆలోచిస్తున్నాము. అలా ఆలోచించిన సందర్భంలో వారందరి సలహాలూ తీసుకుంటున్నాము.

ఇక ప్రధాన మంత్రిగారి దగ్గర సమయం తీసుకోవడమంటే, నిన్న ఆదివారం. వారు ఈ రోజు అవుటాఫ్ స్టేట్ వెళుతున్నారు. వారి అపాయింట్‌మెంట్ తీసుకోవడానికి మేము ప్రయత్నం చేస్తూ వుంటే, ప్రధాన మంత్రిగారి అపాయింట్‌మెంట్ తీసుకోలేని అసమర్థత అని అంటే ... ఒ.కె. మీరు ఏ మాటన్నా మేము తలకాయ వంచుకుని వుంటాము, సమర్థతో, అసమర్థతో కాలమే నిర్ణయిస్తుంది, ప్రజలే అర్థం చేసుకుంటారు. మీరు అన్న మాట మీ విజ్ఞతకే ఒదిలేస్తున్నాము.

అసలు వాటర్ మేనేజ్‌మెంట్‌లో ఎప్పుడు ఏమి జరిగిందనేది ఆలోచిస్తే, మీ వైఫల్యాలను మాకు అంటగట్టే ప్రయత్నం చేయకూడదు. మీరన్నారు, ఒక తీర్మానం చేస్తే బాగుంటుంది, ఉచితంగా వుంటుందని. మేము కూడా అది విన్నాము. ప్రభుత్వం తప్పనిసరిగా దాని గురించి ఆలోచించి, అది మనకు ఉపయోగపడుతుందంటే తీర్మానం చేయకూడదు అనే మూర్ఖులం కాదు. తీర్మానం చేస్తే రాబోయే లాభ నష్టాల గురించి మీ సలహాలను విన్నాము కదా. ఆలోచించి, తీర్మానం చేయడం ఉచితమనుకుంటే తప్పకుండా తీర్మానం ప్రవేశపెడతాము. దీని మీద ఎటువంటి భేషజాలూ లేవు. ఎవరు ఏమి చెప్పినా, ఏది ఉపయుక్తంగా వుంటుందో, అది చేస్తాము.

కృష్ణా డెల్టాకు వాటర్ కావాలి. ఇప్పుడు కొంత వర్షాలు పడుతున్నాయి, ప్రజలలో ఆశలు చిగురిస్తున్నాయి. త్రాగే నీరు కావాలి. మామూలుగా అన్ని విషయాలలో మాట్లాడినట్లు గానే ఇది కూడా మాట్లాడితే, వారికి న్యాయం చేసిన వారం కాదు. దయచేసి దీనిని ఇంతటితో ఆపివేస్తే బాగుంటుంది. దయచేసి మరొకసారి చెబుతున్నాను. తీర్మానం చేయడం వల్ల ప్రయోజనకరంగా వుంటుందనే భావనను ప్రభుత్వం కూడా ఆలోచన చేసి అంగీకారానికి వస్తే, we will come forward with a resolution. తీర్మానం చేస్తే దాని వల్ల ఉపయోగం వుండదని ప్రభుత్వం భావిస్తే, దానిని ప్రక్కన పెట్టే ఆలోచన చేస్తాము.

మీరంతా కర్నాటకతో, ప్రధాన మంత్రి గారితో మాట్లాడే ఆలోచన చేయమని చెప్పారు. అందుకు మీరంతా సుముఖత వ్యక్తం చేసారు. కలసి వెళదాము, ప్రయత్నం చేద్దామని చెప్పారు. అనేకమైన యాంగిల్స్‌లో దీని తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ఆలోచిద్దాము.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః మీరు అడిగిన తీర్మానం ప్రభుత్వ పరిశీలనలో వుందనే మాట చెప్పారు. Please wait for the Government to take a decision in that matter.

DR. N.JANARDHAN REDDY: Let them inform tonorrow.

శ్రీ కె.రోశయ్య ః రేపటి దాకా అక్కర లేదు. వీలుంటే .....

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

ఇదెక్కడి అలవాటో అర్థం కావడం లేదు. మంచి మాట చెప్పినా వినలేరు. మాటకి మాట చెబితే కూర్చోలేరు. ఏమిటండీ ఈ పద్ధతి ? రేపటి దాకా అక్కర లేదు, ప్రతిపక్ష నాయకులతో కాని, మిగిలిన పార్టీల నాయకులతో కాని అవసరం వుంటే ఈవాళే మాట్లాడితే మాట్లాడవచ్చు.

( తిరిగి అంతరాయం )

MR.SPEAKER: I am not allowing. Please take your seats. The issue is closed.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## కందుకూరు పట్టణంలో ప్రభుత్వ భూముల దురాక్రమణ

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.180(81-ఎస్)

శ్రీ ఎం.మహీధర్ రెడ్డి (కందుకూరు)- గౌరవనీయులైన రెవిన్యూ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

ఎ) కందుకూరు పట్టణంలో విలువైన ప్రభుత్వ భూములను ధనికులు ఆక్రమించిన విషయం వాస్తవమేనా ?

బి) అయితే ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ?

**రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖా మంత్రి ( శ్రీ ధర్మాన ప్రసాద రావు )ః**

ఎ) లేదండీ

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి ః అధ్యక్షా, ప్రభుత్వ భూములను ధనికులు ఆక్రమించిన విషయం వాస్తమేనా అంటే మంత్రిగారు ఇందులో టెక్నికాలిటీస్‌లోకి వెళ్లి ' లేదండీ ' అన్నారు. కందుకూరు పట్టణంలో వుండే ఎస్.సి., ఎస్.టి.లకు నివేసనా స్థలాల క్రింద కొన్ని లక్షల రూపాయల విలువైన ల్యాండ్‌కు పట్టాలను ఇచ్చారు. అయితే ల్యాండ్‌ను వారికి స్వాధీన పరచకుండా, సంబంధిత రెవిన్యూ అధికారులు వారికి ఇళ్ల స్థలాలను ఎక్కడ ఇచ్చారో చూపించకుండా దానిని ధనికులు ఆక్రమించుకోవడానికి అవకాశం కల్పించారు. ఇప్పుడు ఆ స్థలాలన్నీ ధనికుల ఆక్రమణలో వున్నాయి. ఆ ఉద్దేశ్యంతో ఈ ప్రశ్నను అడగడం జరిగింది.

కందుకూరు పట్టణంలో ఇప్పుడు ఎస్.సి./ఎస్.టిలకు ఇచ్చిన కొన్ని కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాలలో ఒ.సి.లు, ఇతర కులస్తులు, షాపింగ్ కాంప్లెక్స్‌లను కట్టారు. రెవిన్యూ అధికారులు కేవలం ఫిబ్రవరి 2,004 నెల, ఒక్క నెలలోనే సుమారు 2000 పై చిలుకు పట్టాలను అక్కడ ఎన్నికలకు ముందు పంపిణీ చేసిన విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. ఇక్కడ లేకుండా ఎక్కడో అమెరికాలో వున్న డాక్టర్లకు ఇంటి నివేసనా స్థలాల పేరిట ప్రభుత్వ స్థలాలను ఇచ్చిన మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను.

అదే కాక, ఆర్ అండ్ బి వారికి సంబంధించిన రోడ్డు పోరంబోకు స్థలాలు, కుంట పోరంబోకు స్థలాలు, వాగు పోరంబోకు స్థలాలు, ఆఖరికి వీధి పోరంబోకు స్థలాలు కూడా అన్యాక్రాంతమైన మాట వాస్తవమా, కాదా అని అడుగుతున్నాను.
ఉ.11.20

దాదాపు ఈ ఎస్.సి, ఎస్.టిలకు ఇచ్చింది పేదవారి పేరిట ధనవంతులకు ఇచ్చారు. ఈనాడు దాదాపు అక్కడ వారు 20 రూమ్స్ వరకూ వేసుకొని మూడు అంతస్తుల భవన నిర్మాణాలు జరుపుతున్నారు. అందులో జాయింట్ కలెక్టర్, కలెక్టర్ కూర్చుని గుడ్‌విల్ హాస్పటల్ క్రింద మున్సిపాలిటి అధికారులతో కుమ్మక్కయి ఈనాడు షాపింగ్ కాంప్లెక్స్ కట్టుకోవడానికిగాను వారికి బిల్డింగ్ పర్మిషన్ ఇచ్చిన మాట వాస్తవం అవునా, కాదా? గతంలో కందుకూరు పట్టణంలో పని చేసిన పోలీసు అధికారులకు అక్కడ పని చేసిన రెవెన్యూ అధికారులకు ఆ నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు అసైన్‌మెంట్ కమిటీలో పెట్టి ధారాదత్తం చేసిన మాట

వాస్తవం అవునా, కాదా, దీనికి సంబంధించి గతంలో లోకాయుక్త దృష్టికి తీసుకువచ్చినప్పుడు అక్కడ పని చేసిన మండల రెవెన్యూ అధికారి ఈపట్టాలు ఇచ్చారు. ఈ అక్రమణలకు బాధ్యులైన అధికారులమీద లోకాయుక్త ఇటువంటి 12౦ ట్రాన్జాక్షన్స్‌కి సంబంధించి ఎస్.సి., ఎస్.టిలకు ఇచ్చిన భూములను ఓ.సిలకు మార్పులు చేశాడని అతని మీద చర్య తీసుకోమని దాదాపు రెండు సంవత్సరాల క్రిందట ఇస్తే, అతని మీద చర్య తీసుకోలేని ఫలితంగానే ఈనాడు ప్రభుత్వ భూములన్నీ ధనవంతుల కబ్జాకు గురయినాయి. ఇది ప్రధానమయిన స్థలం. కందుకూరు పట్టణంలో ఆర్.టి.సి బస్సు స్టాండ్, పామూరు బస్సు స్టాండ్ సెంటర్‌లో అంకణం వచ్చి రు.75,000 వరకూ ఉంది. ఇంత విలువైన స్థలం ఆక్రమణకు గురయింది. ఇది ముఖ్యమైన విషయం. అక్కడ రెవెన్యూ డివిజినల్ అధికారి బంగ్లా, డి.ఎస్.పి బంగ్లా కూడా అక్రమణలకు గురయినాయి. బాగా ధనవంతులే కట్టారు. వీటి మీద అధికారులు చలనం లేకుండా ప్రవర్తిస్తున్నారు. ఈ భూ కుంభకోణంలో బాధ్యులైనవారి మీద ప్రభుత్వ చర్య ఏమిటి? ప్రమేయం ఉన్న వారిపై కూడా ప్రభుత్వ చర్య ఏమిటో తమ ద్వారా మంత్రిగారు తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. ఈ ప్రభుత్వ భూములను బినామీ పేర్లతో ప్రభుత్వ ఉద్యోగులు పొందారు. వారిపై ఏమి చర్య తీసుకోబోతున్నారో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. దాదాపు 1,500 ఎకరాలకి సంబంధించింది. దీనిని ఎస్.సి., ఎస్.టిలకు ఇవ్వడానికి స్పెషల్ ఆఫీసర్‌ని వేసి, ఈభూములన్నింటిపై దర్యాప్తు చేయించి, ధనవంతుల ఆధీనంలో ఉన్న వాటిని వెనుకకు తీసుకొని అర్హులైన పేద వారికి ప్రభుత్వం పంపిణీ చేస్తుందా, లేదా?

శ్రీ డి.ప్రసాదరావు ః అధ్యక్షా, 'ఎ' ప్రశ్నకు సమాధానం 'నో'అని చెప్పడానికి కారణం ప్రశ్న ఏమంటే, "Whether it is a fact that the Government lands in prime localities in Kandukur Town were encroached by rich people" అందుచేత సమాధానం 'నో'అని చెప్పవలసి వచ్చింది. ఈ కేసులో ఇర్రెగ్యులారిటీస్ కనిపించాయి. ఎంక్రోచ్‌మెంట్ కాదు. అనర్హులైన సభ్యులకు రెవెన్యూ అధికారులు పట్టాలు ఇచ్చే కార్యక్రమం చేస్తున్నారు. అందుచేత 'నో'అని చెప్పాను. సభ్యులు చెప్పిన విషయాల్లో చాలా వాస్తవాలు ఉన్నాయి. 11.6.04న నలుగురు అధికారులను ఈ వ్యవహారంలో సస్పెండ్ చేసే కార్యక్రమం జరిగింది. ప్రొసీడింగ్స్ నెంబరు ప్రకారంగా, బి. ఆనందరావు, యంఆర్‌వో., కందుకూరు, ఆర్. బ్రహ్మేష్, యంఆర్ఐ.,కందుకూరు, సయ్యద్ గౌస్, డెప్యూటీ యంఆర్‌వో., కందుకూరు, నరసింహారావు, మండల్ సర్వేయర్ ఈనలుగురు అధికారులు అనర్హులైనవారికి పట్టాలు ఇవ్వడానికి కారకులయినారు. వీరందరిని 11.6.04న సస్పెండ్ చేసిన కార్యక్రమం జరిగింది. మున్సిపల్ అధికారులు ఇర్రెగ్యులర్‌గా, ఇర్రెస్పాన్సిబుల్‌గా ప్రవర్తించారని సభ్యులు చెప్పారు. అది కూడా వాస్తవం, వారు వారి బాధ్యతలకు విరుద్ధంగా ప్రవర్తించారు. మున్సిపల్ కమీషనర్, కందుకూరు మీద ఒక రిపోర్ట్ పంపించాము. ప్రిన్సిపల్ సెక్రటరీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కి చర్యలు తీసుకోమని చెప్పడం జరిగింది. వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా మరొక్కసారి సంబంధిత ప్రిన్సిపల్ సెక్రటరిని కోరడం జరుగుతుంది. దీనిలో పట్టాలు పొందిన మూడు సర్వే నెంబర్లు ఇచ్చారు. సర్వే నెంః 297/13లో 22 మంది ఉన్నారు. సర్వే నెంః173/2 సిలో 54 మంది ఉన్నారు. సర్వే నెంః21లో ఒక్కరున్నారు. మొత్తం 74 మంది ఉన్నారు. ప్రశ్న వచ్చిన తరువాత తెప్పించిన సమాచారం చూస్తే, 77 మంది అసైనీస్ అనర్హులైనవారు ఉన్నారని సమాచారం వచ్చింది. ఈ ఇర్రెగ్యులారిటీస్‌ని రెగ్యులరైజ్ చేయవలసిన అవసరం ఉంది. దీనిలో ఏ.పి. అసైన్డ్ ల్యాండ్స్ ప్రొహిబిషన్ యాక్ట్ 1977లో ఒకటుంది. దీని ప్రకారంగా ఎక్కడయితే ఎస్.సి., ఎస్.టిలకు పట్టాలు ఇవ్వడం జరిగిందో, అవి ఇతరులకు ట్రాన్స్‌ఫర్ చేసే అవకాశం చట్టపరంగా లేదు. ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని సభ్యులు అడిగారు. ఆ యాక్ట్ ప్రకారంగా ఎస్.సి., ఎస్.టిలకు ఇచ్చిన పట్టాలను ఇతరులు ఆక్యుపై చేశారో, వారి మీద చర్యలు తీసుకోవడం జరిగింది. అర్హులైన వారికి పట్టాలు ఇచ్చామని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా అనర్హులైన వారికి పట్టాలు ఇచ్చామని అన్నారు , క్యాన్సిల్ చేయమని షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగింది. ఫర్దర్‌గాకూడా ఈకేసుకి సంబంధంచి జిల్లా స్థాయి అధికారులనుకూడా కోరడం జరిగింది ఆ భూములను కూడా ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. ఈవిధంగా అనర్హులైనవారు భూములను పొందడం ప్రభుత్వం అనుమతించదు. ఈ పర్టిక్యులర్ కేసులో పూర్తిగా దర్యాప్తు చేయమని, ఫర్దర్ యాక్షన్ తీసుకోమని జిల్లా అధికారులను ఆదేశించడం జరిగింది. ఇంకా బాధ్యులైన అధికారులు ఎవరయినా చట్టానికి వ్యతిరేకంగా చేసినవారు ఎక్కడయినా ఉంటే,

రుజువయితే వారందరి మీద ఫర్మ్ యాక్షన్ ప్రభుత్వం తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. ఇటువంటివి ముందు ముందు జరగకుండా చూడడానికి తగు శ్రద్ధ తీసుకుంటాము. అంతేగాక సభ్యులు వ్యవసాయ భూములు కూడా కొన్ని ఈ విధంగా ఇచ్చారని చెబుతున్నారు. ప్రశ్నలో అది రాలేదు. వ్యవసాయ భూములు కూడా ఇచ్చినట్లయితే, ఆ వివరాలు పంపించమనండి. దాని మీద జిల్లా స్థాయిలో దర్యాప్తు జరిపిస్తాము. అధికారులు ఎవరయినా ఇందులో ఇన్‌వాల్వ్ అయితే వారి మీద కూడా చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ యం. మహీధర్ రెడ్డిః మంత్రిగారికి సమాచారం సంపూర్ణంగా రాలేదు. కేవలం 77 మంది బెనిఫిషరీస్‌కి సంబంధించిన వివరాలు వారి వద్ద ఉన్నాయి. రెండువేల పట్టాల మీద ఎంక్వయిరీ జరుగుతుందన్నారు. దానిలో కందుకూరు నియోజకవర్గంలో జనార్ధనస్వామి దేవాలయ ప్రాంతంలో దేవాలయ భూమిలో 850 పట్టాలను కేవలం 15 రోజుల్లో ఇచ్చారు. ఉద్యోగస్తులందరూ ఉన్నారు. ఒకొక్కరూ నాలుగు పట్టాలు తీసుకొని అమ్ముకుంటున్నారు. పత్రికలలో అనేకసార్లు వచ్చింది. దీనికి సంబంధించి స్పెషల్ ఆఫీసర్‌ని అపాయింట్ చేయమంటున్నాను. ఈ రకంగా 150 ఎకరాలలో వ్యవసాయ భూములున్నాయి. రెండు వేల పట్టాలు ఈ రకంగా ప్రభుత్వానికి సంబంధించిన వాటిని అనర్హులైన వారికి ఇస్తున్నారు. స్పెషల్ ఆఫీసర్‌ని అపాయింట్ చేసి ప్రభుత్వ స్థలాలను స్వాధీనపరచుకొని ఉన్నారు. అడిగితే నోటీసులు ఇస్తున్నారు, ఇలా అయితే వారు కోర్ట్‌కి పోతారు. కోర్ట్‌కి వెళ్లకుండా ఏమి చర్యలు గైకొంటారు. వాటిని ఏ విధంగా ఆధీనంలోకి తీసుకుంటారనే విషయం మంత్రిగారు తమ ద్వారా చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. ప్రసాదరావుః కందుకూరు పట్టణంకి సంబంధించి ప్రశ్న వేశారు. దానికి సమాచారం తెప్పించడం జరిగింది. కందుకూరు పట్టణంలో చాలా ప్రధానమైన భూమికి సంబంధించింది. నియోజకవర్గంలో ఇచ్చిన పట్టాలు భారీ ఎత్తున దుర్వినియోగమయినాయని వారంటున్నారు. జాయింట్ కలెక్టర్‌తో దర్యాప్తు క్షుణ్ణంగా జరిపించడం జరుగుతుంది. 800 చిల్లర పట్టాలు అనర్హులైనవారివి ఉంటే వారందరిని తొలగించడం జరుగుతుంది, అర్హులైన వారికి ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ యం. మహీధర్ రెడ్డిః జాయింట్ కలెక్టర్‌గారే రు.75,000 విలువ చేసే మార్కెట్‌వాల్యూని రు.500లకు వెల కట్టి ఫైల్‌ని సర్క్యులేట్ చేస్తున్నారు. అతన్నే నియమిస్తే ఉపయోగం ఏముంది? శాంక్టిటీ ఏముంది, వారు తిరిగి అలాగే చేస్తారు...

శ్రీ డి. ప్రసాదరావుః జాయింట్ కలెక్టరే కాదు. జాయింట్ కలెక్టర్ ఆఫీషియల్ వాల్యూ ఫిక్స్ చేస్తూ, సదరు ఫైల్‌ని సిసిఎల్‌ఏకి పంపుతారు. వారు అన్ని నార్మ్స్ అబ్‌జర్వ్ చేస్తారు. లేదా పరిశీలించడం జరుగుతుంది. తరువాత సదరు రెవెన్యూ సెక్రటరికి వస్తుంది. ఆ తరువాత నా వరకూ కూడా ఫైల్ వస్తుంది. నాకు సర్క్యులేట్ అయినప్పుడు నేనూ పరిశీలిస్తాను. కట్టిన బిల్డింగ్స్ ఏమి చేస్తారని అన్నారు. ఎస్.సి., ఎస్.టిల నుండి పట్టాలు తీసుకొని కన్‌స్ట్రక్ట్ చేసింది ఉన్నట్లయితే యాక్ట్ ప్రకారంగా ఎస్.సి., ఎస్.టిలకు బదలాయింపు చేయవలసిన అవసరం ఉంది. గతంలో ఎవరి వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారో చట్ట ప్రకారంగా వారికి ఇవ్వవలసిన అవసరం ఉంటుంది. ఇర్రెగ్యులారిటీస్ చోటు చేసుకుంటే ప్రభుత్వం తీసుకొని అర్హులైనవారికి బదలాయింపు చేసే సాంప్రదాయం ఉంది.

ఉ.11.30

ఏదేమైన, ఇన్ ఎలిజిబుల్ పర్సన్ విషయమై ఈ చట్టపరిధిలో తీసుకోవాల్సిన అన్ని చర్యలు తీసుకొంటాము. ఆస్థులను రక్షించే విషయంలో మునిసిపల్ అధికారులపైన కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎమ్. మహీధర్‌రెడ్డి :- జాయింట్ కలక్టర్ ఫ్రాడ్‌కి పాల్పడ్డారు. Other than Joint Collector తో ఎంక్వయిరీ చేయించండి.

శ్రీ డి. ప్రసాదరావు :- అధ్యక్షా, సభ్యులు ఆవేదన అర్థమయింది. ప్రయిమ్ ప్రాపర్టీ, ఇన్ ఎలిజిబుల్ వారికి వెళ్లిందన్న వారి వాదనను సమర్థిస్తున్నాను. జిల్లా కలెక్టర్‌ను సంప్రదించడం జరుగుతోంది. అవసరమనుకొంటే, ఒక ప్రత్యేక అధికారిని ఎంక్వయిరీ ఆఫీసర్‌గా నియమించి దర్యాప్తు చేయిస్తారా అని అడిగారు. దానిని పరిశీలిస్తాను. తప్పకుండా ఆ ల్యాండ్స్‌ని ప్రొటెక్ట్ చేయాలన్న సభ్యుల ఆలోచనతో ప్రభుత్వం ఏకీభవిస్తోంది.

MR.SPEAKER: S.N.Q.NO.81 F postponed at the request of the Member.

SRI Y.RAMAKRISHNUDU : Speaker Sir, I want one clarification. రూల్ 149 క్రింద ప్రివిలేజ్ నోటీస్ ఇచ్చాము.

MR.SPEAKER: That is under my consideration. I will get back to you.

SRI G.KISHANREDDY : Sir, I have also given.....

MR.SPEAKER : It is also under my consideration.

## జీరో అవర్

శ్రీ పి. కేశవ్ :-అధ్యక్షా, మెడికల్ కౌన్సిలింగ్ కి సంబంధించిన చాలా ఆరోపణలు ఉన్నాయి. కౌన్సిలింగ్ ట్రాన్స్‌పరెన్సీగా ఉండాలన్న బేసిక్ ప్రిన్సిపుల్‌తో కౌన్సిలింగ్ ప్రారంభించారు. అయితే, ట్రాన్స్‌పరెన్సీ లోపించిందన్న ఆరోపణలను అక్కడ ఉన్న విద్యార్థులు చేయడం జరిగింది. తగ్గించిన ఫీజ్‌కి సంబంధించి ప్రభుత్వం జారీచేసిన జి.ఓ. జాప్యం వల్లనూ, మైనారిటీలకు ఏదైతే రిజర్వేషన్ కల్పించారో దానిని అమలు చేయడంలో ఉన్న అస్పష్టత మూలంగా ఈ మెడికల్ కౌన్సిలింగ్ అంతా గందరగోళంగా తయారైంది. అయినప్పటికీ, ప్రభుత్వంలో చలనం లేదు. మెడికల్ కౌన్సిలింగ్ కి సంబంధించిన కౌన్సిలింగ్ ట్రాన్స్‌పరెన్సీగా లేకపోవడం వల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్రమైన విమర్శలు చేస్తున్నారు. ఒకటి, రెండు పత్రికల్లో ఈ విషయాలు వచ్చాయి. కౌన్సిలింగ్ సెలక్షన్ కమిటి, పారదర్శకతతో వ్యవహరించడం లేదని, యూనివర్శిటీ అధికారులు, కౌన్సిలింగ్ సెలక్షన్ కమిటి, సీట్స్‌కి సంబంధించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచడం జరుగుతోందని ఆరోపణలు ఎక్కువయ్యాయి. కాలేజీలను ఎంపిక చేసుకొనే విషయంలో కంప్యూటర్ల దగ్గర విద్యార్థులను తొందరపెడుతున్నారు. కోరిన కాలేజీలో సీటు లేదని, ఫలానా కాలేజీలో సీటు ఉంది, తీసుకోండి, లేకపోతే అడ్మిషన్ రద్దు చేస్తామని అంటున్నట్లు, హైదరాబాద్‌కి చెందిన దినేష్ రెడ్డి అనే విద్యార్థి ఆరోపించారు. కౌన్సిలింగ్‌కి సంబంధించిన సమాచారాన్ని చూపే డిస్‌ప్లే బాగాలేదని, చిన్న టీవిలో ఇస్తున్న సమాచారం అర్థం కావడం లేదని, ప్రతి సమాచారంలో సున్నాలే కనిపిస్తున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనితోబాటు, రాయలసీమ జిల్లాల్లోని కర్నూలు మెడికల్ కాలేజీ, అనంతపూర్ మెడికల్ కాలేజీ, కుప్పం మెడికల్ కాలేజీ ల విషయంలో మెడికల్ సీట్స్‌కి తీరని అన్యాయం జరిగిందని కడప జిల్లాకు చెందిన రాజశేఖరరెడ్డి గారు ఆరోపించారు. కేవలం నారా చంద్రబాబునాయుడు గార్ని దెబ్బ తీయడానికే కుప్పం కాలేజీని రద్దు చేశారని మాట్లాడారు.

(అంతరాయం )

నేను సబ్జక్టులోకి వెళ్లడం లేదు. మెడికల్ కౌన్సిలింగ్ అంతా గందరగోళంగా తయారైంది. ట్రాన్స్‌పరెన్సీతో విద్యార్థులను సెలక్టు చేసుకొనే విధంగా ప్రభుత్వం వ్యవహరించాల్సిన అవసరం ఉంది. డిస్‌ప్లే బోర్డులు, కంప్యూటర్స్ లేకుండా కౌన్సిలింగ్ చేసే పరిస్థితిని ఎక్కడా చూడలేదు. సీట్లు భారీగా తగ్గిపోతున్నాయి. వరంగల్‌లో 50, గుంటూరులో 25, తిరుపతిలో 50, అనంతపూర్‌లో వంద, కర్నూల్ లో 20 అన్ని ప్రభుత్వ కాలేజీలకు సంబంధించిన సీట్లే. ఇవి కాక ఇంకా ప్రయివేటు కాలేజీల సీట్లు నష్ట పోయాము. ఇవి, ప్రభుత్వం శ్రద్ధ చూపించక పోవడం వల్లనే ఎమ్.సి.ఐ. తో సాధించుకోలేకపోయారని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా, ఎమ్.సి.ఐ. ని, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాని కన్విన్స్ చేసి ఆ 250 ప్రభుత్వ సీట్లను, రప్పించుకొనే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకొన్నాను. తగిన చర్యలు తీసుకొంటాము.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, జీరో అవర్‌లో ప్రస్తావించిన అంశాలకు, మూడు రోజుల్లో సమాధానాలు, ప్రభుత్వం నుండి తెప్పించి అందిస్తామని తమరు చెప్పడం జరిగింది. నేను కొన్ని అంశాలపై గతంలో మాట్లాడాను. ఇంతవరకు రిప్లై రాలేదు.

MR. SPEAKER: I will look into it.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, తమరు ఇచ్చిన మాటను, ఈ ప్రభుత్వం గమనించకపోతే ఎట్లా ? ఇది. డి.ఎస్.పి. లకు సంబంధించిన అంశం. అన్ని అర్హతలు కల డి.ఎస్.పి. లకు ' శ్యాటిస్‌ఫ్యాక్టరీ ' అని పై అధికారులు వ్రాస్తే ప్రమోషన్‌కి సరిపోదని, ' వెరీ గుడ్ ' అని వ్రాసేన వారికే ప్రమోషన్స్ ఇస్తున్నారు. సంచులు మోసే పద్ధతిలో 25 మందికి ప్రమోషన్స్ ఇచ్చారు. ఈనాడు 40,50 వేకెన్సీలు ఉన్నాయి. ఎందువల్ల ఇది జరుగుతోంది. Rule 5 of A.P.Subordinate are very clear. డి.ఎస్.పి.ల విషయంలో, ఏ రకమైన నిబంధనలు చేయాలంటే, సీనియారిటీ ఉండాలి. దీనిని ప్రక్కన ఎందుకు పెట్టారు. దీనికి సంబంధించి 18.5.2002న జి.ఓ. నెం. 131ని ప్రభుత్వం రిలీజ్ చేశారు. దీని ప్రకారం, కొంత మంది వారికి సంబంధించి, ఎవరికి 'వెరీగుడ్' అని వ్రాస్తారో వారికి ప్రమోషన్స్ ఇచ్చారు. లా అండ్ ఆర్డర్ చిన్నా భిన్నం కావడానికి, పోలీసులువిధి నిర్వహణ సక్రమంగా చేయకపోవడానికి ఇవే ప్రధానమైన కారణాలు. వారిని హ్యుమిలియేట్ చేస్తున్నారు. పోలీసులకు సంబంధించి వారి రికార్డు క్లియర్‌గా ఉంది. డ్యూటీ మైండ్‌తో పనిచేసినా ప్రమోషన్స్ ఉండవు. రేంజ్ కి ఒక తీరుగా డి.ఎస్.పి. లకు ప్రమోషన్స్ ఇవ్వడం ఎట్లా కరక్ట్ అవుతుంది. వారు ఈ రోజు ఎంతో ఆవేదనతో ఉన్నారు. పనిచేసే వారిని దూరంగా పారేశారు. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఈ ప్రమోషన్స్‌కి సంబంధించి, to the post of DSP 76.3 అనే మెథడాలజీ వెరీ క్లియర్. దానికి సంబంధించి ఎందుకు తిలోదకాలు ఇచ్చారో తెలియజేయాలి. డి.ఎస్.పి. ల పదోన్నతి ఒక ప్రహసనం గా తయారైంది. ఎప్పుడు చూసినా ఆందోళనగా ఉంది. 70 వేకెన్సీలు ఉన్నాయి. ఉదాహరణకు గతంలో మా దగ్గర డి.ఎస్.పి. ట్రాన్స్‌ఫర్ అయితే, ఆరు మాసాల పాటు రాలేదు. ఒక సందర్భంలో నేను చెప్పాను. ' అయ్యా, ఇద్దరు ఎం.పి. లు చెరో ఆరు మాసాల చొప్పున తీసుకొని, డి.ఎస్.పి. వేషం వేసుకోండని' అన్నాను. ఎందుకు అన్ని పోస్టులు ఖాళీగా, ప్రమోషన్స్ ఇవ్వకుండా పెట్టారు. ఈ విషయంలో దయచేసి మూడు రోజుల లోపు, తమరు ఇచ్చిన డైరెక్షన్ ప్రకారంగా సమాచారం అందించాలని ఆశిస్తున్నాను. ఆ విధంగా ప్రభుత్వం రియాక్టు అవుతుందని అనుకొంటున్నాను.

శ్రీ కె. జానారెడ్డి :- అధ్యక్షా, విషయం అర్థం చేసుకొన్నాను. అవసరమైన చర్యలు తీసుకొంటాను.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి :- అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సహకార శాఖలో కార్యదర్శుల పే స్కేల్స్, సర్వీస్ కండిషన్స్‌కి సంబంధించిన అంశం. రాష్ట్రంలో 4,610 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వేతన కార్యదర్శులు పనిచేస్తున్నారు.

1973-84 వరకు  half a million పథకం క్రింద  నియమించబడిన ఈ వేతన కార్యదర్శులు గత 30 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు.
ఉ.11.40

వీరు 150 రూపాయల నుంచి 1450 రూపాయల వరకు  వేతనం పొంది పనిచేస్తున్నారు. ఈ స్కీమ్ క్రింద వ్యవసాయం, వైద్యం, ఆరోగ్యం, విద్యా శాఖలలో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపబడి పే స్కేల్సు, సర్వీసెస్ గుర్తింపు , ప్రమోట్ అయ్యారు. కాని వేతన కార్యదర్శులు ప్రమోట్‌కాలేదు.  పేస్కేల్సు ఇవ్వలేదు. దీనిపైన ఆలోచన చేయవలసింది 1978 సహకార కమీషన్‌గారు సెక్షన్ 116(ఎ) క్రింద క్యాడర్ కమిటి నియామకం,జి.ఒ.. 390 తేదీకు12.7.1973 ద్వారా  జి.ఒ.. 198 ద్వారా సర్వీసెస్ నియామకం జారీ చేశారు. 1985లో దురదృష్టవశాత్తు ఏకపక్ష నిర్ణయంతో యూనియన్‌ను సంప్రదించకుండా 186 రోజులు సమ్మె చేశారని డిక్యాడర్ చేస్తు 116(ఎ)ఆర్డినెన్సు జారీ చేసి లోగడ పద్ధతులను క్రమంగా వేతనం రాకుండా రద్దు చేశారు. పిఏసిఎస్ వదిలివేశారు.  ఈ రోజు వేతన కార్యదర్శులు ఛలో అసెంబ్లీకి వచ్చారు.  ఇందిరా పార్కు దగ్గర ధర్నా చేస్తున్నారు. అందువల్ల  వీళ్ల సమస్యలు ప్రధానంగా సెక్షన్ 116(సి)1, సవరణ రద్దు చేయాలి  పిఏసిఎస్‌లో గత 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్యదర్శులను  జిల్లా కేంద్ర సహకార బ్యాంక్‌లలో పనిచేస్తున్న 5వ కేడర్‌తో సమానమైన వేతనాలు సర్వీస్ నిబంధనలు ఏర్పాటు చేయాలి? లేదా జిల్లా సహకార బ్యాంకులలో కార్యదర్శి సర్వీసెస్‌లను విలీనం చేసుకోవాలి. జి.ఒ.. 308, 90 రద్దు చేయాలి . శాఖలో పనిచేసే సిబ్బంది కనీస వేతనం ఇప్పించాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము, తగిన చర్యలు తీసుకుంటున్నాము.

## Mr. Syed  Ahmed  Pasha  Quadri / Mr.  Mohd Fareeduddin

سید احمد پاشاہ قادری۔ محترم اسپیکر صاحب میں آپ کے ذریعہ وزیر اقلیتی بہبود کی توجہ مبذول کروانا چاہتاہوں کہ اولڈ ملک پیٹ میں ایک پولس گارڈ کا قبرستان ہے جو 200سالہ پرانا ہے اسکی زمین 1967 مربع گز ہے ۔ حیدرآباد کلکٹر نے یہاں پر گورنمنٹ لینڈ ہے کہہ کر بورڈ نصب کردیاہے۔ یہ زمین قبرستان کی ہے اس پر ناجائز قبضہ ہورہے ہیں۔ وقف بورڈ اس پرکوئی توجہ نہیں دے رہاہے۔ بیرسٹر اسد الدین اویسی صاحب نے اس مسئلہ کو پہلے بھی ایوان میں اٹھائے تھے ۔ اسی طریقہ سے بالا پور رنگا ریڈی ڈسٹرکٹ میں وقف بورڈ کی جائیداد پر ناجائز قبضہ ہورہے ہیں سابقہ سرپنچ ناجائز قبضہ کرنے والوں میں شامل ہے۔ وہاں پر بلڈنگس تعمیر ہورہے ہیں۔ وقف بورڈ کی زمینات کا تحفظ کرنے کی ضرورت ہے۔ اگر چیرمین وقف بورڈ اخلاقی طور پر مستعفی نہیں ہورہاہے تو حکومت چاہیئے کہ قانونی اقدامات کرتے ہوئے انہیں نکال دے۔ تاکہ وقف بورڈ کی جائیدادوں کی حفاظت ہوسکے۔

جناب محمد فرید الدین۔ معزز رکن نے جو کہا ہے اس کو نوٹ کرلیا گیاہے۔ اس پر ضرور کاروائی کروں گا ۔

---

శ్రీ ఇ.రాజేందర్:అధ్యక్షా, వరంగల్ పట్టణంలో ఆటోలను నిషేధించిన సమస్య ఉన్నది.  పెట్రోల్, డీజిల్ ఆటోలు 60 కిలోమీటర్ల రేడియస్‌లో ఎక్కడైనా తిరగవచ్చును.  గత కొన్ని రోజులుగా వరంగల్ పట్టణంలో ఎక్కడ ఆటోలు తిరగడంలేదు. దొంగతనాలు అవుతున్నాయని వాటిని నిషేధించడమే కాకుండా ఎక్కడైనా ఎంటర్ అయితే 100 రూపాయలు వసూలు చేస్తున్నారు.  ఎస్.పి., డి.ఎస్.పి. దృష్టికి పర్సనల్‌గా పోయిచెప్పినప్పటికి కూడా ఇంతవరకు సాల్వుకాలేదు.  ఈ సమస్య హోం మంత్రిగారి క్రిందుకు వస్తుందా? ట్రాన్సుపోర్టు మంత్రిగారి క్రిందకు వస్తుందా?  ఈసమస్య చాలా సీరియస్‌గా వున్నది.

కమాలాపురం నియోజకవర్గానికి సంబంధించినది పెరిఫెరల్‌వరకు లోపల దాకా రాకపోయినప్పటికి నియోజకవర్గం ఎండింగ్ పాయింట్ వరకు ఎలా చేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నాయని నరసింహారెడ్డి: అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము, సమాధానం పంపిస్తాము.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలో సుమారు 2 లక్షల 50 వేల నుంచి 3 లక్షల ఉద్యోగాలు ఉన్నాయని ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. ఇవి ఎప్పటి లోపల భర్తీ చేస్తారు? లక్షా 10 వేలు నాన్‌గజిటెడ్ పోస్టులు, 25 వేలు గజిటెడ్ పోస్టులు, 50 వేలు నాల్గవ తరగతి పోస్టులు, 45 వేలు టెక్నికల్, నాన్‌టెక్నికల్ పోస్టులు, 19వేలు ట్రాన్సుకో,జన్‌కోలో పోస్టులు, 6 వేల 400 పోస్టులు నీటిపారుదల శాఖలో, 58 వేలు విద్యా వాలంటరీసాగా శిక్షణ పొందిన పోస్టులు, 19 వేలు రెవెన్యూ శాఖలో ,12 వేలు ఆరోగ్య శాఖలో, 2, 200 స్త్రీ సంక్షేమ శాఖలో, 3వేలు పశుసంర్ధక శాఖలో, 4 వేలు వాణిజ్య పన్నుల శాఖలో, 15 వేలు ఆర్‌టిసిలో ఈ రకంగా అనేక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కాంట్రాక్టు బేసిస్‌లో తాత్కాలిక పోస్టులలో ఉద్యోగాలు చేస్తున్నారు. వాళ్లను ఎప్పటి లోపల కన్‌ఫర్మ్ చేస్తారు. ఆల్విన్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులను ఎప్పటిలోపల రెగ్యులరైజ్ చేస్తారు? ఎన్నికల ప్రచారంలో సమయంలో చెప్పిన ఉద్యోగస్థుల సమస్యలు ఎప్పటిలోపల పరిష్కారం చేస్తారు? రవాణా శాఖలో విశ్వవిద్యాలయాల్లో బోధనేతర, బోధన సిబ్బంది, మున్సిపల్ శాఖలో కార్పొరేషన్‌లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయి . ఆపోస్టులు అన్ని ఎప్పటి లోపల భర్తీ చేస్తారు? రోజు ఉదయం లేచిన దగ్గర నుంచి సాయంత్రం వరకు ఫ్లోర్ లీడర్సు దగ్గరకు వివిధ కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు వస్తున్నాయి, ఈసమస్యల విషయంలో ప్రభుత్వం ఎప్పటిలోపల భర్తీ చేస్తుందని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము.

శ్రీ కొమ్మిరెడ్డి రాములు: అధ్యక్షా, ఇది హోం మంత్రిగారికి సంబంధించినది. ఇంతకుముందు సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. నా నియోజకవర్గంలో, మీ నియోజకవర్గంలో మొత్తం ఆంధ్రప్రదేశ్ నుంచి సౌదీ అరేబియా, దుబాయి, మస్కట్,ఇరాన్, లేబర్ పోతున్నారు. అక్కడికి వెళ్లిన వారు చాలా భయంకర పరిస్థితులలోచనిపోతున్నారు. డెడ్‌బాడీస్ ఇండియన్ ఎయిర్‌లైన్సు దగ్గరకు లేబర్‌వి వస్తున్నాయి . వీటి గురించి ఇంతకుముందు ఒకసారి నేను హోం మంత్రిగారిని రిక్వెస్టు చేశాను. ఎంతమంది పోయినారు, ఎట్లా పోయినారు? వాళ్ల గురించి పోలీస్ స్టేషన్‌లకు ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చినట్లయితే నిర్దిష్టమైన సమాచారం వస్తుంది. వీళ్లను కాపాడేందుకు జైళ్ల నుంచి బయటకు తీసుకొనివచ్చేందుకు క్లూ ఇవ్వాలని చెప్పి మనవిచేస్తున్నాను. నిన్న ముఖ్యమంత్రిగారు మా జిల్లాలో రాజీవ్ పల్లెబాటలో నడుస్తుంటే ఒక ఆమె హఠాత్తుగా వచ్చివేసి వ్యాన్ ముందుకు పోయి అయ్యా నా భర్త కువైట్‌లోచచ్చి పోయినారు తెప్పించండని అడిగారు. ముఖ్యమంత్రిగారు అన్ని చేస్తున్నారు. పోలీస్ శాఖ ద్వారా మొత్తం సమాచారం తెప్పించండి, సత్యనారాయణ డిఐజి, గారితో, రాజీవ్‌రతన్, ఎస్.పి.గారు వాళ్ల విషయంలో కరీంనగర్‌లో విచారణ చేస్తున్నారు. ఎంతమంది పోయినారు ఒక్కరి దగ్గర సమాచారం లేదు. దయచేసి మూడు రోజులో ఇక్కడ నాకు సమాచారం ఇచ్చినా లేకపోతే 3రోజుల్లో మొత్తం పోలీస్ స్టేషన్సు ఆదేశాలు ఇచ్చి ప్రతి గ్రామంలో ఎంతమంది పోయినారు? ఎంతమంది తప్పిపోయినారు, ఎంతమంది చచ్చిపోయినారు? వాళ్లకు సమాచారం వస్తుంది వాళ్లను ఆదుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, నోటు చేసుకున్నాను, పరిశీలిస్తాను.

శ్రీ టి.గురుమూర్తిరెడ్డి(పెందుర్తి): అధ్యక్షా, మాపెందుర్తి నియోజకవర్గంలో సింహాచలం దేవస్థానంకు సంబంధించి హౌస్‌కమిటి వేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఇంతవరకు పరిష్కారం కాలేదు. 1903 సంవత్సరంలో గిల్‌మెన్ సర్వేసెటిల్‌మెంటు జరిగింది. అందులో దేవస్థానం భూమి ఎంత? రైతుల భూమి ఎంత? ఈ హౌస్ కమిటి వేసి సుమారు 11 సంవత్సరాలు అవుతుంది ఈ రోజు వరకు పరిష్కారం కాని పరిస్థితి వున్నది. అంతకుముందు 578 జిఒ విడుదల చేశారు. అక్కడ ఉన్న ప్రజలందరు తీవ్రమైన వ్యతిరేకత తెలియపర్చారు. అదే విధంగా గాజువాక హౌస్‌కమిటి వేశారు. అది కూడా సుమారు 10 సంవత్సరాలు అవుతుంది. సింహాచలం, గాజువాక హౌస్ కమిటిలు జిల్లాలో వేశారు తప్ప ఇంతవరకు ఎటువంటి పరిష్కారం చేయలేదు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంవల్ల అక్కడ ఉన్న ప్రజలందరు తీవ్రమైన నిరసన వ్యక్తం చేయడమే కాకుండా తీవ్రమైన ఇబ్బందులు ఎదురౌతున్నాయి. గాజువాక హౌస్ కమిటికి స్టార్ క్వొశ్చన్‌కు నాకు అవకాశం ఇవ్వాలి.

ఉ11.50

గాజువాకలో భూములు అమ్మటానికిగాని, కొనుక్కోవటానికిగాని అవకాశం లేదు. ఒక్క గజం అమ్మటానికి కూడా వీలులేదు. అక్కడ ఉన్నటువంటి భూములన్నీ క్రమబద్ధీకరణ చేయాలి. ఈ విషయం రెవెన్యూ మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లటం కూడా జరిగింది. ఒక కమిటి ఫామ్‌చేసి ప్రజలకు ఇబ్బందిలేకుండా తక్షణమే ఈ సింహాచలం, గాజువాక భూములపై ప్రయత్నం చేయాలి. అవసరమైతే ఇచ్చిన జి.ఓ.ను రద్దుపరచి ప్రజలకు ఇబ్బందిలేకుండా లేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము. తగిన చర్యల కోసం ఆలోచిస్తాము.

శ్రీ ఎన్. సుబ్రమణ్యం(సూళ్లూరుపేట): ఇది తమిళనాడు, ఆంధ్ర రాష్ట్ర జాలర్లకు సంబంధించిన సమస్య. ఈ జాలర్ల సమస్యపై గత సంవత్సరం మన ఫిషరీస్ కమీషనర్‌గారు తమిళనాడు అధికారులతో ఒక సమావేశం ఏర్పాటుచేయటం జరిగింది. వేసవి కాలంలో పెదమాంగాడు, చినమాంగాడు అనే ప్రాంతాలలో ఎక్కువగా రొయ్యలు దొరుకుతాయనే ఉద్దేశ్యంతో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ జాలర్లు వాటిని పట్టుకోవటానికి వెళతారు. మా ఏరియాలోకి మీరు ప్రవేశించారని, మా ఏరియాలోకి రాకూడదనే వివాదం చాలా కాలంగా ఉంటోంది. ప్రతి సంవత్సరం మే, జూన్ నెలల్లో తమిళనాడు, ఆంధ్ర రాష్ట్ర జాలర్ల వివాదం కారణంగా యుద్ధ వాతావరణం అక్కడ ఏర్పడుతోంది. తమిళనాడులో ఉండే 20 కుప్పల, ఆంధ్రలో ఉండే 14 కుప్పల వారు కూడా పులికాట్ సరస్సును ఫ్రీ జోన్‌గా ప్రకటించమని కోరుతున్నారు. అధికారుల అలసత్వం కారణంగా ఇప్పటివరకు పులికాట్ సరస్సును ఫ్రీ జోన్‌గా ప్రకటించలేదు. ఆవిధంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

సుమారు 20,000 మంది జాలర్లు ఉండే ఆ ప్రాంతంలో సరైన మెడికల్ ఫెసిలిటీస్ లేవు. అక్కడ పి.హెచ్.సి.గాని, సబ్‌సెంటర్‌గాని లేవు. ప్రతి జాలరు పులికాట్ సరస్సులో 14 కిలోమీటర్లు వైద్యం కొరకు వెళ్లవలసి వస్తోంది. వారికి మెడికల్ ఫెసిలిటీస్ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది.

వారికి చేపలు పట్టటమే జీవనం కాబట్టి అక్కడ బోట్ క్లీనింగ్ ఛానల్స్ అవసరం ఉన్నది. వారి నివాస ప్రదేశానికి, చేపలు పట్టే ప్రదేశానికి ఒక కిలోమీరు లేక అర కిలోమీటరు దూరం మాత్రమే ఉన్నది. అందువలన అక్కడ బోట్ క్లీనింగ్ ఛానల్స్ ఏర్పాటుచేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

## 2004-2005 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం . **VI** (6) – ఆబ్కారీ పాలన
అభ్యర్థన నెం . **X** (10) – హోం పాలన
అభ్యర్థన నెం . **VII** (7) – వాణిజ్యపన్నుల నిర్వహణ
అభ్యర్థన నెం . **V** (5) – రెవిన్యు, రిజిస్ట్రేషను, సహాయం
అభ్యర్థన నెం . **VII**(8) – రవాణా నిర్వహణ

(ప్రతిపాదించబడినది)

SRI N. RAGHUVEERA REDDY (DEPUTISING THE HON'BLE CHIEF MINISTER): Speaker sir, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.131,25,43,000/- under Demand No. VI -- Excise Administration. "

SRI K. JANA REDDY: Speaker sir, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.1564,18,08,000/- under Demand No. X -- Home Administration. "

SRI D. PRASADA RAO (DEPUTISING THE HON'BLE MINISTER FOR COMMERCIAL TAXES): Speaker sir, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.213,67,89,000/- under Demand No.VII -- Commercial Taxes Administration. "

SRI D. PRASADA RAO: Speaker sir, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.669,39,42,000/- under Demand No.V -- Revenue, Registration and Relief. "

SRI S. SANTOSH REDDY: Speaker sir, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.52,51,94,000/- under Demand No.VIII -- Transport Administration. "

MR. SPEAKER: Demands moved. Cut motion Nos. 816 to 923 are deemed to have been moved.

MR. SPEAKER: Now tea break for ten minutes.

(Then the House adjourned at 11.55 a.m., for ten minutes tea break)

**(తేనీటి విరామానంతరం పన్నెండు గంటల తొమ్మిది నిమిషాలకు సభ తిరిగి సమావేశమయింది. సభా పతి అధ్యక్ష స్థానంలో వున్నారు)**

## లఘుచర్చ

## రాష్ట్రంలో కరువు పరిస్థితి గురించి

మిస్టర్ స్పీకర్: నౌ షార్ట్ డిస్కషన్ ఆన్ డ్రౌట్ కండిషన్స్ ప్రివైలింగ్ ఇన్ ది స్టేట్.

డా. ఎన్.జనార్ధన రెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలోని మన రైతాంగం పరిస్థితి అత్యంత దయనీయంగా వుంది. చాలా జిల్లాలలోనూ రైతుల పరిస్థితి అధ్వాన్యంగా మారిపోయింది. ఒకవైపు ప్రకృతి కరుణించని కారణంగా రైతులకు ఎన్నో కష్టాలు ఎదురైతే మరొక వైపు వారిని రాష్ట్రప్రభుత్వం సకాలంలో ఆదుకోలేక పోతున్నందువల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఫలితంగా మన రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు శరపరంపరగా కొనసాగుతున్నాయి. పదిమందికి తిండిని ప్రసాదించే రైతు నేడు వున్న వూళ్లో కూలీ పనులకు పోలేక తన కుటుంబాన్ని పోషించుకోవడం కోసం పట్టణాలు పట్టి పోతున్నాడు.

మ.12.20

రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితి వుంది. మాకు సభలో 12 వ తారీఖున సమాచారం ఇచ్చారు, దాని తర్వాత కొన్ని వర్షాలు పడినా పరిస్థితి మెరుగుపడలేదు. ఈనాడు నెల్లూరు జిల్లాలో నార్మల్ రెయిన్ ఫాల్ 76.1శాతం వుండవలసివుంటే అక్కడ 62.9 శాతం వుంది, అంటే 17 శాతం డెఫిసిట్ రెయిన్ ఫాల్ వుంది. అలాగే ప్రకాశం జిల్లాలో నార్మల్ రెయిన ఫాల్ 97.9 శాతం వుంటే 85.5 శాతం వుంది, 13శాతం డెఫిసిట్ వుంది. వెస్ట్ గోదావరి జిల్లాలో పదొండు శాతం వుంది . ఆదిలాబాదు జిల్లాలో 298.4 మిల్లీ మీటర్ల నార్మల్ రెయిన్ ఫాల్ వుండాల్సివుంటే అక్కడ కేవలం 141.8 ఎంఎం మాత్రమే వుంది, 53 శాతం డెఫిసిట్ వుంది. అదే విధంగా కరీంనగర్ జిల్లాలో నార్మల్ రెయిన్ ఫాల్ 256.8 మిల్లీమీటర్లయితే 193.7 ఎంఎం వుంది, –25 శాతం డెఫిసిట్ వుంది. ఖమ్మంలో 12శాతం వుంది. మహబూబ్‌నగర్ జిల్లాలో 153.8 ఎంఎం నార్మల్ రెయిన్ ఫాల్ అయితే కేవలం 70.5 ఎంఎం మాత్రమే యాక్చువల్ రెయిన్ ఫాల్ వుంది, అంటే 54 శాతం డెఫిసిట్ వుంది. మెదక్ జిల్లాలో 236.4 ఎంఎం నార్మల్ రెయిన్ ఫాల్ అయితే కేవలం 150 ఎంఎం వర్షం మాత్రమే పడింది. ఇక్కడ 37 శాతం డెఫిసిట్ వుంది. నిజా మాబాదు జిల్లాలో 273 ఎంఎం నార్మల్ రెయిన్ ఫాల్ అయితే కేవలం 155 ఎంఎం వర్షం పడింది, – 43 శాతం డెఫిసిట్ వుంది. రంగారెడ్డి జిల్లాలో 35 శాతం, వరంగల్‌లో 16 శాతం ఈవిధంగా మిగిలిన జిల్లాలలో కూడా పరిస్థితి వుంది.

రాయలసీమలో గత వారంలో కురిసిన వర్షాల వల్ల పరిస్థితి కొంత మెరుగ్గా వుంది. కాని అక్కడ కూడా చెరువులు, కుంటలు, రిజర్వాయర్లకు నీరు వచ్చిన పరిస్థితి లేదు. జూలై మొదటి వారం వరకు కూడా రాయలసీమలో సాధారణ వర్షపాతం కంటె యాభై శాతం తక్కువగా పడింది. అదే విధంగా తెలంగాణాలో 45 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలో ఈ ఖరీఫ్‌లో 82.71 లక్షల హెక్టార్లలలో పంటలు వేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కాని జూలై మొదటి వారం వరకు

కేవలం పదిహేను శాతం మాత్రమే నాట్లు వేయడం జరిగింది. అదే విధంగా సీడ్ విషయంలో ప్రభుత్వానికి ఒక కంటిన్‌జెన్సీ ప్లాన్ లేదు. సీడ్ సప్లైకు సంబంధించి ఎక్కడా కూడా సరైన మానీటరింగ్ జరగడం లేదు, ఎక్కడా కూడా సరిగా రైతులకు విత్తనాలు అందించలేకపోయారు. గతంలో మేము చేసినట్లుగా చేయలేకపోయారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. గతంలో మేము రైతులకు 50 శాతం నుంచి 90 శాతం వరకు మొక్కజొన్న, ఆముదం, పొద్దుతిరుగుడు విత్తనాలకు సంబంధించి సబ్సిడీ ఇవ్వడం జరిగింది. అదే విధంగా పేరుశనగకు రూ. 1650 ఇచ్చాం, కాని మీరు ఈనాడు రూ 1600 లు ఇస్తున్నారు, అది కూడా లిమిటెడ్‌గా విత్తన సరఫరా చేస్తున్నారు. ఆనాడున్న అధికారులే ఈనాటి ప్రభుత్వంలో కూడా వున్నారు. గత ఖరీఫ్‌లో విత్తనాలకు ఇచ్చిన సబ్సిడీ విషయాన్ని వ్యవసాయ శాఖా మంత్రిగారు ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకపోయిన పాపాన పోలేదు. గతంలో ముఖ్యమంత్రిగారు మాట్లాడినపుడు ఎక్కడా కూడా ఖరీఫ్‌లో సబ్సిడీ ఇచ్చామని చెప్పలేదన్నారు. ఆరోజు మేము డిమాండ్ చేసిన తర్వాత మొక్కజొన్నకు మాత్రం 33 శాతం నామినల్‌గా సబ్సిడీతో అక్కడక్కడ కొంత ఇచ్చారు. అది కూడా సకాలంలో ఇవ్వలేదు. ఇప్పటికైతే అక్కడక్కడ వర్షాలు పడుతున్నాయి, అయితే గతంలో నాటుకున్న కాటన్ సీడ్ మొలవకుండా పోయింది. ఆవిధంగా నష్టపోయిన రైతులకు 50శాతం సబ్సిడీతో ఇస్తారా, లేక పూర్తిగా ఉచితంగా ఇస్తారా అని మేము అసెంబ్లీలో ఇంతకు ముందు అడిగినా దాని మీద ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మహబూబ్ నగర్ జిల్లాలో ఆముదాలను ఆగస్ట్ వరకు విత్తుకునే అవకాశం వుంది. ఇంతవరక వాటి మీద కూడా సబ్సిడీ ప్రకటించ లేదు. ఏ విత్తనాలు కూడా సరిగా అందుబాటులో లేవని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మార్నింగ్ అసెంబ్లీలో చర్చ జరిగింది. కృష్ణా డెల్టా విషయలో ఈ ప్రభుత్వానికి ఎటువంటి కంటిన్‌జెన్సీ ప్లాన్ వుందని అడిగాం, ఏమి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని కోరుతున్నాం . అక్కడ రైతులు ఆందోళన చేస్తున్నారు. వారిని ఏవిధంగా ఆదుకుంటారో ఈ ప్రభుత్వం తెలియజేయ వలసిన అవసరం వుంది. ఈనాడు నాగార్జునసాగర్, శ్రీశైలం డ్యాములలో నీరు లేదు. మనం చూశాం, గత సంవత్సరం మా హయాంలో అక్కడ నీరు లేనందున నాగార్జున సాగర్ కుడి, ఎడవ కాల్వల క్రింద మెట్ట పంటలు, ఆరుతడి పంటలు వేసుకున్న రైతులకు 50 నుంచి 75 శాతం వరకు సబ్సిడీ మీద విత్తనాలు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం ఆవిషయంపై వీళ్లు ఆలోచించిన పాపాన పోలేదు. రైతుల ప్రభుత్వం అని చెప్పుకుంటూ ఎందుకు రైతులను నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థం కావడం లేదు. ఈనాడు కె.సి.కెనాలు విషయమేమిటి? గతంలో అక్కడ 90 శాతం సబ్సిడీ ఇవ్వడం జరిగింది. ఆలమట్టి డ్యాములో 102 టిఎంసిల వాటర్ వుంది ఈనాడు . ఇంతకు ముందు మీద్వారా ఒక విషయాన్ని ప్రభుత్వాన్ని అడిగాం . అందుకు రోశయ్య గారు మాట్లాడుతూ, ఇక్కడ తీర్మానం పాస్ చేస్తే, అదేదో అక్కడి వాళ్లు ఇంకొక తీర్మానం చేస్తారని చెప్పారు. అక్కడ 102 టిఎంసిల నీరుంది . దాదాపుగా నారాయణపూర్ డ్యాము నిండిపోయింది. 35 టిఎంసిల నీరు అధికంగా నారాయణపూర్ డ్యాంలో వుంది. ఆలమట్టి క్రింద ఆయకట్టు డెవలప్ కానపుడు ఆ నీటిని వాడుకునే హక్కు మనకుంది. అన్ని పార్టీలకు సంబంధించిన ప్రభుత్వాలు ఈనాడున్నాయి. పోయిన సంవత్సరం ఈ డేట్ నాటి కంటె ముందే ఆలమట్టిలో 50 శాతం నీరు అధికంగా వుంది. అధ్యక్షా, అసెంబ్లీలో పోరాడిన తర్వాత ముఖ్యమంత్రి గారు ఢిల్లీకి అఖిలపక్ష పార్టీ డెలిగేషన్‌ను తీసుకెళ్తామన్నారు, సంతోషం. కాని ముఖ్యమంత్రిగారు గతంలో చాలా సార్లు ఢిల్లీ వెళ్లారు. అప్పుడు ప్రధాన మంత్రితో మాట్లాడలేదా? రాష్ట్ర రైతాంగం యొక్క స్థితిగతులను వారికి వివరించలేదా? రాష్ట్ర రైతాంగం యొక్క స్థితిగతులను వారికి ఎందుకు వివరించలేక పోయారో ఈ ప్రభుత్వం తెలియజేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఆల్ పార్టీ ఎంఎల్ఏ లతో మీటింగు పెట్టారు, ఆ మీటింగులో ఏమి జరిగింది? వాన వస్తోంది, తర్వాత చూద్దామని వెళ్లిపోయారు. అక్కడ కూడా ఈ రైతులను ఆదుకుందామనే ఆలోచన చేయలేదని మనవి చేస్తున్నాను. ఈనాడు రాష్ట్రంలో తీవ్రంగా కరవుంటే, నిన్న ముఖ్యమంత్రిగారు కరీంనగర్ జిల్లాలో మాట్లాడిన విషయాన్ని నేను చూశాను. గత మూడు సంవత్సరాలుగా తీవ్ర కరవుంది, అందుకే ఈ రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పారు. జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ మొన్న జరిగింది. అందులో కరువు గురించి ఏమైనా మాట్లాడారా? రిజర్వాయర్ల పరిస్థితి సంబంధిత కలెక్టర్లతో మాట్లాడారా? కంటిన్‌జెన్సీ ప్లాన్ ఏమైనా తయారు చేయమని వారికి చెప్పారా? ఈ కలెక్టర్స్ కాన్ఫరెన్స్‌లో ఎలాంటి ఫలప్రదమైన చర్చలు జరగలేదని మనవి చేస్తున్నాను. జిల్లాలోగాని, మండల స్థాయిలో గాని, పొలిటికల్ పార్టీస్ తో గాని రైతులకు సంబంధించిన మీటింగులు జరపడం లేదు. అవి చాలా అవసరమని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఈ కరువు పరిస్థితుల్లో చెరువులకు,

కుంటలకు నీరు ఇవ్వవలసిన అవసరం వుంది. డ్రింకింగ్ వాటర్ విషయంపై జిల్లాలలో ఎవరైనా మానీటర్ చేస్తున్నారా? పశుగ్రా సానికి సంబంధించి ఏమైనా మానీటర్ చేసే అవకాశం వుందా? ఆవిధంగా మానీటర్ చేస్తున్నారా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ఇటువంటి కరువు పరిస్థితుల్లో మీరు రైతులకు ఏమి చేశారు? There is no planning. వీరికి కంటిన్‌జెన్సీ ప్లాన్ లేదు. పూర్తిగా విఫలమయ్యారని మనవి చేస్తున్నాను. రెతుల రుణ సౌకర్యం విషయంలో చాలా బ్యాంకులు ముందుకు రావడం లేదు రుణాల ఇవ్వ డానికి. గతంలో వుండే పాత బకాయిలను విడిచిపెట్టి కొత్త రుణాలను ఇస్తామన్నారు . ఈనాడు బ్యాంకులు ఏఏ జిల్లాలలో ఎంతెంత రుణాలు ఇచ్చాయి? కోఆపరేటివ్ సొసైటీల ద్వారా రైతులకు ఎన్ని కోట్ల రూపాయల రుణాలు ఇచ్చారు? మీదగ్గర సమా చారమేదైనా వుంటే దాన్ని సభ ముందు వుంచమని కోరుతున్నాను.
మ.12.30

నాకు తెలిసినంత వరకు బ్యాంకులన్నీ బుక్ అడ్జస్ట్‌మెంట్ చేసినట్లు ఇచ్చారు. దీని వల్ల రైతులకు ప్రయోజనం కలగటం లేదు. మారటోరియం తెచ్చాము ఆల్టర్నేటివ్‌గా మేము అరేంజ్‌మెంట్ తీసుకుంటూ వచ్చాము. రైతుకు విత్తనాలు, ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ దొరకని పరిస్థితి వచ్చింది. మనం రైతులకు 3 శాతంకు సబ్సిడీ అన్నాము. ఎంతమంది రైతులకు ఇచ్చారు? ఎప్పుడు ఇస్తారు? వ్యవసాయ సీజన్ తెచ్చాక ఇస్తారా? ఎంత మందికి సబ్సిడీ ఇవ్వగలిగారు? బడ్జెట్‌లో రు.65 కోట్లు మాత్రమే ప్రతిపాదించారు. మొత్తం రు.700 కోట్లు అవసరం ఉంది. మిగిలిన రు.635 కోట్లు ఎలా సమకూరుస్తారు?

భూగర్భ జలాలకు సంబందించి మన రాష్ట్రంలో 23 లక్షల పంపుసెట్సు ఉన్నాయి. మీరు చెప్పిన ప్రకారంగా 37 శాతం వెల్స్‌లో ఈనాడు నీటి మట్టాలు తగ్గాయి. కొన్ని ఎండిపోయాయని చెబుతున్నారు. మాకున్న సమాచారం ప్రకారం 10 లక్షల బోర్‌వెల్స్ డ్రై అయి నీరు అడుగుకు పోయిన పరిస్థితి ఉంది. రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. వారిని ఏ విధంగా ఆదుకుంటారో తెలపాలని కోరుతున్నాను.

పశుగ్రాసమునకు సంబందించి మంత్రిగారు ఇచ్చిన నోట్‌లో గత సంవత్సరం చేసిన చర్యలే మీరు చూపించారు. మేము ఈ రోజు ఉన్న కరువు పరిస్థితులు అడిగాము. మీరు చెప్పిన ప్రకారం సీడ్స్ సప్లైలో 75 శాతం సబ్సిడీ మీద అన్నారు. వాటర్ సప్లైలో 75 శాతం సబ్సిడీ అన్నారు. 4,795 మెట్రిక్ టన్స్ అన్నారు. 75 శాతం మీద సప్లై చేస్తామన్నారు. ఈ నోట్‌లో గత సంవత్సరం ప్రభుత్వం చేసిన వాటిని ఈ సంవత్సరం చూపిస్తున్నారు. సీజన్ వచ్చి 50 రోజులు అయిన తరువాత డ్రౌట్ వచ్చిన తరువాత కాంటిన్‌జెన్సీ ప్లాన్ ఏమిటని అడిగాము.

(అంతరాయం)

చదువుకుంటే తెలుస్తుంది, వెంకట రెడ్డిగారూ. ఒర్లడం ఒకటే తెలుస్తుంది. మేము గతంలో చేసింది చెప్పారు. సీజన్ వచ్చిన 50 రోజుల తరువాత ఈ ప్రభుత్వం రైతులకు ఏమి చేసింది? శూన్యం . ఊరికే చెప్పుకుంటూ తిరుగుతున్నారు. ఒకచోట పులి వచ్చిందంట, ఒకతను నేను పడుకుంటాను, నా మీద మీరందరూ పడుకోండి భయం లేదు అన్నాడట. తరువాత పులి వచ్చి ఎవరినో ఒకరిని ఎత్తుకు పోయిందంట. ఆ విధంగా అతను రక్షింపబడ్డాడు. రైతులందరూ ఆకలితో అలమటిస్తున్నారు.

MR.SPEAKER: He is on a Point of Clarification.

(INTERRUPTIONS)

డా.ఎన్.జనార్ధన్ రెడ్డిః I am not yielding. జిల్లాల్లో ఉన్నాయి. డిపిసిలున్నాయి. కాన్‌స్టిట్యుయెన్సీకి రమ్మనండి.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డిః అయామ్ నాట్ ఎ గవర్నమెంట్. మినిస్టర్ క్లారిఫికేషన్ ఇస్తారు.

డా. జి.చిన్నారెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు జనార్ధన్ రెడ్డిగారు మాట్లాడుతూ అన్నీ మేము చేసిన పనులే నోట్‌లో పొందుపరిచారని, అవే చదివి వినిపిస్తున్నారని అన్నారు. గత సంవత్సరమునకు సంబంధించిన నోట్ తెచ్చుకున్నారేమో ఒకసారి చూసుకోండి. ప్రతి సంవత్సరం కరువు పైన నోట్ వస్తుంది. పోయిన సంవత్సరం నోట్ ఏమో ఒకసారి చూసుకుంటే మంచిది అని మనవి చేస్తున్నాను.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, నా దగ్గర గతంలో ప్రవేశ పెట్టిన నోట్ ఉంది. చంద్రబాబుగారు ప్రవేశపెట్టిన నోట్ ఉంది. అశోక్ గజపతి గారు ప్రవేశ పెట్టిన నోట్ ఉంది. నా దగ్గర అన్ని నోట్‌లు ఉన్నాయి. ఇంగ్లీషు లోనే కాదు, తెలుగులో కూడా ఉంది చదువుకోండి. ప్రిపేర్ కాకుండా ఏమి రాను. అధ్యక్షా, మీ ద్వారా వారికి చెబుతున్నాను. చిన్నారెడ్డిగారు అడిగితే అంత ప్రేమ చూపించారు. జనార్ధన్ రెడ్డిగారు మాట్లాడేటప్పుడు నేను ఎంత మొత్తుకున్నా నాకు అవకాశం ఇవ్వలేదు. మీరు ఈల్డ్ అయినా ఇవ్వలేదు. ఆయన నా నియోజక వర్గ ఓటరు. He is a voter in my constituency.

ఈల్డ్ అయి ఇచ్చాను. పశుగ్రాసానికి తీవ్రమైన కొరత ఉంది. చిన్నారెడ్డిగారు అగ్రికల్చర్ డిమాండ్ మీద మాట్లాడుతూ చెప్పారు. ఈ ప్రభుత్వం ఏమి చేసింది? రైల్వేల ద్వారా రైతులకు ఉచితంగా పశుగ్రాసం ట్రాన్స్‌పోర్ట్ చేసే అవకాశం కేంద్ర ప్రభుత్వం కల్పించింది. మీరు ఒకసారైనా ఆలోచించిన పాపాన పోయారా? గడ్డికి ఫాడర్ సెక్యూరిటీ ఉంది. దానికి సంబందించిన సమాచారం తెప్పించుకున్నారా? సర్‌ప్లస్ ఉన్న ఫాడర్‌ను ఐడెంటిఫై చేశారా? ట్రాన్స్‌పోర్ట్ చేయడానికి చర్యలు చేపట్టారా? పశుగ్రాసానికి చాలా తీవ్రమైన కొరత ఉంది. ఈనాడు ప్రభుత్వం శ్రద్ధ తీసుకోకపోతే పశు సంపద అంతా అంతరించి పోయే ప్రమాదం ఉంది. సకాలంలో వర్షాలు పడకపోతే ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రభుత్వాన్ని రెక్వెస్ట్ చేస్తున్నాను.

డ్రింకింగ్ వాటర్‌కు సంబందించి నేను చెప్పేది చిన్నారెడ్డిగారికి కోపం వస్తుంది. గత సంవత్సరానికి సంబందించింది చూపించారు. What is your contingent plan. రైతుల భద్రతకు సంబందించి నాలుగు రకాలుగా బడ్జెట్‌లో పెట్టారు. రిపెయిర్ చేయడానికి, ట్రాన్స్‌పోర్ట్, ఫ్లషింగ్ న్యూ బోర్‌వెల్స్‌కు డబ్బులు ఇండికేట్ చేశాము. ఇప్పటికే నీటి కొరత ఉంది. ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను. మంచినీటి సమస్య తీరాలి. చెరువులు, కుంటలు నిండలేదు. ప్రాజెక్ట్సు నిండలేదు. ప్రజలను ఆదుకోవాలని కోరుకుంటున్నాను. ముందుచూపు లేకుండా వర్షాభావ పరిస్థితులు వస్తే ఈ ప్రభుత్వం చేయవలసింది ఏమిటో ఆలోచించవలసిన అవసరం ఉంది. అర్బన్ వాటర్ సప్లై చూస్తూంటే చాలా తీవ్రమైన కొరత ఉంది. హిందూపూర్‌లో రూపాయి ఒక బిందె అనే పరిస్థితి ఉంది టివిలో చూశాను,. ఏలూరులో కూడా ఒక గ్లాసు ఒక రూపాయి అమ్ముతున్నారు. అలా అయితే పేదవాడు ఎలా కొంటాడు? ఉన్న వాడు కొనుక్కోగలడు. డ్రింకింగ్ వాటర్‌కు ఎక్కడ ఇబ్బంది ఉంటే అక్కడ చర్యలు చేపట్టమని కలెక్టర్లకు చెప్పండి.

మ.12.40

ఏవైనా స్పేర్ పార్ట్స్ కావాలంటే కొనమనండి, కొత్త బోర్ వెల్స్ కావాలంటే వేయమనండి. ఈ విధంగా అన్ని చర్యలు చేపట్టమని మనవిచేస్తున్నాను. తరువాత ఎంప్లాయిమెంట్ జనరేషన్‌కు సంబంధించి ...

మిస్టర్ స్పీకర్ ః త్వరగా పూర్తి చేయండి.

డా. యన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, జిల్లాలలో రైతులకు, రైతు కూలీలకు పనులు లేకుండా పోయాయి. చాలా జిల్లాలలో ఈనాడు బియ్యం కూడా దొరకని పరిస్థితి వచ్చింది. మీరు కేంద్ర ప్రభుత్వానికి వెళ్లి ఇంతవరకు ఒక్క కేజి బియ్యాన్ని కూడా తీసుకురాలేకపోయారు. కాబట్టి ఈ ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలి. ఈనాడు కేంద్రం నుండి అధికంగా నిధులు తీసుకురావడంలో ఈ ప్రభుత్వం విఫలమైనది. రైతుల కష్టాలపై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణం స్పందిస్తుంది అనే మాట కేవలం మాటలకే పరిమితమైనది. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అతి పెద్ద భాగస్వామిగా యుపిఏ సంకీర్ణ ప్రభుత్వమున్నప్పటికీ రాష్ట్రానికి అధికంగా నిధులు సంపాదించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. రాష్ట్రంలోని దుర్భిక్ష పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, ఉదారంగా ఆదుకోవాలని చేసిన విజ్ఞప్తికి కేంద్ర ప్రభుత్వం స్పందన అంతంత మాత్రంగానే వుంది. 367 కోట్ల రూపాయలు కావాలని, 5 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరితే కేవలం 76 కోట్ల రూపాయలు, 1.88 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం మాత్రమే ఇస్తామని చెప్పింది. అవి రాష్ట్రానికి వచ్చాయా, రాలేదా అనే విషయం చెప్పాలని కోరుతున్నాను. వచ్చినట్లయితే మీరు ఏ ఏ పనులు చేపట్టారు అనే విషయం తెలియజేయాలని మనవిచేస్తున్నాను.

ఈనాడు 36 మంది ఎం.పి.లు కాంగ్రెస్, టిఆర్‌యస్‌కి సంబంధించి వున్నారు. కేంద్రంలో ఆరుగురు మంత్రులు వున్నందు వలన కేంద్రం నుండి నిధులు ఎక్కువగా రాబట్టాలని, ఆ విధంగా మీరు చేస్తారని ఆశిస్తున్నాను. కాని వాళ్లు అంతమంది వున్నా కూడా ఈ రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం ఒనగూడలేదని మనవి చేస్తున్నాను. అదే విధంగా పనికి ఆహార పథకం లాంటివి నేను చేస్తే తప్పు అంటున్నారు. కాని మీరు కూడా పనికి ఆహారమని అంటున్నారు.

నిన్న ముఖ్యమంత్రి గారు కరీంనగర్‌లో పర్యటిస్తూ 1,000 కోట్లు అవినీతి జరిగిందని చెబుతున్నారు. దానిపైన ఈ సభలో చర్చ జరిగిన విషయం మొత్తం ప్రపంచానికి తెలిసి పోయింది. ముఖ్యమంత్రి గారు ఈ రోజు అధికారంలో వున్నారు. వారిదే ఈనాటి ప్రభుత్వం. ఆనాడు మా రెవిన్యూ శాఖ మంత్రిగారు అశోక్‌గజపతిరాజు గారు 20 శాతం చెప్పారని చెప్పారు. ఆనాడు కొన్ని కంప్లయింట్స్ వచ్చాయి. గత ప్రభుత్వం వివిధ ఏజెన్సీల ద్వారా ఇన్‌స్పెక్షన్ చేయిస్తే కొన్నింటిలో మెటల్ సైజ్ సరిగా లేదని, కొన్నింటిలో క్వాంటిటీ సరిపడా లేదని, కొన్నింటిలో సిమెంట్ ప్రపోర్షనేట్‌గా లేదనే విధంగా రకాలైన తప్పులు ఎత్తిచూపితే 20 శాతం మోసం జరిగింది, 1000 కోట్లు తిన్నారని అన్నారు. ఈ విషయమును తమరి దృష్టికి తీసుకువస్తున్నాను.

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వున్నప్పుడు ఈ రాష్ట్రానికి గోధుమలు వచ్చాయి. ఈ గోధుమలు హైదరాబాద్‌కు వచ్చి ఇక్కడి నుండే మిల్లులకు వెళ్లాయి. ఇక్కడ ఒక టెక్నికల్ ఇబ్బంది వచ్చింది. మహబూబ్‌నగర్‌కు రావలసినవి, కాకినాడుకు పోవలసినవి, కడపకు పోవలసిన గోధుమలు హైదరాబాదుకు పంపిస్తే దాని లెక్కలు ఎలా చూపించాలి. అక్కడ ట్రాన్స్‌పోర్టు అయినట్లు చూపించారు. ఈ ట్రాన్స్‌పోర్టు పైసలు కూడా దిగమింగిన ఘనత ఈ కాంగ్రెస్ పార్టీకి వుందని మీకు మనవి చేస్తున్నాను.

( అధికారపక్ష సభ్యుల నుండి అంతరాయం )

అటువంటిది మేము మంచిగా బియ్యంను తీసుకువచ్చి సర్పంచులకు ఇచ్చి జన్మభూమి పెట్టాము. ప్రతి గ్రామంలో మీరు వర్క్సును ఐడెంటిఫై చేయండి. ఆ పనులను ప్రారంభించిన సర్పంచుల ద్వారా మేము చేయిస్తే ఈనాడు మీరు అన్ని తప్పులు జరిగాయి, మొత్తం డబ్బులు మింగేశారని మమ్మల్ని అనడం సరికాదని ముఖ్యమంత్రి గారికి సవినయంగా మనవి చేస్తున్నాను. మీరు జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేశారు మరలా బయట ఎందుకు మాట్లాడుతారు. ఆ ఎంక్వయిరీలో నిజం ఏమిటో బయట పడుతుంది. ఎంతమంది కాంగ్రెస్ వాళ్లు వున్నారో, ఎంతమంది తెలుగుదేశం మిగతా పార్టీ వాళ్లు వున్నారో మొత్తం బయట పడుతుంది. ఈ సమాచారం వున్నట్లయితే జ్యుడీషియల్ ఎంక్వయిరీని చేయించండి కాని మరలా మాట్లాడకండి. పులివెందులతో సహా మీరు ఆ ఎంక్వయిరీని చేయించవలసిన అవసరముంది. దానికి ప్రభుత్వం సిద్ధంగా వుందా, లేదా అని మీ ద్వారా

తెలియజెప్పవలసిందిగా కోరుతున్నాను. ఈరోజున మీరు వచ్చినప్పటి నుండి ఒక్క వర్క్ కూడా స్టార్ట్ కాలేదు. ఊళ్లల్లో మంచినీటి సమస్య వుంటే చూసే నాథుడు లేడు. అధికారులంతా తిరణాలకు వెళ్లారంట. ఆ తిరణాల ఎక్కడంటే సెక్రటేరియట్‌లో అని అంటున్నారు. ఇసుక వేస్తే రాలనంత జనం ఈనాడు సెక్రటేరియట్‌లో వున్నారంటే కేవలం పైరవీల వల్లనే అంతమంది జనం అక్కడ వున్నారు. ఈ రాష్ట్రంలో వున్నటువంటి ప్రజలను, రైతాంగాన్ని దేవుడు దయాదాక్షిణ్యాలకు వదిలి పెట్టిన ఘనత ఈనాడు ప్రభుత్వానికి దక్కనుందని చెప్పి మనవి చేస్తున్నాను.

( అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః ఇప్పటికే 25 నిమిషాలయింది, దయచేసి త్వరగా పూర్తి చేయండి. చాలా మంది సభ్యులు మాట్లాడాలి. ఇది షార్ట్ డిస్కషన్. తొందరగా పూర్తి చేయండి. కరువు పైన మాట్లాడండి.

డా.యన్. జనార్థన రెడ్డి ః అధ్యక్షా, అధికారులంతా ఇక్కడే వుండి పనులు ప్రారంభించని పరిస్థితి ఈనాడు వుందని మీకు మనవిచేస్తున్నాను. సీడ్స్ సప్లయ్ లేదు, పనులు పర్యవేక్షించే వారు లేరు. ఈనాడు మంచినీటికి ఇబ్బంది అయితే అడిషనల్‌గా ఒక్క పైపు వేసే వారు కూడా లేరు. అందరూ పైరవీల కొరకు ఇక్కడే వున్నారు.

ముఖ్యమంత్రిగారు పల్లె బాట అని తిరుగుతున్నారు కాని ఈనాడు పేద ప్రజల పరిస్థితి ఎలా వుందంటే అధ్యక్షా నిన్న నేను ప్రజా నాడి చూశాను. టి.వి.9లో ప్రజా నాడి అనే కార్యక్రమం వస్తుంది. దానిలో జంట నగరాల రోడ్లపై పనికోసం క్యూలు కడుతున్న లక్షలాదిమంది అడ్డా కూలీల జీవన స్థితి గురించి చూపించడం జరిగింది. నేను ముఖ్యమంత్రిగారితో మనవి చేసేదేమిటంటే హైదరాబాద్‌లో కొన్ని పల్లెలు ఇక్కడకు వచ్చి చేరాయి. టిఆర్‌యస్ వారి పుణ్యమాని మరింత పెరిగిపోయాయి. ఈ కరువులో పనులు లేకుండా పోవడం టిఆర్‌యస్ పార్టీ వారి పుణ్యం. హైదరాబాదులో 360 అడ్డాలున్నాయని ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను.

( తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

దాదాపు 6 నుండి 10 లక్షల మంది కూలీలు వున్నారు.

మిస్టర్ స్పీకర్ ః జనార్థన రెడ్డి గారూ, పూర్తి చేయండి. చాలా మంది సభ్యులు మాట్లాడాలి. మీరు ఏది మాట్లాడినా తొందరగా మాట్లాడండి.

డా.యన్. జనార్థన రెడ్డి ః అధ్యక్షా, నేను 10 నిమిషాలు అడిగాను, ఇంకా రెండు నిమిషాలు కూడా కాలేదు. నేను అవాస్తవాలు చెప్పడం లేదు. ఈనాటి ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను. రైతు కూలీలు అక్కడ కూలీ కొరకు వచ్చారు. 20 ఎకరాల పొలం వున్న రైతులు కూడా పనులు లేక......

( తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః జనార్థన రెడ్డి గారూ, మీరు మాట్లాడేటప్పుడు మిగతా వారి పేర్లు తీసుకోకుండా వుంటే ఈ అల్లర్లు జరగవు. Janardhan Reddy garu, you should not name other political parties. వేరే సభ్యులను నేమ్ చేయకండి, ఇటువంటి డిస్టబెన్స్ వుండదు. Please conclude now.

డా. యన్. జనార్థన రెడ్డి : అధ్యక్షా, నేను ముఖ్యమంత్రి గారికి మనవి చేసేదేమిటంటే ఈ ఆంధ్రా, తెలంగాణా స్టేట్‌మెంట్‌ను మీరు తొలగించండి. ఈ రోజున నేను ఈ విషయం గురించి ఎంతో మొత్తుకుంటున్నాను. కె.సి.ఆర్ గారు ఢిల్లీలో లక్షల రూపాయలు షామియానాలకు ఖర్చు చేసి డిన్నరు ఇస్తామని అంటున్నారు.

( తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : జనార్థన రెడ్డి గారూ, మనమందరమూ బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో కూర్చొని కరువుపైన చర్చించాలని నిర్ణయం తీసుకున్నాము. ఇప్పటికే మీరు మాట్లాడడం మొదలుపెట్టి దాదాపు 30,35 నిమిషాలు అయింది. Please conclude now.

( తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మ.12.50

MR. SPEAKER: Please conclude.

డా.ఎన్. జనార్థన రెడ్డి: అధ్యక్షా, ఆరు లక్షల మంది రైతుకూలీలు ఇక్కడికి వచ్చి పొట్ట చేతపట్టుకొని పనులు దొరకక ఇబ్బంది పడుతున్నారు. అది వీళ్ల పుణ్యమే. శ్రీకాకుళం, ప్రకాశం జిల్లాల నుండి ఈ విధంగా ప్రతి జిల్లా నుండి వస్తున్నారు. ఇది ముఖ్యమంత్రి గారు ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

(టి.ఆర్.ఎస్ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీరు కూర్చోండి. జనార్థన రెడ్డి గారు మీరు కన్‌క్లూడ్ చేయండి.

(అంతరాయం)

మీరు నోటీసు ఇవ్వకుండా వ్యక్తుల పేర్లు తీసుకోస్తే ఎట్లా అండి. You please refrain from naming a member. మీకు రెండు నిమిషాలు ఇస్తాను. ఆలోపు ముగించండి. మీరు కూర్చోండి వారు ముగిస్తారు. I am giving only two minutes. Please conclude. you have taken ample time.

DR.G. VIJAYA RAMA RAO: If they are interested, they can also join us.

డా.ఎన్. జనార్థన రెడ్డి: ఎట్లా సార్? ఇంత డిస్టర్బెన్స్ ఉంటే ఏ విధంగా ముగించమంటారు. ఇంత తీవ్రంగా నీటి కొరత ఉన్నప్పుడు ఏ విధంగా సమస్యని పరిష్కరిస్తారో ముఖ్యమంత్రి గారు తెలియజేయాలి. ఈనాడు ఆల్మట్టి ఎత్తు పెంచమంటున్నారు, ఏ విధంగా ముఖ్యమంత్రి గారు సమర్థిస్తారని అడుగుతున్నాను?

( టి.ఆర్.ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

MR. SPEAKER: Please take your seats. జనార్థన రెడ్డి గారు మీరు ముగించాలి. ఇంకా చాలా మంది సభ్యులు మాట్లాడాలి. కన్‌క్లూడ్ చెయ్యండి. ఇంకా చాలా మంది సభ్యులు మాట్లాడాలి. మీరు కూర్చోండి. వారు కన్‌క్లూడ్ చేస్తారు.

డా.ఎన్. జనార్థన రెడ్డి: అధ్యక్షా, ముఖ్యంగా మేఘమథనం గురించి, ఈనాడు ఇద్దరు మంత్రులున్నారు. ఈ మేఘమథనం వల్ల .......

( టి.ఆర్.ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

MR. SPEAKER: I advise the member to refrain from naming the political party and to refrain from naming any person. When you name, the political party they reacted. మీరు కూర్చోండి, వారు కంప్లీట్ చేస్తారు. ఇది చాలా ఇంపార్టెంట్ సబ్జెక్ట్. త్వరగా ముగించండి.

డా.ఎన్. జనార్థన రెడ్డి: అధ్యక్షా, మీరేమో రెండు నిమిషాలంటారు. ఇక్కడేమో డిస్టబెన్స్ ఉంది.

మిస్టర్ స్పీకర్: కన్‌క్లూడ్ చేయండి.

డా.ఎన్. జనార్థన రెడ్డి: అధ్యక్షా, మేఘ మధనం యొక్క నిబంధనలను దృష్టిలో పెట్టుకోవాలి. ఎక్కడైనా ఒక దగ్గర పోరింగ్ ఆఫ్ రెయిన్ ఇంకొక దగ్గర వర్షాలు లేని పరిస్థితులు రావచ్చు, దానిని క్షుణ్ణంగా పరిశీలించాలి. అన్ని ప్రాంతాలలో వర్షాలు సక్రమంగా కురిసేలాగా చూడాలి. అప్పుడు అందరం సంతోషిస్తాం. గత నలభై అయిదు సంవత్సరాలలో రెండేళ్లకు ఒకసారి కరువు వస్తుంది. ఇప్పుడు అయిదేళ్లనుండి కరువు ఉంది. 32 శాతం వర్షపాతం తగ్గిపోయింది. తెలుగు దేశం పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు అన్ని విధాలా ఆదుకున్నాం. పశువులు నీళ్లు తాగే ందుకు తొట్లు కట్టించాం, వాటిని రిపేర్ చేయించమని కోరుతున్నాను. పశువులకు నీటి కొరత ఏర్పడింది, పశువులను ఆదుకోవాలని కోరుతున్నాను. మేము చాలా పనులు చేశాం.

మిస్టర్ స్పీకర్: కన్‌క్లూడ్ చెయ్యండి.

డా.ఎన్. జనార్థన రెడ్డి: అధ్యక్షా, మేము అధికారంలో ఉన్నప్పుడు ప్రతి ఒక్కరికి ఉపాధి లభించింది. ప్రతి కుటుంబం రెండు మూడు క్వింటాళ్ల బియ్యం సంపాదించుకుంటున్నారు. 5 కోట్ల మందికి పని కల్పించాం. రాష్ట్రంలో కరువుతో ప్రకృతి వైపరీత్యాలను రాజకీయం చేస్తున్నారు. ప్రజలలో, రైతులలో అపోహలు సృష్టించి వారి ఓట్లు పొంది రాజకీయ లబ్ధి పొందారు. రాష్ట్రంలో ఆత్మవిశ్వాసాన్ని కల్పించలేకపోతున్నారు. ఫలితంగా రైతులు పెద్ద సంఖ్యలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ పరిస్థితులకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. వట్టి మాటలు కట్టి పెట్టి గట్టి చర్యలను చేపట్టాలని కోరుతున్నాను. కరువును ఏ విధంగా ఎదుర్కొంటారో ఏమైనా వివరాలు ఉంటే సభకు విశదీకరించవలసిందిగా కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీమతి వి. సునితాలక్ష్మా రెడ్డి(నర్సాపూర్): అధ్యక్షా, గత రెండు మూడు సంవత్సరాలుగా రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర పరిస్థితులను చూస్తుంటే చాలా ఆందోళనగా ఉంది. మొదట్లో ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు పడినప్పటికీ రైతులలో ఆశ కలిగినప్పటికీ ఈ ఖరీఫ్ సీజన్ రైతులకు చేదు అనుభవాన్ని మిగిల్చిందని తెలియజేస్తున్నాను. సకాలంలో వర్షాలు పడకపోవడం వల్ల భూగర్భజలాలు అడుగంటిపోయి వేల ఎకరాల పండ్ల తోటలు, పొలాలు పండక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఖరీఫ్ సీజన్ గడువు ముగుస్తున్నా కూడా వర్షపాతం లేని పరిస్థితులలో ఏమి చేయాలో తోచక రైతులు ఆందోళనలో ఉన్నారు. గత ఖరీఫ్ సీజన్ కంటే ఈ ఖరీఫ్ సీజన్ దయనీయంగా ఉంది. గత సంవత్సరం సాధారణ వర్షపాతం వల్ల రైతులు పంటలు వేసుకోగలిగారు. ఈనాడు ఆ పరిస్థితి కూడా లేకపోయింది. గత ఇరవై అయిదు రోజుల నుండి భూమిలో తేమ తగ్గి రైతులు వేసుకున్న విత్తనాలు

మొలకెత్తడం లేదు. దీంతో రైతులు పెట్టిన పెట్టుబడికి నష్టం వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. అన్ని జిల్లాలలో చాలా తక్కువ వర్షపాతం నమోదు అయ్యింది. వర్షపాతం సరిగ్గా లేనందువల్ల సాగునీటికే కాకుండా త్రాగునీటికి సైతం తీవ్రమైన కరువు వచ్చింది. ముఖ్యంగా పశుగ్రాసం లేక పశువులను కబేళాలకు తరలిస్తున్న సంధర్బాలను మనం చూస్తూనే ఉన్నాం. పెంచి పోషించినటువంటి పశువులను గొడ్లశాలలకు తీసుకెళ్తుంటే రైతుల, యజమానుల కళ్లలో నీళ్లు వస్తున్నాయి. బోర్లలో నీళ్లు లేక పంటలు వేసుకోలేని పరిస్థితులలో రైతులు రైతుకూలీలుగా మారుతున్నారు. రైతుకూలీలకు గ్రామాలలో పని దొరకక పొట్ట చేతిన పట్టుకొని పట్టణ ప్రాంతాలకు తరలిపోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అదే విధంగా త్రాగునీటికి తీవ్రమైన కరువు ఏర్పడింది. ప్రతి గ్రామంలో త్రాగు నీటి కోసం మహిళలు మైళ్ల దూరం నడిచి వెళ్లి నీళ్లు తెచ్చుకుంటున్నారు. అదే విధంగా కొన్ని చోట్ల మగవాళ్లు కూడా త్రాగునీటి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకుంటున్నారు. అందువల్ల, త్రాగునీటి కోసం ఎక్కువ నిధులు కేటాయించి శాశ్వతమైన పరిష్కారం కోసం ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా తాండాలలో త్రాగునీటికి చాలా దయనీయమైన పరిస్థితి ఉందని తెలియజేస్తున్నాను.

మ. 1.00

ఈ పరిస్థితికి ప్రకృతి ప్రభావం కొంత కారణమయితే, మానవ తప్పిదాలు కూడా మరొక కారణం. చెట్లను విచ్చలవిడిగా నరికివెయ్యడం వల్ల, వాయు కాలుష్యం పెరగడం, పర్యావరణ సమతుల్యం దెబ్బతిని, ఈ పరిస్థితులకు దిగజారింది. గత సంవత్సరం రాష్ట్రంలో తెలంగాణాలో 50 శాతం, రాయలసీమలో 51 శాతం సాధారణ వర్షపాతం కంటే తక్కువగా పడింది. పంటల విస్తీర్ణతా శాతం ఘోరంగా పడిపోయింది. గత సంవత్సరం 20.5 లక్షల హెక్టార్లలో ఆరుతడి పంటలలో వరి సాగు చేయగా, ఈ సంవత్సరం 13.36 లక్షల హెక్టార్లలో మాత్రమే సాగు చేసినట్లు వ్యవసాయ నివేదికల ద్వారా తెలిసింది. కేవలం 19 శాతం మాత్రమే పంటలు వేసుకున్నారు.దానికి ప్రధాన కారణం ప్రకృతి వైఫల్యం ఒకటయితే, 9 సంవత్సరాల పాటు అధికారంలో గల తెలుగు దేశం పార్టీ మరొక కారణం. కార్యాచరణ లేని ప్రణాళికలతో, కేవలం ప్రచారంతో 9 సంవత్సరాలు వారు కాలం వెలిబుచ్చారు. ప్రపంచ బ్యాంకు నుంచి వేల కోట్ల రూపాయలు అప్పులు తెచ్చి, శాశ్వత పరిష్కారం ఆలోచించి, పెండింగ్ ప్రాజెక్టులు కంప్లీట్ చెయ్యలేక, పార్టీ గణాంకాలతో ప్రజలతో పాటు, ప్రపంచ బ్యాంకును కూడా మోసం చేసిన సందర్భాలను మనవి చేస్తున్నాను. తెలుగు దేశం పార్టీ కాలంలో వారు నాటిన చెట్లను చూస్తే, అవి మొలకెత్తితే, వృక్షాలయితే, రాష్ట్రంలోపచ్చదనంతో కళకళలాడేది. అధికారులు ఇచ్చిన కాకిలెక్కలు చెబుతూ, అటవీ ప్రాంతం అభివృద్ధి చేశామని తెలుగుదేశం ప్రభుత్వం గతంలో అనుకుంది. దాంతో ఈ నాడు రోజు రోజుకూ కరవు పరిస్థితి పెరుగుతోంది. గత ప్రభుత్వాన్ని నిందించాలనే ఆలోచన నా ఉద్దేశం కాదు. వారి చిత్తశుద్ధి లోపాన్ని ఎత్తిచూపుతున్నాను. ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఇప్పుడు మాట్లాడిన జనార్ధన రెడ్డిగారు ఇప్పుడు గల ప్రభుత్వ వైఫల్యం అని చెబుతున్నారు. మనం ఆలోచిస్తే, ఈ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు మాత్రమే అయింది. ఈ రెండు నెలలలో కనీసం పెసర పంట కూడా రాదు అని గుర్తు చేస్తున్నాను. ఇవన్నీ గత ప్రభుత్వం చేసిన కారణాలుగా నేను తెలియచేస్తున్నాను. అధికారులు మెప్పు కోసం ఇచ్చిన కాకి లెక్కలు ప్రచారం చేసుకున్నారు తప్ప ఎక్కువ శాతం అభివృద్ధి సాధించాలనే ఆలోచన ప్రభుత్వం ఆ నాడు చెయ్యలేదు. వేసిన నార్లు ఎండపోతున్నాయి. విత్తనాలు మొలకెత్తడం లేదు. బోర్స్ ఎండిపోతున్నాయి. ఏం చెయ్యాలో తెలియని పరిస్థితిలో రైతాంగం ఉంది. ఈ పరిస్థితిలో రాష్ట్ర రైతాంగానికి వెన్నుగా నిలిచి, వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించవలసిన అవసరం ఉంది. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాల్సిన అవసరం ఉంది. ఏ ప్రభుత్వ హయాంలో ఎంత మంది ఆత్మహత్యలు చేసుకున్నారు అనేది ముఖ్యం కాదు. ఎంత వరకూ సహాయం అందించాలి అనే విషయం ముఖ్యం. రోడ్డున పడిన కుటుంబాలను తిరిగి నిలదొక్కుకునేలా చేశారా అన్నది ముఖ్యం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కరవు బారిన పడిన రైతాంగాన్ని ఆదుకునే విధంగా అకుంఠిత దీక్షతో, చిత్తశుద్ధితో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. రైతులలో ఊరట కలిగించింది. ముఖ్యంగా ఆత్మహత్యలు చేసుకునే రైతు కుటుంబాలను ఆదుకోడానికి, అప్పుల బాధతో సతమతం అవుతున్న రైతులకు ముఖ్యమంత్రి, రైతు బాంధవుడు ప్రకటించిన ప్యాకేజీ సామాన్యమయినది కాదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేకపోరినా అంతటి సాహస నిర్ణయం తీసుకున్నారు. రైతుల శ్రేయస్సే తమ లక్ష్యంగా తీసుకుని, ఈ కార్యక్రమం తీసుకున్నారు. రైతుల దృ

ష్టిలో ఒక దేవుడితో సమానంగా భావిస్తున్నారు. గత ప్రభుత్వంలో వ్యతిరేక విధానాలు చేసిన మంత్రులు సభలో ఉన్నారు. వారి వ్యతిరేక విధానాల వల్ల ఈ దుస్థితి కలిగిందని తెలియ చేస్తున్నాను. రైతు జన్మభూమి పేరుతో ప్రచారార్భాటాలు చేసుకోవడం తప్ప, రైతుల సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టక పోవడం వల్ల ఇంతటి దుస్థితికి కారణమని తెలియచేస్తున్నాను. గత సంవత్సరం కొన్ని రోజులు ఐ.టి అన్నారు. కొన్ని రోజులు బి.టి అన్నారు. కొన్ని రోజులు ఎం.టి అన్నారు. రైతులను కూడా ఎంప్టీ చేశారు. గ్రామ ప్రాంతాలలో కన్నీరును విదేశీ ప్రముఖులతో పన్నీరుగా మార్చి సేవలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతాంగానికి ఉచిత విద్యుత్‌ను ఇవ్వడం జరిగింది. పాత బకాయిలను మాఫీ చెయ్యడం జరిగింది. దాదాపు రు. 1200 కోట్లను మాఫీ చెయ్యడం జరిగింది. ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలకు రు. 2 లక్షలు ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించారు. రోడ్డున పడిన కుటుంబాలను ఆదుకోవడం జరిగింది. ఆరు నెలల పాటు రుణాలపై మారిటోరియం విధించారు. రైతులకు 4 శాతం వడ్డీకి రుణాలు ఇచ్చే విధంగా ముఖ్యమంత్రిగారు కృషి చెయ్యడం జరుగుతోంది.

(" ఎక్కడ ఇచ్చారు?" అంటూ తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

కృషి చెయ్యడం జరుగుతోంది అని చెప్పాను. తప్పకుండా ఇవ్వడం జరుగుతుంది. దుర్భిక్ష ప్రాంతాలలో కృత్రిమ వర్షాల కోసం యుద్ధ ప్రాతిపదిక మీద చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇది నిజంగా సఫలమయితే, రాష్ట్ర రైతాంగానికి మంచి రోజులు వచ్చినట్లని తెలియచేస్తున్నాను. పంటల బీమా పథకం మీద కసరత్తు కొనసాగుతోంది. తీవ్ర దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటున్న రైతాంగానికి నకిలీ విత్తనాలు మరొక సవాలుగా మారాయి. నకిలీ విత్తనాలు మార్కెటులో విచ్చలవిడిగా అమ్ముతున్నారు. రైతులకు సరైన అవగాహన లేకపోవడం వల్ల ఆ విత్తనాలు తెచ్చుకుని పంటలు వేసుకుంటున్నారు. వేసిన విత్తనాలు మొలకెత్తి, పూత బాగా వస్తున్నా, కూరలు, పళ్లు కాయక పోవడం వల్ల తీవ్ర నష్టానికి గురి అవుతున్నారు. మా వద్ద గుమ్మడిదల ప్రాంతంలో ఇటువంటి పరిస్థితులు చాలా వచ్చాయి. విత్తనాలు తెచ్చుకున్నారు. చెట్లు బాగా వచ్చాయి. పూత పూసింది కానీ కూరలు కాయలేదు.అటువంటి నష్టం వస్తే, ఎవరి నుంచి న్యాయం జరుగుతుందో తెలియని పరిస్థితిలో రైతాంగం ఉంది. కనుక వ్యవసాయాధికారులను ఆదేశించి, సరైన సలహాలు, సూచనలు ఇచ్చి, సహాయం చేసే అవసరం ఎంతైనా ఉంది. అందుకే సమగ్ర విత్తన చట్టం తెచ్చే అవసరం ఉంది. దానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు కూడా అభినందనీయం. ప్రస్తుతం అమలులో ఉన్న చట్టం ప్రకారం నకిలీ విత్తనాలు అమ్ముతూ, పట్టుబడితే రు. 500 మాత్రమే జరిమానా విధిస్తున్నారు. కరవు సీజన్‌లో రు. 7 కోట్ల విలువ చేసే నకిలీ విత్తనాలను వ్యవసాయ శాఖ పట్టుకుంది. అంటే ఎంత పెద్దయెత్తున నకిలీ విత్తనాలు చెలామణి అవుతున్నాయో తెలుస్తోంది. ప్రైవేటు విత్తనాల వ్యాపార సంస్థలు ప్రస్తుత చట్టం ప్రకారం ప్యాకింగ్ పైన నియంత్రణ లేదు. నకిలీ విత్తనాలు ఎంత పట్టుబడినా ఒకే విధమైన జరిమానా వేస్తున్నారు. ఒకే కంపెనీ రెండవ సారి పట్టుబడితే ఎటువంటి చర్యలు తీసుకోవాలో ఈ చట్టంలో స్పష్టత లేదు. బి.టి విత్తనాల గురించి ప్రస్తావన లేదు. చట్టంలోని లోపాలను వ్యవసాయ శాఖ నిర్లక్ష్యం చెయ్యడం వల్ల నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందులు రాజ్యమేలుతున్నాయి. మన ముఖ్యమంత్రిగారు ఇటీవల ప్రకటించిన ఆగ్రో టెక్నాలజీ మిషన్ ఈ సమస్యలకు పరిష్కార మార్గంగా కనిపిస్తోంది. పంటల బీమా పథకంలో రైతాంగానికి అన్యాయం జరుగుతోంది.గత ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకు వచ్చాము. కానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ముఖ్యంగా రైతులు క్రాప్ లోన్స్ బ్యాంకుల నుంచి తీసుకుంటున్నారు. వారి లోన్స్‌లో ప్రిమియం కట్ చేస్తున్నారు. అతివృష్టి, కానీ అనావృష్టి వల్ల కానీ రైతుకు నష్టం జరిగితే క్రాప్ ఇన్స్యూరెన్స్‌ను వర్తింపచెయ్యడం లేదు. కాబట్టి, ఈ బీమాను ఒక మండలాన్ని యూనిట్‌గా తీసుకోకుండా, రైతుని యూనిట్‌గా తీసుకుని క్రాప్ ఇన్స్యూరెన్స్ ఉండే విధంగా తగిన న్యాయం చేయవలసిందిగా చర్యలను తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ 1.10

అదే విధంగా కరవు మండలాలు డిక్లేర్ చేసేప్పుడు కూడా న్యాయం జరగడం లేదు. ఎందుకంటే ఒక ప్రాంతంలో కనుక మనం చూసుకుంటే ఒక మండలంలో ఒక గ్రామంలో వర్షం పడితే ఇంకో గ్రామంలో వర్షం లేదు. కాబట్టి సరైన పద్ధతిలో వర్షపాతం నమోదు చేసుకుని ఈ కరవు మండలాలను డిక్లేర్ చేయవలసిన అవసరం ఉంది. గత సంవత్సరం కూడా కరవు మండలాలను డిక్లేర్ చేయడంలో అన్యాయం జరిగింది. నర్సాపూర్ నియోజక వర్గంలో తీవ్ర కరవు పరిస్థితులు నెలకొన్నా కూడా కేవలం ఒక్కటే మండలాన్ని కరవు మండలంగా డిక్లేర్ చేశారు. కరవు మండలంగా డిక్లేర్ చేసేప్పుడు సమగ్రమైన పద్ధతిలో డిక్లేర్ చేయవలసిందిగా కోరుతున్నాను. కరవు కోరలలో చిక్కుకొన్న రైతాంగాన్ని కాపాడేందుకు ఈ ప్రభుత్వం చాలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది. ముఖ్యంగా సబ్సిడీపైన విత్తనాలు, బ్యాంకులలో రుణాలు రీషెడ్యూల్ చేయించడం కాని, శాశ్వతమైన ప్రణాళికలు రూపొందించే విధంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు కూడా వీలయినంత త్వరలో పూర్తి చేయడానికి నిధులు కూడా కేటాయించడం జరుగుతోంది. అదే విధంగా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చెరువులు, కుంటలు నింపే ప్రణాళిక తయారు చేయడం జరుగుతోంది. ఇంకా కూడా అనేక కార్యక్రమాలు అన్నదాతలకు చేయవలసిన అవసరం ఉంది. సాగునీరు, తాగునీరు, పశుగ్రాసం లేక ఇబ్బంది పడుతున్న రైతులను అధైర్యం పాలు కాకుండా వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించడానికి, చేయూతనివ్వడానికి పార్టీలకు అతీతంగా కృషి చేయవలసిన అవసరం ఉంది.

ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమమే తమ ధ్యేయంగా పని చేస్తున్నాయి కనుక అటువంటి ప్రభుత్వానికి అందరమూ కూడా మంచి సలహాలు, సూచనలు ఇచ్చి రైతులకు అనేక విధాలుగా కార్యక్రమాలు చేసే విధంగా మనం అందరమూ కూడా కృషి చేయవలసిన అవసరం ఉంది. అదే విధంగా వ్యవసాయం చేసే వారికే కరవు పరిస్థితి కాని, ఇబ్బందులు కాని తెలుస్తుంటాయి. ఇప్పుడు మాట్లాడిన వారు కూడా కరక్టు పద్ధతిలో వ్యవసాయమే ధ్యేయంగా భావించి మాట్లాడితే బాగుండేది. ఎన్. జనార్థన్ రెడ్డి లాంటి వారికి కరవు బాధ తెలియదు. ఆయనకు వ్యవసాయమే తెలియదు. ప్రభుత్వాన్ని విమర్శలు చేసుకుంటూ మాట్లాడారు. మంచి సలహాలు, సూచనలను తీసుకుని రైతులను ఆదుకోవడానికి అనేక కార్యక్రమాలు, చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తు సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, తమకు ముందే మనవి చేస్తున్నాను. నాకు రెండు, మూడు నిముషాలు ఎక్కువ టైమ్ ఇవ్వండి. డిమాండ్స్‌కు సంబంధించి అర్ధంతరంగా ముగించినట్లు ప్రాపర్ అటెన్షన్ మన వైపు నుంచి లేనట్లు మనపై విమర్శ ఉంది. నేను చాలా వాల్యుబుల్ సజెషన్స్ ఇస్తాను. వేరే వైపు వెళ్లను.

మిస్టర్ స్పీకర్:- 10 నిముషాలు తీసుకోండి.

శ్రీ నోముల నర్సింహయ్య:- సరే. ఇంకో రెండు, మూడు నిముషాలు ఇవ్వండి. విత్తనాలకు సంబంధించి, కరవుకు సంబంధించి మిళితం చేసి మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. కాని విత్తనాలకు సంబంధించిన వివరాలు ఉన్నాయి. వాటికి తీసుకోవలసిన చర్యల గురించి తమకు మనవి చేస్తాను. విత్తనాలకు సంబంధించి బహుళజాతి కంపెనీ కార్గిల్, ఐటిసి, మ్యానిసెంటో కాని ఇవన్నీ MOU లకు అతీతంగా ఉన్నాయి. They are not binding on MOUs. ఎక్కువ సేల్ చేసేది వీరే. అంటే వీరిని తీయగలుగుతామా, లేదా? మ్యానిసెంటో, బిటి విత్తనాలు ఒకవైపు మనం పార్లమెంటులో కూడా ఇవి రాకూడదు అనేక రిపర్కషన్స్ ఉన్నాయి అన్నా కూడా అవి వచ్చేశాయి. మంత్రి గారు వీటిని చేస్తారా, లేదా వివరంగా చెప్పాలి. డిమాండ్స్ టైమ్‌లో బాగా ఆలస్యం అయింది, అలసిపోయి ఉండి అప్పుడు చెప్పలేదు. ముఖ్యమంత్రి గారు కూడా ఇప్పుడు సభలో ఉన్నారు. చెప్పండి. ముంచే వారే మొదట తయారవుతున్నారు. 52 లక్షల క్వింటాల్స్ విత్తనాలు మనకు అవసరం. వ్యవసాయ శాఖ చెప్పిన మొత్తం వివరాలు చూస్తే మనకు అందుబాటులో ఉన్నవి 13 లక్షల క్వింటాళ్ల విత్తనాలు. దీనికి కారణం, ఎవరినీ నిందించి లాభం లేదు. 3,

4 సంవత్సరాల నుంచి కరవు ఉంది. రైతు తన విత్తనాలను తాను తయారు చేసుకోలేకపోయాడు. ఏ రకంగా ఈ నీడ్స్ ఫుల్‌ఫిల్ చేస్తారు? మీ దగ్గర ఆ రకమైన ఆలోచన ఉన్నదా? చెప్పవలసిన అవసరం ఉంది.

షార్ట్ డ్యూరేషన్‌కు సంబంధించిన పంటలకు సంబంధించి మీరేమైనా ఆలోచనలో ఉన్నారా? వన్నె, వన్నెలుగా అనేక రకాల ప్యాకేజెస్‌తో విత్తనాలు వస్తుంటే కళ్లు తిరిగిపోతున్నాయి. తీరా నాటితే పైన పటారం, లోన లొటారంగా ఉంది. షార్ట్ డ్యూరేషన్‌కు సంబంధించిన విత్తనాల గురించి మీరేమి చేయబోతున్నారు? చెప్పాలి. జస్టిస్ చౌదరి ఇచ్చిన మొత్తం రిపోర్టు ఆధారం చేసుకుని ఒకసారి ఆలోచన చేస్తే మండలంలో ఒక గ్రామం నుంచి 10 గ్రామాలకు సరిపడే విత్తనాలు పండించడం కనీసం 10 ఎకరాలకు తగ్గకుండా తీసుకు రావాలని, దానికి సంబంధించిన పెట్టుబడులను ప్రభుత్వం కల్పించాలని రికమెండేషన్ ఇచ్చారు. ఈ రికమెండేషన్స్ వల్ల ఏమి జరిగిందో మనకు బాగా తెలుసు. గతంలో కొంతమంది పెద్దలు వ్యవసాయ క్షేత్రాలుగా బోర్డులు పెట్టేసి డబ్బు వారికి మేసేశారు. విత్తనాలు రాలేదు. ఇదంతా కాకుండా ప్రోగ్రెసివ్ ఫార్మర్స్‌ని ఎంపిక చేసి ఫౌండేషన్ సీడ్ కాని దానికి ముందు ఉన్న పేరెంట్ సీడ్ కాని వారికి ఇచ్చి విత్తనాలు తయారు చేయడానికి సిద్ధంగా ఉన్నారా? ఖచ్చితంగా గ్రామ విత్తన పథకాన్ని పరిశీలన చేసి దానిలో ఉన్న లొసుగులను ఆలోచన చేస్తారా? ఎప్పటిలోగా ఆలోచన చేస్తారో చెప్పాలి. పోయినసారి కూడా దీని పైన రు.7, 8 కోట్లు ఖర్చు అయ్యాయి. కానీ ఫలితం లేదు. విత్తనాల కల్తీకి సంబంధించి మనం అనుకున్నాము. It is related to Central Government. అది స్వంతంగా కేంద్ర ప్రభుత్వం చూడవలసిందే.ఇది లోపభూయిష్టంగా ఉందని మనం గమనించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే విత్తనాలు వేసుకునే రాష్ట్రాలలో వారి వారి అభిరుచిని బట్టి, వారి అవసరాలను బట్టి వేసుకుంటారు. అక్కడ ఉన్న సమశీతోష్ణ పరిస్థితులను బట్టి, వాతావరణాన్ని బట్టి, పరిస్థితులను బట్టి 7 జోన్స్‌గా తయారు చేసి ఏ ఏ జోన్‌లో ఏ ఏ విత్తనాలు వేయాలో రికమెండ్ చేసి ఆ ఏరియాలకు ఇస్తే ఎక్కడ ఉత్పత్తి వస్తుందో, ఎక్కడ తట్టుకుంటాయో చెప్పడానికి వీలు ఉంది. వాటి మీద కాన్సన్‌ట్రేట్ చేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. ఆ విత్తనాలు డిసైడ్ చేసిన 7 జోన్స్‌లో ఆ యా జోన్స్‌లో ఇవ్వడానికి వీలు ఉంది. మహబూబ్ నగర్‌లో పండించిన పేరెంట్ సీడ్ మరొక దగ్గర ఇస్తే తట్టుకుంటుంది. ఆ వివరాలలోకి పోవడం లేదు. ఎందుకంటే సమయం తక్కువ ఉంది. వేరు వేరు ప్రాంతాలలో ఉన్నట్లయితే తీసి మీరు చేయవలసిన అవసరం ఉంది. కల్తీ విత్తనాలకు సంబంధించి 3000 కేసులు పెండింగ్ ఉన్నాయి. వరంగల్ జిల్లాలో 1500 కేసులు పెండింగ్ ఉన్నాయి. ఏ రకంగా సాల్వ్ చేయబోతున్నారు? నా నియోజక వర్గం నకిరెకల్‌లో హెడ్‌క్వార్టర్సులో కొన్నప్పుడు ట్రేడర్ మొలుస్తుందనే ఇస్తాడు. అమ్మిన ట్రేడర్ మునుగుతున్నాడు. కొన్న రైతు పూర్తిగా నాశనం అవుతున్నాడు. దీనిని కర్బ్ చేయడం కోసం ముందే ట్రేడర్ చెప్పాలి. రైతును ఎడ్యుకేట్ చేయాలి. ఈ దుస్థితికి సంబంధించి చూడవలసిన అవసరం ఉంది.

ఇంకొక ఇంపార్టెంట్ అంశం. ప్రైవేట్ వారు వారి సీడ్ తయారు చేస్తే రాష్ట్ర విత్తనాల సంస్థ మాత్రమే సర్టిఫై చేసేది. ఇప్పుడు అది లేదు. వారికి వారే సెల్ఫ్ డిక్లరేషన్ చేసుకుంటున్నారు. దొంగ చేతికే తాళాలు ఇచ్చినట్లు ఉంది. దీని వల్ల రైతు నాశనం అవుతున్నాడు. దీనిని వెంటనే ఆలోచన చేయండి. సీడ్ ప్రొడ్యూసర్స్ యొక్క సెల్ఫ్ డిక్లరేషన్ ఎక్కడెక్కడ చేస్తున్నారో అది ఉండడానికి వీలు లేదు. దయచేసి దానిని పరిశీలన చేయండి. దీని వల్ల మూడు రెట్లు, నాలుగు రెట్లు విత్తనాల రేటు పెరిగింది. ఎకరాకు రు.450 లు ఉండేది రు.1650 లు అయింది. ఇది ఏ రకంగా ఆలోచన చేస్తారో దానిని ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ఇకపోతే రైతుకు సంబంధించి, విత్తనాలకు సంబంధించి సమగ్రంగా నేను ఇచ్చిన సమాచారం ఇంకా లోతుగా వెళితే మంత్రి గారికి చాలా విషయాలు తెలుస్తాయి. మంత్రి గారు గడియారం వైపు చూస్తున్నారు. కరవుకు సంబంధించిన కొన్ని విషయాలు చెబుతాను. గత సంవత్సరం 456 కరవు మండలాలు డిక్లేర్ చేశారు.
మ.1.20

ఈ సంవత్సరం వెయ్యి, అంతకు ముందు సంవత్సరం 1046 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు. ఈ సంవత్సరం రాష్ట్రమంతటా కరువే. పచ్చగా కనబడుతూనే ఒక్క పంట కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదు. భూగర్భ జలాలు యింకిపోతున్నాయి. వ్యవసాయానికి సంబంధించి, గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి మంత్రిగారికి అపార అనుభవం వుంది. ఎవియస్ రెడ్డి గారి రిపోర్టు ఏమి చెబుతుందంటే 20 పర్సెంట్ డెఫిసిట్ ఆఫ్ రెయిన్ ఫాల్, లేదా 50 శాతం పంట నాశనం అవుతే అంటూ చెబుతుంది. ఇది ఎలా వువందంటే, కాలిపోయేది అంతా కాలిపోకుండా కొంత ఎందుకు మిగిలి వుంది అన్నట్లుగా వుంది. మనకు అసెంబ్లీ మీద వానపడితే ఎంఎల్ఏ క్వార్టర్స్‌లో వాన పడడం లేదు. నేను మనవి చేసేది ఏమంటే కరువు డిక్లరేషన్ చాలా దారుణంగా వుంది. ఈ విషయం పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. మరొకసారి రికలెక్ట్ చేసుకొని కరువు మండలాలను నిర్ణయం చేయడం అవసరమని తమ ద్వారా మనవిచేస్తున్నాను. కరువుకు సంబంధించిన కంటింజెన్స్ క్రాప్స్ విషయం మాట్లాడదలచుకున్నాను. వర్షం రావలసిన సీజన్‌లో రాకుండా లేట్ అవుతున్న కొద్దీ వున్న ఎగ్రికల్చర్ శాఖ యంత్రాంగం మొత్తం దీని గురించి కాన్‌సెంట్రేట్ చేయవలసిన అవసరం వుంది. వర్షం లేట్ అవుతే రైతుకు ఏమి విత్తనాలను ఎక్కడి నుండి తెప్పించాలనేది ఆలోచన చేయాలి. నేడు అధికారులు ఆ ఆలోచనను మర్చిపోయారు. కంప్యూటర్ చూసి, చూసి ఆలోచించడం మర్చిపోయారు. నేడు లోపభూయిష్టమైన పరిస్థితి వుంది. నేను యింతకుముందు కూడా తమ ద్వారా తెలియజేశాను. యన్‌కెపికి సంబంధించి , పొటాష్‌కు సంబంధించి, సంవత్సరానికి, సంవత్సరానికి రైతు వాడకం తగ్గిపోతూ వుంది. పురుగు మందుల వాడకం కూడా తగ్గుతోంది. కారణం అవసరం లేక కాదు, కరువుతో అల్లాడి, అల్లాడి పెట్టుబడి దొరక్క వాడకం తగ్గుతోంది. దీన్ని ఎట్లా సరిచేస్తే బాగుంటుందో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఇన్‌పుట్ సబ్సిడీ. ఇన్‌పుట్ సబ్సిడీకి సంబంధించి గతంలో యిచ్చింది చాలా వుందని చెబుతున్నారు. చాలా వుంది, నేను కాదనడం లేదు. ఇప్పుడు కూడా యిస్తున్నామంటే, ఆర్భాటం వల్ల రైతుకు విత్తన సబ్సిడీ రాదు. ' అక్క ఆర్భాటమే గాని బావ బ్రతికేది లేదు. మంచం ఎక్కేది లేదు' అన్నట్లుగా వుంది. ఇన్‌పుట్ సబ్సిడీ అందుతే ఇంతమంది రైతులు చనిపోరు. ఇన్‌పుట్ సబ్సిడీ అందలేదు అనడంలో వివాదం అవసరం లేదు. ఇప్పటి పరిస్థితుల్లో ఎట్లా ఆలోచన చేసి తగు విధంగా చేస్తారు? మేఘ మధనం అనేదరి అంతర్మధనంలో పోతోంది. మేఘమధనానికి సంబంధించి ఇంతకు ముందు వచ్చిన పాజిటివ్ యాస్పెక్ట్స్, నెగెటివ్ యాస్పెక్ట్స్ ఏమిటనేది ఆలోచించండి.

ప్రత్యేకంగా రుణాలకు సంబంధించి 38 లక్షలమంది రైతాంగం అర్హులుగా వున్నారు. అన్ని పత్రికల్లో కూడా వచ్చింది. బ్యాంకర్ల దగ్గర రిపోర్టులు వున్నాయి. వారు 8 లక్షలమంది రైతులకు కొత్తగా అప్పులు యిస్తామని అంటున్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు ఎంటర్ కావాలి. 38 లక్షలమందికి గాను 8 లక్షలమందికి బ్యాంకులు అప్పులు యిస్తే మిగతా 30 లక్షలమంది రైతులు ఏమి కావాలి? 30 లక్షలమందికి ఎవరు అప్పులు యివ్వాలి? ప్రైవేట్ వ్యక్తులకు మారటోరియం పెట్టాము. వాళ్లు ఒక్క పైసా అప్పు యివ్వడంలేదు. రెవిన్యూ మంత్రిగారు ఏవిధంగా చేస్తే బాగుంటుందో కాన్‌సెంట్రేట్ చేయవలసిన అవసరం వుంది. 30 లక్షలమంది రైతులు పెట్టుబడి లేక అల్లాడే పరిస్థితి వుంది.

బ్యాంక్ సిబ్బంది విషయం తీసుకుందాము. ఒక మేనేజర్, ఒక క్యాషియర్ వుంటారు. వీరిని గ్రౌండ్ చేయవలసిందిగా కోరితే తమ దగ్గర స్టాఫ్ లేదని అంటారు. అందువల్లనే 8 లక్షలమంది రైతులకే యివ్వాలని కుదించారు. ఎవరి ద్వారా బ్యాంక్ ఎంప్లాయీస్‌ను రిక్రూట్ చేయించగలం? రైతులు, నాబోటి వారు చెబితే పనులు కావు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు చెప్పి చేయించుకోవాలి. బ్యాంకర్స్‌కు స్టాఫ్ లేకపోవడం వల్ల డబ్బు కలెక్షన్ లేదని అంటారు. గ్రౌండింగ్ లేకుండాపోతుంది. ఈ విషయం గమనించవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇన్సూరెన్స్‌కు సంబంధించి ఎంతో బాధాకరమైన పరిస్థితి వుంది. రఘువీరారెడ్డిగారు హౌస్‌లో లేరు. ఆయన మంత్రి కాకముందు ఆయన జిల్లాకు వెళ్లాను. ' మా డబ్బు కట్ చేశారు. కాని యిన్సూరెన్స్ యివ్వలేదు' అని వందల మంది రోడ్లమీద

పడ్డారు. ఇన్సూరెన్స్ చేయడానికి ముందుకు వచ్చిన బ్యాంకర్స్ డబ్బు కట్ చేస్తున్నారు. రైతుకు డబ్బు యివ్వకుండా ఎగవేస్తున్న పరిస్థితి వుంది. దీనికితోడు కొత్త కథ మరొకటి. పంటల భీమా కాదు, వర్షపు భీమా. వర్షం పడుతుందో, లేదో కాని ఎకరానికి రు. 1250, రు.1500 రైతు యిన్సూరెన్స్ పే చేయాలి. ఇది ఎలా వుంది సర్? ఒకవైపు పంటల భీమా చేయించుకొని యిన్సూరెన్సు డబ్బు యివ్వలేదు. రెండవవైపు వర్షపు భీమా పెట్టి రైతును క్షవరం చేయడం తప్ప మరొకటి కాదు. ఇదరి చాలా బాధాకరమైన అంశం . ఈ ఇన్సూరెన్సు పాలసీని గురించి మంత్రిగారు చాలా సందర్భాల్లో చెప్పారు.

రైతులు వేసిన బోర్స్ ఎండిపోతున్నాయి, బోర్స్‌ను యిన్సూరెన్స్ చేయించాలని కూడా మంత్రిగారు చెప్పారు.

(బెల్)

అధ్యక్షా, నేను తమరి సిగ్నల్స్ ఫాలో అవుతాను. వర్షపు భీమా, పంటల భీమా అనేవి రైతులను మోసం చేస్తున్న మోసపు భీమాలు. వీటిని ఎలా రెగ్యులేట్ చేస్తారు? భీమా కంపెనీలు మనలను కాదని పక్కకు వెళ్లలేవు. రైతులు బోర్స్ వేసి నష్టపోతున్నారు. ముఖ్యమంత్రిగారు రైతుల రెస్క్యూకి రావాలి. 1981 నుండి యిప్పటివరకు నా జాయింట్ ఫ్యామిలీలో 200 బోర్స్ వేశాము. యూనివర్సిటీ నుండి శాస్త్రవేత్తలను కూడా తీసుకుపోయినాను. అన్నీ ఫెయిల్ అవుతున్నాయి. నేను మెట్టప్రాంతంలో కరువుతో వున్న వాడిని. శాస్త్రవేత్తలు తగినంతమంది లేరు. ఒకరు కట్టెపుల్లలు పట్టుకొని, మరొకరు చప్పట్లుకొట్టి, ఈ రకంగా చేసి అక్కడ బోర్ పడేది లేనిదీ చెబుతారు. సైంటిఫిక్ మెథడ్‌లో చెప్పే విధానం కోసం కృషి చేయండి. రైతు మునిగిపోతున్నాడంటూ మొసలి కన్నీరు కారుస్తే ఏమి ప్రయోజనం? ఖచ్చితంగా రైతు దివాలా తీయడానికి యిది ప్రధాన కారణం కనుక ఆలోచించండి.

మిస్టర్ స్పీకర్: త్వరగా ముగించండి.

శ్రీ నోముల నర్సింహయ్య: నేను రైతు పక్షపాతిని సర్, కొంచెం గమనించాలి. ఈ విషయంలో తగు విధంగా చేయాలి. పరిశ్రమలకు అప్పు యిస్తే అనేక ఆలోచనలు వుంటాయి. వారికి కొన్ని అప్పులు మరలా యిస్తారు. రైతుకు మాత్రం రికవరీ లేదు, మరలా యివ్వము అని చెబుతారు. రైతుల విషయం ఆలోచించకపోతే ఎలా? రైతు రాజ్యం అంటున్నాము.

తోటలకు సంబంధించి ఎండిపోయిన నిమ్మ, బత్తాయి, జామ చెట్లు చూస్తూ రైతాంగం తల్లడిల్లిపోతున్నారు. ఉసిరి, నిమ్మ, వీటికి సంబంధించి ప్రాసెసింగ్ యూనిట్స్ నెలకొల్పవచ్చు. మరొక రకంగా చూసినప్పుడు, వీటికి ఔషధ గుణాలు వున్నందున , ఏ ఔషధాలలో వీటిని వాడతారో థరోగా ఎగ్జామిన్ చేయించి , సైంటిఫిక్‌గా ఆలోచించి తగిన మార్కెట్ కల్పించవలసిన అవసరం వుంది. నిమ్మ పంటకు మార్కెట్ లేక రైతులు బాధపడుతున్నారు. ఈ విషయాలన్నీ ప్రభుత్వం ఆలోచించకపోవడం వల్ల రైతులు మునిగిపోతున్నారు. అందుకే డిమాండ్ పూర్తి చేసినా దీని మీద చర్చ కావాలని అడిగాము.

కనిగిరి ప్రాంతంలో వెలుగోడు ప్రాజెక్టు వస్తుందని తెలియగానే ఢిల్లీ నుండి ఒక రైతు వచ్చి వెయ్యి ఎకరాల భూమి, మరొక రైతు వంద ఎకరాల భూమి కొన్నారు. కార్పొరేట్ వ్యవసాయం రావడం వల్ల చిన్న, చిన్న రైతులు వ్యవసాయ కూలీలుగా మారుతున్నారు. దీనికి సంబంధించి కర్నాటక ప్రభుత్వం ఒక చట్టం తెచ్చింది. కొత్తగా ప్రాజెక్టు వచ్చిన చోట ఎక్కడపడితే అక్కడ వ్యవసాయ భూములను విస్తారంగా అమ్మడానికి వీలులేదని చట్టం చేసింది. మా రైతుసంఘం నాయకుడు మల్లారెడ్డి కనిగిరికి పోతే ఖరీదు చేసే వారు ఖరీదు చేస్తే అమ్మేవారు అమ్ముతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో వీటిని రెగ్యులేట్ చేయవలసిన అవసరం వుంది. వ్యవసాయ శాఖ గాలిలో తేలుతోంది. కర్షక పరిషత్తు రామారావుకు పుట్టిన స్వంత బిడ్డ. నాకు చిన్న బిడ్డ అని ఆయనే అన్నారు. అప్పుడు మండల వ్యవస్థ నుండి కర్షకపరిషత్‌కు తెచ్చారు.

మ.1.30

మండలంలో కర్షక పరిషత్ తీసేసి, వ్యవసాయ శాఖ మండలాల్లో పనిచేసేటట్లు చేయండి. ఆ విధంగా చేసి ఆ రకమైన ఆదేశాలు ఇవ్వమని మనవి చేస్తూ, ఈ అంశాలపై ప్రభుత్వం నుండి రైతులకు ఒక స్పష్టమైన హామీ వస్తుందని ఆశిస్తూ , ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ ముగిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : కరవుపై చర్చను రేపు కంటిన్యూ చేద్దాం . Now the House is adjourned to meet again at 4.00 p.m. today.

(Then the House adjourned at 1.31 pm to meet again at 4.00 p.m. today i.e. 19-7-2004)

( సా. 4 గంటలకు సభ తిరిగి సమావేశమైనది.
శ్రీ సి. నర్సిరెడ్డి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## 2004-2005 సం .నకు వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్)పై సాధారణ చర్చ

(కొనసాగింపు)

**Discussion on demands on Energy, Major & Medium Irrigation, Roads & Buildings, Ports and Minor Irrigation**

శ్రీ ఎస్. మారుతి (చొప్పదండి): స్పీకర్ సర్. ఇరిగేషన్ డిమాండ్సు 2004-05 తీసుకున్నపుడు ముందు గత సంవత్సరం 2003-04 ఇరిగేషను సెక్టారు పెర్ఫార్మెన్సు గురించి రెవ్యూ అవసరం. దానిలో ' నిర్వహణ బడ్జెటు ' బుక్‌లో మీ మాటలలో -

" 2003-2004 నిర్వహణ బడ్జెటు (భారీ, మధ్య తరహా సాగునీరు) - సాగునీరు, ఆయకట్టు ప్రాంత అభివృద్ధి శాఖ - 2003-2004 సంవత్సరంలో, సాగునీరు, ఆయకట్టు ప్రాంత అభివృద్ధి శాఖ గ్రామీణ ప్రాంతాలలోని రైతులకు ఇతోధిక లాభాలను అందజేసింది. ఈ సంవత్సరంలో 2004 మార్చి వరకు 1.410 లక్షల ఎకరాలకు కొత్తగా సాగు నీటి సామర్థ్యాన్ని కల్పించింది. ఈ శాఖకు అప్పగించిన మానవ, ఆర్థిక, సహజ వనరులకు సమర్థవంతంగా వినియోగించుకోవడానికి గణనీయమైన కృషి చేయడం జరిగింది. నిర్మాణంలో వున్న ప్రాజెక్టులలో సాగునీటి సామర్థ్యాన్ని కల్పించడాన్ని ముమ్మరం చేయడంపై నిశిత దృష్టిని కేంద్రీకరించడం ద్వారా వనరులను వినియోగించడమయింది. దీనికి తోడు, ప్రతి ప్రాజెక్టు క్రింద నిర్మాణ కార్యక్రమాన్ని నిశితంగా పర్యవేక్షించడం వల్ల రైతులకు సత్వరంగా ప్రయోజనాలు చేకూర్చడంలో ఎదురయ్యే అనేక ఇబ్బందులను తొలగించేందుకు శాఖకు వీలవుతున్నది. ఫలితంగా, రాబోయే ఆర్థిక సంవత్సరంలో సాగునీటి సామర్థ్యాన్ని గణనీయంగా కల్పించేందుకు శాఖను ఆయత్తపరచడమయింది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రం ముందు ఎన్నడూ లేనంత అనావృష్టిని చవి చూసింది. పర్యవసానంగా రిజర్వాయరులోకి చాలా తక్కువ నీరు వచ్చి చేరడం, నీటి నిర్వహణలో శాఖ గట్టి సవాళ్లను ఎదుర్కోవాల్సి వచ్చింది. శాఖ రైతుల సహకారంతో కొరతగా ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా ఇబ్బందులను అతి కట్టుదిట్టంగా ఎదుర్కోవడం జరిగింది. ప్రస్తుత ఇబ్బందుల నడుమ నీటి యాజమాన్యం ఫలితాలు శాఖ దృక్పథంలో మార్పులు తీసుకువచ్చాయి. నీటిని సమర్థవంతంగా, వివేకవంతంగా వినియోగించి, అధిక దిగుబడి పొందే అవకాశాన్ని ఈ శాఖ, రాబోయే సంవత్సరాలలో వినియోగించుకోవాలని భావిస్తున్నది. " - ఇది మీ మాటలలో 2003-04 ఇరిగేషను సెక్టారు పైన సమీక్ష.

1995-2004 నుండి ఇరిగేషను మీద టోటల్ ఇన్వెస్ట్‌మెంటు రూ.10,286 కోట్లు వెచ్చించి, కొత్తగా రూ.12.37 లక్షల ఎకరాలకు న్యూ ఇరిగేషను పొటెన్షియల్ క్రియేట్ చేయడం జరిగింది. స్టెబిలైజేషను 17.5 లక్షల ఎకరాలకు చేయడం జరిగింది. అయితే 3-4 సంవత్సరాల నుంచి వర్షాలు లేవనుకుంటున్నాము. దీని దృష్ట్యా రైతులు పండించలేకపోయారు. ఇరిగేషను పొటెన్షియల్ క్రియేట్ చేసినా స్టెబిలైజేషను చేసినా రైతులకు లాభాలు కలగ లేదు. దానికి కారణం ప్రకృతి వైపరీత్యాలు. ఇదే శాఖలో అన్ని ప్రాజెక్టుల క్లియెరెన్సూ తీసుకోవడం జరిగింది. దానిలో బీమా, కల్వకుర్తి ఉన్నాయి. ఉదాహరణకు, 11, 14 మీడియం ఇరిగేషను ప్రాజెక్టులకు క్లియరెన్సు తీసుకోవడం జరిగింది. క్లియరెన్సు తీసుకోవడమే కాకుండా ఇంటర్‌స్టేట్ ఇష్యూ వల్ల

సి.డబ్ల్యు.సి. పర్మిషను లేకుండా ఉన్న ప్రాజెక్టులకు ఏ విధంగా ఆల్టర్నేట్ సజెషన్సు తీసుకుంటే వర్క్సు చేయగలమో ఆ విధంగా ఆలోచించి, కొన్నిటికి ఆల్టర్నేట్ సజెషన్సు చేసి, ఇబ్బందులు, క్లియరెన్సు రాకపోవడానికి ఏళ్ల తరబడి ప్రాజెక్టులు పెండింగులో ఉంటున్నాయి కాబట్టి సజెషన్సు ఇవ్వడం జరిగింది. ఉదాహరణకు, ఇచ్చంపల్లి తీసుకుంటే ఈ ప్రాజెక్టుకి ప్రయత్నం చేయడం జరిగింది. హైలెవెల్ కమిటీ వేయడం జరిగింది. వాళ్లు 95 లెవెల్ రివర్ బెడ్ పెట్టుకుందామని అనుకున్నప్పటికీ చత్తీస్‌ఘడ్ ఒప్పుకోలేదు. రిజర్వు ఫారెస్టు పోతోందని, వన్య ప్రాంతాలకు ఇబ్బంది కలుగుతుందని వాళ్లు ససేమిరా ఈ ప్రాజెక్టు వల్ల లాభం లేదని మేము తీసుకోవడం జరగదని చెప్పారు. అందువల్ల దానికి ఆల్టర్నేట్‌గా తెలంగాణాలో బ్యాక్‌వర్డ్ ఏరియాను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో గోదావరి లిఫ్ట్ ఇరిగేషను స్కీము తీసుకోవడం జరిగింది. గోదావరి వాటర్ డిస్‌ప్యూట్ ట్రిబ్యునల్ ఎవార్డు ప్రకారం ఇచ్చంపల్లి ప్రాజెక్టు తర్వాత గోదావరిలో పారే నీరు ఆంధ్రప్రదేశ్‌కు చెందుతుంది. ఆంధ్రప్రదేశ్ కి ఏ విధంగా అయినా వాడుకోవచ్చునన్న నిబంధన మేరకు ఇంటర్‌స్టేట్ స్టేట్ ఇష్యూ లేకుండా చేసుకోవడం కోసం ఇది ప్రపోజ్ చేయడం జరిగింది. అదే విధంగా పోలవరం ప్రాజెక్టు ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్ గ్రామాలకు ముంపు అని వాళ్లు ఒప్పుకోలేదు కాబట్టి ఏళ్ల తరబడి పెండింగు ఉంది కాబట్టి దీనికి ఏ విధంగా ఆలోచించాలని వారి, ముంపు తగ్గించడానికి క్రస్ట్ లెవెల్ తగ్గించి, ఆల్టర్నేట్ ప్రపోజల్ కూడా పంపించడం జరిగింది. అదే విధంగా పోలవరం లేటవుతుందనే ఉద్దేశంతో పుష్కర లిఫ్ట్ ఇరిగేషను స్కీము, తాడిపూడి ఎల్ఐఎస్ ద్వారా లెఫ్ట్ సైడ్ ను 1.85 లక్షల ఎకరాల దాకా, రైట్‌సైడ్ 2.05 లక్షల ఎకరాలకు ఇదే పోలవరం ప్రాజెక్టు పైన తీసుకునే ఆయకట్టుకు సత్వర బెనిఫిట్ కలిగించే ఉద్దేశంతో ఈ లిఫ్ట్ ఇరిగేషను స్కీము తీసుకోవడం జరిగింది. దీనికి టెండర్సు అయ్యాయి. వర్క్సు కూడా నడుస్తున్నాయి. అదే విధంగా వంశధారలో 1962లో ఒప్పందం చేసుకున్నాం. 1971లో గుట్ప బ్యారేజికి మనం వర్క్సు చేపట్టడం జరిగింది. 1977కి పూర్తయింది. తర్వాత కాలవలు చేసుకున్నాం. తర్వాత 1 లక్షా 48 వేల ఎకరాలు లెఫ్ట్ సైడ్ తీసుకున్నాం.

సా.4.10

దీనిపైన ఒప్పందం ప్రకారం 50 శాతం చొప్పున మనకు 115 టి.ఎం.సి.ల నీరు వస్తుంది కాబట్టి దానిని ఎన్‌హాన్స్ చేయడానికి, ఏరియాను పెంచడానికి, గుట్ప బ్యారేజ్‌కు పైన 48 కి.మీ. అప్‌స్ట్రీమ్‌లో నేరేడు దగ్గర చేయాల్సి వుంది. అయితే ఇది ఇంటర్‌స్టేట్ ఇష్యూ అవడం వల్ల, పెండింగ్‌లో వుండడం వల్ల, ఆల్టర్‌నేట్‌గా ఇప్పుడు అదే గుట్ప బ్యారేజ్ ద్వారా లెఫ్ట్ సైడ్ ఒక కాలువ తీసుకుని ఇవ్వడానికి ఫేజ్ 1, ఫేజ్ 2 అని తీసుకున్నాము. ఇంటర్ స్టేట్ ఇష్యూ లేకుండా వాటికి ఆమోదం తీసుకున్నాము, వర్క్ నడుస్తోంది.

ఆల్టర్‌నేటివ్స్ ఎందుకంటే, ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ చేయడానికి, పెండింగ్‌లో వున్న ప్రాజక్ట్‌లను ఏమీ చేయలేకపోతున్నాము కాబట్టి దానికి ఏదైనా ఆల్టర్‌నేటివ్‌గా చేసి, 20,000 ఎకరాలకు తక్కువ అవుతుంది కాబట్టి దానికి మాత్రమే చేసుకోవడం జరిగింది. అదే విధంగా హెచ్.ఎన్.ఎస్.ఎస్. స్కీమ్ అనేది పెద్ద స్కీమ్. ఇది రాయలసీమలోని 4 జిల్లాలలోని 6 లక్షల ఎకరాలకు సరిపోయేది. 492 మీటర్లు, లిఫ్ట్ ద్వారా మొత్తం ఏరియా కవర్ చేయడానికి ప్రోగ్రామ్ ప్లాన్ చేసుకున్నాము. కాని నీరు లేకపోవడంవల్ల, సి.డబ్ల్యు.సి. మనకు ససేమిరా తీసుకోవడాకి వీలు లేదని చెప్పారు.

కృష్ణా బేసిన్‌లో సేవింగ్స్ వాటర్ ద్వారా చేసుకుందామని అనుకుంటే, ఫ్లడ్ వచ్చినా, సర్‌ప్లస్ వాటర్ తీసుకోరాదని, అక్కడ పర్మనెంట్ స్ట్రక్చర్స్ కట్టరాదని చెప్పడం వల్ల, ఆల్టర్‌నేట్‌గా ఏమి చేయాలనే ఉద్దేశ్యంతో 5.5 టి.ఎం.సి.లు తీసుకుని, మొదటగా త్రాగు నీటికి ఖచ్చితంగా ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ స్కీమ్ తయారు చేయబడింది. అది కూడా వర్క్సు చేయబడడానికి రెడీగా వుంది. ఇప్పుడు జంఝావతి, ఇవన్నీ కూడా ఇదే పరిస్థితిలో వున్నాయి. ఆల్టర్‌నేటివ్ క్లియరెన్స్ లేకుండా పెండింగ్‌లో వుంటే, క్లియరెన్స్ వచ్చేసరికి డిలే అవుతుంది కనుక దాని గురించి ఆలోచించి ఇది చేపట్టడం జరిగింది. క్లియరెన్స్ వర్క్సు అన్నిటికీ శాంక్షన్ ఇవ్వడం జరిగింది, ఆ లిస్ట్ నా దగ్గర వుంది, బడ్జెట్ స్పీచ్‌లో కూడా చెప్పడం జరిగింది, కావాలంటే, మీకు పంపిస్తాను. అందువల్ల ఆ వర్క్సును టేకప్ చేయడం జరిగింది.

ఇదే కాకుండా నీరు అతి ముఖ్యం. ఇప్పుడు ప్రాజక్ట్‌లలోకి నీరు రావడం తగ్గింది. ఇన్‌ఫ్లో తగ్గింది కాబట్టి వాటర్ మేనేజ్‌మెంట్ కోసం చర్యలు తీసుకోబడతాయి. మాడర్‌నైజేషన్ కోసం ప్లాన్స్ ప్రిపేర్ చేయబడుతున్నాయి. ఇవన్నీ చేసినా కాని వరుసగా డ్రౌట్స్ వస్తున్నందువల్ల ఈ బెనిఫిట్స్ మనకు అందలేదనే మాట నిజం. దీనివల్ల ఇప్పుడు 4 సంవత్సరాల నుంచి కరువు కాటకాలు వున్నవనే సంగతిని పాలసీ స్టేట్‌మెంట్‌లో కూడా మెన్షన్ చేయడం జరిగింది, రైటింగ్‌లో కూడా ఇవ్వడం జరిగింది.

ఇప్పుడు బడ్జెట్ ఎలొకేషన్స్‌కు వస్తే, 1994-95లో ప్లాన్ గ్రాంట్ రు.673.57 కోట్లు వుంది. 1996-97లో దానిని 1340.57 కోట్లుగా చేయడం జరిగింది. అదే విధంగా దానిని ఇయర్ బై ఇయర్ పెంచడం జరిగింది. ఇప్పుడు 95 శాతం పెంచారు. బడ్జెట్ ప్రొవిజన్, ప్లాన్స్ కోసం ఇయర్‌వైజ్ ఇరిగేషన్‌కు పెంచడం జరగుతుంది. ఇప్పుడు అతి ముఖ్యమైన ఇస్యూ, రు.4246 కోట్లు బడ్జెట్ ప్లాన్ కోసం మనం ఎలాట్ చేసుకున్నాము. దీంట్లో మన బడ్జెట్ 4000 కోట్ల వరకూ పెంచుకోవడం ముఖ్యంగా వుంది. టాక్సెస్ ద్వారా, గ్రాంట్ ఇన్ ఎయిడ్ పెంచకుండా, ఫర్దర్ టాక్స్ బర్డెన్ లేకుండా, లీకెజెస్ ఆపుతామని అన్నారు. అది ఎంత వరకూ సాధ్యపడుతుంది ? ఏ మాదిరిగా ఈ ప్రాజక్ట్‌లను చేస్తాము ? ఈ ప్రాజక్ట్‌లకు ఎలాట్ చేసిన వర్క్స్‌ను ఏ మాదిరిగా చేస్తామనేది కాస్త ముందు చూపుతో పరిశీలించాలని నా ఉద్దేశ్యం.

ఇప్పుడు 26 ప్రాజక్ట్‌లను 5 సంవత్సరాలలో కంప్లీట్ చేస్తామని చెప్పడం జరిగింది. దీంట్లో ఇంకా ఫర్దర్‌గా గోదావరిపైన ఇన్‌వెస్టిగేషన్‌లో వున్నవి 4 తీసుకున్నామని చెప్పారు. ఈ మొత్తం ప్రాజక్ట్‌లలో కంప్లిషన్ పీరియడ్స్‌ను ఏ మాదిరిగా చేసారు, ఏ ప్రాతిపాదికన చేసారు ? 2 సంవత్సరాలు ఎలా వచ్చింది ? ఈ ప్రాజక్ట్‌లను రీజియన్ వైజ్‌గా తీసుకున్నామా ? లేకపోతే కంప్లీట్ అవుతున్న స్టేజ్‌ని బట్టి తీసుకున్నామా, ఇంపార్టెన్స్‌ను బట్టి తీసుకున్నామా అనే దాంట్లో క్లారిటీ లేదు.

ఎందుకంటే, ఇప్పుడు ఎస్.ఆర్.బి.సి. వుంది, వెంటనే తీసుకోవచ్చు. స్టేజ్-2 ఎస్.ఆర్.ఎస్.పి. ఒక సంవత్సరంలో కంప్లీట్ అయిపోతుంది. దానిని కూడా 2 సంవత్సరాలలో తీసుకోవచ్చు. అట్లాగే కె.సి. కెనాల్ మాడర్‌నైజేషన్ ఒక సంవత్సరంలో పూర్తవుతుంది. కాబట్టి దానిని కూడా 2 సంవత్సరాలలో తీసుకోవచ్చు. ఆ విధంగా క్యాటగరైజేషన్ రీ-థింకింగ్ చాలా అవసరం అవుతుందేమో. అలాగే ఈ ప్రాజక్ట్స్ అన్నీ 5 సంవత్సరాలలో పూర్తి చేస్తామని అన్నారు కాబట్టి క్యాటగరైజేషన్ 2 సంవత్సరాలు, 5 సంవత్సరాలు వేరు వేరుగా వుంది. బయట డిక్లేర్ చేసిన పీరియడ్స్ వేరుగా వున్నాయి, దీంట్లో వేరుగా వున్నాయి. పులిచింతల ప్రాజక్ట్ 2 సంవత్సరాలలో కంప్లీట్ చేద్దామని అనుకున్నాము. దీంట్లో 5 ఇయర్స్ అని వుంది.

కాబట్టి ఈ క్యాటగరైజేషన్ గురించి పరిశీలించాలని నా ఉద్దేశ్యం. ఈ 26 ప్రాజక్ట్‌ల మీద ఫోకస్ అయిపోయిన తరువాత మిగతా ఆన్‌గోయింగ్ ప్రాజక్ట్స్ వున్నాయి. వాటికి వాటర్ వుంది, అన్నీ వున్నాయి. కాని వాటిని గురించి దీంట్లో చెప్పలేదు, బడ్జెట్ ప్రొవిజన్ మాత్రం పెట్టుకున్నాము. ప్రజలలో వున్న ఒక అపోహ ఏమిటంటే, ఈ ఫోకస్ అంతా 26 ప్రాజక్ట్‌ల పైనా పెట్టి, మిగిలిన వాటికి కేటాయించిన బడ్జెట్ వీటికే ఉపయోగిస్తారేమోనని. మనం పెట్టిన అమౌంట్స్ కూడా ఈ 2 సంవత్సరాలకూ సరిపడా లేవు. తెలుగు గంగ ప్రాజక్ట్‌కు రు.1200 కోట్లు అవసరం వుంది. దానికి రు.200 కోట్లు పెట్టాము. కాబట్టి తక్కిన ప్రాజక్ట్‌లకు మీరు ఇయర్ మార్క్ చేసిన బడ్జెట్‌ను మనం లిస్టవుట్ చేసిన ప్రాజక్ట్‌ల మీదనే ఖర్చు చేసి, వాటిని నెగ్లెక్ట్ చేస్తారనే అపోహ వుంది. ఉదాహరణకు ఆదిలాబాదు జిల్లాలో వున్న ఆన్‌గోయింగ్ మీడియం ఇరిగేషన్ ప్రాజక్ట్‌లైన ఎర్రవాగు, సుద్దవాగు, గొల్లవాగు వున్నాయి. వాటికి అన్నిటికీ క్లియరెన్స్‌లు వచ్చాయి. అవి ఏవీ ఈ లిస్ట్‌లో లేకపోవడంవల్ల కూడా అపోహ వుంది. వాటికి కూడా బడ్జెట్ కేటాయించారు. ఆ బడ్జెట్ వుంటుందా ?

దీనికి బదులుగా ఆన్‌గోయింగ్ వర్క్స్‌కు ఫస్ట్ ప్రయారిటీ ఇచ్చి, సెకండ్ ప్రయారిటీ, మిగతా వాటికి ఇచ్చి వుంటే బాగుండేదేమో. ఏది ఏమైనా ఇవన్నీ కంప్లీట్ చేస్తామనే మీ ఉద్దేశ్యం మాత్రం ప్రసంశనీయం. ఇరిగేషన్‌కు రు.4000 కోట్లు కేటాయించి, 5 ఏళ్లలో పూర్తి చేస్తామని చెప్పడం బాగానే వుంది, కాని నమ్మశక్యంగా లేదు. ఒకటి, బడ్జెట్ సఫీషియంట్‌గా వుందా, రెండోది వర్క్‌వైజ్ ఇది సాధ్యమవుతుందా, మూడోది, వాటికి క్లియరెన్సెస్ వున్నాయా ? రెండింటికి తప్ప దేనికీ క్లియరెన్స్ లేదు. అటువంటపుడు ఎక్స్‌టర్నల్ ఎయిడ్ కాని, ఇతర ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ నుంచి కాని డబ్బు తెచ్చుకునే అవకాశం వుండదు. స్టేట్ ప్లాన్ పైనా, ఇరిగేషన్ బాండ్స్ పైనా డిపెండ్ కావలసి వస్తుంది. ఇంత డబ్బు సమకూర్చుకోగలమా అనేది ఆలోచించవలసిన విషయం.

నేను ఇందాకా చెప్పినట్లుగా గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను 2 సంవత్సరాల పీరియడ్‌లో తీసుకున్నాము. గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ స్కోప్ ఏమిటి ? ఫేజ్ 1లో పూర్తవుతుందా ? ఫేజ్ 1కు బడ్జెట్ బుక్‌లో రు.936 కోట్లు చూపించారు. ప్రాజక్ట్ టోటల్ కంప్లిషన్‌కు Godavari Lift Irrigation is catered for Ac.6 lakh using 50 tmc. అని అందులో వ్రాసారు. ఆ స్కీమ్ గురించి, ఆ స్కోప్ గురించి, బడ్జెట్ బుక్‌లో ఎక్కడా లేదు. గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఫేజ్ 1 తీసుకుని ఆపేస్తారా ? దీంట్లో ఈ ఐటమ్ లేదు. దీనిని గురించి చెప్పవలసిన అవసరం వుంది. ఎస్.ఆర్.ఎస్.పి. ఫ్లడ్‌ఫ్లో కెనాల్ తీసుకున్నారు. మొన్న ఎల్లంపల్లి కెనాల్ గురించి, ఫ్లడ్ ఫ్లో కెనాల్ గురించి మినిస్టర్ గారు సమాధానం చెబుతూ, చేర్యాల వరకూ గోదావరి లిఫ్ట్ నీటిని తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఏరియా, ఫ్లడ్ ఫ్లో ఏరియా పైనుంచి వెళుతుంది. దీనిమీద క్లాష్ వచ్చినపుడు ఏమి చేస్తాము ? ఫ్లడ్ ఫ్లో కెనాల్ వల్ల జనగామ ఏరియాలో కాని, నల్గొండ ఏరియాలో కాని కొంత ఆయకట్ట ఇయర్‌మార్క్ అయి వుంది.

సా.4.20

ఆ ఏరియా నుండి గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పోతుంది. క్లాష్‌అయి ఉన్న ఆ ప్రాంతాన్ని ఏ విధంగా సరిచేసుకుంటారు. ఆ విషయం గురించి మాట్లాడలేదు. వెలిగొండకి 18.8 కి.మీ. ముందు టన్నల్ రావలసిన దాని క్రింద ఇన్వెస్టిగేషన్ ఇంతవరకూ లేదు. దాని గురించి చెప్పాలి. పులిచింతల ఏరియాకి క్లియరెన్స్ 1996లో అయింది. ఇప్పుడు రెండున్నర సంవత్సరాల్లో పూర్తి చేస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇక్కడ టి.ఎ.సి. క్లియరెన్స్ అయింది. ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ ఇంతవరకూ రాలేదు. ఆ రిపోర్ట్ తయారు చేయ లేదు. పంపించిన క్లియరెన్స్ రాలేదు. 23.3.98న ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ కోసం పంపిస్తే, లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్‌అని వ్యవహారం జరగలేదు. ఇదే విషయాన్ని కలెక్టర్, నల్గొండ 22.12.2002న ప్రభుత్వానికి రిపోర్ట్ చేశారు. లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ వల్ల పొలిటికల్ రెసిస్‌టెన్స్ మూలంగా వీటిని జరపలేకపోతున్నామని అన్నారు. ఎక్స్‌ప్లోరేటరీ ఫ్లోర్ డ్రిల్లింగ్ వర్క్ 11.5.2001లో ప్రారంభిస్తే, 20.6.2001న ఆపవలసి వచ్చింది. అక్కడ డ్రిల్లింగ్ పని జరగలేదు. పెండింగ్‌లో పడింది. దీనికి టెండర్స్ పిలవడం జరిగింది. హెచ్.ఎన్.ఎస్.ఎస్ స్కీమ్‌కి 40 టియంసికిగాను 6 లక్షల ఎకరాలకు అంటే కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు ప్లాన్ చేయబడింది. ఇది సర్‌ప్లస్ వాటర్ క్రింద డిపెండ్ అయింది. దీనికి లిఫ్ట్ 492 మీటర్ల లోతుంది. ఆల్టర్నేటివ్ ప్రపోజల్ ఒకటి తయారుచేయాలి. ఇక్కడ క్లారిఫై కావలసింది ఏమిటంటే, 5.5 టియంసి డ్రింకింగ్ వాటర్ కొరకు 28 స్టేజెస్‌లో 203 కి.మీ కాలువ త్రవ్వి తీసుకోవడమా లేక పూర్తి స్కీమ్ తీసుకున్నారా, క్లారిఫై చేయవలసిన అవసరం ఉంది. జిఎన్‌ఎస్‌ఎస్ స్కీమ్ 3.25 ఎకరాలకు కడప, చిత్తూరు, నెల్లూరులలో 38 టియంసి రావడానికి ఉంది. రు.3,635 కోట్ల అంచనా ఉంది. ఇప్పుడు తీసుకోరు. నీరు లేదు. నీటి అలొకేషన్ లేదు. కాబట్టి ఏ విధంగా అనేది క్లారిఫై చేయాలి. గోదావరి వాటర్ యుటిలైజేషన్ వస్తే, 3,000 టియంసి గోదావరి నుండి పోతుంది. బడ్జట్ స్పీచ్‌లో చెప్పారు. దానికి ఇదమిద్ధంగా ప్లాన్ అన్నారు. ఏ విధంగా చేశారు, ఏలా చేశారనేది ఏమీ లేదు. అడ్‌హాక్‌గా ఉన్న ప్రాజెక్ట్స్ టేకప్ చేయడం జరిగింది. ఓవరాల్ అప్రెహెన్సివ్ ప్లాన్ గోదావరికి తయారుచేసామా, చేస్తే, దాని గురించి డిస్కస్ చేయాలి. ఇప్పుడు గోదావరి వాటర్‌కి ఇంటిగ్రెటెడ్ స్కీమ్ తయారు చేయడం జరిగింది. ఇంతవరకూ మొత్తం అప్‌ల్యాండ్

ఏరియాలో బ్యాక్‌వర్డ్ ఏరియాలో తెలంగాణాకానీ, తూర్పు గోదావరి కానీ , పశ్చిమ గోదావరి కానీ ఆ ప్రాంతాలు మొత్తం కవర్ చేయడానికి అన్ని ప్రాజెక్ట్స్ ఇదమిద్ధంగా క్లియర్ చేయడం జరిగింది. అవి దృష్టిలో పెట్టుకొని చేశారా, వేరే ప్లాన్ తయారు చేశారా, ఆ విషయం చెప్పవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. దానిలో లెండి, పెనుగంగ, ఎస్ఆర్ఎస్‌పి, ప్రాణహిత, ఇచ్చంపల్లి, గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, సింగారెడ్డిపల్లి, ఎల్లంపల్లి, దుమ్ముగూడెం, దుమ్ముగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, పోలవరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్, పుష్కర అండ్ తాడిపూడి ఇవన్నీ తెలంగాణా లోని బ్యాక్‌వర్డ్ ఏరియాస్, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలోని బ్యాకవర్డ్ ఏరియాస్ అన్నీ కలిసి ఉన్నాయి. ఇప్పుడు ఎగ్జిస్టింగ్ ప్రాజెక్ట్స్‌కానీ, ఆన్ గోయింగ్ ప్రాజెక్ట్స్‌కానీ ఈ విధంగా కాంటెంప్లేట్ చేసిన ప్రాజెక్ట్స్ టోటల్ 1,480 టియంసి మనకు గోదావరి నీరు మొత్తానికి సరిపడా యుటిలైజేషన్ చూపడం జరిగింది. 1,480 టియంసి అలొకేషన్ ఏదయితే ఉందో , గోదావరి వాటర్ స్కీమ్ ట్రిబ్యునల్ ద్వారా మొత్తానికి ప్లాన్ ఇస్తునారా? ఇదే ప్రకారంగా ప్లాన్ చేస్తున్నారా? 3,000 టియంసి ఫ్లడ్ వాటర్ నికరంగా 75 శాతం ఇరిగేషన్ ప్రాజెక్ట్స్‌కి కలుపుకొని ఇవ్వవలసింది మాత్రం 1,480 ఉంది. ఆ మొత్తం ప్రాజెక్ట్స్ కాంటెమ్‌ప్లేటెడ్ కలుపుకుంటే ఖచ్చితంగా, దానికే సరిపోతుంది. ఫ్లడ్ వాటర్ డైవర్ట్ చేసుకోవడానికి ఇబ్బంది లేదు. కృష్ణా బేసిన్‌లోనికి గోదావరి జలాలని ట్రాన్స్‌ఫర్ చేసే లోపు గోదావరి బేసిన్‌లోని మొత్తం బ్యాక్‌వర్డ్ ఏరియాస్, అప్‌ల్యాండ్ ఏరియాస్ తెలంగాణాకికానీ, ఆంధ్రకికానీ మొత్తం గోదావరి పరీవాహక ప్రాంతాల్లో ఏరియా కవర్ అయిన తరువాత కృష్ణాకి తరలిస్తే, ఇబ్బంది ఉండదు. ఫ్లడ్ వాటర్ ఉంది కాబట్టి సీజన్‌లో ఫ్లడ్ వాటర్‌ని డైవర్ట్ చేసుకునే అవకాశం ఉంది. ఫ్లడ్ వాటర్‌కి ఎసెంషియల్‌గా మనకి కాలువలు పెద్దగా అవసరం ఉంటాయి. కృష్ణాలో డైరెక్ట్ ఆయకట్టు ఇవ్వడం కుదరదు, అక్కడ రిజర్వాయరు ఉండవలసిన అవసరం ఉంటుంది. ట్రాన్స్‌ఫర్ చేయాలంటే ఖచ్చితంగా నాగార్జునసాగర్ పైన పులిచింతల కట్టిన తరువాత దాని పైన ఇస్తేనే మనకు ఈ నీటిని ఉపయోగించుకునే అవకాశం వస్తుంది. వాగులో, నదిలోకి పంపితే నీరు పోతుంది కానీ పంటకు సరిపోదు. ఎందుకంటే సీజన్‌లో ఫ్లడ్ వచ్చినప్పుడు డైవర్ట్ చేస్తాము. ఆ నీరు అక్కడ నుండి వెళుతుంది. అక్కడ అవసరం రాదు. కాబట్టి అక్కడ నిలువ ఉంచుకొనే అవసరం ఉంటుంది. మనం ట్రాన్స్‌ఫర్ చేసినప్పుడు ఖచ్చితంగా అక్కడ స్టోరేజ్ చేస్తే బాగుంటుంది. పోలవరం ప్రాజెక్ట్ 7.2 లక్షల ఎకరాలకు బెనిఫిట్ అవుతుంది. 2.57 లక్షల ఎకరాలు తూర్పుగోదావరి జిల్లాకి, 1.4 లక్షల ఎకరాలు విశాఖపట్టణానికి, 2.58 ఎకరాలు పశ్చిమ గోదావరికి, 0.62 లక్షల ఎకరాలు కృష్ణాకి మొత్తం 7.2 లక్షల ఎకరాలు ఉంటుంది. ఒక విషయం ఆలోచిస్తే, దీనిలో 80 టియంసి నీరు ఉంది. ప్రకాశం బ్యారేజ్‌కి కూడా ప్రొవిజన్ ఉంది. 23.4 టియంసి విశాఖపట్టణం డ్రింకింగ్ వాటర్‌కి ప్రొవైడ్ చేయబడింది. ఇప్పుడు కృష్ణాలో, శ్రీశైలంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. ఒక సీనియర్ ఇంజనీర్‌గా నేను ముందుచూపుతో చెబుతున్నాను. ఇక్కడ కూడా అదే పరిస్థితి వచ్చే అవకాశం ఉంది. 7.2 లక్షల ఎకరాలలో పోలవరం హైయ్యర్ లెవెల్ పెట్టుకుంటే తప్ప దీనికి అందదు. ఆ లెవెల్ పెట్టవలసి వస్తుంది. డ్రింకింగ్ వాటర్ కోసం ఆ లెవెల్ పెట్టాలి. అప్పుడు గోదావరి డెల్టాకి కూడా ఇదే మాదిరి ఇబ్బంది వచ్చే అవకాశం ఉంది. పోలవరం టెక్నికల్‌గా చాలా బెస్ట్ ప్రాజెక్ట్. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి మనం పోరాడుతున్నాము. అయినా దానికి క్లియరెన్స్ రాలేదు. నేను ఆ ప్రాజెక్ట్‌కి వ్యతిరేకిని కాను. ఇప్పుడు క్లియర్‌గా వాటర్ ఎక్కడ ఇవ్వాలనేది ప్రియారిటి వ్రాసుకుంటే, ఇప్పుడు కృష్ణా విషయంలో ఇబ్బంది పడుతున్నట్లు పోలవరం ప్రాజెక్ట్ విషయంలో ఆ అవకాశం ఉండదు. గోదావరి డెల్టాకి ధార త గ్గుతోంది. ఈ డ్యాం రాగానే ధార రాగానే మే నెలలో నీరిచ్చే అవకాశం పోతుంది. పంట వచ్చే వరకూ సైక్లోన్ వస్తుంది. రెండవ క్రాప్‌కి నీరు కావాలంటే ఖచ్చితంగా పోలవరం డ్యాం నుండి ఇవ్వవలసి వస్తుంది. ఇక సీలేరు అక్కడ నుండి వచ్చే దారను పవర్ జనరేషన్ ద్వారా వచ్చిన వాటర్‌ని సెకండ్ క్రాప్ చేస్తున్నాము. సెకండ్ క్రాప్‌కి తప్పకుండా దీనిలో ప్రొవిజన్ పెట్టుకోవలసి వస్తుంది. ఇప్పుడు ఈ లెవెల్ త గ్గడం, త్రాగడానికి నీరు అడగడం జరుగుతుంది. ప్రియారిటి మొదలు ఫిక్స్ చేసుకొని చేసుకుంటే ఇప్పుడు మనకు వచ్చే ఇబ్బందులు తగ్గుతాయి. As far as transfer of Godavari water is concerned, ఖచ్చితంగా అప్‌ల్యాండ్ ఏరియాస్, తెలంగాణా బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌కి, మొదలు నీరు ఇచ్చిన తరువాత దానిని సర్దుబాటు చేసిన తరువాత మిగతా వాటర్ ట్రాన్స్‌ఫర్ చేసుకోవాలి. గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్ అవార్డ్ ద్వారా ఖచ్చితంగా మనకు మేలు ఉంది. గోదావరి నుండి వచ్చే వాటర్‌ని మన ప్రభుత్వం ఏ బేసిన్‌కయినా ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చు. absolute power ఉంది. కృష్ణా వాటర్‌కి సంబంధించి ఏముందంటే, గోదావరి నుండి కృష్ణాకి నీరు తరలిస్తే, రేపు ఇతర రాష్ట్రాలు కూడా క్లెయిమ్ చేసుకునే అవకాశం ఉంది. కృష్ణాలో

ఎక్కువ షేర్ అడగడానికి క్లాజ్ పెట్టారు. అడగడానికి అవకాశం ఉంది. ఇప్పుడు కృష్ణా వాటర్ డిస్‌ప్యూట్ ట్రిబ్యునల్ కొత్తగా వచ్చింది. దానిలో మాత్రం కర్ణాటకకు డైవర్ట్ చేస్తున్నారు. మనం తీసుకునే అవకాశం లేదు. మహారాష్ట్ర తీసుకునే అవకాశం లేదు. ఇది డిస్‌ప్యూట్ కాదు. మనం మాత్రం పోలవరం అగ్రిమెంట్ చేసుకున్నాము. 80 టియంసి ట్రాన్స్‌ఫర్ కాగానే మనకు 45 టియంసి ఉంటుంది. 35 టియంసి సి.డబ్ల్యు.సి ప్రాజెక్ట్ క్లియర్ చేయగానే ఆ 35 టియంసి కర్ణాటక, మహారాష్ట్ర ఆపుకుంటారు. ఇప్పుడు మనకు ప్రాజెక్ట్ ఇస్తే, 5 సంవత్సరాల్లో చేస్తాము. 5 సంవత్సరాలు కాదు, 10 సంవత్సరాలు పడుతుంది. అక్కడ 35 టియంసి పోతుంది. ఇక్కడ ఈ డైవర్షన్ కాదు. ఈ డైవర్షన్ వచ్చిన తరువాత పోతే బాగుంటుంది ఆ విధంగా లేదు. దానిలో అగ్రిమెంట్ ప్రకారంగా సి.డబ్ల్యు.సి క్లియరెన్స్ రాగానే 35 టియంసి వారే వాడుకుంటారు. కృష్ణా బేసిన్‌లో సర్‌ప్లస్ వాటర్‌ని బేస్ చేసుకొని ఏ ప్రాజెక్ట్ చేపట్టినాకానీ గోదావరి వాటర్ డైవర్ట్ చేసుకుందామంటే it may be a weak point. రేపటి ట్రిబ్యునల్‌లో వారు అడుగుతారు. కాబట్టి మనం జాగ్రత్త పడాలి. బేసిక్‌గా ప్రాజెక్ట్స్‌కి ఉన్న కమిట్‌మెంట్‌నిబట్టి, మార్పు రావాలి, నీరు ఎక్కువ రావాలనే అవకాశం ఉంటుంది. వాటర్ అలొకేషన్ చేయడం జరుగుతుంది.

సా.4.30

ఇది జాగ్రత్త పడవలసిన అవసరం ఉంది. ఖచ్చితంగా లీగల్ ఎక్స్‌పర్ట్స్, ఇంజనీరింగ్ ఎక్స్‌పర్ట్స్, హైడ్రాలజిస్ట్స్, ఇంటర్నేషనల్ పర్సన్స్‌ని పెట్టి జాగ్రత్తపడవలసిన అవసరం ఉంది. గోదావరి వాటర్ యుటిలైజేషన్ ట్రాన్స్‌ఫర్ ఇష్యూ గురించి మాట్లాడాలంటే కొయిలేషన్ గవర్నమెంట్ ఉంది కాబట్టి, ఇరు పార్టీలనీ రెండు వేరు వేరు అభిప్రాయాలు ఉన్నాయి. టి.ఆర్.ఎస్, కాంగ్రెస్‌వారి అభిప్రాయాలను ఏ విధంగా సమన్వయపరచి చేస్తారనేది క్లారిటి లేదు. అది చేయాలి. కృష్ణా వాటర్ ట్రిబ్యునల్‌లో రేపు మనం ఎంతో ఖర్చు చేసి నీరు లేకున్నాకానీ రాయలసీమ బ్యాక్‌వర్డ్ ఏరియా, అక్కడ అవసరం ఉంది. నీరు సమకూర్చవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఇంత ఖర్చు పెడుతున్నాము. ముందు, ముందు ఈ ట్రిబ్యునల్‌లో సర్‌ప్లస్ వాటర్‌పైన మనకు ఉన్న అధికారం పోకుండా మిగిలిన నీటిని క ర్ణాటక, ఆంధ్ర బార్డర్ దగ్గర వచ్చే రిమైనింగ్ వాటర్ మనకు దక్కేటట్లు చేసుకోవచ్చునని వ్రాశారు. అది ముఖ్యమయినది. ఎంత ఖర్చు పెట్టినా, చేసినా ఇబ్బందే. హెచ్.ఎన్.ఎస్.ఎస్, జి.ఎన్.ఎస్.ఎస్, వెలిగొండ, చిత్రావతి అన్నింటికి సంబంధించి సర్‌ప్లస్ వాటర్ అవసరం. ఇంత ఖర్చు పెట్టి చేసింది, హక్కు పోకుండా చేసుకోవలసిన బాధ్యత మనకు ఉంది. దాని గురించి ఆలోచించాలి. ఈ విధంగా, ఇరిగేషన్ బడ్జెట్‌లో ఎక్కువ అమౌంట్ కేటాయించే మాట చెప్పారు. ఎక్కువ కేటాయించింది మనం ఖర్చు చేయగలమా, ఇప్పుడున్న ఆర్గనైజేషన్‌లో అది సాధ్యపడుతుందా? ఇన్వెస్టిగేషన్ పాయింట్ తీసుకుంటే, శాంక్షన్ ప్రాసెస్ అప్రూవల్ ఇన్‌ది గవర్నమెంట్ తీసుకుంటే, ఇది సమయంతో కూడిన పని. త్వరగా చేయడం కష్టం. టెండర్ ప్రాసెస్ ఇబ్బందికా ఉంటుంది. స్టాఫ్ కూడా ఎగ్జిక్యూట్ చేయడానికి ఉండదు. 2,000 మంది అసిస్టెంట్ ఇం జనీర్లు తక్కువగా ఉన్నారు. దాదాపు మూడు, నాలుగు వందల మంది డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు తక్కువగా ఉన్నారు. చీఫ్ ఇంజనీర్లు తక్కువగా ఉన్నారు. స్టాఫ్‌ని పెంచాలి. ఇప్పుడున్న ఆర్గనైజేషన్‌తో అంత అయ్యే వీలు కాదు. కష్టం. ల్యాండ్ అక్విజిషన్ ప్రాబ్లమ్ లేదు. Land acquisition will be statutory. Land acquisition, forest clearence, sanction of tenders are very very important. రూల్స్ ప్రకారంగా కొంత సమయం ఇవ్వాలి. వీటన్నింటిని అధిగమించి మ్యాజిక్ ల్యాండ్ లేదు. ఎవరి దగ్గరా లేదు. ఖచ్చితంగా వాటిని అధిగమించడానికి ఏదయినా ప్రాసెస్ ఆలోచించి డైనమిక్ డిసీషన్ తీసుకోవలసిన అవసరం ఉంది. వాటిని దృష్టిలో పెట్టుకొని చేయాలని నా ఉద్దేశ్యం. చివరంగా ఆర్ అండ్ బికి సంబంధించి మాట్లాడతాను. ఈవిషయంలో చాలా గణనీయంగా ప్రోగ్రెస్ జరిగింది. ఐదారు సంవత్సరాలు చూశాము. రోడ్లను ఫోర్ లైన్ రోడ్లుగా చేయడం, బి.టి రోడ్లు వేయడం జరిగింది. ఇప్పుడు పెట్టిన అమౌంట్ దానికి సరిపోదు. నా ఉద్దేశ్యం ప్రకారంగా దానిని కూడా ఎన్‌హ్యాన్స్ చేయాలి. Physical connectivity between villages is very very important for the progress. దానిని దృష్టిలో పెట్టుకొని ఈ ఆర్ అండ్ బి బడ్జెట్‌ని పెంచాలని చెబుతూ, తమరు నాకు ఇచ్చిన అవకాశానికిగాను ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆనం రాంనారాయణరెడ్డిః ఈనాడు 2004-05 సాగునీటి రంగానికి నిధుల కేటాయింపు పద్దులను, అదే విధంగా రోడ్లు, భవనాల శాఖకు కేటాయించిన నిధులు, ఈ రాష్ట్రంలోని విద్యుత్ రంగానికి నిధులను కేటాయించడం, ఆ పద్దులు ఈనాడు మన ముందుకు ఆమోదం కోసం తీసుకురావడం జరిగింది. ఈసంధర్భంలో ఈనాడు సాగు నీటి రంగానికి ఈ రాష్ట్రంలో ఈనాడు ఈ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని చెప్పడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. పారదర్శకత పేరుతో ఇంతకుముందు బడ్జట్ తీరును గత ప్రభుత్వం నడిపింది. అన్ని విషయాలు మనందరికి తెలుసు. ఆర్ధిక సంస్కరణల పేరుతో ప్రజల మైండ్ సెట్‌ని మార్చాలనే ప్రయత్నం చేసి ఈ రాష్ట్రంలో సాగునీటి రంగాన్ని నిర్వీర్యం చేసి నీరు కార్చిన పరిస్థితి గత 9 సంవత్సరాల ప్రభుత్వ పరిపాలనలో మనం చూశాము. ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంల అధికారంలో వచ్చిన తరువాత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ఈ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తరువాత ఈ రాష్ట్రంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఈ రాష్ట్రంలో ఉన్న గ్రామీణ వ్యవస్థను ఆర్ధిక పరిపుష్టిగా తీసుకురావాలనే ప్రయత్నంలో ఈ రోజు సాగునీటి రంగంలో అత్యధిక నిధులను కేటాయించి ఈరాష్ట్రంలో ఉన్న సాగునీటి రంగాన్ని మేలైన పరిస్థితిలో తీసుకురావాలనే ప్రయత్నానికి ఈ రోజు శ్రీకారం చుట్టిన విషయం గుర్తుకు తెస్తున్నాను. ఈ విధంగా అత్యంత పెద్ద ఎత్తున ఎన్నడూ గత ప్రభుత్వాలు నిధులు మంజూరు చేసినట్లుకానీ, కనీసం మంజూరు చేసిన నిధులను ఖర్చు చేసిన పరిస్థితిలో కూడా మన రాష్ట్రంలో లేని విషయం మనం గుర్తు చేసుకోవాలి. ఒక్కసారి ఇప్పుడు ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ఈనాడు ఆంధ్ర రాష్ట్రంలో గోదావరి నది క్రింద పెన్నా నది, ఇతర ఉప నదులతో దాదాపు 2,746 టియంసి నీరు లభ్యమవుతూ ఉంటే, 56 సంవత్సరాలు స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఈ రోజు ఈ రాష్ట్రంలో కేవలం 1,800 టియంసి నీరు మాత్రమే వినియోగంలోకి తెచ్చుకుంటున్నాము. ఇంకా మిగిలిన జలాలు మనకు ఉపయోగపడకుండా సముద్రంలో కలిసిపోయే పరిస్థితి ఉంది. గత పాలకుల ఆలోచనా విధానం, నిర్లక్ష్య ధోరణికి అద్దం పడుతుంది. ఈనాడు ఈ మాసంలో 14వ తారీఖున మన శాసనసభలో మనలను ఉద్దేశించి ప్రసంగించిన గౌరవ రాష్ట్రపతి డా.అబ్దుల్ కలాం ఈ రాష్ట్రంలో ఉండే నీటి సౌలభ్యాన్ని వినియోగించడం గురించి చెప్పారు. అదే విధంగా రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో నిధుల అనుసంధానం గురించి ప్రత్యేకంగా చెప్పడం జరిగింది. దీని వల్ల రాబోయే రోజులలో సమగ్రమైన సాగునీటి వ్యవస్థ ఏర్పడుతుంది. గ్రామీణవ్యవస్థని మనం మెరుగుపరచగలమని వారు చెప్పడం జరిగింది. ఆ విధంగా చేసిన ప్రతిపాదనలో ఈ రోజు గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానం జరిగినప్పుడు ఈ రాష్ట్రం పూర్తిగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. గ్రామీణ ప్రాంత రైతాంగానికి సాగు నీటి వ్యవస్థలో ముందడుగు వేయడానికి ఎక్కువ సౌలభ్యం కలుగుతుంది. ఒక్కసారి గతంలో జరిగిన పరిస్థితులను ఈనాడు ఉన్న పరిస్థితులను బేరీజు వేసుకుని చూడవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఈనాడు నిధుల కేటాయింపు గురించి ఎంతో మంది సభ్యులు ప్రస్తావన చేయడం జరిగింది. మన ముందున్న లెక్కలు చూస్తే గతంలో ఉన్న 9 సంవత్సరాల కాలంలో ఉన్న ప్రభుత్వం 1995-96 నుండి 2003-04 వరకూ ప్రభుత్వాలను చూస్తే, పద్దుల ఆమోదం తెలిపితే ఆ నిధులు కూడా ఖర్చు చేయలేని దుస్థితి ఉన్న పరిస్థితి ఉంది. ఒక్కసారి మనం గుర్తు చేసుకోవాలని తమ ద్వారా తెలియచేస్తున్నాను.

సా. 4.40

అధ్యక్షా, 1995-96 సంవత్సరంలో రు.1240 కోట్లు బడ్జెట్ కేటాయింపులు కాగా, వాస్తవ వ్యయం రు. 652 కోట్లు మాత్రమే. 1996-97 సంవత్సరంలో బడ్జెట్ కేటాయింపు రు.809 కోట్లు కాగా ఖర్చు చేసింది రు. 689.51 కోట్లు మాత్రమేనని మనవిచేస్తున్నాను. ఈవిధంగా లెక్కలు చూసినప్పుడు 2002-03 సంవత్సరంలో రు. 1849.20 కోట్లు బడ్జెట్ కేటాయింపులు కాగా ఖర్చు చేసింది రు. 1250 కోట్లు మాత్రమేనని ఈ సందర్భంగా గుర్తుచేయవలసిన అవసరం వుంది. 2003-04 సంవత్సరానికి రు. 2226.79 కోట్లు బడ్జెట్ కేటాయించడం జరిగింది. ఆనాడు మేము ప్రతిపక్షంలో వున్నాము. ఈనాడు

ప్రతిపక్షంలో వుండి ఆనాడు అధికార పక్షంలో వున్న మంత్రివర్యులు ' ఇంత పెద్ద ఎత్తున మేము నిధులు కేటాయించాము. గతంలో ఎన్నడూ లేనంత పెద్దమొత్తంలో కేటాయించాము' అని చెప్పారు. 2003-04 సంవత్సరంలో కేటాయించింది రు. 2226.79 కోట్లు కాగా ఖర్చు చేసింది ఎంత అని అడుగుతున్నాను. రు.1800 కోట్లు కూడా ఖర్చుచేయలేక, మధ్యలో దిగిపోయారు మీరు. ' మేము అధిక కేటాయింపులు కేటాయించాము. సంవత్సరానికి, సంవత్సరానికి కేటాయింపులు పెంచుకుంటూ పోయినాము. సాగునీటి రంగాన్ని అభివృద్ధి చేశాము' అని వారు చెప్పడం ఎంతవరకు సబబో ఆలోచించవలసిందిగా ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అధ్యక్షా, వారు ఈ రకంగా వాస్తవ విరుద్ధమైనటువంటి బడ్జెట్ కేటాయింపులతో , వ్యయాలతో ఈ రాష్ట్ర రైతాంగాన్ని మసిపూసి మారేడు కాయ చేసింది గత ప్రభుత్వం అనేది తేటతెల్లం అవుతోందని మనవిచేస్తున్నాను. రాష్ట్ర జనాభాలో 70 శాతం గ్రామీణ రైతాంగంగా వుంటే, వారికి ఏమాత్రం న్యాయం చేయలేకపోయింది గత ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల విషయంలో అనేది ఈనాడు మన ముందున్న సత్యం . ఈనాడు తెలుగుదేశం పాలనకు చరమగీతం పాడి, వై.యస్. రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారానికి తీసుకురావడంలో రాష్ట్ర గ్రామీణ రైతాంగం నడుం బిగించింది. వారి ప్రయత్నం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. అందుకు అనుగుణంగా దీక్షాదక్షతలతో కూడిన రైతురాజ్యం తీసుకురావడం కోసం అంకితభావంతో ముఖ్యమంత్రిగా వై.యస్. రాజశేఖరరెడ్డి, ఆర్థిక శాఖామాత్యులు రోశయ్య గారు, ఇరిగేషన్ శాఖామాత్యులు పొన్నాల లక్ష్మయ్యగారు, మారెప్ప, చంద్రశేఖర్ మొదలైన పెద్దలు కృషిచేస్తున్నారు. 2004-05 సంవత్సరపు బడ్జెట్‌లో తదనుగుణంగానే సాగునీటి రంగానికి పెద్ద పీట వేశారని చెప్పడానికి నేను వెనుకాడడంలేదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అదేవిధంగా సాగునీటికి ఆంధ్రరాష్ట్రంలో కేటాయించిన కేటాయింపులను ఆంధ్ర ప్రజానీకమే కాకుండరా భారతదేశం లోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం, అన్ని ఆర్థికసంస్థలు ముందుకు వచ్చి శ్లాఘించాయి. ఈ రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిన బడ్జెట్ ప్రజా బడ్జెట్ అని , రైతు బడ్జెట్ అని, గ్రామీణ ఆర్థికవ్యవస్థను పటిష్టం చేయడానికి యిది పునాది అని కొనియాడే పరిస్థితికి భారతదేశం లోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, ఆర్థిక శాస్త్రవేత్తలు వచ్చారు. ఈ బడ్జెట్ రాష్ట్ర ప్రజానీకం తీర్పుకు అనుగుణంగా వుందని మనవిచేస్తున్నాను. ఈ బడ్జెట్‌ను రూపొందించింది పరదర్శకంలో కాదు, గ్రామీణ ప్రజల అభీష్టం మేరకు సాగునీటి రంగానికి బడ్జెట్ కేటాయింపులు చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను. గత 9 సంవత్సరాల కాలంలో సాగునీటి రంగానికి కేటాయించిన బడ్జెట్ లెక్కలు చూస్తే అది కేవలం అంకెల గారడీ. అల్లావుద్దీన్ అద్భుత దీపాన్ని చూపించింది రాష్ట్ర శాసనసభలో గత ప్రభుత్వం . చక్కెర పూసిన చేదు గుళికలను చూపించి, ఏదో చేశామని చెప్పే ప్రయత్నం చేసింది. ధనవంతులకు, కార్పొరేట్ వ్యవసాయం చేసే కొన్ని పెద్ద సంస్థలకు మేలు చేకూర్చే బడ్జెట్‌ను వారు ప్రతిపాదించారు. గ్రామీణ వ్యవస్థకు మేలు చేయాలనే ఆలోచన గత హయాంలో లేకుండరాం పోయిందనేది ఈనాడు మనం గుర్తు చేసుకోవలసిన అవసరం వుంది. చిన్నాభిన్నమైన ఆర్థికవ్యవస్థను పటిష్టం చేయడానికి, గ్రామీణ రైతాంగానికి మేలు చేయడానికి, వ్యవసాయ కూలీలకు జీవనోపాధిని చూపించడానికి 2004-05 సంవత్సరపు యిరిగేషన్ బడ్జెట్‌లో ప్రతిపాదించడమైనది. ఈబడ్జెట్ వారిలో కొత్త ఆశలను చిగురింపజేస్తున్నది. అధ్యక్షా మనందరికీ తెలుసు , భారతీయ సంస్కృతిలో వున్న వారు లేనివారికి పెట్టడం అనాదిగా వస్తున్న సాంప్రదాయం . దురదృష్టం, తెలుగుదేశం హయాంలో లేనివారిని బిచ్చగాళ్లను చేసి, వున్నవారినిం యింకా పైకెత్తి, వున్నవారికే గొడుగు పట్టే ప్రయత్నం చేసింది తప్ప ఏమాత్రం పేదరికాన్ని పారద్రోలడానికి ప్రయత్నం జరగలేదు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదేవిధంగా 1994-95 సంవత్సరంలో రు. 11,670 కోట్లతో అంటే 18.46 శాతం అప్పులతో రాష్ట్ర జియస్‌డిపి వుంటే, 2003-04 సంవత్సరానికి రు. 57,000 కోట్ల అప్పులతో రాష్ట్ర జియస్‌డిపి 36 శాతానికి చేరింది. ముఖ్యంగా 1999 తరువాత తీసుకురాబడిన అప్పులు క్రమక్రమంగా అదుపు తప్పి , గతి తప్పి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని క్షీణింపజేసి, దిగజార్చిందని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అందువల్ల నేడు ఈ రాష్ట్రంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో ఈయొక్కసాగునీటి రంగాన్ని ముందుకు తీసుకుపోవాలని, వ్యవసాయరంగానికి పెద్దపీట వేయాలని ఆలోచన చేసింది. ఈ సందర్భంగా గత స్మృతులను మనం ఒకసారి గుర్తుచేసుకోవలసిన అవసరం వుంది. భారతదేశానికి ప్రథమ ప్రధానిగా, భారత దేశానికి పంచవర్ష ప్రణాళికలను అందించిన వ్యక్తిగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చేసిన

వ్యాఖ్యలను ఒకటి, రెండు ఈ సందర్భంగా గుర్తు చేయవలసిన అవసరం వుంది. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారి మాటల్లోనే చెబుతాను. **Everything else can wait but not agriculture** అని జాతిని వుద్దేశించి ప్రసంగించే సందర్భంలో వారు పేర్కొనడం జరిగింది. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు మన రాష్ట్రానికి నాగార్జునసాగర్ ప్రారంభోత్సవం సందర్భంగా వచ్చినప్పుడు ' ఇరిగేషన్ ప్రాజెక్టులు కలియుగ దేవాలయాలు' అని అభివర్ణించడం జరిగింది. ఆ తరువాత భారతదేశానికి ప్రధానిగా వచ్చిన లాల్‌బహదూర్ శాస్త్రి గారు ' జై జవాన్, జైకిసాన్' అనే నినాదం యిచ్చి జాతీయస్థాయిలో భారతదేశంలో రైతు యొక్క సమగ్రతను, రైతుయొక్క అవసరాన్ని గుర్తు చేయడం జరిగింది. ఈ విధంగా జాతీయస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు కాంగ్రెస్ ప్రభుత్వాలు సాగునీటి రంగాన్ని పటిష్టం చేయడానికి , సాగునీటి రంగం ద్వారా రైతాంగాన్ని మేలైన పరిస్థితులకు తేవాలని ప్రణాళికలను రూపొందించారు, అమలుచేశారు. ఈనాడు వాటి ఫలితాలను అందించడం జరుగుతోంది. అందుకే యిటీవల జరిగిన ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ యిచ్చిన హామీల మేరకు , ఎన్నికల ప్రణాళికల మేరకు సాగునీటి రంగానికి అత్యధిక నిధులు కేటాయిస్తామని ఆనాటి సియల్‌పి నాయకుడుగా రాజశేఖరరెడ్డిగారు హామీ యిచ్చిన పరిస్థితి ఒక్కసారి మనం గుర్తు చేసుకోవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాము. తక్షణమే పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఒక కార్యాచరణ ప్రణాళికను ఏర్పాటు చేసుకొని దాదాపు ఐదు సంవత్సరాల్లో 26 ప్రాజెక్టులు, రెండు సంవత్సరాల్లో 8 ప్రాజెక్టులు పూర్తిచేయాలనే లక్ష్యం పెట్టుకొని, ఈయొక్క మొట్టమొదటి సంవత్సరమే దాదాపు 7 లక్షల ఎకరాలను సాగులోకి తీసుకురావాలని, ఒకటిన్నర లక్షల ఎకరాల ఆయకట్‌ను స్థిరీకరించాలని ప్రణాళికను రూపొందించడం జరిగింది. రెండు సంవత్సరాల్లో 8 ప్రాజెక్టులు వంశధార స్టేజ్-వన్, తాటిపూడి ఎత్తిపోతల పథకం , తెలుగుగంగ, సోమశిల, ఈవిధరగా 8 పథకాలను చెప్పడం జరిగింది. రాబోయే ఐదు సంవత్సరాల్లో 18 ప్రాజెక్టులు తోటపల్లి బ్యారేజ్, నెట్టెంపల్లి ఎత్తిపోతల సాగునీటి పథకం మొదలైనవాటిని చేపట్టి రాష్ట్ర ఆర్థిక ప్రగతి కోసం, రాష్ట్ర ఆర్థికవ్యవస్థను, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మెరుగైన పరిస్థితులకు తేవడం కోసం మేలైన ఆలోచన చేస్తోంది ఈ ప్రభుత్వం . ఆమేరకు గతంలో ప్రకటన చేయడం, రాష్ట్రముఖ్యమంత్రి సభలో చెప్పడం జరిగిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

సా.4.50

వాస్తవంగా ఈ రోజు ఈ ప్రాజెక్టులన్నింటినీ చేపట్టడానికి చాలా ప్రయాసలకు ఓర్చవలసిన అవసరం ఉంది. చాలా చిత్తశుద్ధితో కూడిన ప్రయత్నంతో దీనిని మనం ప్రారంభించాలి. ఆ విధంగా ప్రారంభించడానికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని చెప్పడానికి ఏమాత్రం ఆలోచించవలసిన అవసరం లేదు. అదే విధంగా నీటి కోసం ప్రాజెక్టులను చేయడానికి, ల్యాండ్ ఎక్విజిషన్ విషయం గురించి చెప్పేప్పుడు మళ్లీ ఇది చెప్పడం జరుగుతుంది.

అదే విధంగా మన రాష్ట్రంలో ఒకసారి చూసినట్లయితే ఇప్పుడు మనకు ఉన్నటువంటి ఎకనమిక్ సర్వే 2003-04 సంవత్సరంలో ఈ రాష్ట్రంలో ..... అధ్యక్షా, నేను డీవియేట్ కావడం లేదు. ఎవరినీ విమర్శించడం లేదు. ఉన్నటువంటి వాస్తవాల లెక్కలను తెలియజేస్తున్నాను.

ఈ రోజు ఇది చాలా ప్రధానమైనటువంటి డిమాండు. దీని గురించి మాట్లాడుతున్నాను. ఈ రాష్ట్రంలో ఈ ప్రభుత్వానికి ఈ విషయమై ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ చూపించవలసిన డిమాండు ఇది. ఒక్కసారిగా మూడింతల నిధులు కేటాయించిన డిమాండ్‌లో మనం విపులంగా చర్చించుకో వలసిన అవసరం ఉంది. ఈ రాష్ట్రంలో 292 లక్షల హెక్టార్స్ భూమి సాగులోకి వచ్చిన విషయం అందరికీ తెలుసు. రెండు లక్షల హెక్టార్స్ సాగులోకి వచ్చాయి. కోటీ 6 లక్షల ఎకరాలకు మాత్రమే సాగు నీరు అందుతున్నది. అంటే కేవలం 38 శాతం సాగు నీటితో వ్యవసాయం సాగుతున్నది. అందులో లెక్కలు చూసినట్లయితే బావులు, బోర్లు కింద ఉన్న సేద్యం ప్రక్కన పెడితే కేవలం చెరువుల కింద ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల

కాల్వల కింద 22 శాతం మాత్రమే భూమి సాగులో ఉందని , ఆ విషయాన్ని మనం గుర్తుంచుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

కరువు వల్ల వ్యవసాయం తగ్గిందని కొందరు పెద్దలు చెబుతున్నారు. పత్రికలలో కూడా చూశామని ఇటీవల కొందరు సభ్యులు చెప్పారు. ఒకసారి ఆలోచన చేస్తే, 1994-95 సంవత్సరంలో 16.06 లక్షల హెక్టార్స్ భూమి కాల్వల కింద వ్యవసాయం జరిగితే, 6.92 లక్షల హెక్టార్స్ భూమి చెరువుల కింద వ్యవసాయం జరిగింది. 1995-96 సంవత్సరంలో 15.39 లక్షల హెక్టార్స్ భూమిలో వ్యవసాయాన్ని ప్రారంభిస్తే , మరి 7.47 లక్షల హెక్టార్స్ చెరువుల కింది భూములలో వ్యవసాయం కొనసాగుతున్నది. అదే క్రమంలో చూసినట్లయితే 2001-02 సంవత్సరంలో 15.63 లక్షల హెక్టార్స్ కాల్వల కింద, 5.67 లక్షల హెక్టార్స్ చెరువుల కింద వ్యవసాయం చేయడం జరిగింది.

ఈ రాష్ట్రంలో గత సంవత్సరం 2002-03 సంవత్సరంలో 12.09 లక్షల హెక్టార్స్ కాల్వల కింద వ్యవసాయం సాగితే , 4.25 లక్షల హెక్టార్స్ చెరువుల కింద సాగు అవడం జరిగింది. అంటే అధ్యక్షా, గత 9 సంవత్సరాలలో వ్యవసాయం ఎంత క్షీణించింది అన్న లెక్కలు మనం ఇక్కడ లెక్క చూడవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇది ఆ ప్రభుత్వం వల్ల జరిగిందో, లేకపోతే పర్యావరణ సమతుల్యం పాటించక పోవడం వల్ల జరిగిందో, లేక వర్షాభావ పరిస్థితుల వల్ల జరిగిందో గానీ దాదాపు 20 లక్షల ఎకరాల భూమి సాగులోకి లేకుండా పోయింది. సాగు నీరు అందుతున్న ప్రాంతాలలో 20 లక్షల ఎకరాలకు గత ప్రభుత్వం సాగు నీరు అందించలేక పోయిందని మనవి చేస్తున్నాను.

ఈ విధంగా గత 9 సంవత్సరాలలో ఈ వ్యవసాయ రంగం సాగు నీరు లేక నిర్వీర్యం అయిపోయే పరిస్థితి, క్షీణించిపోయే పరిస్థితికి దిగజారి పోయిందని చెప్పడంలో సందేహించవలసిన అవసరం లేదు. అది తప్పు ఆలోచన కాదని తెలియజేస్తున్నాను. మనం ఈ లెక్కలను కంపేర్ చేసుకోవలసిన అవసరం ఉంది.

గత 9 సంవత్సరాలలోని ఈ పద్దుల కేటాయింపులు, ఖర్చులు చూసినా, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత చేసిన కేటాయింపులు, ఖర్చులు ఒకసారి చూస్తే తెలుస్తుంది. 1956 వ సంవత్సరంలో మొదలైన నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఈ రోజు కూడా లెక్కలలో కనపడుతోంది. 1967 వ సంవత్సరం నాటికి దానికి నీటిని విడుదల చేయడం జరిగింది. రైట్ బ్యాంక్ కెనాల్ మూడు జిల్లాలలో 203 కి.మీ నిడివి కలిగిన కాల్వ ద్వారా 15 లక్షల ఎకరాల భూమికి సాగు నీరు అందించవలసి ఉండగా , ఇప్పటికే 11 లక్షల ఎకరాల భూమికి నీరు ఇవ్వలేని పరిస్థితిలో నాగార్జున సాగర్ రైట్ బ్రాంచ్ కెనాల్ ఉంది. అలాగే లెఫ్ట్ కెనాల్ లో 178 కి.మీ. పొడవు కలిగిన కెనాల్‌లో ' ఖమ్మం, కృష్ణ , పశ్చిమ గోదావరి ' జిల్లాలలో 10 లక్షల ఎకరాల భూమికి సాగు నీరు ఇవ్వవలసి ఉండగా , ఇప్పటికీ దాని లక్ష్యాన్ని సాధించలేక ఇంకా లెక్కలలోకి సాధించవలసిన అవసరం ఉందని అనుకోవడం జరుగుతున్నది.

అదే విధంగా , ' ఎస్ఎల్‌బిసి గాని, ఏఎమ్ఆర్ కెనాల్ గాని , ఎస్ఆర్‌బిసి గాని , ప్రకాశం బ్యారేజ్, రాయలసీమ లోని తుంగభద్ర ప్రాజెక్టు, హెచ్ఎల్‌సి, కెసి కెనాల్ ఆధునికీకరణకు ఇంకా పెద్ద ఎత్తున నిధులు కేటాయించి లక్ష్యాలను సాధించవలసిన పరిస్థితి ఇప్పుడు మనకు ఏర్పడింది. ఈ విషయాన్ని గురించి ఎవరిని అడగవలసిన పరిస్థితి ఉంది? ఈ వైఫల్యాలకై ఎవరిని గురించి మాట్లాడాలి? ఈ వైఫల్యాలు గత ప్రభుత్వపు అవశేషాలుగా ఉన్నాయని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అదే విధంగా ఒకసారి ఇక్కడి స్టేట్‌మెంట్ కంపేర్ చేస్తే నాగార్జున సాగర్ ప్రాజెక్టు, గత సంవత్సరానికి, ఈ సంవత్సరానికి మనం కేటాయింపులను చూడవలసిన అవసరం ఉంది. ఇంత పెద్ద ఎత్తున నిధులు కేటాయించిన ప్రభుత్వం ఇదేననీ, ఈ ఆంధ్ర

రాష్ట్రంలో గతంలో ఇంత కేటాయింపులు ఎప్పుడూ జరగలేదనీ తెలియజేస్తున్నాను. నాగార్జున సాగర్ ప్రాజెక్టులో ఇంకా 2003-04 సంవత్సరంలో 106.42 కోట్ల రూపాయలు కేటాయిస్తే, ఈ రోజు ఖర్చు చేసింది కేవలం రూ. 82 కోట్లు మాత్రమేనని మనవి చేస్తున్నాను. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 2004-05 సంవత్సరంలో రూ. 121.75 కోట్లు ఈ నాడు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. అదే విధంగా తెలుగు గంగ ప్రాజెక్టుకు గాను 2003-04 సంవత్సరంలో రూ. 100 కోట్లు కేటాయిస్తే, కేవలం రూ. 95 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. మరి 900 కోట్ల రూపాయలతో ప్రారంభించిన తెలుగు గంగ ప్రాజెక్టు ఈ రోజు 3 వేల కోట్ల రూపాయలకు చేరినా నిధుల కేటాయింపులో అలసత్వం
గత 9 సంవత్సరాల కాలంలో చూపించడం జరిగింది.

ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 2004-05 సంవత్సరంలో ' తెలుగు గంగ ' పథకానికి రూ. 200 కోట్లు కేటాయించింది. ' సోమశిల ' ప్రాజెక్టు కొరకు 2003-04 సంవత్సరంలో రూ. 66 కోట్లు కేటాయిస్తే, కేవలం రూ. 53 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. ఈ 2004-05 సంవత్సరంలో ' సోమశిల ' ప్రాజెక్టుకు ఇప్పటికే 135 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. అదే విధంగా ' కెసి కెనాల్ ' కింద ఆధునికీకరణ కొరకు 2003-04 సంవత్సరంలో రూ. 216.56 కోట్లు కేటాయిస్తే, 186.03 కోట్లు మాత్రమే గత ప్రభుత్వం ఖర్చు చేసింది. అందువల్ల ఈ సంవత్సరం 2004-05 నాటికి ' కెసి కెనాల్ ' ఆధునికీకరణను పూర్తి చేయాలని, సత్వరమే ఫలితాలు ఆ ప్రాంతంలోని మెట్టప్రాంతాల రైతాంగానికి , రాయలసీమ రైతాంగానికి అందించాలన్న లక్ష్యంతో రూ. 366.55 కోట్లు కేటాయించడం జరిగింది. ' గాలేరు –నగరి, ' సృజల స్రవంతి ' ప్రాజెక్టులకై 2003-04 సంవత్సరంలో కేటాయింపులు రూ. 2.500 కోట్లు ఉంటే , ఖర్చు చేసింది ఒక కోటి రూపాయలు మాత్రమే. అందువల్ల ఈ సంవత్సరం అంటే 2004-05 లో రూ. 50 కోట్లు ఈ పథకానికి ఈ ప్రభుత్వం కేటాయించిందనే విషయాన్ని గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది. ' వంశధార ' ప్రాజెక్టు స్టేజ్ -1, స్టేజ్ -2 లకు 2003-04 సంవత్సరంలో రూ. 1369 కోట్లు కేటాయిస్తే, ఈ నాడు అంటే 2004-05 సంవత్సరంలో ఎపిఆర్‌సి పథకం కింద ఒకటి, రెండవ దశలను పూర్తి చేయడానికి రూ. 7415 కోట్లు ఇప్పటికే కేటాయించడం జరిగింది. ' జూరాల ' ప్రాజెక్టుకి గాను గత 2003-04 వ సంవత్సరంలో రూ. 72 కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2004-05 లో జూరాల ప్రాజెక్టుకి రూ. 180 కోట్లు కేటాయించడం జరిగింది. ' తుంగభద్ర ' ప్రాజెక్టుకి ఒకటి, రెండవ స్టేజ్‌లలో 2003-04 వ సంవత్సరంలో రూ. 8.73 కోట్లు కేటాయిస్తే 2004-05 సంవత్సరం వచ్చేసరికి రూ. 12.2 కోట్లు కేటాయించడం జరిగింది. ' గురు రాఘవేంద్ర ' ఎత్తిపోతల పథకం కోసం 2003-04 సంవత్సరంలో రూ. 10 కోట్లు కేటాయిస్తే, ఖర్చు చేసింది రూ. 3 కోట్లు మాత్రమే. అందువల్ల ఈ పథకానికి , అది సత్వరం పూర్తి కావాలన్న లక్ష్యంతో ఈ ప్రభుత్వం 2004-05 సంవత్సరానికిగాను బడ్జెట్‌లో రూ. 25 కోట్లు కేటాయించిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ' చిత్రావతి ' బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కొరకు 2003-04 సంవత్సరానికి రూ. 10 కోట్లు కేటాయిస్తే ఖర్చు అయిన కేవలం రూ. 1.91 కోట్లు మాత్రమేనని కూడా మనవి చేస్తున్నాను.
సా.5.00

ఈ సంవత్సరం 2004-05లో 40 కోట్ల రూపాయలు కేటాయించారు చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను సత్వరం పూర్తి కావాలని ప్రధానంగా ఈ ప్రభుత్వం ప్రారంబించినది చెప్పి మనవిచేస్తున్నాను. ఈ నాడు కృష్ణానదిపైన ఉన్న నీటి ఇబ్బందులు మనకు తెలుసు. ఇవాళ గాలేరు- నగరి, సుజలా-స్రవంతి, హంద్రీ-నీవా,తెలుగుగంగా, వెలుగొండ ప్రాజెక్ట్సు అన్ని పూర్తి అయి ఆప్రాంత రైతాంగానికి గ్రామీణ ప్రజలకు ఇవి ఉపయోగపడాలంటే కృష్ణానది సర్‌ప్లస్ వాటర్‌ను వాడుకొనడానికి ఈ ప్రాజక్టులను ఆ నాడు కేటాయించడం జరిగింది. ఇవాళ కృష్ణానదిలో నీరు తగ్గిపోయి ప్రమాదం జరిగింది. పైన ఉన్న ఆల్‌మట్టి డ్యామ్, ఆ తరువాత డ్యామ్‌లవల్ల మనకు నీరు లభ్యమయ్యే పరిస్థితి తగ్గిందని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఇవాళ గోదావరి కృష్ణా నదులను అనుసంధానం తప్పకుండా సరైన ఆలోచన చేసి సత్వరమే ఆ ప్రాజెక్టులను టేకప్ చేసి ఈ రాష్ట్ర

ప్రయోజనాలను కాపాడే దానికి గోదావరిలో వృధాగా పోతున్న నీటిని కృష్ణా నదికి మళ్లించి , గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం జరిగితే దాదాపు 145 టిఎంసి నీరు మిగులు జలాలు వస్తాయని తెలియచేస్తున్నాను. ఇవాళ మన ముందు ఉన్న లెక్కలు తెలియచేస్తున్నాయి. హంద్రీ-నీవా ప్రాజెక్టు, గాలేరు ప్రాజెక్టు, వెలుగొండ ప్రాజెక్టు, తెలుగుగంగ ప్రాజెక్టు, సరైనటువంటి విధానంలో సాగునీటిని అందించడానికి అవకాశం ఉంటుంది. ఈ ప్రాజెక్టు గురించి తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆలోచన చేయాలి, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలి, దీనికి అవసరమైన మంజూరులు తీసుకొని ఆర్థిక వనరులను సమకూర్చుకొని ఈ సంవత్సరం దీనికి శ్రీకారం చుట్టాలని చెప్పి ఈ సందర్భంగా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇవాళ మిత్రులు మాట్లాడుతూ 26 ప్రాజెక్టులు , 45 వేల కోట్ల రూపాయలతో 5 సంవత్సరాలలో పూర్తి చేయడానికి సాధ్యమవుతుందా అని అనుమానం వ్యక్తం చేయడం జరిగింది. ఇప్పటివరకు పరదర్శకత్వంలో కాలయాపన చేసిన పార్టీలకు ఈ అనుమానాలు రావడం సహజం . ఇవాళ చిత్తశుద్ధితో ఈ ప్రభుత్వం రాష్ట్రంలో రైతాంగాన్ని కాపాడలని సాగునీటి రంగంలో అభివృద్ధి చేయాలని ఈ సంవత్సరం 7 లక్షల ఎకరాలలో అదనంగా సాగు నీరు అందించాలని చెప్పి 6,053 కోట్ల రూపాయలు పెద్ద ఎత్తున నిధులు కేటాయించింది. ఈ నిధులను 26 ప్రాజెక్టులకే కాదు మిగతా అన్ని ప్రాంతాల్లో కూడా సమానంగా సాగునీటి వనరులను అభివృద్ధికి ఖర్చు చేయడానికి ప్రయత్నం చేస్తుంది. ఒక విషయం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలి . ప్రభుత్వం దృష్టిని దీనిపై కేంద్రీకరించాలని చెప్పి మనవిచేస్తున్నాను. 26 ప్రాజెక్టులు 5 సంవత్సరాలలో పూర్తి చేయాలంటే 5 లక్షల ఎకరాలు ల్యాండ్ ఎక్విజిషన్ చేయవలసిన అవసరం వున్నది. ఈ 5 లక్షల ఎకరాలల్లో అటవి భూములు ఉన్నాయి, ప్రయివేటు యాజమాన్యం క్రింద పట్టా భూములు ఉన్నాయి ప్రభుత్వ భూముల ఉన్నాయి ప్రభుత్వం చేత ఇతరులకు ఇచ్చినటువంటి ఎసైన్‌మెంటు భూములు ఉన్నాయి. వీటిని మీరు వెంటనే ల్యాండ్ ఎక్విజిషన్ ద్వారా ఈ భూసేకరణ ద్వారా తీసుకోవాలి అంటే రెవెన్యూ డిపార్టుమెంటు సహకారం కావాలి. సర్వేయర్సు కావాలి ఇవి అన్ని ఉన్నప్పుడు మాత్రమే దీనిని సాధించడానికి వీలు అవుతుంది. ఇవాళ రెవెన్యూ డిపార్టుమెంటులో మండలాలో చాలా దగ్గర ఎంఆర్ఓలు లేరు. చాలా మండలాలో సర్వేయర్సు లేరు. వీటి అన్నిటిని సమర్థవంతమైన అధికారులతో పూరించండి. వెంటనే ఎంఆర్ఓలను, ల్యాండ్ ఎక్విజిషన్ అధికారులను, సర్వేయర్సును తీసుకొచ్చి అవసరమైతే ప్రయివేటు సర్వేయర్సును ఎంగేజ్ చేసి భూమి సేకరణకి ల్యాండ్ ఎక్విజషన్ టీమ్‌లను ఏర్పాటు చేయకపోతే తప్పనిసరిగా ఈయొక్క ప్రాజెక్టులు పూర్తి చేయడంలో వెనుకబడిపోతామని చెప్పి మనవిచేస్తున్నాను. భూ సేకరణ చేయడానికి ఎదో ఒక ప్రాంతంలో హైద్రాబాదులోని సచివాలయంలోనే ఒక వ్యవస్థ సక్రమంగా పనిచేస్తే చాలదు. ఇవాళ ఏ ప్రాజెక్టి ఆ ప్రాజెక్టు ల్యాండ్ ఎక్విజిషన్ సరిపోయేటటువంటి అధికారులను మీరు ఇవ్వండి డిపార్టుమెంటుకు కేటాయించండి ఈ భూమి సేకరణకు సంబంధించిన సర్వేయర్లు రెవెన్యూ అధికారులను అక్కడ అపాయింట్ చేయండి. ప్రతి ప్రాజెక్టుకి సపరేట్ వింగ్ ఏర్పాటు చేసినట్లయితే సత్వరం ఈ ప్రాజెక్టులను చేపట్టడానికి అవకాశం ఉంటుందని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈ 26 భారీ ప్రాజెక్టులు చేపట్టాలి అంటే కాలువలు, మట్టికట్టలు కాదు. చాలా డ్యామ్‌లు కట్టవలసిన అవసరం వున్నది. అవసరమైన దగ్గర టన్నల్సు తీయాల్సిన అవసరం వుంది కాలువలు త్రవ్వాలి, బ్రిడ్జెస్ కట్టాలి, అక్విడెట్సు కట్టాలి ఇవి అన్ని కావాలంటే డిజైన్సు ఈరాష్ట్రంలో సక్రమైన రీతిలో పనిచేయాల్సిన అవసరం వుంది. హైద్రాబాదులో నాకు తెలిసి ఐ స్టాండ్ ఫర్ కరక్షన్ మన రాష్ట్రం మొత్తం మీద హైద్రాబాదులో ఒక్క దగ్గర ఈ డిజైన్సు వింగ్ ఒకటి సిఇసిడిఓ అనే సంస్థ ఉంది. స్పెషల్ డిజైన్ అనే సంస్థ సచివాలయంలో, ఇ అండ్ సి కార్యాలయంలో ఈ రెండు ఆఫీసుల్లో ఉన్నాయి. రాష్ట్రంలో ఇంకా ఎక్కడా లేదు. ఏ ప్రాంతంలో, ఏ ప్రాజెక్టులో ఈ డిజైన్ వింగ్ లేదు.26 ప్రాజెక్టులను మీరు చేపట్టి పనులు ప్రారంబించాలంటే డిజైన్ పరిపూర్తిచేసి డిజైన్ అందించాలంటే ఈ 26 ప్రాజెక్టుల పనులు ప్రారంభించడానికి వీలుపడదు ఒకసారి ఆలోచన చేయమని చెప్పి ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఈ సిఇసిడిఓ ఆఫీస్‌లో కాని స్పెషల్ డిజైన్‌లో కాని నిష్ణాతులైన అధికారులు ఉన్నారు. వాళ్లు ప్రతి ప్రాజెక్టుకి ఒక వింగ్‌ని మీరు కేటాయించండి.ప్రతి పాజెక్టుకి వాళ్లని హెడ్ క్వార్టర్సులో ఉండి ఈ డిజైన్ పూర్తి చేసి పనులు ప్రారంభించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇవాళ మనకి తెలుసు ఏదైనా ఒక ప్రాజెక్టులో ఎస్.ఇ. ఉంటే ఇ.ఇ. లేరు, ఇ.ఇ. వుంటే డి.ఇ. లేరు, డి.ఇ. వుంటే ఎ.ఇ. లేరు,ప్రాజెక్టులు చేపట్టడం కాని ఈ ప్రాజెక్టులు మనం పూర్తి చేయడం కాని వీలుపడనటువంటి పరిస్థితి అని మనవిచేస్తున్నాను. ఏ ప్రాజెక్టుకు అయితే ప్రాధాన్యత ఇచ్చారో ఆ ప్రాజెక్టు చేపట్టడానికి ఒక సి.ఇ.

స్థాయి అధికారిని అపాయింట్ చేయండి, సి.ఇ. స్థాయి అధికారికి పూర్తి స్వే చ్ఛా స్వాతంత్ర్యాలు ఇవ్వండి. మన ప్రభుత్వంలో పనిచేసేటటువంటి ఎస్.ఇ.లు, ఇ.ఇ.లు, డి.ఇలు, టెక్నికల్, ఫీల్డు స్టాఫ్ ఎంచుకని ఆ ప్రాజెక్టు మొత్తం పూర్తి అయ్యేవరకు కూడా ఈ 5 సంవత్సరాలు ఆ సి.ఇ. స్థాయిలో అధికారికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చి మన రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులు, అధికారులను తీసుకొన్నట్లయితే ఈ పనులు త్వరగా ప్రారంభమవుతాయి, సత్వరమే పనులు చేయడానికి ముందుకు వస్తారని చెప్పి ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. ఇది ప్రధానమైన సమస్య రాష్ట్ర ప్రభుత్వానికి ఆలోచన ఎవరు ఇచ్చారో నాకు తెలియదు. ఇవాళ కాంట్రాక్టు వ్యవస్థ ఒకటి ఉన్నది. కాంట్రాక్టర్ల వ్యవస్థలో 400 కోట్ల రూపాయలు ఒక్కటేసారి టెక్నికల్ బిడ్ ఏర్పాటు చేసి, మొన్న 5 తారీఖున నోటిఫికేషన్ ఇచ్చి 12వ తేదీన అప్లికేషన్సు కాల్‌ఫర్ చేసి కాంట్రక్టర్ల సంస్థలో ఎంపిక చేస్తామనే విధానం మంచి విధానం కాదు. ఈ రాష్ట్రంలో ఆ విధంగా చేస్తే 24 ఫర్మస్ ప్రభుత్వానికి అప్లికేషన్సు పెట్టుకున్నాయి.ఈ 24 ఫర్మ్‌లు పెడితే వీళ్లకు ఎల్జిబుల్టీ రాదు. 10 ఫర్మ్‌లు ఎల్జిబుల్టి రాకపోతే, రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్టర్లు కేవలం 3,4 కూడా ఇవాళ ఎల్జిబుల్టీ లేదు. ఎవరు ఇచ్చిన సలహానో నాకు తెలియదు, మంత్రిగారు లేరు, మంత్రిగారు వచ్చిన తరువాత కూడా దీని గురించి ఆలోచన చేయాలి 400 కోట్ల రూపాయలు ఒక సంవత్సరం బిడ్ చేసినటువంటి పనులు చేసిన ఫర్మ్ ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడ లేదు. సింగల్ ఫర్మ్ ఎక్కడ మన రాష్ట్రంలో లేదు. 3,4గురు కలసి ఫర్మ్ ఏర్పడడం అంటే బినామీ కాంట్రాక్టర్సు వ్యవస్థని మనం ప్రోత్సహిస్తున్నాము అనే ఆలోచన ఇవాళ మన అధికార యంత్రాంగంలో కాంట్రాక్టర్లో కాని కల్గుతుంది, దీనిని తప్పనిసరిగా రెవ్యూ చేయవలసిన అవసరం వున్నది. బహుశ మంత్రి దృష్టికి వచ్చి ఉండకపోవచ్చు. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ డిపార్టుమెంటుకి ఒకరు, ఇద్దరు సలహాదార్లు ఉన్నారు. సలహాదార్లు ఈ నాటికి ఈ ప్రభుత్వంలో కొనసాగుతున్నారు అనే విషయాన్ని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఖచ్చితంగా ఆదేశాలు ఇచ్చారు. రిటైర్డు ఉద్యోగస్థులను సలహాదార్లాకాని కన్సలెంట్‌గా కాని ఈ ప్రభుత్వం కొనసాగించబోదని చెప్పినప్పటికి ఇరిగేషన్ శాఖలో సలహాదార్లు మాత్రం ఇంకా కొనసాగుతున్నారు.

సా.5.10

గత ప్రభుత్వానికి ఇలాంటి సలహాలు ఇచ్చి సాగునీటి రంగాన్ని నీరుకార్చిన సలహాదారులు ఈ ప్రభుత్వానికి కూడా దాపురించారంటే బాధపడవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్న సాగునీటి రంగంలో, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో నాణ్యత గల వారిని నియమించకుండా, ఎప్పుడో రిటైర్ అయిన అధికారులను పెట్టుకోవడం ఏమిటి? ప్రస్తుతం పనిచేసే వారిలో నైపుణ్యం లేని వారు లేకనా, రిటైర్ అయిన వారిని తిరిగి నియమిస్తున్నారు. ఇరిగేషన్ సలహాదారుగా ఉన్న అతను సైక్లోన్ రిహాబిలిటేషన్ ప్రోగ్రామ్‌లో, రాజమండ్రిలో గోదావరి వరదలప్పుడు పని చేసిన సమయంలో అతడు చేసిన తప్పులను కాగ్ రిపోర్ట్ ఎత్తి చూపింది. పిఎసి సభ్యుడిగా వాటిని పరిశీలన చేసింది నేనే. గత ప్రభుత్వంలో అటువంటి సలహాదారును పెట్టుకుంటే సాగునీటి రంగం నిర్వీర్యం అవుతుందంటే మరల ఈ ప్రభుత్వంలో కూడా అతనే సలహాదారుగా కంటిన్యూ అవుతున్నాడు. రు.400కోట్లు బిడ్ ప్రపోజల్స్ ఏ విధంగా చేపడుతారో చెప్పాలి. ఎప్పుడైనా టెండర్సు పిలవాలంటే టెండర్ అనే దానిని మానిటరీ కాంపోనేంట్ క్రింద కాకుండా వర్క్ కాంపోనెంట్ క్రింద చూస్తే ఈ కాంట్రాక్టర్స్ పరిస్థితి ఏమవుతుంది? పని సామర్ధ్యం ఎంత ఉందో టెండర్ పిలవాలి కాని అన్ని కోట్లకు కావాలంటే ఈ రాష్ట్రంలో ఉన్న వారు వేరే రాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి వచ్చింది. దానిని రెవ్యూ చేసి, సరిచేసేందుకు పునరాలోచన చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

26 ప్రాజెక్ట్స్ పూర్తి కావాలంటే పునరావాసం గురించి ప్రత్యేకంంగా శ్రద్ధ చూపాలని కోరుతున్నాను. చాలా ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తున్నాం . డామ్స్ కడుతున్నాం . సోమశిల ప్రాజెక్ట్‌లో ఎన్నో గ్రామాలు మునిగిపోయాయి, కండలేరు ప్రాజెక్ట్‌లో ఎన్నో గ్రామాలు మునిగిపోయాయి. శ్రీశైలం ప్రాజెక్ట్‌లో ఎన్నో గ్రామాలు మునిగిపోయాయి. పునరావాస గ్రామాలకు నష్ట పరిహారం ఇవ్వక పోవడం వల్ల ఈ ప్రాజెక్టులు ముందుకు పోవడం లేదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో 2004లో నేషనల్ రిహాబిలిటేషన్ పాలసిని అనౌన్స్ చేసింది. దాన్ని మీరు కూడా అడాప్ట్ చేయండి. జాతీయ విధానంలో పునరావాసం ఏర్పాటు చేశారు. ఆ కార్యక్రమాన్ని చేపట్టి ఈ ప్రాజెక్ట్స్ క్రింద ఉన్న వాటికి పునరావాసం కల్పించాలని కోరుతున్నాను. హైటెక్ ప్రభుత్వంలో టెండర్‌లను

ఆహ్వానించడంలో ఇ – ప్రొక్యూర్‌మెంట్ విధానం ఉంది. ఏ టెండర్ అయినా దాని ద్వారా చేయాలంటే 0.24 శాతం చొప్పున సి–1 ఇండియా వెబ్‌సైట్ సంస్థకు చెల్లించవలసి ఉంటుంది. ఈ సంస్థ ఎక్కడ నుండి వచ్చింది? దేనికి తెచ్చారు? ఇరిగేషన్‌లో రు.6 వేల కోట్లు ఆర్ అండ్ బిలో రు.2 వేలు లేక రు.3 వేల కోట్లు, పంచాయితీరాజ్‌లో కొన్ని వేల కోట్ల రూపాయలు చేస్తున్నాము. పందల కోట్ల రూపాయలు ఈ రాష్ట్ర ప్రభుత్వం సి–1 ఇండియా వెబ్‌సైట్ సంస్థకు ఇ ప్రొక్యూర్‌మెంట్ విధానంలో వారికి చెల్లిస్తున్నాము. ఎంత దయనీయమైన పరిస్థితి. దీని గురించి పునరాలోచన చేయండి. వారికి 0.24 శాతం ఇవ్వవలసిన అవసరం ఉందా? ఇంకా తగ్గించాలా? పర్సంటేజ్ లేకుండా కొనసాగుతుందా? పునరాలోచన చేయాలని కోరుతున్నాను. ఇరిగేషన్‌కు సంబంధించి మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ ప్రారంభించడం జరిగింది. కొన్ని ప్రాంతాలలో 90 శాతం, మరికొన్ని ప్రాంతాలలో 50 శాతం సబ్సిడీతో ప్రారంభించారని వ్యవసాయ శాఖామాత్యులు, ముఖ్యమంత్రిగారు ప్రకటించడం జరిగింది. నెల్లూరు జిల్లాలో నాన్ డెల్టా ప్రాంతాలలో, రాయలసీమ లోని నాన్ డెల్టా ప్రాంతాలలో 90 శాతం మైక్రో ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్, డ్రిప్ ఇరిగేషన్ ద్వారా రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతున్నాము. రాష్ట్ర పరిస్థితులు ఈ విధంగా ఉంటే మా నెల్లూరు జిల్లా గురించి, మా గురించి చెప్పకపోతే కొంత పొరపాటు చేసిన వాడినవుతాను. రెండు సంవత్సరాలలో పూర్తి చేసే ప్రాజెక్టులలో తెలుగు గంగ, సోమశిల చేర్చడం జరిగింది. సోమశిల ప్రాజెక్టు 1976లో జలగం వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా, కీ.శే. ఆనం వెంకట రెడ్డిగారు, ఆ రోజు స్పీకర్‌గా రేబాల దశరథరామిరెడ్డిగారి హయాంలో శంఖుస్థాపన చేయడం జరిగింది. ఆ ప్రాజెక్టును 1997లో ఎన్‌టిరామారావుగారి నాయకత్వంలో దానిని జాతికి అంకితం చేయడం జరిగింది. ప్రాజెక్టు పూర్తి చేశారు. కాని ఒక ఎకరానికైనా సాగునీరు అందుతుందా? 2 లక్షల 70 వేల ఎకరాలే కాకుండా, అదనంగా మరో 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించవలసిన ఉత్తరపు, దక్షిణపు కాలువల ద్వారా నీరు అందించవలసి ఉంది. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. గత ప్రభుత్వాలు నిధులు సమకూర్చలేకపోవడం వల్ల, ముంపు గ్రామాలకు నష్ట పరిహారంగా ఇవ్వలేక పోయారు. ఎఐబిపి క్రింద కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తే 1996–97 ఈ రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తే సోమశిలకు నిధులు ఇస్తామని ఆనాటి ప్రభుత్వానికి ఆదేశాలు ఇస్తే 1997 నుండి 2003–04 వరకు యాక్షన్ ప్లాన్ వాయిదా వేస్తూ వచ్చారే తప్ప కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు కూడా ఖర్చు చేయలేకపోయింది. కేంద్ర ప్రభుత్వం ఎఐబిపి క్రింద ఈ పథకం పూర్తి కావడం లేదని ఫాస్ట్ ట్రాక్ స్కీమ్ పెట్టి, ఈ దేశంలో ఉన్న ప్రాజెక్టులలో సోమశిల ప్రాజెక్టు చేర్చడం జరిగింది. రు.163 కోట్లు కేంద్ర ప్రభుత్వం గ్రాంటు ఇచ్చింది. దాన్ని రెండు సంవత్సరాలలో ఉత్తరపు, దక్షిణపు కాలువ కణుపూరు కాలువకు నీరు అందించాలని చెబితే రు.163 కోట్లు కేంద్ర ప్రభుత్వంలో ఉండి పోయిందే తప్ప సోమశిల కాలువ మాత్రం పూర్తి కాలేదు. నాలుగు లక్షల ఎకరాలు స్థిరీకరణ చేసే పరిస్థితి కూడా నెల్లూరు జిల్లాకు లేదని చెప్పడానికి ఎంతో బాధ పడుతున్నాను. సోముశిల ప్రాజెక్టుకు గత సంవత్సరంలో కాని, ఈ సంవత్సరంలో కాని అత్యధికంగా నిధులు కేటాయించవలసిన అవసరం ఉంది. ఆ విధంగా ఇప్పుడు నిధులు అత్యధికంగా కేటాయించడం జరిగింది. ఈ ప్రభుత్వం చెప్పిన 26 ప్రాజెక్టుల్లో సోమశిల, తెలుగు గంగ కూడా ఉన్నాయి. పూర్తి కాబడిన ప్రాజెక్ట్సు నెల్లూరులోని కండలేరు, , సోమశిల ప్రాజెక్టులకు ఈ రోజు నిధులు వెచ్చిస్తే రాబోయే సంవత్సరానికి రెండు లేక రెండున్నర లక్షల ఎకరాలు సాగులోకి వస్తాయని తెలియచేస్తున్నాను.

సా.5.20

కాబట్టి ఈ దీనికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి పూర్తి చేయవలసిన అవసరముందని, తద్వారా అక్కడి బీడు భూములకు సాగునీటిని అందించడానికి చర్యలు తీసుకోవలసిన అవసరముందని విజ్ఞప్తి చేస్తున్నాను. అదేవిధంగా ఈ సోమశిల ఉత్తరపు కాలువను ఇప్పటికే ప్లాన్ చేయడం జరిగింది కాని దానిని ఇంతవరకు చేపట్టడం జరగలేదు. ఈ కాలువనుఉదయగిరి, వింజమూరు, కనిగిరి ప్రాంతాల మీదుగా తీసుకు వెళ్లాలన్న ఆలోచనను, అక్కడి వరకు ఎక్స్‌టెండ్ చేయాలన్న అభ్యర్థను తద్వారా ఆ ప్రాంతాలకు కూడా సాగు నీరివ్వాలన్న డిమాండ్‌తోఅక్కడి ప్రజలు చాలా కాలంగా ప్రయత్నాలుచేస్తున్నారు.కాబట్టి ప్రభుత్వంఅక్కడి ప్రజల అభ్యర్థను కూడా దృష్టిలో పెట్టుకోవలసిన అవసరముందని నేను మనవిచేస్తున్నాను. అంతేకాదు ఈరోజు తెలుగు గంగ, కండలేరు ప్రాజెక్టు నుండి 12 వేల క్యూసెక్కులకు మించి, అదేవిధంగా ఎస్.కె.ఎఫ్.ఎఫ్. కెనాల్ నుండి నాలుగైదు

వేల క్యూసెక్కులకు  మించి పారని పరిస్థితి ఏర్పడింది. దీనికంతటికీ కారణం గతంలో అవలంబించి న తప్పుడు విధానాల వల్ల, చేసిన తప్పుడు ఆలోచనల వల్ల వాటి సామర్థ్యం దెబ్బతినడం జరిగింది. కాబట్టి నీటి గురించి ఆలోచించవలసిన అవసరముంది. కండలేరు రిజర్వాయర్ నీటి సామర్థ్యం వర్షాలు వచ్చినా, వరదలు వచ్చినా  లేక ఎటువంటి కరువు కాటకాలు వచ్చినా ఎలాంటి పరిస్థితుల్లోనూ  68 టిఎమ్‌సీలు వుండవలసిన అవసరముండగాఈ రోజున కేవలం 15/16 గ్రామాలకు మించి భూసేకరణ జరగలేదు. భూసేకరణ జరిగిన గ్రామాలకు కూడా  ఇంతవరకు నష్ట పరిహారం చెల్లించలేదు. కాబట్టి 68 టి ఎమ్‌సీల సామర్థ్యం వున్న ఈ తెలుగు గంగ పథకం కింద వున్న కండలేరు రిజర్వాయర్ నుండి  పూర్తి సామర్థ్యంతో వుండేలా చేసినట్లయితే నెల్లూరు జిల్లాకే కాక చెన్నైనగరానికి మంచినీరు, అదేవిధంగా తిరుపతి పట్టణానికి మంచి నీరు ఇవ్వడానికి సాధ్యమౌతుంది. చెన్నై  నగరానికి గత ఐదారు సంవత్సరాలుగా సోదర భావంతో అక్కడి ప్రజల దాహార్తి తీర్చడం కోసం  నెల్లూరు జిల్లా ప్రజానీకం ఎటువంటి అడ్డు చెప్పడం లేదు. కాబట్టి ఈ  కండలేరు రిజర్వాయర్‌లో వుండవలసిన సామర్థ్యం మేరకు 68 టి ఎమ్ సి ల నీరు ఎల్లప్పుడూ వుండేలా చర్యలు తీసుకోవలసిన అవసరముంది. అట్లాగే ఈ రోజు తెలుగు గంగ బ్రాంచ్ కెనాల్‌కు కూడా అత్యంత ప్రాధాన్యత నిచ్చి పూర్తి చేయకపోతే మా నెల్లూరు జిల్లా ప్రజలకు ఏవిధంగా న్యాయం  జరుగుతుందో ఒకసారి ఆలోచించవలసిందిగా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. అదేవిధంగా ఈ రోజు కండలేరు రిజర్వాయర్‌కు  సంబంధించి ఒకటో బ్రాంచ్ కాలువ, టు ఎ బ్రాంచ్ కాలువ, టు ఎల్ డి పి కాలువ,  టు బి కాలువ, లెఫ్ట్ బ్యాంక్ కాలువ, అదేవిధంగా 6, 7, 8, 9 బ్రాంచ్ కాలువలకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి పూర్తి చేసినట్లయితే నెల్లూరు జిల్లాలో అదనంగా రెండున్నర లక్షల ఎకరాలకు సాగునీరు  ఇవ్వడానికి వీలవుతుందని తెలియజేస్తున్నాను. కాబట్టి ఈ తెలుగుగంగ బ్రాంచ్ కెనాల్‌ను రాబోయే రోజుల్లో పూర్తి చేయడానికి తప్పకుండా  చొరవ చూపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా ఫారెస్ట్ డిపార్ట్‌మెంటు యొక్క నిర్లక్ష్యంవల్ల  మరియు ఆ డిపార్ట్‌మెంటు కల్పిస్తున్న అనేక అడ్డంకుల వల్లఈ రోజున  ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిభూసేకరణ జరగడం లేదు. దానికి వారు అనేక సమస్యలు కల్పిస్తున్నారు.

దీని కోసం ప్రభుత్వం ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేసి సత్వరమే వాటికి క్లియరెన్స్ ఇవ్వాల్సిన అవసరముందని మనవిచేస్తున్నాను. ఇంకొక ప్రధాన సమస్య ఏమిటంటే సోమశిల-తెలుగు గంగ కెనాల్‌కు సంబంధించినసర్కిల్‌ను మార్చి వేసి  సోమశిల-స్వర్ణముఖి లింక్ కెనాల్ అని పేరు పెట్టి ఒక సర్కిల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి సంబంధించిన ఇన్‌వెస్టిగేషన్ పనులు కూడా  పూర్తి చేయడం జరిగింది. అయితే  ప్రభుత్వం ప్రకటించిన 26 ప్రాజెక్టులలో ఈ ప్రాజెక్టును చేర్చకపోవడం దురదృష్టకరం . 26 ప్రాజెక్టులను ప్రభుత్వం ప్రకటించే రోజున గౌరవనీయులైన మన ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి  గారిని మేము కలిసి ఈ ప్రాజెక్టు యొక్క ప్రాధాన్యతను ప్రస్తావించి  వారికి అన్ని విషయాలను విపులీకరించడం జరిగింది.ఆయన కూడా స్పందించి ఆ సమయంలో అక్కడే వున్న ఇరిగేషన్ సెక్రటరీ గారితో  వారు ఈ సోమశిల-స్వర్ణముఖి లింక్ కెనాల్‌ను అందులో చేర్చమని  కూడా చెప్పడం జరిగింది. కాని ఆ తరువాత ఆర్థిక శాఖామాత్యుల వారి బడ్జెట్ ప్రసంగంలో కూడా ఇది లేకపోవడం మాకు విచారం కలిగించింది. ఈ ప్రాజెక్టు వల్ల నెల్లూరు జిల్లాలో వంద గ్రామాలకు తాగు నీరే కాదు దాదాపు లక్షన్నర ఎకరాలకు సాగు నీరు అందించే అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఈ ప్రాజెక్టుకు తప్పకుండా  బడ్జెట్ ప్రతిపాదనలు కల్పించవలసిన అవసరముందని మనవి చేస్తూ దీనికి అవసరమైన నిధులు ఈ బడ్జెట్‌లో కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

చైర్మన్ః రామ నారాయణ రెడ్డి గారూ, చాలా టైమ్ తీసుకున్నారు. ఇక ముగించండి.........

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, ఇంకా ఇరిగేషన్ డిమాండ్లపైనే మాట్లాడుతున్నాను. ఇరిగేషన్ పూర్తి చేసిన తరువాత ఆర్ అండ్ బి వుంది,దాని తరువాత  పవర్ వుంది.

అధ్యక్షా, మా  నెల్లూరు జిల్లాలోని పెన్నార్ డెల్టాకు సంబంధించి కొన్ని విషయాలు ప్రభుత్వం  దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. సర్ ఆర్థర్ కాటన్ విధంగా గోదావరి బ్యారేజ్, అదేవిధంగా క్రిష్ణా బ్యారేజ్‌ను  నిర్మాణం చేసి

సాగునీటి వ్యవస్థలను ఏర్పాటు చేయడం జరిగిందో అదేవిధంగా మా నెల్లూరు ఆనకట్టను 1855లో మొదలుపెట్టి 1859లో పూర్తి చేసిన తరువాత ఈ నాడు దాని ద్వారా లక్షల ఎకరాలు సాగులోకి రావడం జరిగింది. అదేవిధంగా సంగం ఆనకట్టను 1882లో మొదలుపెట్టి 1887లోపూర్తి చేసి దాదాపు రెండున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్న ఈ పెన్నార్ డెల్టా నేడు చిన్నాభిన్నమైంది. ప్రమాదకర పరిస్థితుల్లో వుంది. అధ్యక్షా, ఏ ఆనకట్ట అయి నా దాని లైఫ్ దాదాపు వంద సంవత్సరాలు మాత్రమే వుంటుంది. ఆ తరువాత దానిని పునర్నిర్మాణం చేపట్టవలసివుంటుంది. అప్పుడు మాత్రమే దాని వల్ల ఎలాంటి ప్రమాదాలు రావడానికి అవకాశముండదు. గోదావరి బ్యారేజ్‌ను పునర్నిర్మాణం చేయడం జరిగింది. అదేవిధంగా క్రిష్ణా బ్యారేజ్‌ను పునర్నిర్మాణం చేయడం జరిగింది. కాని వంద సంవత్సరాలు దాటిపోయినప్పటికీ మా నెల్లూరు ఆనకట్ట కాని, సంగం ఆనకట్ట కాని ప్రమాదకర పరిస్థితులకు చేరుకున్నప్పటికీఇంతవరకు పునర్నిర్మాణం పనులు చేపట్టలేదు. నాలుగు సంవత్సరాల క్రితం వాటికి వరదలు వచ్చినప్పుడు ఆ వరద ప్రవాహం వల్ల అవి మరింత ప్రమాద స్థితికి చేరుకున్నాయి. వాటిని బాగు చేయాలంటే రెండు మూడు సంవత్సరాలు పడుతుంది. ఆ రెండుమూడు సంవత్సరాల కాలంలో నాలుగు లక్షల ఎకరాలు బీడుగా మారిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి ఈ పెన్నార్ డెల్టా మాడర్నైజేషన్‌కు తక్షణమే క్లియరెన్స్ ఇచ్చి ఆ పనులు చేపట్టవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. అదేవిధంగా జిల్లాలోని కణుపూర్ కాలువ, గండిపాలెం ప్రాజెక్టు అనే రెండు మధ్య తరహా ప్రాజెక్టులున్నాయి. వాటిని 1959లో ఆ నాటి ప్రభుత్వం మొదటి దశలో 18 వేల, 860 ఎకరాలకు సాగు నీరు అందించాలని, రెండవ దశలో 44 వేల ఎకరాలకు సాగు నీరివ్వాలని ఉద్దేశించినప్పటికీ ఇప్పటికి 45 సంవత్సరాలు గడిచినప్పటికీ కేవలం 18 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందించడం జరుగుతున్నది కాని మిగిలిన 44 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చే పరిస్థితి లేదు. అందుకే ఎ ఐ బి పి ద్వారా దీనికి రు. 9.30 కోట్లు కేటాయింపచేసినప్పటికీ అధికారుల అలసత్వం వల్ల కాని, కాంట్రాక్టర్ల మోసపూరిత చర్యల వల్ల కాని దీనికి సంబంధించిన పనులు కోర్టుల్లో నిలిచిపోయాయి. డబ్బుండీ పనులు జరగకుండా నిలిచిపోయిన ఈ ప్రాజక్టులకు సంబంధించిన వివాదాలను సత్వరమే పరిష్కరించి ఆ పనులు పూర్తి చేయాలని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదేవిధంగా లోయర్ కండలేరుసిస్టమ్‌నుడెవలప్ చేయడానికి సంబంధించిన ఒక పథకాన్ని ఎ.పి ఆర్.పి. కింద చేపట్టడం కోసం నాలుగు సంవత్సరాల కింద 11వ శాసనసభలో అప్పటి ముఖ్యమంత్రి గారికి, ఇరిగేషన్ మంత్రి గారికి ఐదు సార్లు అర్జీలు ఇచ్చినప్పటికి మీ ఉత్తరం అందింది, దానిపై సరియైన సమయంలో తగు నిర్ణయం తీసుకుంటామని చెప్పారు తప్ప ఇంతవరకు చేపట్టలేదు. దీన్ని గత నాలుగు సంవత్సరాలుగా ఇదే సభలో ప్రస్తావిస్తున్నప్పటికీ ఇంతవరకు అది కార్య రూపం దాల్చలేదు. దీనీ బట్టి చూస్తే గత తెలుగు దేశం ప్రభుత్వానికి మేమంటే ఎంత చిన్న చూపు వుందో అర్థమౌతుంది. కాబట్టి కనీసం ఈ ప్రభుత్వంలోనైనా మా కోరిక నెరవేరుతుందన్న ఆశతో వున్నాము. కాబట్టి ఈ లోయర్ కండలేరు సిస్టంకు కావలసిన నిధులు తక్షణమే కేటాయించి పనులు చేపట్టాలని కోరుతున్నాను.అదేవిధంగా మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి గారికి సంబంధించి మా జిల్లాలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ తీసుకురావలసిన అవసరవముందని విజ్ఞప్తి చేస్తున్నాను. లోయర్‌కండలేరు వాగు నుండి బండేపల్లి బ్రాంచ్ కెనాల్‌కు ఒక లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను కొత్తగా తీసుకురావలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. ఆ విధంగా తీసుకువచ్చినట్లయితే ఆరు, ఏడు వేల ఎకరాలకు అదనంగా సాగు నీరు లభించే అవకాశముంది.

అధ్యక్షా, ఈ రోజు నెల్లూరు జిల్లాలో వున్న సాగు నీటి పరిస్థితి చూస్తుంటే అవన్నీ పూడిపోయి మురికి కూపాలుగా మారిపోయినందువల్ల తూర్పు వైపు రైతులకు గత నాలుగు సంవత్సరాలుగా సాగు నీరు అందని పరిస్థితి ఏర్పడింది.

సా.5.30

నెల్లూరు పట్టణంలోని ఈ మైనర్ ఇరిగేషన్ కాల్వలన్నింటినీ వెంటనే పూడిక తీయించి నెల్లూరు పట్టణానికి తూర్పు భాగాన వున్న గ్రామాల రైతాంగానికి సాగునీరు అందించవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈరోజు ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించినటువంటి పద్దులలో చివరగా ఒకటి, రెండు విషయాలను మీముందు చెప్పవలసిన

అవసరం వుంది. సాగునీటి బడ్జెట్ రూపకల్పనలో ఎన్నో ఒత్తిడులున్నా, సరళీ కృత ఆర్థిక విధానాల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నా, గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో చెప్పిన దానికి కట్టుబడి ఈ రాష్ట్ర రైతాంగాన్ని కాపాడడానికి, వ్యవసాయ కూలీలను కాపాడడానికి, గ్రామీణ వ్యవస్థను అభివృద్ధి చేయడానికి, ఆధునీకరణ ప్రక్రియలో ఎదురైన ఒత్తిడులకు లొంగకుండా సాగునీటి వ్యవస్థకు అధిక నిధులు కేటాయించి, రాజీవ్ పల్లెబాటను ఎంచుకుని ముఖ్యమంత్రి డా . వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ఛిన్నాభిన్నమైన గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడానికి ఈ నాడు ప్రయత్నం చేస్తున్నారు. ఈరాష్ట్రంలో సాగునీటి రంగంలో ఇచ్చినటువంటి పద్దులు భావి తరాలకు ఒక మార్గదర్శకంగా నిలబడగలవని మనవి చేస్తున్నాను. ఆధునీకరణ ప్రక్రియలో ప్రజా శ్రేయస్సుకు అంకితమైన ఆర్థిక శాస్త్రవేత్తలు, ఆర్థిక నిపుణులు ఆడమ్‌స్మిత్ నుంచి అమర్త్యసేన్ వరకు, మార్క్స్ సిద్ధాంతం నుంచి గౌరవ నీయులైన మన ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ గారి వరకు తమ భావాలుగా ప్రవేశపెట్టబడిన ఆర్థిక సంస్కరణల జోరును రాష్ట్ర ప్రజానీకం యొక్క అభీష్టానికి అనుగుణంగా మలచి ఈ రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా ఇంత పెద్ద ఎత్తున సాగునీటి రంగానికి దాదాపు రూ. 6053 కోట్లు ప్రణాళిక, ప్రణాళికేతర పద్దుల క్రింద నిధులు కేటాయింపు చేశారంటే అది నిజంగా గర్వించదగ్గ విషయం . ఇది ఒక చారిత్రాత్మక సత్యంగా ప్రజల మనస్సుల్లో నిలిచిపోతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈనాడు ప్రభుత్వం యొక్క ఆర్థిక పరిస్థితి సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే రైతులు సుసంపన్నులై వుండాలి. వారి జీవితాలు, కుటుంబాలు ఈరోజు ఆనందమయం కావాలి. అందుకే వారిని ప్రభుత్వం కంటికి రెప్పలా కాపాడాలి. ఈ విషయాన్ని ఈరోజు నేను చెప్పడం లేదు. ప్రాచీన కవి భర్తృహరి సుభాషితాలలో ఒకదాన్ని మీద్వారా చెప్పదలుచుకున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మీరు దిగజార్చారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను తిరిగి పునర్నిర్మాణం చేసే ప్రయత్నంలో శ్రీకారం చుడుతున్న ప్రయత్నంలో ఈ ప్రభుత్వం మాటను కూడా వినే ఓపిక లేకపోతే ఎలా? ఈ భర్తృహరి సుభాషితాన్ని మాత్రం వాళ్లకు ఖచ్చితంగా చెప్పితీరాలి. మధ్యమధ్యలో వాళ్లు ఈవిధంగా డిస్టర్బ్ చేయడం సబబు కాదు. ఈనాడు పరిస్థితుల్లో భర్తృహరి సుభాషితాలలో ఒకదాన్ని మీముందు చెప్పదలుచుకున్నాను. '' ధరణి ధేనువు పితుకంగ తలచితేని జనుల పోషింపుము అధిక వర్షములమాడ్చి, జనులు పోషింపబడుచుండ జగతి కల్పలత తెరగున సకల ఫలంబొలుసుగు '' . అంటే అధ్యక్షా, భూమి అనే ఆవు నుంచి సంపదలు పొందాలంటే ఆవు దూడను పోషించిన విధంగా ప్రజలను అంటే రైతులను పోషింపుము, అలా చేస్తే భూమి కల్పతరువై సకల సౌభాగ్యాలను ఈ రాష్ట్ర ప్రజలకు అందిస్తుందని చెప్పి సుభాషితాలలో ఆనాడే చెప్పడం జరిగింది. మరి ఈ ఆవు దూడ, ఈ సుభాషితాల స్ఫూర్తితో గతంలో ఇందిరమ్మ రాజ్యం తీసుకరావడానికి, శ్రీమతి ఇందిరాగాంధీగారు ప్రధాని కావడానికి, ఆవు దూడ గుర్తును ఎన్నికల గుర్తుగా ఎంచుకోవడం , ఈరోజు హస్తం గుర్తుతో ఇందిరమ్మ రాజ్యంలో రైతు రాజ్యాన్ని ఈ రాష్ట్ర ప్రజలు తీసుకొచ్చారని చెప్పడంలో మేము ఏమాత్రం వెనక్కి పోవడానికి సిద్ధంగా లేము. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు, ఆర్థిక శాఖామాత్యులు పెద్దలు రోశయ్య గారు గాని, అదే విధంగా పొన్నాల లక్ష్మయ్య గారు గాని, మారెప్ప గారు గాని, చంద్రశేఖర్ గారు గాని వీళ్లంతా ఈరోజు సాగునీటికి సంబంధించి ఎంతో పెద్ద ప్రయత్నం చేశారు. వీరు చేసిన ప్రయత్నాలు ఈవేళ సాగునీటి రంగం అభివృద్ధి చెందడానికి నాంది అని మనవి చేస్తున్నాను. ఇప్పుడే పెద్దలు రత్నాకర్‌రావుగారు చెబుతున్నారు . నిన్న ఎల్లంపల్లి ప్రాజెక్టుకు సంబంధించి ముఖ్యమంత్రిగారు రూ. 950 కోట్లు మంజూరు చేశారని చెప్పారు. ఇంత పెద్ద ఎత్తున సాగునీటి రంగానికి రాష్ట్ర ముఖ్యమంత్రిగారు శ్రీకారం చుడితే దాన్ని అభినందించేది పోయి దాన్ని కూడా విమర్శించే స్థాయికి ఈనాడు ప్రతిపక్షాలు దిగజారాయంటే, వాళ్లను చూస్తే బాధ కలుగుతోంది అధ్యక్షా .

అధ్యక్షా, ఇరిగేషన్‌కు సంబంధించి మానవతా దృక్పథంతో చూసినపుడు ఒక విషయం మీముందు చెప్పాలి. Budget is not managing wealth. This budget is managing proverty. ఛిన్నాభిన్నమైన గ్రామీణ ఆర్థిక వ్యవస్థను సరైన గాడిలో

పెట్టడానికి , పేదరికాన్ని పారద్రోలి పేదలను అభివృద్ధిపరచి వారిని పైకి తీసుకరావడానికి చేసే ప్రయత్నమే ఈరోజు బడ్జెటు సమర్ప ణలో జరిగిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, మేము మాట్లాడుతున్నపుడు 15 నిమిషాలకు, 20 నిమిషాలకు ఒకసారి గంట కొడ తారు, వాళ్లేమో గంటలు గంటలు మాట్లాడతారు. అధ్యక్షా, వాళ్లు చూడు ఎలా మాట్లాడుతున్నారో? వెళ్లిపొమ్మంటే వెళ్లిపోతాం, కావాలంటే వాకౌట్ చేసి వెళతాం .

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, మీద్వారా ఈరోజు ఇరిగేషన్ పద్దులకు సంబంధించినటువంటి విషయాలను సవివరంగా ప్రభుత్వానికి నా తరపున విజ్ఞప్తి చేయడం జరిగింది.

అదే విధంగా ఈరోజు రోడ్లు, భవనాలకు సంబంధించిన పద్దులు మన ముందున్నాయి. రోడ్లు, భవనాల శాఖా మా త్యులు ఆయన యొక్క డిమాండ్లను ఈరోజు మనముందు ఉంచడం జరిగింది. దాన్ని నేను పూర్తిగా సమర్థిస్తూ కొన్ని సూచన లను మాత్రం తమరి ద్వారా రోడ్లు, భవనాల శాఖా మాత్యులకు చెప్పవలసిన అవసరం వున్నది. ఈవేళ రోడ్ల మీద అంటే నేషనల్ హైవేస్ మీద గాని, స్టేట్ హైవేస్ మీద గాని టోల్ గేట్లున్నాయి. ఈ టోల్ గేట్ల వల్ల ప్రభుత్వానికి ఎంత లాభం వస్తుందో నాకైతే తెలి యదు గాని అక్కడ వున్న ప్రైవేటు వ్యక్తులు, అక్కడ వున్నటువంటి మాఫియా గ్యాంగులు దీన్ని ఉపయోగించుకుని కోట్ల రూపా యలు దండుకుంటున్నారన్న మాట వాస్తవం . ఈ టోల్ గేట్ వ్యవస్థలో National Highway Authority of India కు వెళ్లిన నాలుగు లైన్ల రోడ్లను తీసేస్తే, మిగతా స్టేట్ హైవేస్‌లో గాని, ఎన్.హెచ్.లోగాని వున్నటువంటి టోల్‌గేట్ల ద్వారా సంవత్సరానికి, నాకు తెలిసి రూ. 50 కోట్ల రాబడి రావలసి వుంటే మనకు ఈరోజు రూ. 14కోట్లు కూడా రావడం లేదు. మిగతా రూ. 36కోట్లు ఎవరి జేబుల్లోకి పోతోంది? ఎవరు దాన్ని ఉపయోగించుకుంటున్నారు? పోనీ, వాహనదారులకు, యాత్రికులకు అదేమైనా చెందు తోందా అంటే అదీ లేదు . వాళ్ల ముక్కు పిండి వసూలు చేస్తున్నారు ఈ టోల్ గేట్ల దగ్గర . ఆ నిధులు ప్రభుత్వానికి చేరడం లేదు. ప్రజలకు చెందవలసిన డబ్బు వారికి చెందకుండా పోతోందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ టోల్ గేట్ వ్యవ స్థను రద్దు చేస్తారా? లేకపోతే సరైన గాడిలో పెట్టి ప్రభుత్వానికి రావలసిన నిధులు పూర్తి స్థాయిలో తీసుకరావడానికి ప్రయత్నం చేస్తారా? ఆ విధంగా ప్రయత్నం చేయవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. గతంలో రూ. 1800 కోట్ల ప్రపంచ బ్యాంకు నిధులతో 1400 కిలోమీటర్ల రోడ్లను పూర్తి స్థాయిలో పునర్నిర్మాణం చేస్తున్నామని, ఇంకా పెద్ద ఎత్తున మంచి రోడ్లు, రహదారులు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. రూ. 1800 కోట్లలో కన్‌సల్టెంట్స్ కు ఎంత చెల్లించారు, అడ్వయిజర్స్‌కు ఎంత చెల్లించారు? కొన్ని వందల కోట్లు పే చేశారు. ప్రపంచ బ్యాంకు నుంచి తెచ్చిన అప్పుల్లో కన్‌సల్టెంట్స్, అడ్వయిజర్స్ పేరుతో కొన్ని వందల కోట్లను దుర్వినియోగం చేశారు.
సా.5.40

నకిరేకల్–అద్దంకి రోడ్డు విషయానికొస్తే గత సంవత్సరం పెద్దలు పురుషోత్తమరెడ్డిగారు ఇదే సభలో మాట్లాడారు.

డా. ఎన్. జనార్దనరెడ్డి: కాంట్రాక్టర్లు మీవారే. కాంట్రాక్టర్లు సుబ్బరామిరెడ్డి, రాజమోహనరెడ్డిలు.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి: కాంట్రాక్టర్స్ ఎవరైనప్పటికీ వారు ఏ ప్రభుత్వంలో చేశారనేది నేను చెబితే మీరు జవాబు చెప్పలేరు. అంత దూరం పోవలసిన అవసరం లేదు. కాంట్రాక్టర్స్ ఎవరైనప్పటికీ సరైన చర్య తీసుకోవాలి. రూ. 1800 కోట్లతో చేపట్టిన ఈ రోడ్ల పునర్నిర్మాణం పూర్తి అస్తవ్యస్తంగా మారినది. సరైన ఫలితాలు ప్రజలకు అందలేదు. లక్ష్యాలను సాధించలేకపోయారనే విషయం గత ప్రభుత్వం గుర్తుచేసుకోవాలి. ఆర్ అండ్ బి మినిష్టర్‌గారికి మనవిచేసేదేమంటే

ప్రపంచబ్యాంక్‌నుండి తెచ్చిన ఈ నిధులన్నీ సక్రమమైన రీతిలో ఖర్చుచేయండి. రహదారులను సరైన స్థాయికి తీసుకురండి. కన్సల్టెంట్స్ పేరుతో దుర్వినియోగాన్ని మీరైనా ఆపండి. పునరాలోచన చేయండని మనవిచేస్తున్నాను. ప్రైవేటు వ్యక్తుల భాగస్వామ్యంతో బి.ఓ.టి. స్కీమ్‌క్రింద ఈనాడు 20, 30 సంవత్సరాలకు రహదారిలను లీజుకు ఇచ్చారు. అందులో ఏవిధంగా చేశారు? కనీసం సూపర్‌వైజ్ చేసే అధికారం కూడా రాష్ట్రప్రభుత్వానికి లేదు. ఎవరు ఎంత చెప్పి ఎంత కలెక్ట్ చేస్తున్నారో గత రాష్ట్రప్రభుత్వానికి అవసరం లేదు. అధికారులు చేతులు ముడుచుకుని వారు చేసే పనులు చూడటం తప్ప కనీసం మీరేమి చేస్తున్నారని అడిగే హక్కు కూడా రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగానికి లేదు. దానిని మనం సరిచేయాలి. అందుబాటులో ఉన్న ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకుని సరైన అవగాహనతో సమర్ధవంతమైన పద్ధతిలో బడ్జెట్ కేటాయింపులు చేయాలి. 20,000 కిలోమీటర్ల గ్రామీణ రహదారులు 1999లో రోడ్లు భవనాల శాఖకు అప్పగిస్తే గత మూడు సంవత్సరాలుగా ఒక్క రూపాయి నిధులు కూడా వాటికి వెచ్చించలేదు. 20,000 కిలోమీటర్లు ఆర్ అండ్ బికి ఇచ్చారు, ఏమి చేస్తున్నారు అని అడిగితే ఇదిగో చేస్తామని అన్నారు. నాలుగు సంవత్సరాలు గడచిపోయాయి. ఇప్పుడు మన ఆర్ అండ్ బి మినిస్టర్‌గారికి ఈ రోడ్లు ఇచ్చి ఏమి చేస్తారని అడిగే పరిస్థితి ఉంది. పంచాయితీరాజ్‌నుండి తీసుకున్న రోడ్లకు సరైన పద్ధతిలో నిధుల కేటాయింపు చేయండి. ఆ రోడ్లన్నీ పూర్తిగా నిర్మాణం చేయటానికి ప్రయత్నం చేయండని మనవిచేస్తున్నాను. కన్సల్టెంట్స్, ఫీజిబులిటీ స్టడీస్ మొదలైన వాటిపై ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్‌వారు చాలా లోతుగా ఆలోచన చేయాలి. వీటిలో ఎన్ని కుంభకోణాలు జరిగాయో, ఎన్ని నిధులు దుర్వినియోగం అయ్యాయో తెలుసుకునేందుకు విచారణకు ఆదేశించండి. జరిగిన లోటుపాట్లను సరిచేయండి. ప్రభుత్వ నిధులను కాపాడాలని ఆర్ అండ్ బి మినిస్టర్‌గారికి మనవిచేస్తున్నాను. ఇరిగేషన్‌శాఖపై మాట్లాడేప్పుడు చెప్పాను. సి-1 ఇండియాకు .24% ఇస్తున్నారు. ఇదే సంస్థ ఆర్ అండ్ బికి కూడా పాకింది. ఈ సంస్థ ఇక్కడకు కూడా వచ్చింది. ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ విధానంలో భాగంగా ఇన్ని వేల కోట్ల రూపాయల నిధులను ఒకే సంస్థకు ఇవ్వటంలో ఆంతర్యం ఏమిటి? ఇన్ని వందల కోట్ల రూపాయలను ఒక్క సంస్థకే అప్పగిస్తూ గత ప్రభుత్వం చేసిన పొరపాట్లను మీరు మరలా చేయకండి. దీనిని సరిచేయండి. ఈ సి-1 ఇండియా సంస్థగురించి ఆలోచన చేయండి. దానికి ఇస్తున్న .24% తగ్గించటానికి వీలుతుందేమో ఆలోచించండి. దానికి నిధుల కేటాయింపులో ఏమైనా పొరపాట్లు జరిగాయేమో పరిశీలించండి. ఎందువలన ఆ సంస్థకు ఇవ్వవలసి వచ్చిందో లోతుగా అధ్యయనం చేయండి.

ఆఖరుగా ఎనర్జీగురించి ఒక్క విషయం చెప్పాలి. దీనిపై పెద్దగా చెప్పవలసిన పనిలేదు. ఇప్పటికే చాలాసార్లు ఈ సభలో పవర్‌గురించి, పవర్ టారిఫ్‌గురించి, పేవర్‌గురించి, ఫ్రీ పవర్‌గురించి చర్చలు జరిగాయి. గతంలో మేము కూడా చర్చలు చేశాము. మేము కూడా లాఠీదెబ్బలు తిన్నాము. వారు ఈ ప్రక్కన ఉన్నప్పుడు పోలీసులు లాఠీలతో మా వీపులు పగలగొట్టిన సందర్భాలు ఉన్నాయి. ఆ బాధలన్నీ దృష్టిలో పెట్టుకుని, ఆ బాధలన్నీ ఒక్కసారి గుర్తుచేసుకుని రాబోయే రోజుల్లో ఈ రాష్ట్రంలో ఉన్న పేద రైతాంగానికి ఉచిత విద్యుత్ ఇవ్వాలనే నినాదానికి కట్టుబడి డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రి కాగానే రూ.1200 కోట్ల పేవర్ ఇచ్చాంపు. రైతులకు గతంలో ఉన్న ఋణాలను మాఫీ చేశారు. ఈ రాష్ట్రం మీద రూ.460 కోట్లు భారం పడుతున్నప్పటికీ ఉచిత విద్యుత్‌ను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారికి దక్కుతుంది. ఇంత పెద్దయెత్తున రైతాంగానికి, వ్యవసాయ రంగానికి సహకారం అందించటానికి ప్రయత్నం చేస్తున్న ఈ రాష్ట్రప్రభుత్వానికి మీరు మద్ధతు తెలపాల్సిందిపోయి, అభినందించాల్సిందిపోయి ఒక సభ్యుడు మాట్లాడుతున్నప్పుడు వినే ఓపిక కూడా లేకుండా వాటిపై విమర్శలు చేస్తూ, అవహేళన చేస్తూ ఉండటం ఈ రాష్ట్ర ప్రజానీకం అంతా డైరెక్ట్ లైవ్ టెలికాస్ట్‌లో మిమ్మల్ని చూస్తున్నారు. ఈ రాష్ట్ర ప్రజలందరూ, రైతాంగమంతా చూస్తున్నారు. ఏవిధంగా నవ్వుకుంటున్నారో, ఏవిధంగా అవహేళన చేస్తున్నారో చూసిన ఈ రాష్ట్ర రైతాంగం మీ మీద సరైన ఆలోచన చేసి కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారు. ఆవిధంగా గత ప్రభుత్వానికి గుణపాఠం చెప్పారు. ఈ రాష్ట్ర ప్రజలు మీకు బుద్ధి చెప్పారు. ఇకనైనా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతు తెలపండి. ఈ బడ్జెట్‌పై మీరు కూడా సహకరించండి. 5 సంవత్సరాలలో 26 ప్రాజెక్ట్‌లు పూర్తిచేయటానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకుపోతోంది, పోవాలి. అందుకు సంబంధించిన అన్ని వనరులను సమకూర్చుకోవాలని ఇరిగేషన్‌శాఖ మంత్రిగారిని, ఆర్ అండ్ బి మంత్రిగారిని,

ఎనర్జీ మంత్రిగారిని అందరినీ కోరుకుంటూ ఎంతో సమయం నాకు కేటాయించి మాట్లాడటానికి అవకాశం కల్పించిన సభాపతిగారికి, అదేవిధంగా సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీమతి ఎమ్. పద్మాదేవేందర్: అధ్యక్షా, నాకు మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ముందుగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: నువ్వు గంటసేపు మాట్లాడమ్మా.

శ్రీమతి ఎమ్. పద్మాదేవేందర్: మీరు చేసిన తప్పులు చెప్పటానికి గంటసేపు కూడా సరిపోదు. 2004-05 సంవత్సరానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక ఆదాయ పట్టికను పూర్తిగా బలపరుస్తున్నాను. గతి తప్పిన వ్యవస్థను బాగుపరచుకోవటం, ఎక్కడెక్కడ లోపాలు ఉన్నాయో వాటిని సరిచేసుకోవటం, జనహితానికి అవసరమైన సహాయం అందిస్తూ, లోపాలను సరిదిద్దుకుంటూపోవటం విద్యుత్ సంస్కరణల లక్ష్యం. విద్యుచ్ఛక్తి రంగానికి సంబంధించినంతవరకు రాష్ట్రంలో అమలవుతున్న సంస్కరణలు గత ప్రభుత్వం చేసిన విధానాలవల్ల గతితప్పిపోవటం జరిగింది. రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలు ఎవరికీ అంతుపట్టని రీతిలో తయారయ్యాయి. విద్యుత్‌రంగ సంస్థలో ఉన్న అధికారులకే గత ప్రభుత్వం చేసిన విధానాలు ఏవిధంగా ఉన్నాయో అంతుపట్టని రీతిలో తయారయ్యాయి. ఈ విద్యుత్‌రంగం మీద గత ప్రభుత్వ విధానాలు ఏమిటి, వాటిపై ప్రభుత్వ వైఖరి ఏమిటి అనేది కూడా అర్థంకాని పరిస్థితులలో సంస్కరణలు ఉన్నాయి. అంతలోనే పుణ్యకాలం గడచిపోయింది.

ఈ సంస్కరణలనుండి బయటపడదామన్నా బయటపడలేని పరిస్థితిలో మనం ఇప్పుడు ఉన్నాము. ఈ సందర్భంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటం జరిగింది. ఈ సంస్కరణలవల్ల మన పరిస్థితి ముందు చూస్తే గొయ్యి, వెనుక చూస్తే నుయ్యి అన్న పరిస్థితి ఈ సంస్కరణలవల్ల వచ్చింది. ఈ పరిస్థితినుండి మనం బయటపడలేము. బూజుపట్టిన వాటిని దులిపేసి సంస్కరించవలసిన అవసరం ఇప్పుడు ఉన్నది. తాకట్లు పెట్టి తమాషా చూసే విధానంలో ప్రతిపక్షంవారు ఎదురుచూస్తున్నారు. వారు ఎంత నాశనం చేయాలో అంత నాశనం చేసి, ఏమి చేస్తారో చూస్తామని ప్రభుత్వానికి వారు ఇప్పుడు సవాళ్లు విసురుతున్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ విద్యుత్ రంగం మీద ఆధారపడి ఉంది. కాబట్టి క్లిష్టత కలిగిన దీనిపై ప్రత్యేకంగా దృష్టిపెట్టి, సునిశిత దృష్టితో పరిశీలనచేసి సంస్కరణలను చేపట్టవలసిన అవసరం ఉన్నది. ఆ దిశలో ప్రభుత్వం కూడా ముందుకు అడుగులు వేస్తుంది.

సా 5.50

అధ్యక్షా, ఈ నేపథ్యంలో 1998వ సంవత్సరంలో విద్యుత్ సంస్కరణల చట్టమును తీసుకువచ్చారు.అది ఆ్క్‌ఉఋ ద్వారా పూర్తిగా భ్రష్టుపట్టి పోయింది. ఎందుకంటే రాజకీయాల ప్రమేయం వలన లైసెన్స్‌లు ఇవ్వడం వలన కాని, విద్యుత్ ఛార్జీలను పెంచడం వలన కాని అది పోయింది. దీని ద్వారా ఇష్టం వచ్చినట్లుగా రేట్లు పెంచి గృహ వినియోగదారుల మీద అధిక భారం మోపారు. ప్రైవేటు రంగానికి విద్యుత్ ఎంత ఖర్చు అవుతుందో లెక్కలు లేక తికమక వలన గృహ వినియోగదారుల మీద అడిషనల్ భారం వేసి వినియోగదారుల మీద మొత్తం భారాన్ని వేశారు. విద్యుత్ చౌర్యంలో యల్.టి. రంగములోనే ఎక్కువ చౌర్యం జరుగుతుందని చెప్పారు. యల్.టి. రంగములో 90 శాతం విద్యుత్ చౌర్యం జరుగుతుందని చెప్పారు. 90 శాతం చౌర్యంలో కూడా 30 శాతం గృహ వినియోగదారుల రంగములోనే జరుగుతుందనే మాటను అధికారులు చెప్పడం జరిగింది. ఈ 30 శాతం చౌర్యం గృహ వినియోగ రంగములోనే వున్నదనడం చాలా అశాస్త్రీయం. ఎందుకంటే ట్రాన్స్‌కో అధికారుల వల్ల, వారి అసమర్థత, అవినీతి వల్ల చౌర్యం జరుగుతుంది. ఆ చౌర్యాన్ని అరికట్టలేకపోవడం వారి యొక్క లోపాన్ని గృహ వినియోగదారుల మీద వేయడం అన్యాయం.

అదే విధంగా నిరంతర విద్యుత్ కోత అనుభవిస్తున్నప్పుడు పీక్ లోడ్ పేరుతో విద్యుత్ కంపెనీ భారాన్ని గృహ రంగం పైన మోపారు. ఇందులో సగం మేరకు జల విద్యుత్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఈ జల విద్యుత్ కేంద్రాల ద్వారానే గృహ వినియోగదారులు విద్యుత్‌ను వినియోగించుకుంటే చౌకగా వస్తాయి. వాటిని గృహ వినియోగదారులకు వినియోగించకుండా గ్యాస్ ఆధారంతో, ఇంధనాలతో నడిచే ఉష్ణ విద్యుత్ కేంద్రాల ద్వారా గృహాలకు వినియోగిస్తున్నారు. దాని ద్వారా ఖర్చు ఎక్కువ అవుతుంది. గృహ వినియోగదారుల మీద ఎక్కువ భారం పడుతుంది. రూ 4.95 పైసలు భారం పడుతుంది. అందుకని నేను ఈ ప్రభుత్వానికి మీద్వారా విజ్ఞప్తి చేసేదేమిటంటే ఈ గృహ వినియోగదారులకు జల విద్యుత్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ చౌకగా వస్తుంది కాబట్టి దానిని గృహ వినియోగదారులకు వినియోగించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఎంతసేపటికి గత ప్రభుత్వం ఛార్జీలు పెంచడం ద్వారా, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు, ప్రైవేటు కేంద్రాలకు సబ్సిడీ ఇవ్వడం ద్వారానే వ్యయాన్ని అరికట్టాలని చూసింది తప్ప సాంకేతిక నష్టాలను, విద్యుత్ చౌర్యమును అరికట్టకుండా వాటికి వాణిజ్య నష్టాలని వాళ్లు ముద్దు పేరు పెట్టుకున్నారు. వాటిని పూడ్చడం కాని, అరికట్టడం కాని గత ప్రభుత్వం చేయలేక పోయింది. ఈ రెండు విధానాల వల్ల, సబ్సిడీ ఇవ్వడం వలన, ఛార్జీలు పెంచడం వలన నష్టపోయింది. గృహ వినియోగదారుల మీద అధిక భారం పడింది. విద్యుత్ సంక్షోభాన్ని చిత్తశుద్ధితో పరిష్కరించాలంటే నిర్వహణా సామర్థ్యాన్ని పెంచాలి. అవినీతిని అరికట్టి అనవసర వ్యయాన్ని తగ్గించాలి. ఎక్కడయితే సాంకేతికంగా నష్టం జరుగుతుందో ఆ విధానాన్ని, చౌర్యాన్ని అరికట్టవలసిన అవసరముంది.

ప్రస్తుతం ట్రాన్స్‌కో కేవలం 41 శాతం విద్యుత్ మాత్రమే మీటర్లు లెక్కగట్టి బిల్లులు వేయడం చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్స్ కాని, డిస్ట్రిబ్యూషన్ కాని, పంపిణీ కాని, సరఫరాలో కాని, నష్టాలు కాని, దొంగతనాలు కాని, వినియోగం ఇవన్నీ కాకిలెక్కలే. 40 శాతం మాత్రమే బిల్లులు తయారవుతున్నాయి. మిగతా 60 శాతం చౌర్యం జరుగుతుంది. లేకుంటే వాణజ్య నష్టం, సాంకేతిక నష్టం జరుగుతుందని చెప్పి కాకి లెక్కలు చూపించడం జరుగుతుంది. దీనిని పెంచవలసిన అవసరముంది. 41 శాతం నుండి 51 శాతానికి పెంచమని ట్రాన్స్‌కో అధికారులకు విన్నవిస్తే వారి దగ్గర సిబ్బంది, వనరులు వున్నప్పటికీ ఆ చౌర్యాన్ని అరికట్టలేకపోయారు. వాణిజ్య నష్టాన్ని పూడ్చలేకపోయారు. చేతులు ఎత్తేశారు. క్రమంగా ఈ బిల్లింగ్‌ను 60 శాతానికి పెంచినచో ఈ సంక్షోభం నుండి మనం బయటపడగలమని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. మీటర్లు చూస్తుంటే విద్యుత్ వినియోగదారుల ద్వారా 40 శాతం బిల్లులు తయారవుతున్నాయని చెప్పడం జరిగింది. ఏమి జరుగుతుందంటే విద్యుత్ కేంద్రాల ద్వారా కొన్న ఐదు యూనిట్స్‌లో రెండింటికి మాత్రమే బిల్లులు తయారవుతున్నాయి. మూడు శాతం వాటికి బిల్లులు లేకుండా నష్టపోతున్నాము కాబట్టి ఈ నష్టాలను పూడ్చవలసిన అవసరముంది. ఒక్క శాతం విద్యుత్‌ను కోల్పోతే వచ్చే నష్టం 100 కోట్ల రూపాయల వరకు వుంటుంది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం పుణ్యమా అని లాభాల బాటలో నడుస్తున్న విద్యుత్ బోర్డు వేలాది కోట్ల రూపాయల నష్టాలకు వచ్చింది. ఈ విధానాలను మనం క్రమబద్ధీకరించవలసిన అవసరం వుంది. కరెంటు తీగను ముట్టుకుంటే షాక్ కొడుతుందో, లేదో భగవంతుడికెరుక, బిల్లులు చూస్తే మాత్రం షాక్ కొట్టే విధంగా వస్తున్నాయి. అది కూడా హై టెన్షన్ వైరు ముట్టుకున్నట్లుంది.

గతంలో రాష్ట్ర విద్యుత్ అవసరాల కోసం ప్రైవేటు కంపెనీలను ఆధారం చేసుకున్నాము. అధ్యక్షా, ఈ సందర్భంలో నాకొక విషయం గుర్తుకు వస్తుంది. గతంలో దూరదర్శన్‌లో 'ముంగేరిలాల్ కా హసీన్ సప్నే' అనే పేరుగల ఒక సీరియల్ వచ్చింది. దానిలో ముంగేరిలాల్ అనే పేరుగల వ్యక్తి పగటి కలలు కంటూ వుంటాడు. ఈ పగటి కలలు కంటూ ఒకసారి అతనికి విసుగు పుడుతుంది. ఈ పగటి కలలను నిజం చేసుకుందామని ఒక స్వామీజీ దగ్గరకు వెళ్లాడు. స్వామీజీ, స్వామీజీ నేను పగటి కలలు కంటూ వున్నాను. అట్లా కాకుండా నాకు ఒక కోర్కె వుంది, దానిని మీరు తీర్చాలి అని అడిగాడు. ఏమి కోర్కె వుందని స్వామీజీ అడిగితే నాకు ఏమీ చేతకాదు, నేను ఏమీ చెయ్యలేను, పెట్టుబడి పెట్టలేను గాని సంవత్సరానికి నాకు 100 కోట్ల రూపాయలు కావాలని ముంగేరిలాల్ ఆ స్వామీజీని కోరాడు. స్వామీజి తపశ్శక్తి అంతా ఉపయోగించి ఉపాయం చెప్పమని అడిగితే దీనికి పెద్ద తపశ్శక్తి ఉపయోగించి

చెప్పాలా, ఇది చాలా సులభం. తప్పకుండా నీ కోర్కె నెరవేరుతుంది. దానికి గాను నీవు ఒక పని చేయాలని స్వామీజి ముంగేరిలాల్‌తో అన్నాడు. ఆంధ్ర రాష్ట్రంలో తెలుగు దేశం ప్రభుత్వం వుంది. నీవు అక్కడకు వెళ్లి ఏమీ చెయ్యనవసరం లేదు. నువ్వు వెళ్లి వాళ్లను కలిసి ప్రైవేటు రంగములో విద్యుత్ ప్రాజెక్టును నెలకొల్పాలని చెప్పు. మిగతా సంగతి వాళ్లు చూసుకుంటారు. వాళ్లే అధిక మొత్తంలో అంచనాలు తయారుచేసి ఇస్తారు. ఆర్థిక సంస్థల లోన్ ద్వారా నీకు పెట్టుబడి పెడతారు. ఆ రుణాలను కూడా వాళ్లే ఇప్పిస్తారు. రుణాలకు వడ్డీలు కూడా వాళ్లే కడతారు. అదే విధంగా ఉత్పత్తి అయిన కరెంటును కూడా అధిక రేటుకు వాళ్లే కొంటారు. చివరిగా ఇంకొకటేమిటంటే బాగా పని చేశావంటూ సంవత్సరంలో కోట్ల రూపాయల ప్రోత్సాహకాలు కూడా ఇస్తారు. కాబట్టి ముంగేరిలాల్ నీవు ఆ ప్రభుత్వం దగ్గరకు వెళ్ళు, నీకు కావలసిన విధంగా జరుగుతుంది అని స్వామీజి చెబుతాడు. కాబట్టి ప్రైవేటు విద్యుత్ ప్రాజెక్టులు కొన్ని ఈవిధంగా వున్నాయి. వాటిలో కొన్ని ఇక్కడ మెన్షన్ చేస్తున్నాను.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

అధ్యక్షా, పెద్దలు మధ్యలో డిస్టర్బ్ చేయకూడదు, మేము కొత్తవాళ్లము. 1993 తరువాత ప్రభుత్వం కొనుగోలు ఒప్పందాలు చేసుకుంది. ఈ ఒప్పందాల ప్రకారం ఈ నిర్మాణాలకు అయ్యే మూల పెట్టుబడిని ట్రాన్స్‌కోకు ఏటేటా నియమిత మొత్తాలను చెల్లించాలి. వీటిని ఫిక్స్‌డ్ కాస్ట్ అంటారు. ఈ విధంగా వడ్డీలను ట్రాన్స్‌కోకు చెల్లించాలి. ఇక్కడ జి.వి.కె. అనే 216 మెగావాట్స్ సామర్థ్యం గల ప్రాజెక్టు వుంది. ఈ ప్రాజెక్టు వ్యయం 816 కోట్లు కాగా ఇప్పటివరకు చెల్లించిన ఫిక్స్‌డ్ కాస్ట్ రేటు 1,540 కోట్లు. ఇంకా చెల్లించవలసినది 790 కోట్ల రూపాయలు. అంటే 816 కోట్లు వ్యయం కలిగిన ప్రాజెక్టుకు ఇప్పటికే వడ్డీల రూపంలో 1540 కోట్లు చెల్లించారు. ఇంకా 80,90 కోట్ల రూపాయలు చెల్లించాలి. ఒక్కసారి ఈ ప్రాజెక్టు వ్యవస్థ చూడండి.

అదే విధంగా స్పెక్ట్రమ్ ప్రాజెక్టు 208 మెగావాట్ల సామర్థ్యం గల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే కేంద్రం. ఇక్కడ ప్రాజెక్టు వ్యయం 748 కోట్లు కాగా ఇప్పటివరకు చెల్లించిన ఫిక్స్‌డ్ కాస్ట్ 1130 కోట్ల రూపాయలు, ఇంకా చెల్లించవలసిన మొత్తం 1020 కోట్ల రూపాయలు కాబట్టి దీనిని ఒకసారి గమనించండి.

అదే విధంగా ల్యాంకో, కొండపల్లి ప్రాజెక్టు. ఇది 351 మెగావాట్స్ సామర్థ్యం కలిగిన ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు వ్యయం 1380 కోట్లు, చెల్లించిన ఫిక్స్‌డ్ రేటు 1288 కోట్లు, ఇంకా చెల్లించవలసినది 2,256 కోట్ల రూపాయలు. ఆఖిఉఉ 220 మెగావాట్స్ సామర్థ్యం కలిగిన ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు వ్యయం 850 కోట్ల రూపాయలు. ఇప్పటివరకు చెల్లించినది 165 కోట్లు కాగా ఇంకా చెల్లించవలసినది 1650 కోట్ల రూపాయలు. ఇవి నాలుగు మాత్రమే దానిలో వున్నాయి. మిగతావి న్యాయంగా వున్నందున ఈ నాలుగు గురించి మాత్రమే చెప్పాను.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

ఆంధ్ర జ్యోతిలో సీరియల్ వస్తుంది చూడండి దయాకర్ రావు గారు. అధ్యక్షా, వాయిదాల పద్ధతిలో ఈ కంపెనీలకు తిరిగి చెల్లించేటప్పుడు మొత్తంలో అసలు తగ్గేటట్లు వుండాలి. యాక్చువల్‌గా కంపెనీలకు చెల్లించే ఫిక్స్‌డ్ రేటులో కూడా తగ్గాలి, కాకపోతే ఇక్కడ జరగదు. ౹౹౹అ గడువు ముగిసేవరకు కూడా మొదట్లో చెల్లించే మొత్తాన్నే చివరి వరకు కూడా చెల్లించవలసిన పరిస్థితి వుంది.

సా 6.00

అదే విధంగా అసలు ప్రాజెక్టు వ్యయం నిర్ణయించడంలోనూ గోలుమాలు ఉంది. కేంద్ర విద్యుత్తు సంస్థ fuel option for power generating committee చెప్పింది. ఈసంస్థే పెట్టుబడి వ్యయాన్ని దానిపై వడ్డీలను, రుణాలు నిర్వహణా ఖర్చులను ఇతర ఖర్చులను కలుపుకుని రేటు ఫిక్స్ చేస్తారు. యూనిట్ రేటు ఎంత ఉండవచ్చునో సిఫారసు చేసి ఆ రేటు 149 పైసలుగా నిర్ణయించారు. ఇందులో ఇంధన ఖర్చు 96 పైసలు యాడ్ అయి ఉంటుంది. గ్యాస్ ఆధారిత ప్రాజెక్టుల నుంచి రెండు రూపాయలకు మనము, ట్రాన్స్‌కో అధికారులు కొంటున్నాము. 149 పైసలకు వచ్చే యూనిట్ కాస్ట్ రెండు రూపాయలకు కొంటున్నాము. దాని ఫలితంగా వందల కోట్ల రూపాయలలో ఆదాయాన్ని అట్లాంటి ప్రాజెక్టులు పొందుతున్నాయి. ఆ ప్రాజెక్టులకు చెల్లిస్తున్నది అధికం అని రెగ్యులేటరీ కమిషన్ గుర్తించింది కానీ ఏమీ చేయలేకుండా ఉంది. మా తెలంగాణాలో ఒక సామెత చెబుతారు 'పోచమ్మ పొదుపు చేసింది మైసమ్మ మాయం చేసింది' అన్న విధంగా ప్రజలు చెమటోడ్చి, కష్టపడి బిల్లులు కట్టలేని పరిస్థితిల్లో ఉండి బిల్లులు కడుతుంటే ఆ బిల్లులు తీసుకువచ్చి ఈ ప్రాజెక్టులకు అప్పచెప్పి ప్రోత్సాహకాలు ఇచ్చి భ్రష్టు పట్టించి వారికి ఇచ్చేస్తున్నారు. చాలా అన్యాయంగా ఉంది విద్యుచ్ఛక్తి కొనుగోలు ఒప్పందాలు. చాలా సంవత్సరాలుగా విద్యుచ్ఛక్తి రంగంలో వనరులు కొరత ఉండడం వల్ల విద్యుత్తు ఉత్పత్తి చేసుకోలేని పరిస్థితులలో మనం ప్రైవేటు రంగాలకు సహకరించడం జరిగింది. దీనిలో రెండు అంశాలు ఉన్నాయి. నిజమైన అవసరాలతో పని లేకుండా లెక్కకు మించి అగ్రిమెంట్స్ చేసుకుని వచ్చే అయిదు సంవత్సరాలకు కూడా కొన్నారు. వాస్తవంగా ఆలోచిస్తే 2500 MW విద్యుచ్ఛక్తి మనకు అవసరం. కానీ వచ్చే 5 సంవత్సరాలకు కూడా అవసరం లేకున్నా 5600 MW లకు ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగింది. ఇంకో విషయం ఉంది. తక్కువ ధరకు వచ్చే ప్రాజెక్టులు మాత్రం మనం ప్రోత్సహించాలి. వెనుకబడిపోయే ప్రాజెక్టులకు మోక్షం కలగవు. అది దేవరహస్యం. కానీ ఖరీదైన ప్రాజెక్టులు చకచకా ముందుకు పోతున్నాయి. తక్కువ రేటుతో యూనిట్ విద్యుత్తు ఉత్పత్తి చేసే ఇచ్చే సంస్థలను పక్కకు పెట్టారు. గత ప్రభుత్వం తాలూకు నిదర్శనం ఇవన్ని.

అధ్యక్షా, ఒకసారి ప్రాజెక్టులను చూస్తే మనకు ఆశ్చర్యం కలుగుతుంది. ఒకే చోట ఉండి ఒకే ఇంధనాన్ని వాడే రెండు ప్రాజెక్టులలో పెట్టుబడుల వ్యత్యాసం. దాని ఫలితంగా కొంతమంది లాభం కోసం పెట్టుబడులు పెంచడం, కొన్ని ప్లేసెస్‌లో పెట్టుబడులను బట్టి రేటు నిర్ణయించారు. దాని ద్వారా పెట్టుబడుల అంచనాలను పెంచడం జరిగింది. ఇంధన విషయంలో సరైన అవగాహన లేక సరైన ప్రణాళిక లేక హేతుబద్ధత లేక ఒప్పందాలు చేసుకోవడం జరిగింది. నాఫ్తా ఆధారంగా వచ్చే ప్రాజెక్టులకు వీళ్లు ఒప్పందాలు జరుపుకున్నారు. అప్పుడు అనుమతి ఇచ్చారు. తీరా వచ్చేసరికి నాఫ్తా రేటు పెరిగింది. దీని ద్వారా విద్యుత్తు యూనిట్ రేటు పెరిగి అస్తవ్యస్తంగా తయారయింది. అందుకని ఈ ప్రభుత్వానికి విన్నవించేది గ్యాస్ ఆధారిత ప్రాజెక్టులకు ముందుగానే ప్రణాళికాబద్ధంగా చేసుకుని ఒప్పందాలు కుదుర్చుకోవలసిన అవసరం ఉంది. గత ప్రభుత్వం చేసుకున్న పిపిఏలను అన్నిటినీ సమీక్షించవలసిన అవసరం ఉంది.

శ్రీ కొత్తపల్లి సుబ్బారాయుడు(నరసాపూర్):- అధ్యక్షా,

శ్రీమతి ఎమ్. పద్మాదేవేందర్ రెడ్డి:- సర్. మధ్యలో ఇంటరప్షన్ వద్దు. కొత్త సభ్యులము. మీరు గతంలో మినిస్టర్‌గా ఉన్నారు. తరువాత మీరు చెప్పే బడ్జెటు సమీక్షలో, డిమాండ్స్‌లో మీరు చెప్పాలనుకున్న విషయాలను ప్రస్తావించండి.

ఛైర్మన్:- సుబ్బారాయుడు గారు మెంబర్స్ డిమాండ్స్ పైన మాట్లాడుతున్నప్పుడు క్లారిఫికేషన్స్ అవసరం లేదు. దయచేసి కూర్చోండి.

శ్రీ కొత్తపల్లి సుబ్బారాయుడు:- అధ్యక్షా, కొత్త మెంబర్ మాట్లాడుతున్నారు. డిస్టర్బ్ చేయకూడదనే హండ్రెడ్ పర్సెంట్ కూర్చున్నాము. కానీ ఒక్క చిన్న విషయం ఏమంటే ఆ సభ్యురాలికి చెబుతున్నాను. చాలా బాగా మాట్లాడారు. నేను ఎక్కడా

కలుగజేసుకోలేదు. కానీ నాఫ్తా ద్వారా పవర్ తయారుచేయడం మూలంగా చాలా ఎక్కువ రేట్లకు వెళ్లిపోవడం జరిగిందని వారు చెప్పడం జరిగింది. వారికి నేను తెలియజేస్తున్నాను. నాఫ్తా ద్వారా ఫస్ట్‌లో ప్రాజెక్టులకు మనం కుదుర్చుకున్న పిపిఏలలో డీవియేషన్ వచ్చిన మాట వాస్తవం. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎక్కువ కాస్ట్ ఉన్న దానిని దృష్టిలో పెట్టుకుని నాఫ్తా ద్వారా అయితే ట్యారిఫ్ ఎక్కువ అవుతుంది కనుక దానిని ఆలోచన చేసి ఆనాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు వాటిని అన్నిటినీ గ్యాస్‌కి మార్చారు అని గౌరవ సభ్యురాలికి తెలియజేస్తున్నాను. మన ఏ.పి లో నాఫ్తా ద్వారా వచ్చే ప్రాజెక్టు ఒక్కటి కూడా లేదు. నాఫ్తా ప్రాజెక్టులను గ్యాస్‌కు మార్చడం ద్వారా సంవత్సరానికి రు.2431 కోట్ల ఆదాయం వచ్చింది. టోటల్ ప్రాజెక్టుల ద్వారా చూసినట్లయితే రు.36,465 కోట్లు ఆదా చేశాము అని తెలియజేస్తున్నాను. నాఫ్తా ప్రాజెక్టులు ఏ.పి లో లేవు.

శ్రీమతి ఎమ్. పద్మాదేవేందర్ రెడ్డి:- అధ్యక్షా, ప్రభుత్వం కూడా ఈ పిపిఏలను సమీక్షించి సకాలంలో వాటిని రద్దు చేయడం మంచి నిర్ణయం. దాని ద్వారా ప్రభుత్వానికి రు.400 కోట్లు ఆదా అవుతుంది. జెన్‌కో కు అప్పచెప్పడం చాలా హర్షణీయం. విద్యుత్తు పంపిణీ ప్రైవేటు పరం చేయడం అన్నది తమ విధానం అని పౌరులకు గత ప్రభుత్వం సెలవిచ్చింది. మన వరకు విద్యుత్తు ప్రభుత్వ రంగంలో ఉన్నదా, ప్రైవేటు రంగంలో ఉన్నదా అన్నది అప్రస్తుతం. ప్రజలకు కావలసిన అవసరాల మేరకు పుష్కలంగా, నాణ్యమైన విద్యుత్తు, చౌకగా వారికి లభించడమే మన లక్ష్యం. అది ప్రైవేటు రంగంలో ఉందా, ప్రభుత్వ రంగంలో ఉందా అన్నది అప్రస్తుతం. పిల్లి ఏ రంగులో ఉంది అన్నది ముఖ్యం కాదు. రోజుకు ఎన్ని ఎలుకలు పట్టగలిగింది అన్నది ముఖ్యం. ప్రైవేటు, ప్రభుత్వ రంగం అని చూడకుండా ప్రజలకు మంచి విద్యుత్తు, నాణ్యమైన విద్యుత్తు చౌకగా ఇవ్వవలసిన అవసరం ఉంది. అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం 9 లేక 10 శాతం కరెంటు పంపిణీలో నష్టం ఉండవచ్చు. కాని దాదాపు 14 శాతం చౌర్యం ద్వారా 18 శాతం పైగా సాంకేతిక లోపాల వల్ల విద్యుత్తును నష్టపోతున్నాము. ఈ చౌర్యాన్ని అరికట్టడానికి కావలసింది రాజకీయ సంకల్పం, చట్టబద్ధమైన చర్యలు కావాలి. అవినీతిని సమర్థవంతంగా అణచివేసే శక్తి కావాలి. పంపిణీ వ్యవస్థలో సాంకేతికి నష్టాలు తగ్గించాలి. కొంతవరకు పెట్టుబడులు అవసరం. స్థానికంగా ప్రతి పల్లె పల్లెలో, వాడవాడలో సునిశితంగా దీనిని అధ్యయనం చేయవలసిన అవసరం ఉంది. నిజాయితీగా విద్యుత్తు పంపిణీ చౌర్యం అరికట్టాలంటే ట్రాన్స్‌ఫార్మర్స్ స్థాయిలో ఆలోచించవలసిన అవసరం ఉంది. ఒక చిన్న సూచన ప్రభుత్వానికి చేస్తున్నాను. 5 లేక 6 ట్రాన్స్‌ఫార్మర్స్ కలిపి వినియోగదారుల సంఘం ఏర్పాటు చేసి దాని నిర్వహణా బాధ్యతలను వారికి అప్పచెప్పాలి. ప్రతి ట్రాన్స్‌ఫార్మర్‌కి ఒక ఇన్‌పుట్ మీటర్‌ను కేటాయించాలి. ఈ ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో ఎంత విద్యుత్తు వినియోగించబడుతోందో, ఎంత చౌర్యానికి ఒడిగడుతున్నారో, ఎన్ని యూనిట్స్ వృథా అవుతున్నాయో, ఎన్ని యూనిట్స్ చౌర్యం అవుతున్నదో అన్నది స్పష్టత ఏర్పడుతుంది. ఈ నిరంతర నిఘా వల్ల రెగ్యులర్ కనెక్షన్స్ పెరుగుతాయి. అదే విధంగా బాధ్యత పెరుగుతుంది. విద్యుత్తు సద్వినియోగం అవుతుంది. బిల్లింగ్ రేటు పెరుగుతుంది. వారు సాధించే ప్రగతిలో కొంత శాతం వారికి ప్రోత్సాహకరంగా ఇస్తే పెద్ద నష్టం లేదు.

సా.6.10

అధ్యక్షా, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌లో సాంకేతిక లోపాలను అధిగమించవలసిన అవసరం ఉంది. ప్రతి రైతు కూడా తన మోటార్ వద్ద కపాసిటర్‌ను అమర్చవలసిన అవసరం ఉంది. అది కూడా ఐ.ఎస్.ఐ మార్కు గల కపాసిటర్‌ను అమర్చేలా చర్యలు తీసుకోవాలి. ఈ పరికరాలకు సబ్సిడీగా కానివ్వండి, రైతులు భరించే విధంగా ఉండేలా ప్రభుత్వం పరిశీలించాలని కోరుతున్నాను. దీని వల్ల ట్రాన్స్‌ఫార్మర్ల, సబ్‌స్టేషన్ల పై అధనపు భారం తగ్గుతుంది. అదే విధంగా విద్యుత్‌సరఫరాలో సింగిల్ ఫేస్, 2 ఫేస్, 3 ఫేస్ అనే విధానాలు అమలులో ఉన్నాయి. విద్యుత్‌సరఫరా నిలిపివేయడం వల్ల ముఖ్యంగా లంబాడితాండాలు పూర్తిగా అంధకారం అవుతున్నాయి. తద్వారా వాళ్లు ప్రమాదాలకు గురవుతున్నారు. గృహావసరాల దృష్ట్యా తక్షణమే ప్రత్యేక లైన్ల ద్వారా విద్యుదీకరణ లంబాడితాండాలలో చేపట్టవలసిన అవసరం ఉంది. సమస్త ప్రజానీకం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను అధిగమించడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలి. మోటార్స్ కాలిపోయి, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయి రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు కాబట్టి విద్యుత్ పంపిణీకి కొద్ది గంటలైనా నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని కోరుతున్నాను. జంట నగరాలకు 600

మె.వా విద్యుదవసరం ఉంది. దీని ఉత్పత్తి ఎక్కడినుండో చేసి ఇక్కడివరకు సరఫరా చేయడం వల్ల చాలా విద్యుత్ నష్టపోవడం జరుగుతుంది, చాలా విద్యుత్ వృధా అవుతుంది. గతంలో నగర శివారుల్లో ఒక గ్యాస్ ఆధారిత కేంద్రాలను నెలకొల్పుతామనే ప్రతిపాదన ఒకటి ఉంది. దానిని తక్షణమే అమలుచేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దీని ద్వారా నాణ్యమైన విద్యుత్‌ని చుట్టుప్రక్కల ఉన్న జిల్లాలకు, జంటనగరాలకు కూడా ఇవ్వొచ్చు. కాబట్టి దీనిని ప్రభుత్వం గుర్తించాలని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, కరువుకాటకాలతో రైతాంగం అల్లాడుతుంటే గత ప్రభుత్వం తత్కాల్ స్కీమ్ పేరుతో మరో గుదిబండను రైతులకు అంటగట్టింది. దీనిపై ప్రభుత్వ విధానాన్ని వెల్లడించవలసిన అవసరం ఉంది. లక్షల సంఖ్యలో కొత్త కనెక్షన్లను కోరుకుంటున్నారు. ఈ గృహావసరాల దృష్ట్యా కొత్త కనెక్షన్లు కోరుకున్న వారికి, వాణిజ్య వినియోగదారులకు స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలి. ఈ తత్కాల్ స్కీమ్‌లో చాలా గందరగోళం ఉంది. అదే విధంగా NPDCL ద్వారా తెలంగాణా జిల్లాలలో న్యూ కనెక్షన్లు రద్దు చేయడం జరిగింది. దీని మీద క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను. CPDCL ట్రాన్స్‌ఫార్మర్ల రిపేర్ సెంటర్లను కుదించివేస్తున్నారు. దీనిని ఆంధ్రప్రదేశ్ యూనిట్‌గా తీసుకొని చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ యూనిట్‌గా కాకుండా జిల్లాల వారీగా, మండలాల వారీగా, నియోజక వర్గాల వారీగా తీసుకోవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఆంధ్రా ప్రాంత రైతులకు, తెలంగాణా ప్రాంత రైతులకు తేడా ఉంది. ఒక జిల్లానే తీసుకుంటే ఆంధ్రా ప్రాంతంలో తక్కువ ట్రాన్స్‌ఫార్మర్లు ఉపయోగిస్తారు, తక్కువ ట్రాన్స్‌ఫార్మర్లు ఉంటాయి. తెలంగాణా ప్రాంతంలో అయితే అక్కడ ఒక జిల్లాకు ఉన్నంత ఇక్కడ ఒక నియోజక వర్గంలో అవసరం అవుతాయి. కాబట్టి ఈ ట్రాన్స్‌ఫార్మర్లు రిపేర్ చేయించుకోడానికి రిపేర్ సెంటర్స్ చాలా అవసరం అందువల్ల ఆంధ్ర ప్రాంతం యూనిట్‌గా తీసుకోకుండా జిల్లాలు యూనిట్‌గా తీసుకొని రైతాంగం పరిస్థితిని, ట్రాన్స్‌ఫార్మర్లను వినియోగం లోకి తీసుకొని దాని ప్రకారం రిపేర్ సెంటర్లను ఉంచవలసిన అవసరం ఉంది. కాబట్టి ఈ ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించవద్దని మనవి చేస్తున్నాను. అదే విధంగా మహబూబ్ నగర్ జిల్లాలో గతంలో చాలా ట్రాన్స్‌ఫార్మలు రైతులకు ఇచ్చానని, పంటలు ఎండిపోకుండా నష్టం జరగకుండా చేసానని మొన్న శుక్రవారం జనార్థన రెడ్డి గారు చెప్పడం జరిగింది. మొన్న అరుణ గారు 300 ట్రాన్స్‌ఫార్మర్లు రైతులు వారి స్వంత ఖర్చుతో పెట్టుకున్నారని చెప్పడం జరిగింది. వారిద్దరికి పొంతన లేదని మనవి చేస్తున్నాను. దానికిదీనికి కలవడం లేదు.

అధ్యక్షా, నాకు జనార్థన రెడ్డి గారిని చూస్తుంటే ఒకటి గుర్తు వస్తుంది. ఫైరోమీనియా అనే వ్యాధి ఒకటి ఉంది. ఈ వ్యాధి లక్షణాలు ఏమిటంటే ఎదుటి వాళ్లను చూస్తే వాడు నాశనం అయిపోవాలి, వాడి పంటలు పోవాలి అనే ఒక సాడిసం టైప్ అన్నమాట. ఎందుకు చెబుతున్నానంటే, గతంలో ఇదే సభలో వై. ఎస్. రాజశేఖర రెడ్డి గారిని పట్టుకొని ఇతనికి ఫైరోమీనియా వ్యాధి ఉంది, నేను డాక్టర్‌నే, ఆయనా డాక్టరే కాబట్టి నాకు తెలుసు కాబట్టి ఈ వ్యాధి ద్వారా సాడిజం లక్షణాలు ఉంటాయని చెప్పి వారు అనడం జరిగింది. ప్రజలకు ఎవరికి ఏ వ్యాధి ఉందో ప్రజలకు తెలుసు. ఆ వ్యాధి ముదిరిందని చెప్పి లక్షణాలు బయట పడ్డాయని ఆ పక్కన ఉండే వారిని ఈ పక్కకు పంపించారు. అదే రాజశేఖర రెడ్డి గారికి ఈ వ్యాధి లక్షణాలు లేవని రైతాంగం గురించి ఆలోచిస్తున్నారు కాబట్టి, ఉచిత కరెంట్ ఇచ్చారని ఇక్కడ నుండి అక్కడ కూర్చోబెట్టారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

డా.ఎన్.జనార్థన రెడ్డి: అధ్యక్షా, సోదరీమణి చాలా చక్కగా మాట్లాడుతున్నారు. ఈరోజు బడ్జెట్ మీద వారిని మాట్లాడమనండి. ఏ వ్యాధి ఎవరికుందో అందరికీ తెలుసు. ఈనాడు నేను ఒక్కటే చెబుతున్నాను. ఆంధ్ర రాష్ట్ర ప్రజలంతా ఆందోళనలో ఉన్నారని చెప్పారు. ఆల్మట్టి ఎత్తు పెంచాలో, తగ్గించాల్నో, ఉంచాలో
ఇప్పుడు చెప్పమనండి. టి.ఆర్.ఎస్ పార్టీకే ఆ వ్యాధి లక్షణాలు వచ్చాయి.

యం. పద్మాదేవేందర్ రెడ్డి: అధ్యక్షా, ఆ వ్యాధి గురించిన విషయం జనార్థన రెడ్డి గారు చెప్పిందే. నేనేమి కల్పించి చెప్పడం లేదు. 2002 మార్చి 26వ తేదీన స్వయంగా వారే చెప్పారు. నేను దానిని రిపీట్ చేసాను తప్ప, కల్పించి చెప్పడం లేదు. ఇంకొక విషయం ఏమిటంటే, నాగార్జున సాగర్ వద్ద 1980లోనే 7 రివర్సబుల్ టర్బన్‌లను సమకూర్చడం జరిగింది. కాని ఒక యూనిట్ విద్యుత్‌ని ఉత్పత్తి చేయడం లేదు. టెయిల్‌పాండ్ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే తప్ప వినియోగంలోకి తెచ్చుకోలేమని మనవి చేస్తున్నాను. కాబట్టి చౌకగా లభ్యమయ్యే జల విద్యుత్‌ని ఉత్పత్తి చేసుకోవడం కోసం, ఇది తక్కువ వ్యయంతో అయ్యేది కాబట్టి ఈ ప్రాజెక్టును తక్షణమే చేపట్టాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంకొక విషయం ఏమిటంటే, ప్రస్తుతం 42 వేల మిలియన్ మెగా యూనిట్లు ఉత్పత్తి అవుతున్నాయి. రాష్ట్ర అవసరాల దృష్ట్యా 29 వేల మిలియన్ యూనిట్లను వాడుకోవడం జరుగుతుంది. దాదాపుగా మూడు వేల మెగా యూనిట్లు మాత్రమే ఇతర రాష్ట్రాలకు వినియోగిస్తున్నాం అనుకంటే 10 వేల మిలియన్ యూనిట్లు ఎలా వినియోగిస్తామో లెక్కలు తేలాలి. రాష్ట్రపతి గారు ఇదే శాసనసభలో మొన్న ఉద్ఘాటించారు. సౌరశక్తి ద్వారా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ప్రారంభించే విషయాలను ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉందని మీ ద్వారా కోరుతున్నాను. అదే విధంగా చెత్త ద్వారా విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల విషయమై సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయి. ప్రతి పట్టణంలో ఇలాంటి ప్రాజెక్టును నెలకొల్పి చౌకగా విద్యుత్ ఉత్పత్తిని చేపట్టడమే కాకుండా పర్యావరణ సంరక్షణ చేయవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. ఇంకొక చిన్న విషయం ఏమిటంటే, తెలంగాణా వెనుకబడ్డ ప్రాంతం. తెలంగాణా రైతుల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. వేరే ప్రాంతానికి తెలంగాణా ప్రాంతానికి చూసుకుంటే రైతన్నలు ఎటూ పాలుపోని పరిస్థితులలో కొట్టుమిట్టాడుతున్నారు. ఎక్కువ శాతం విద్యుత్ రంగం, బోర్ల మీద ఆధారపడుతున్నారు. తెలంగాణా రైతాంగానికి దయచేసి ప్రత్యేక ప్యాకేజ్‌ని, 15 గంటల కరెంట్‌ని ఇవ్వాలని కోరుతున్నాను. ఎక్కువ ఏమి అడగడం లేదు. ఇప్పుడున్న పరిస్థితులలో ఉచిత కరెంట్ ఇచ్చే రాజశేఖర రెడ్డి గారు, వారికి అధనపు భారం కలగకుండా తెలంగాణా ప్రాంతంలో బోర్ల మీద ఆధారపడే వారి సంఖ్య ఎక్కువ కాబట్టి రైతులకు 15 గంటల కరెంటును ఇవ్వాలని అదే విధంగా లిఫ్ట్ ఇరిగేషన్‌లకు 20 గంటల కరెంట్‌అవసరం ఉంది. ఎక్కడైతే అవసరం అవుతుందో అక్కడ ఈ కరెంటును అందించవలసిందిగా కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

సా.6.20

శ్రీ జె. రంగారెడి: అధ్యక్షా, ఈ ఇంధనం విషయంలో రాష్ట్రప్రభుత్వం ఎన్నికల వాగ్ధానం చేసిన ప్రకారంగా రైతులకు ఉచిత కరెంట్ ఇవ్వాలనే నిర్ణయం తీసుకోడాన్ని మేము ఆహ్వానిస్తున్నాము, అభినందిస్తున్నాము. అలాగే, రైతులకు నాణ్యమైన కరెంటు సప్లై చేయవలసిన అవసరం ఉంది. ఇప్పుడు రైతులకు ఇస్తున్నటువంటి కరెంటు ఏ మాత్రం సరిపోవడం లేదు. ఎక్కువ గంటలు రైతులకు కరెంటు సప్లై చేయడానికి కావలసినటువంటి చర్యలు చేపట్టవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వం అనుసరించినటువంటి రైతు వ్యతిరేక విధానాలు ఈ ప్రభుత్వం అనుసరించవద్దని ప్రజలందరూ ఆశించడం జరుగుతుంది. గత ప్రభుత్వం కొన్ని ప్రైవేట్ కంపెనీలకు పెద్ద మొత్తంలో ఒప్పందాలు చేసుకోవడం వల్ల ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేయడం జరిగింది. పెద్ద పెద్ద కంపెనీలు అయినటువంటి స్పెక్ట్రమ్, బి.పి.ఎల్, జి.వి.కె, ల్యాన్కో తదితర పెద్ద పెద్ద కంపెనీలతలో గత ప్రభుత్వం ఒప్పందం చేసుకొని వాటి వద్ద నుండి కరెంటు ఖరీదు చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను. అంత పెద్ద మొత్తంలో వాళ్లకు డబ్బులు చెల్లించవలసిన అవసరం లేదు. ప్రభుత్వ ఖజానా ఖాళి అవుతుందని చెప్పి కాపు కూడా ఆనాడు తప్పు పట్టి గత ప్రభుత్వాన్ని కామెంట్ చేస్తూ మాట్లాడడం జరిగింది. కాపు తప్పు పట్టినా ఏ మాత్రం పట్టించుకోకుండా అదే రకంగా కంటిన్యూ చేయడం జరిగింది. గతంలో జరిగిన లోపాలు, అవకతవకలు మళ్లీ జరగకుండా ఈ ప్రభుత్వమైనా కనీసం రెవ్యూ చేసి సరి చేయవలసిన అవసరం ఉంది. గత ప్రభుత్వం చేసిన విధానాలే ఈ ప్రభుత్వం కూడా అమలుచేసుకుంటూ పోతే ఆ ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి తేడా ఉండదని మనవిచేస్తున్నాను. కాబట్టి రెవ్యూ చేసి, చర్చించి జరిగిన అవకతవకలను సరిచేసి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా కంట్రోల్ చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, గతంలో పెండింగ్‌లో ఉన్న స్కీమ్స్ కొన్ని ఉన్నాయి. గత ప్రభుత్వం రైతుల వద్ద నుండి పెద్ద మొత్తంలో ఈ స్కీములకు డబ్బును కట్టించుకోవడం జరిగింది. ఒకొక్కరి దగ్గర హెచ్.పికి 1300 రూపాయల చొప్పున రెండు లక్షల యాభై ఏడు వేల మంది రైతుల దగ్గర నుండి కొత్త కనెక్షన్ల కోసం డబ్బు కట్టించుకున్నారు. వాటినన్నింటిని రెగ్యులరైజ్ చేస్తామన్నారు. కాగితాల మీదనే రెగ్యులరైజ్‌చేస్తామని ప్రకటించడం జరిగింది. కాని ఇంతవరకు రెగ్యులరైజ్ చేయలేదు. రైతులకు కావలసిన మెటీరియల్, కండక్టర్, పోల్స్ సప్లై చేయకుండా పెండింగ్‌లో పెట్టారు. తత్కాల్ స్కీమ్‌లో రైతులు పెద్ద మొత్తంలో డబ్బు కట్టారు. ఆ స్కీమ్‌లో కట్టినటువంటి రైతులకు కావలసిన మెటీరియల్ సప్లై చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారు. ప్రతిరోజు ఆ రైతులు ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ చుట్టూ, అధికారుల చుట్టూ, ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు, ప్రజాప్రతినిధులకు అనేక సార్లు చెప్పుకోవడం జరిగింది. అయినప్పటికీ ఎవరూ పట్టించుకోలేదు. తత్కాల్ స్కీమ్‌లో ఎవరైతే డబ్బులు కట్టారో వాళ్లను పూర్తిగా రెగ్యులరైజ్ చేయమని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వాళ్లకు పంటలు పండిచుకోడానికి కావలసిన విధంగా మెటీరియల్ సప్లై చేసి ఆ రకంగా కరెంట్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఇప్పుడు ఇస్తున్న కరెంట్ వారికి ఏ మాత్రం సరిపోడం లేదు. కాబట్టి, ఎక్కువ గంటలు కరెంట్ సప్లై చేసి రైతులను ఆదుకోవలసిందిగా ఈ సంధర్భంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా పేద ప్రజలకు 30 యూనిట్ల లోపు వాడుకోడానికి ఉచితంగా కరెంట్ అందించడానికి అవసరం ఉంది. ఈనాడు పేద ప్రజలు బ్రతికే పరిస్థితులలో లేరు. కూలీ, నాలీ చేసుకొని వారు జీవనం సాగిస్తున్నారు. కాబట్టి ఈ పేద కుటుంబాలకు 30 యూనిట్ల లోపు కరెంటు వాడుకోడానికి ప్రభుత్వం ఈనాడు అవకాశం కల్పించాలని కోరుతున్నాను. పేద వర్గాలు కూడా ఆ రకమైన అవకాశం కల్పిస్తారని ఎదురు చూస్తున్నారు. ఈ విషయంలో సరైన నిర్ణయం తీసుకొని వాళ్లకు సహకరించాలని కోరుతున్నాను. అదే విధంగా కోస్తా తీర ప్రాంతంలో ఉన్నటువంటి చిన్న చిన్న రైతులు వెయ్యి మంది పంప్ సెట్లు ఏర్పాటుచేసుకొని, బోర్లు వేసుకొని ఉప్పు తయారుచేస్తున్నారు. ఉప్పు తయారు చేసే రైతులు వాళ్లు. ఆ రైతులను వ్యవసాయదారులుగా గుర్తించకుండా ఒక పరిశ్రమగా గుర్తించి వారి వద్ద నుండి కరెంట్ ఛార్జీలు వసూలు చేస్తున్నారు. దాని వల్ల ఆ రైతులు చాలా నష్టపోతున్నారు. వారు ప్రభుత్వానికి మెమోరాండం ఇచ్చి, వ్యవసాయ రైతులుగా గుర్తించాలని కోరారు. అట్లాగే పట్టణ ప్రాంతాలకు కరెంట్‌ని ఎక్కువగా సప్లై చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలకు పగలు కాని రాత్రి కాని కరెంట్ సప్లై తక్కువగా ఉంటుంది. దీని వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. వాళ్లకు అధనంగా కరెంట్ సప్లై చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ సబ్జెక్ట్. మూడు, నాలుగు శాఖలకు సంబంధించిన డిమాండ్స్ ఇవి. సంబంధిత మంత్రులు మాత్రం హౌస్‌లో కనిపించడం లేదు. ఉన్న మంత్రులు మేము చెప్పే విషయాలు నోట్ చేసుకోవడం లేదనిపిస్తుంది. డిమాండ్స్‌కి సంబంధించి గౌరవ మంత్రులను హౌస్‌లో ఉండేలా తమరు ఆదేశాలిచ్చి, నోట్ చేసుకునేలా చూడాలని కోరుతున్నాను. అదే విధంగా ప్రాజెక్టుల విషయానికొస్తే మన రాష్ట్రం ప్రతి సంవత్సరం కరువుకు గురవుతుందని ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. 2002-2003 సంవత్సరంలో 1041 మండలాలు కరువుకు గురయ్యాయి. 2002004 సంవత్సరంలో 451 మండలాలు కరువుకు గురయ్యాయి. కరువు నుండి బయట పడడానికి పరిష్కారం ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గత ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యం చేసిందని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలో చిన్న నదులైతే ఏమి, పెద్ద నదులైతే ఏమి మొత్తం నలభై జీవ నదులున్నాయి. కృష్ణా, గోదావరి పెద్ద నదులు మిగతావి చిన్న నదులుగా ప్రవహించడం జరుగుతుంది. ఈ నదులకు సంబంధించిన నీళ్లను ప్లాన్ ప్రకారం వాడుకోడానికి ఉపయోగించినట్లయితే కరువుకి గురి కాకుండా మన రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండి పంటలు పండడానికి అవకాశం ఉంటుంది. అది ఒక మార్గం. ఈ జలాలను ఏ విధంగా ఉపయోగించుకోవాలి, ఎక్కడెక్కడ ప్రాజెక్టులు కట్టుకోవాలి, పెండింగ్ ప్రాజెక్టులు ఏ విధంగా పూర్తి చేయాలని ప్రత్యేకంగా ఆలోచించాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రభుత్వం కూడా ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించింది. కాబట్టి ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలో 2780 టి.యం.సిల నీళ్లను వాడుకోడానికి హక్కు మనకుంది. గతంలో నిర్ణయించిన పెద్ద మనుషుల తీర్పు ప్రకారంగా 890 టి.యం.సిలు నీటిని మాత్రమే మనం ఉపయోగించుకోవడం జరిగింది. 790 టి.యం.సిల వాటర్ ప్రతిసంవత్సరం వృధా అయిపోయి సముద్రంలో క లవడం

జరుగుతుంది. ఇది చాలా అన్యాయం. ఈ నీళ్లను వాడుకోకపోతే చాలా నష్టం జరుగుతుంది. మన రాష్ట్రం క్రింది రాష్ట్రం కాబట్టి మిగిలిన జలాలన్నీ మనం వాడుకోడానికి అవసరం ఉంది. 20 సంవత్సరాలుగా చూస్తే కృష్ణా జలాలు ఒక మూడు సంవత్సరాల కాలం మినహాయిస్తే 1990-91 సంవత్సరంలో 760.61, 1991-92 సంవత్సరంలో 857.24, 1992-93 సంవత్సరంలో 357.9 టి.యంసిల కృష్ణా జలాలు వృధాగా సముద్రం పాలవుతున్నాయి.

సా . 6 . 30

గత మూడు సంవత్సరాల మినహాయింపులు ఉన్నా నీళ్ల పెద్ద మొత్తంలో సముద్రంలో కలవడం జరిగింది . గోదావరి జలాలు చూస్తే 1990-91 లో 7094 టిఎంసి వృధాగా సముద్రంలో కలిసింది . 91-92 లో 2579 . 64 టిఎంసి వాటర్, ఈ రకంగా చూస్తే ప్రతి సంవత్సరం గోదావరి జలాలు వేల టిఎంసిలలో వృధాగా సముద్రంలో కలవడం జరిగింది . కృష్ణా జలాలు కూడా గత మూడు సంవత్సరాల నుండి గమనించినపుడు నీరు వృధాగా సముద్రంలో కలవడం జరిగింది . వృధాగా పోయే ఈ నీటిని మన హక్కును కాపాడుకోడానికి, ఉపయోగించుకోడానికి కావలసిన పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకపోవడం వలన నష్టం జరిగింది . ఈ ప్రాజెక్టుల ప్రణాళికా వ్యయం రు 4221 . 5 కోట్లు కేటాయించారు . గత ప్రభుత్వంలో కూడా ఇదేవిధంగా కేటాయించడం జరిగింది . పాక్టికల్‌గా కేటాయింపులు ప్రజలను మభ్యపెట్టడానికి బాగానే ఉంటాయి . ప్రాక్టికల్‌గా ఆ డబ్బు మొత్తం ఖర్చు చేస్తున్నారా అంటే లేదు . కొంత మాత్రమే విడుదల చేసి ఖర్చు చేస్తున్నారు . కేటాయించిన డబ్బు ఖర్చు చేయకపోవడం వలన పెండింగ్ ప్రాజెక్టులు పెండెంగ్‌గానే ఉంటున్నాయి తప్ప బడ్జెట్‌లో కేటాయించే రు 4221 కోట్ల నిధుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి అవసరం . పెట్టిన బడ్జెట్‌ను ఎప్పటికప్పుడు విడుదల చేస్తూ, పూర్తి చేయాల్సిన అవసరం ఉంది . దీనికొరకు ప్రత్యేకంగా ప్రభుత్వం ఒక ప్లాన్ ప్రకారంగా చిత్తశుద్ధితో వ్యవహరించుతూ, పూర్తిచేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను . కేటాయించిన డబ్బుకు కూడా అది సరిపోయే సరిస్థితి లేనందున అదనంగా కొంత కేటాయించవలసిన అవసరం ఉంది . మా నల్గొండ జిల్లా విషయానికి వస్తే ఎస్ఎస్‌బిసి, ఎఎంర్ ప్రాజెక్టు ఉంది . దీనికి రు 156 కోట్లు కేటాయించారు . ఎస్ఆర్ఎస్‌పి – IIకు రు 126 కోట్లు కేటాయించారు . మొత్తం రు 281 కేటాయించారు . దీనికి కనీసం రు 400 కోట్లు కేటాయించితే ఈ రెండు ప్రాజెక్టులు పూర్తయితే 5 లక్షల 50 వేల ఎకరాలకు నీళ్లు అందించడానికి అవకాశం ఉంది . కాబట్టి ప్రస్తుతం కేటాయించిన రు 281 కోట్లకు రు 400 కోట్లకు పెంచి రెండు ప్రాజెక్టులు పూర్తిచేస్తే, నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో వెనుకబడిన ప్రాంతాలు కవర్ కావడం జరుగుతుంది . కరువు నుండి బయట పడడానికి అవకాశం ఉంటుంది . వీటి విషయంలో ప్రభుత్వం తగిన శ్రద్ధ తసుకోవాలి . గతంలో ప్రకటించిన బడ్జెట్ 2000-2001 లో రు 1561 . 51 కోట్లు కేటాయించి ఖర్చు చేసింది రు 1305 .13 కోట్లు మాత్రమే . అలాగే 2001-2002 లో రు 1732 . 56 కేటాయించి రు 1125 . 68 మాత్రమే ఖర్చుచేశారు . 2002 - 2003 లో కేటాయించిన బడ్జెట్ రు 1849 . 20 కోట్లయితే ఖర్చుచేసింది రు 1486 . 99 మాత్రమే . 2003-2004 లో రు 2226 . 79 కేటాయించి ప్రాక్టికల్‌గా ఖర్చు చేయడంలేదు . ప్రభుత్వం ఆ విధంగా చేయకుండా, అదనంగా విడుదల చేసి , పూర్తి కావడానికి కావలసిన అన్ని చర్యలు తీసుకోవాలి తప్ప కేటాయించిన డబ్బు విడుదల కాకుండా ఖర్చు చేయకపోతే నష్టం జరుగుతుందని ప్రత్యేకంగా కోరుతున్నాను . ఇక ప్రమాదంలో వున్న ప్రాజెక్టుల విషయంపరిశీలించితే, ఎందుకు కట్టారో, ఎవరిని బాగుచేయడానికి కట్టారో అర్థం కాదు . యోగివేమన మద్దిలేరు అనంతపూర్ జిల్లాలో ఈ ప్రాజెక్టు కట్టి రు 54 కోట్లు ఖర్చుచేశారు . ఇందులోకినీళ్లు పోతే ఈ ప్రాజెక్టు ఉండదు, కూలిపోయే , గండిపడే పరిస్థితి ఉంది . పెన్న అహోబిలం రిజర్వాయరు పిఎబిఎ అనంతపూర్ జిల్లాలో రు 130 కోట్లు ఖర్చుచేశారు . దీనివలన ఏమీ ఉపయోగం లేకుండా, ప్రమాదంలో వున్న ప్రాజెక్టుగా గుర్తించడం జరిగింది . బుగ్గవంక కడప జిల్లాలో రు 54 కోట్లుఖర్చుచేశారు . అది కూడా ఏమీ ప్రయోజనం లేకుండా ఉన్న పరిస్థితి ఉంది . వెలిగొండ, తెలుగుగంగ లకు కర్నూలులో రు 200 కోట్లు ఖర్చు చేశారు . సాతనాల కు రు 17 కోట్లు ఈ విధంగా వందల కోట్లు ఖర్చుచేసి అవి ఉపయోగం లేకుండా ఆ ప్రాజెక్టులోకి నీళ్లు పోతే కట్టలు తెగి, గ్రామాలు మునిగిపోయే పరిస్థితిలో ఇంత ఖర్చుచేసింది ప్రజలను చంపడానికా అని ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది

. ప్రభుత్వం ఇవి ప్రమాదం ఉన్న ప్రాజెక్టులుగా గుర్తించడం జరిగింది . ఇటువంటి తప్పులు గతంలో ఎందుకు చేశారు ? ఎవరిని బాగుచేయడం కోసం చేశారు అని ఈ రోజు ఆలోచించాల్సిన అవసరం ఉంది . వాటిని ఈ ప్రభుత్వం పునరాలోచించి లాభం కలిగేవిధంగా చర్యలు తీసుకోవాలి . ప్రాజెక్టు మెయిన్‌టెయిన్ చేయడానికి కావలసిన సిబ్బంది ఎక్సెస్ వున్నారని వారిని విఆర్ఎస్ లేకపోతే ఇంకొక పేరుతో బయటకు పంపుతున్నారు . కొంతమందిని వూరికే కూర్చోబెట్టి శాలరీస్ ఇస్తున్నారు . ఎన్ఎస్‌పి డిపార్ట్‌మెంట్ గానీ, ఎడిసి గానీ కావలసిన టెక్నికల్ పర్సన్స్, ఆపరేటర్స్, లిఫ్ట్ నడపడానికి, కాలువలు మెయిన్‌టెయిన్ చేయడానికి ఎంతమంది సిబ్బంది అవసరం ? వారికి పని కల్పించకపోతే కూర్చోబెట్టి, లేకపోతే అనేకపేర్లతో బయటకు పంపి కంట్రాక్టు పేరుతో పెద్ద కంట్రాక్టర్లకు కోట్లకు కోట్లు ఖర్చుచేస్తున్నారు . చాలా అన్యాయమని గత ప్రభుత్వాన్ని అనేకసార్లు అడిగినా పట్టించుకోలేదు . మీరయినా ఉన్న సిబ్బందిని ఉపయోగించుకుని, అదనంగా ఎక్కడ అవసరమైతే వారందరినీ నియమించండి . నీటి ప్రాజెక్టులను సమర్థవంతంగా నడపడంలో అనుభవం ఉన్న టెక్నికల్ పర్సన్స్‌ను, అనుభవం వున్నవారిని తీసుకుని నడిపించితే నడుస్తుంది తప్ప బయటకు పంపితే, వర్క్‌షాప్‌లో పనిచేసే సిబ్బంది రోడ్ల మీద ఉంటున్నారు . పనులు కంట్రాక్టు పద్ధతిలో వేరేవారికి ఇవ్వడం జరిగింది . ఇదేమి ఆలోచనో అర్థం కావడంలేదు . ముందుగా ఈ పనులపై ఒక సర్వే చేయాలి . ఆ విధంగా చేసి పై రెండు ప్రాజెక్టుల విషయంలో టెక్నికల్ పర్సన్స్‌ను ఉపయోగించి పూర్తిస్థాయిలో ప్రాజెక్టులు నడపడానికి కావలసిన అన్ని చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను . లిఫ్ట్ జరిగేషన్ స్కీములు ఉన్నాయి . సంతోషం . దీనిపై ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక శాఖను ఏర్పాటుచేసి మంత్రిగారిని ఏర్పాటుచేశారు . మంత్రిగారిని నియమించినందుకు అభినందించవలసి ఉంది . శాఖను పెట్టి బడ్జెట్ గ్రాంట్ ఇవ్వకపోతే లాభం ఉండదు . లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ఐడిసి క్రింద రాష్ట్రవ్యాప్తంగా 7 లక్షల 25 వేల ఎకరాలు సాగయేవిధంగా డిజైన్ చేశారు . గత ప్రభుత్వం చేసిన దాని ఫలితంగా లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద ఈ భుమి మొత్తం బీడుపడి రక్షణ లేనివిధంగా పరిస్థితి ఉంది . శాఖను, మంత్రిగారిని ఏర్పాటుచేశారు, దీనికి రు 151 కోట్లు కేటాయించారు . దీనిని బాగుచేయడానికి ఈ 7 లక్షల 25 వేల ఎకరాలకు నీళ్లు ఉండాలంటే, ఈ డబ్బు సరిపోదు . గౌరవనీయులైన రోశయ్యగారు ఆలోచించాలి . ఈ లిఫ్ట్ ఇరిగేషన్ బాగుచేయడానికి , ఇది సమర్థవంతంగా నడవాలంటే కనీసం రు 500 కోట్లు కేటాయించి, మంత్రిగారికి కావలసిన బాధ్యతలు పూర్తిస్థాయిలో ఇచ్చి సమర్థవంతంగా నడపడానికి కావలసిన చర్యలు తీసుకోవాలి .

**సా.6.40**

అట్లాగే నాగార్జునసాగర్ కాలువలపైన మొత్తం 41 లిఫ్టులు ఉన్నాయి. దానితోబాటు గుర్రంపోడు లిఫ్ట్ ఇరిగేషన్ ఉంది. నాగార్జునసాగర్ డ్యామ్ నిర్మాణం కొరకు అక్కడ ఉన్నటువంటి గిరిజన రైతులు ఎవరయితే తమ భూములను వదిలిపెట్టి వెళ్లారో, వారికి రిహబిలిటేషన్ కింద అక్కడ భూములు ఇవ్వడం జరిగింది. ఆ సందర్భంగా గుర్రంపోడు లిఫ్ట్‌ను అక్కడ నిర్మాణం చేశారు. దీనితో కలిపి మొత్తం 42 లిఫ్టులను ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని, కావలసినటువంటి ఆపరేటర్లను నియమించడం కానివ్వండి, రిపేర్లు చేయడం కానివ్వండి , కరెంట్ బిల్స్ పే చేసే విషయంలో కాని ప్రభుత్వమే భరించి వెంటనే పూర్తి స్థాయిలో నడిపించడానికి కావలసిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

ఇక చెక్‌డ్యామ్‌ల విషయానికి వస్తే అధ్యక్షా, గత ప్రభుత్వం నీరు-మీరు పేరు మీద రూ.2500 కోట్లు మింగారు. నీరు-మీరు పేరుతో రూ.2500 కోట్లు ఖర్చు పెట్టారు. అట్లాగే ఇంకుడు గుంతలు అని ఈ విధంగా రకరకాల పేర్లతో మొత్తం అయిదు వేల కోట్ల రూ.లు ఖర్చు చేయడం జరిగింది. ప్రపంచ బ్యాంక్ నుండి అప్పులు తీసుకుని వచ్చి, ఈ విధమైన పేర్లతో 5 వేల కోట్ల రూ.లు ఖర్చు పెట్టరు. ఈ 5 వేల కోట్ల రూపాయలే కనుక మధ్యతరహా ప్రాజెక్టులకు ఖర్చు పెట్టి ఉంటే కనీసం 15 లక్షల ఎకరాలకు నీళ్లు అందించడానికి కావలసిన పని జరిగేది. కాని వృధాగా ఎవరు చెప్పినా వినకుండా నీరు-మీరు పేరుతోనూ, ఇంకుడు గుంతల పేరుతోనూ గత ప్రభుత్వం పెద్ద మొత్తంలో 5 వేల కోట్ల రూ.లు ఖర్చు పెట్టి చాలా దుర్వినియోగం చేసింది. దాని వల్ల ఏమి ప్రయోజనం లేకుండా పోయింది. ఆ డబ్బును సక్రమంగా ఖర్చు పెట్టి ఉంటే 15 లక్షల ఎకరాలకు నీరు అందేది.

ఇటువంటి తప్పుడు పనులు, తప్పుడు నిర్ణయాలు గత ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. కేవలం గ్రేవ్ ఏరియా, డార్క్ ఏరియాల్లో మాత్రమే ఇటువంటి వాటిని ఉపయోగించాలి. కాని రాష్ట్ర వ్యాప్తంగా అశాస్త్రీయంగా అక్కడ, ఇక్కడ చేయాలని చెప్పి ఈ స్కీమ్‌లను అమలు చేసి, కోట్లాది రూపాయలను ఆ రకంగా ఖర్చు పెట్టడం జరిగింది. దాని ఫలితంగానే అప్పులు పెరిగాయి. మనకు నీళ్లు మాత్రం రాలేదు. నష్టాలు పెరిగాయి, అప్పులు పెరిగాయి, నీళ్లు వచ్చింది లేదు.

అట్లాగే మైనర్ ఇరిగేషన్ విషయానికి వస్తే, రాష్ట్రంలో మొత్తం 74 వేల చెరువులున్నాయి. ఇవన్నీ ఈరోజు మొత్తం పూర్తిగా దెబ్బతిని ఉన్నాయి. కట్టలు తెగి కాని, తూములు లేక కాని అవి ఏ మాత్రం ఉపయోగం లేకుండా ఉన్నాయి. మొత్తం 74 వేల చెరువులకు ఈనాడు రిపేర్లు చేయవలసిన అవసరం ఉంది. వీటి కింద కనీసం 15 లక్షల ఎకరాలు సాగు అయ్యే పరిస్థితి ఉంది. అటువంటి చెరువులకు రిపేర్సు చేయకపోవడం వల్ల, కట్టలు తెగిపోవడం వల్ల, తూములు లేకపోవడం వల్ల నీటి గురించి ఎవరూ పట్టించుకోకపోవడం వల్ల 15 లక్షల ఎకరాలకు గాను కేవలం ఆరేడు లక్షల ఎకరాలు మాత్రమే ఈవేళ సాగు అయ్యే పరిస్థితి ఏర్పడింది మిగతా భూములు సాగు అయ్యే పరిస్థితి కనబడటం లేదు. అది కూడా పూర్తి స్థాయిలో సాగు కావాలంటే చెరువులన్నింటిని రిపేర్లు చేయించాలి. కావలసిన మరమ్మతులు చేసినపుడే ఈ 15 లక్షల ఎకరాలకు నీరు అందడానికి అవకాశం ఉంటుంది. దానికి గాను ప్రత్యేకమైన ప్రణాళిక తయారుచేసి, వాటన్నింటిని యుద్ధ ప్రాతిపదికపైన రిపేర్లు చేపట్టడానికి వీటిని పూర్తి చేయడానికి కావనలసిన ప్రయత్నం చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అట్లాగే రోడ్లు, భవనాల విషయానికి వస్తే, ఆస్ట్రేలియా టైప్‌లో , హైటెక్ లెవల్‌లో రోడ్లు వేయాలని చెప్పి గత ప్రభుత్వం పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు పెట్టడం జరిగింది. మా మిత్రులు కొంత మంది చెప్పారు–– నార్కెట్‌పల్లి, అద్దంకి మార్గంలో వేసిన రోడ్డు కిలోమీటరుకు 1 కోటి 40 లక్షల రూ.లు ఖర్చు పెట్టినట్లు. ఈవేళ ఆ రోడ్డు చూస్తే మొత్తం కూడా గుంతలు, గుంతలు పడి, ఎక్కడ ఏమి జరుగుతున్నదో అర్థం కాని పరిస్థితి ఉంది. అట్లాగే ఎక్కడ పడితే అక్కడ స్పీడ్ బ్రేకర్లు వేయడం జరిగింది. ఆస్ట్రేలియా కంపెనీలు మనకు అవసరమా సార్? మన రాష్ట్రంలో కావలసిన టెక్నికల్ పర్సన్స్ ఉన్నారు. ఇంజనీర్స్ ఉన్నారు. మన వాళ్లతోనే చేయించవచ్చు కదా ! ఒక్కొక్క కిలో మీటర్‌కు 1 కోటి 20 లక్షలు, 1 కోటి 40 లక్షల రూ.లు ఖర్చు పెట్టి హైటెక్ లెవల్‌లో ఆస్ట్రేలియా పద్ధతిలో రోడ్ల నిర్మాణం చేసే విషయంలో ఆ డబ్బు మొత్తం చాలా వరకు దుర్వినియోగం జరిగింది. కాబట్టి ఈ విషయాన్నంతా రివ్యూ చేయవలసిన అవసరం ఉంది. అట్లాగే ఈ హైటెక్ రోడ్ల పేరుతో నేషనల్ హైవేస్ మీదే వేసిన రోడ్ల మీదే రోడ్లు వేస్తున్నారు. లింకు రోడ్లను మాత్రం మరచిపోయారు. ఒక్కటి కూడా సరిగా లేదు. ఎంతసేపూ పెద్ద వాళ్లు తిరిగే రోడ్లనే వేసుకుంటూ, గ్రామీణ ప్రాంతాలకు అత్యంత అవసరమైన రోడ్లను కాని, లింకు రోడ్లను కాని బాగు చేయడం లేదు. వాటన్నింటిని బాగు చేయవలసిన అవసరం ఉంది. పంచాయితీరాజ్ డిపార్టుమెంట్ నుండి వేల కిలో మీటర్ల రోడ్లను ఆర్ అండ్ బి కి బదిలీ చేయడమయింది. బదిలీ కేవలం పేపర్‌కే పరిమితం అయింది. హ్యాండోవర్ చేసుకున్నారు కాని వాటి గురించి పట్టించుకునే దిక్కులేదు. రిపేర్లు చేయడం లేదు. రోడ్లను బాగు చేయడం లేదు. పంచాయితీరాజ్ నుండి ఎన్ని కిలో మీటర్ల మేరకు అయితే రోడ్లను ఆర్ అండ్ బి వారు స్వాధీనం చేసుకున్నారో, ఆ రోడ్లన్నింటిని వెంటనే టేకప్ చేసి, రిపేర్లు అన్నింటిని కూడా పూర్తి స్థాయిలో చేయడానికి అవసరమైన ప్రయత్నం చేయాలి.

అట్లాగే టోల్ ట్యాక్స్ విషయానికి వస్తే, ఇష్టం వచ్చినట్లు వసూలు చేస్తున్నారు. గౌరవ సభ్యులు చెప్పారు. కొంత మంది మాఫియా గ్యాంగులు, పెద్ద పెద్ద కంట్రాక్టర్లు తమ ప్రయివేట్ సైన్యం ఏర్పాటు చేసుకొని, ఒక పద్ధతి లేకుండా, నార్మ్స్ లేకుండా టోల్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. వాళ్లకు ఎదురు తిరిగితే దౌర్జన్యం చేస్తున్నారు. అందుకని అక్కడ ఎన్ని సంవత్సరాల నుండి వసూలు చేస్తున్నారు, అసలు అక్కడ అవసరం ఉందా లేదా అనే విషయాలను వెంటనే రివ్యూ చేసి, ఆ రకంగా ఆ టోల్ ట్యాక్స్‌లను రద్దు చేయవలసిన అవసరం ఉంది. దాని విషయంలో కూడా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

అట్లాగే భవనాల విషయానికి వస్తే, ఒక్క భవనం కూడా సరిగా లేదు. ఈవేళ గౌరవ మంత్రులు ఎవరైనా ముఖ్య పట్టణాలకు వెళ్లినపుడు రెస్ట్ తీసుకుందామంటే ఒక్క భవనం కూడా సరిగా లేదు. కరెంట్ కాని, బెడ్ షీట్స్ గాని ఉండవు. గెస్ట్ హౌజ్‌లే కాకుండా, కాలేజీ భవనాలు కానివ్వండి, కోర్టు భవనాలు కానివ్వండి, గెస్ట్ హౌజ్‌లు కానివ్వండి చాలా వరకు శిథిలావస్థలో ఉన్నాయి. వాటన్నింటిని పూర్తిగా రిపేర్లు చేయించవలసిన అవసరం ఉంది. వీటి విషయంలో కూడా ప్రభుత్వం ఒక ప్రత్యేక ప్రణాళిక తయారుచేసి, వాటిని బాగు చేయడానికి కావలసిన ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

ఈ విధంగా ఇరిగేషన్ విషయంలో కాని, రోడ్ల విషయంలో కాని, కరెంట్ విషయంలో కాని గత ప్రభుత్వం చేసినటువంటి తప్పులను ఈ ప్రభుత్వం చేయకుండా, వాటన్నింటిని రివ్యూ చేసి, అక్కడ జరిగినటువంటి అవకతవకలన్నింటిని సరిదిద్ది ప్రజలు ఆశించిన ప్రకారంగా ఆ రకమైన విధాన నిర్ణయాలు తీసుకుని, చర్యలు చేపట్టాలని చెప్పి కోరుతున్నాను. అప్పుడు మాత్రమే ప్రజలు ఏ నమ్మకం అయితే ఈ ప్రభుత్వం మీద పెట్టుకున్నారో ఆ నమ్మకానికి తగిన విధంగా మిమ్మల్ని అభినందిస్తారు తప్ప ఇంకొకటి కాదు. కాబట్టి మేము చెప్పిన ఈ సూచనలన్నింటిని పరిగణనలోకి తీసుకొని, ఆ రకమైన విధాన నిర్ణయాలు తీసుకుంటారని ఆశిస్తూ, నాకు ఈ అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. వెంకట రెడ్డి (మనుగోడు): అధ్యక్షా, ఈవేళ రాష్ట్రాభివృద్ధికి సాగునీరు యొక్క ప్రాముఖ్యతను నూతన ప్రభుత్వం గుర్తించినందుకు మేము అభినందిస్తున్నాము. అయినా ఈవేళ రాష్ట్రంలో 292 లక్షల ఎకరాలకు గాను, 133 లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీరు కల్పించబడింది. మన రాష్ట్రంలో ముఖ్యంగా గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార వంటి పెద్ద నదులతోపాటు, చిన్న చిన్న ఇతర నదుల నుండి లభించే 2764 టిఎంసిల నీటికి గాను కేవలం 1800 టిఎంసిలు మాత్రమే వాడుకుంటున్నాము. మిగిలిన నీటిని కూడా మనం వినియోగించుకోవాలంటే ఇంకా 46 వేల కోట్ల రూ.లను మనం ఖర్చు చేయవలసిన అవసరం ఉంది. అయితే మన ప్రభుత్వం గత ప్రభుత్వం కంటే చాలా అత్యధిక మొత్తంలో నిధులను ఇరిగేషన్ సెక్టార్‌కు కేటాయించినప్పటికీ, మీరు పెట్టుకున్న అయిదు సంవత్సరాల కాల వ్యవధిలో 26 ప్రాజెక్టులు పరిపూర్తి చేయాలంటే ఈ సంవత్సరం కేటాయించిన నిధులు సరిపోవు. ఇంకా వాటిని గణనీయంగా పెంచడానికి ఆలోచన చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ప్రపంచ బ్యాంక్, ఇతర ఆర్థిక సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వం ఇరిగేషన్ బాండ్ల ద్వారా నిధులు సమీకరించుకోవాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మేము బలపరుస్తున్నాము. ఈ విధంగా అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తే తప్ప, మీరు అనుకున్నట్లుగా అయిదు సంవత్సరాల కాల వ్యవధిలో పూర్తి చేయాలని భావించి కేటాయించిన నిధులు చూస్తే అవి అయిదు సంవత్సరాల్లో పూర్తవుతాయని మేము భావించడం లేదు. అయితే ప్రభుత్వం యొక్క లక్ష్యాన్ని, చిత్తశుద్ధిని మేము శంకించడం లేదు. కాబట్టి డబ్బులు ఎక్కువగా కేటాయించి పనులు త్వరితగతిన చేపడితే తప్ప అవి పూర్తి కావు. ఇంతకు ముందు గౌరవ సభ్యులు చెప్పినట్లుగా కేటాయింపులు కేవలం కాగితాలకే పరిమితం చేయకుండా, సకాలంలో వాటిని పూర్తి చేయాలంటే వాటికి సరైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉంది. ఈవేళ సాగునీటి కోసం బడ్జెట్‌లో రూ. 6053 కోట్లు కేటాయించడం జరిగింది. ఇది హర్షదాయకమైన విషయము. గత ప్రభుత్వం ప్రపంచ బ్యాంక్ ఆదేశాలకు అనుగుణంగా ముఖ్యంగా మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడం వల్ల ఈ రోజు ప్రజలు, రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. ఇప్పుడు నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రకటించారు–ప్రపంచ బ్యాంక్ షరతులను లెక్కలోకి తీసుకోకుండానే ప్రాజెక్టులు పూర్తి చేస్తామని. దానికి సంతోషం .

సా. 6.50

1997లో మేజర్ అండ్ మీడియం ఇరిగేషను ప్రాజెక్టులు నిర్మించరాదని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రపంచ బ్యాంకు ఆంక్షలు విధించారు. ఆ డిమాండుతో మైనర్ ఇరిగేషను, వాటర్ షెడ్ పథకాలే సర్వస్వంగా భావించి, ప్రచారం చేశారు. ఈ పథకాల వల్ల సరైన ఫలితాలను పొందలేకపోవడం, ఈవేళ ప్రాజెక్టులలోకి సరైన నీళ్లు రాకపోవడం, తీవ్రమైన దుర్భిక్షాన్ని ఎదుర్కోవడం

జరుగుతోంది. ఈ కేటాయించిన ప్రాజెక్టులన్నీ, ఉదాహరణకు ఎస్.ఎల్.బీ.సీ. ని తీసుకుంటే 20 సంవత్సరాలలో రూ. 620 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. ఈ వేళ రైతులు కొద్ది స్థాయిలో కూడా ప్రయోజనం పొందలేని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వ లక్ష్యం ప్రకారం ఈ సంవత్సరం రూ.154 కోట్లు కేటాయించారు. 5 సంవత్సరాల కాలంలో పూర్తి చేస్తామన్నారు. ఎస్.ఎల్.బీ.సీ., ఎలిమినేటి మాధవ రెడ్డి ఎత్తిపోతల పథకాల గురించి ఆలోచిస్తే, ఆనాడు ఎన్.టి. రామారావు గారు ఎస్.ఎల్.బీ.సీ. సొరంగ మార్గానికి శంకుస్థాపన చేయడం జరిగింది. దాని ప్రకారం గాని ప్రభుత్వం ఆలోచన చేసి ఉంటే, నల్గొండ జిల్లా దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలు సస్యశ్యామలం కావడానికి అవకాశం ఉండేది. గత ప్రభుత్వం మారిపోయింది. ఈ ప్రభుత్వం కూడా బహుశా దానిని విరమించుకున్నట్లే కనిపిస్తోంది. ఈ ఎస్.ఎల్.బీ.సీ. పూర్తి చేస్తే, ఫ్లోరిన్ ఉన్న 516 గ్రామాలు ఈ ప్రాజెక్టు కింద ఇమిడి ఉన్నాయి. అక్కడ నుండి హైదరాబాదుకు మంచినీటి పథకాన్ని తెచ్చారు. ఫ్లోరిన్ ప్రాంతంలో మంచి నీటి ప్రాజెక్టు ప్రశ్నార్థకంగా ఉంది. దీనిని గురించి ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించాలి. శ్రీరాం సాగరు వరద కాలువ, గోదావరి ఎత్తిపోతల పథకాల ద్వారా ప్రాజెక్టులు చేపట్టకపోతే నల్గొండ జిల్లా, అట్లాగే తెలంగాణా ప్రాంతం తీవ్రమైన దుర్భిక్షానికి గురి అవుతోంది. మనం అనుకున్న ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేస్తే చాలా మంది ప్రజలకు న్యాయం జరుగుతుంది. ఈ విశ్వాసంతో ఈ నూతన ప్రభుత్వానికి అధికారం ఇచ్చారు. అందువల్ల అది వమ్ము కాకుండా ఉంటుందని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

గౌరవ సభ్యులు ప్రాజెక్టువైజ్ చాలా వివరాలు చెప్పారు. గౌరవ స్పీకరు గారు కొద్ది సమయమే తీసుకోమని చెబుతున్నారు.

అనేక ప్రాజెక్టుల విషయంలో చెప్పాలంటే – నీటి కేటాయింపులు కొన్ని ప్రాజెక్టులకు లేవు. కొన్నిటికి డబ్బు లేదు. కొన్ని ప్రాజెక్టులకు భూసేకరణ ఇబ్బందిగా ఉంది. కాల పరిమితి పెట్టుకుని ప్రాజెక్టువైజ్ ఆలోచన చేసి, సరైన పద్ధతులలో డబ్బు కేటాయించి, అన్ని రకాలుగా సకాలంలో పూర్తి చేసి చూపించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది.

కృష్ణా జలాల మీద నీటి వత్తిడి, రాజకీయ వత్తిడి కూడా ఉంది. అనేక ప్రాజెక్టులను మనం మిగులు జలాల మీద ఏర్పాటు చేసుకోవడం జరిగింది. గోదావరి జలాల మీద వీలైనంత త్వరలో పూర్తి చేసి, పోలవరం ద్వారా 80 టిఎంసి కృష్ణా నదికి లింకప్ చేస్తే, అదనపు జలాల మీద నిర్మించుకున్న ప్రాజెక్టులకు నికర జలాలకు అవకాశం ఉంటుంది. ఆ రకంగా ప్రభుత్వం ఈ గోదావరి ఎత్తిపోతల పథకానికి అత్యంత ప్రాధాన్యత నివ్వాలి. 2 సంవత్సరాల కాలంలో పూర్తి చేస్తామని లిస్టులో ఉంది. అన్ని ప్రాజెక్టులూ కూడా 2 సంవత్సరాల కాలంలో పూర్తి చేయడానికి డబ్బు సరిపోదని నేను అభిప్రాయపడుతున్నాను. సుమారు రూ.50 వేల కోట్లలో కనీసం రూ.10 వేల కోట్లు – అంటే గత ప్రభుత్వం కంటే అత్యధిక నిధులు కేటాయించిన మాట వాస్తవం. అయితే రైతుల సంక్షేమం, ప్రాజెక్టుల ప్రాధాన్యత గుర్తించిన ఈ ప్రభుత్వం రూ.10 వేల కోట్ల సమీకరణ కోసం ప్రభుత్వం ఆలోచిస్తే, అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని భావిస్తున్నాము.

ఈ అనేక ప్రాజెక్టులతో బాటు పులిచింతల ప్రాజెక్టు విషయంలో, గతంలో కొంత గందరగోళం జరిగిన మాట వాస్తవం. దీనికి ముందు శంకుస్థాపన చేసి బీమా, నెట్టెంపాడు ప్రాజెక్టు పూర్తి చేసి, టెయిల్ పాండ్‌కు అత్యధికంగా డబ్బు కేటాయించి, 2 సంవత్సరాలలో పూర్తి అయ్యేలా చూడాలి. ఈ 2 సంవత్సరాల కాలంలో పూర్తి చేసి, పులిచింతల నిర్మాణం చేస్తే ఇబ్బంది ఉండదు. లేకపోతే ప్రాంతీయ ద్వేషాలు వచ్చే అవకాశం ఉంది. అందువల్ల బీమా, నెట్టెంపాడు 2 సంవత్సరాల కాలంలో పూర్తి చేసే దిశలో ఆలోచించాలి. పులిచింతల, టెయిల్ పాండ్ నిర్మాణం చేస్తే బాగుంటుంది.

మీకు మనవి చేసేది, ఎస్.ఎల్.బీ.సీ. టన్నెల్ లేదు కాబట్టి ఎలిమినేటి మాధవ రెడ్డి ఎత్తిపోతల పథకం, నల్గొండ జిల్లాకు దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు నీరు రావడం లేదు. ఆ ప్రాంతాలు శాశ్వతంగా ఎడారి అయిపోయే పరిస్థితి ఉంది.

కల్వకుర్తి ఎత్తిపోతల పథకం స్థాయి పెంచి, పొడిగించడం ద్వారా నల్గొండ జిల్లా దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలలోని 3 మండలాలకు నీరు అందించడానికి అవకాశం ఉంటుంది. ఎస్.ఎల్.బీ.సీ. టన్నెల్ ఆలోచన లేదు కాబట్టి , గౌరవ మంత్రి గారు ఆ రకంగా దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని ఎక్స్‌టెండ్ చేసే అవకాశాన్ని పరిశీలించాలని మనవి చేస్తున్నాను.

అదే విధంగా రాయలసీమ, తెలంగాణా, ఉత్తరాంధ్రలలోని అనేక ప్రాజెక్టులను త్వరితగతిని పూర్తి చేస్తే రాష్ట్రం మొత్తం అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది.

అలాగే గోదావరి, కృష్ణా జలాలను అనుసంధానం చేస్తే ప్రయోజనం ఉంటుంది. దీని ద్వారా ఈ సమస్యలు పరిష్కారం కావడానికి అవకాశం ఉంటుంది. గత ప్రభుత్వం ఈ లక్ష్యాన్ని ఆలోచన చేయకుండా, గంగా కావేరీ ని ముందుకు తెచ్చి, ప్రభుత్వం డైవర్టు చేసింది. గౌరవ సభ్యులు చెప్పినట్లు , ఇంకుడు గుంతలని, నీరు-మీరు అని అనేక కోట్ల రూపాయలు దుర్వినియోగం చేయబడ్డాయి.

ఈ ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలంటే కొన్ని కొత్త ఆలోచనలు చేయాలి. ప్రాజెక్టువైజ్‌గా శాసన సభ్యులతో కమిటీలు వేయాల్సిన అవసరం ఉంది. ఎప్పటికప్పుడు రెవ్యూ చేయడానికి గతంలో కొన్ని సమస్యలు – ఎస్.ఎల్.బి.సి.లో ఆనవాయితీ ఉంది. ఇచ్చిన డబ్బు ఖర్చు చేయడానికి అవకాశం ఉంది. ఈవేళ ప్రాజెక్టు సకాలంలో పూర్తి చేయడానికి, దుబారా జరగకుండా ఉండాలంటే నాణ్యతతో ఉండాలంటే ప్రాజెక్టువైజ్ గౌరవ సభ్యులతో కమిటీలను వేయాల్సిన అవసరం ఉంది. ఇరిగేషన్ డిపార్టుమెంటులో విపరీతమైన అవినీతి ఉందని సర్వే సర్వత్రా అనుకుంటున్నారు. ఈ అవినీతిని అరికట్టాల్సిన అవసరం ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారి అడ్వయిజర్, ఇంజనీరు సుబ్బరామిరెడ్డి, గారి ఆధ్వర్యంలో గతంలో అనేక ప్రాజెక్టులు తనిఖీ చేయడం జరిగింది. ఆ రిపోర్టులు బయటకు తెచ్చినట్లు కనిపించడం లేదు. ఆ రిపోర్టులను బయటకు తెచ్చి, గుర్తింపు తేవాలి. ఈ రకమైన తనిఖీలు ఎప్పుడూ ఉండాల్సిందే. ఇంతకు ముందు గౌరవ సభ్యులు చెప్పినట్లు సిబ్బంది కొరత బాగా ఉంది. సిబ్బంది కొరత లేకుండా అన్ని నియామకాలు చేయాలని కోరుతున్నాము.

తర్వాత మైనర్ ఇరిగేషను. ఈవేళ ప్రాజెక్టులు లేవు. మైనరు ఇరిగేషను మీద ఆధారపడి ఉన్నాము. మా గోడు వినాలి. మినిస్టరు గారు బయటకు పోయారు. హైదరాబాదులో మెట్రో వాటర్ స్కీము ద్వారా 6 టిఎంసిల నీరు వస్తోంది. అందులో 4 టిఎంసి నీళ్లు మూసీ ద్వారా కృష్ణా బేసిన్‌కు పోయే అవకాశం ఉంది. ఈ 4 టిఎంసిల నీరు, మూసీ ద్వారా పోయేది పిల్లాపల్లి, పోచంపాడు, చిట్టెంపాడు, నారాయణపురం, చిట్యాల, మునుగోడు వంటి మండలాలకు దాదాపు 9 వేల ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉంది.

రా . 7 . 00

గౌరవ మైనర్ ఇరిగేషన్ శాఖమంత్రిగారు ఈ విషయం కొంత ఆలోచన చేయాలని మీద్వారా వారికి మనవిచేస్తున్నాను . అట్లాగే ఈ ఇరిగేషన్ ప్రాజెక్టులు లేని ప్రాంతాలలో ముఖ్యంగా వాగులు, వంకల మీద చెక్‌డ్యాములు, ఆనకట్టల విర్మాణం ద్వారా కొంత ప్రోత్సాహం ఇవ్వవలసి ఉంది . మా నియోజకవర్గంలో మునుగోడు, చెండూరు, నాంపల్లి ప్రాంతాలలో వాగులు పారుతున్నా, ఆనకట్టలు కట్టి ఆ నీళ్లు సద్వినియోగం చేసుకున్నట్లయితే ఈనాడు అక్కడ మంచినీటికి కరువు, ఉండేది కాదు, అక్కడ చిన్నచిన్న కుంటలు నిండి ఆ నీరు సద్వినియోగం చేసుకోడానికి అవకాశం ఉండేది . మా ప్రాంతంలో మైనర్ ఇరిగేషన్‌కు అత్యధిక అవకాశం ఉంది . దీనిపై గౌరవ మైనర్ ఇరిగెషన్ శాఖ మంత్రిగారు కొంత విచారణ చేసి మీడియం, మేజర్ ఇరిగేషన్‌లో కవర్ కాని ప్రాంతాలకు మైనర్ జరిగేషనకు ప్రాధాన్యత ఇచ్చే విషయం పరిశీలించాలని మనవిచేస్తున్నాను .

అందువలన మైనర్, మేజర్ ఇరిగేషన్ల ద్వారా మన రాష్ట్రం అభివృద్ధి కావడానికి మీరు ఇచ్చిన హామీననుసరించి 5 సంవత్సరాల కాలంలో పరిపూర్తి చేసి ప్రజలమన్ననలు పొందాలని కోరుతునాను . విద్యుత్ విషయానికి వస్తే గతంలో కాంగ్రెస్‌పార్టీ, వామపక్షపార్టీలు కలిసి అనేక పోరాటాలు చేసి, ప్రైవేటైజేషన్‌కు, ప్రపంచబ్యాంకు షరతులకు వ్యతిరేకంగా పోరాడాము . రైతులు, వినియోగదారులు పడుతున్న ఇబ్బందులను పదే పదే ప్రజలదృష్టికి, ప్రభుత్వదృష్టికి తెచ్చాము . ఉచిత విద్యుత్ ప్రకటించినందుకు రైతులు చాలా ఆనందపడుతున్నారు . ఇంతకుముందు గౌరవసభ్యులు సూచించినట్లు ఇంకా అనేకచోట్ల రెగ్యులరైజ్ చేయాలి . అట్లాగే ఓవర్‌లోడ్ చాలా ఉంది . దానిని అరికట్టడానికి అవసరమైన ట్రాన్స్‌ఫారమ్స్‌ను ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉంది . గతంలో గౌరవ ఎంపిలు ఇచ్చిన నిధుల నుండి అనేక వందల ట్రాన్స్‌ఫారమ్స్ కొనుగోలు చేశాము . వాటిని సరిగా వినియోగించుకో లేకపోయాము . వాటికి కావలసిన కరంటు పోల్స్, తీగలు ఇచ్చి రెగ్యులరైజ్ చేయడం ద్వారా ఓవర్‌లోడ్ అరికట్టడానికి అవకాశం ఉంటుంది . దీనిని సీరియస్‌గా ఆలోచించాలి . ఇది కాక 15 యూనిట్లు కరంటు కాల్చేవారికి ఉచితంగా ఇస్తామని చెబుతున్నారు . ఎవరికీ ఒక బల్బు ఉండదు . ఒకటి ఇంట్లో ఉంటె ఒకటి బయట ఉంటుంది . కాబట్టి 30 యూనిట్లు కరంటు కాల్చేవారికి ఉచితంగా కరంటు ఇచ్చే విషయం ప్రభుత్వం పరిశీ లించాలని కోరుతున్నాను . ఇక వినియోగదారులతో కలిసి గతంలో అనేక పోరాటాలు చేశాము . ఎంత పోరాటం చేసినా గత ప్రభుత్వం మూడు నాలుగు సార్లు విద్యుత్ రేట్లను పెంచడం జరిగింది . అందువలన మీ మీద బాధ్యత ఉంది . మనం గత ప్రభుత్వాన్ని చార్జీలుపెంచడానికి వీలులేదని డిస్పై చేశాము . అందువలన దయచేసి పెంచిన చార్జీలను తగ్గించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను . చివరగా రోడ్లు, భవనాల శాఖ . వాస్తవంగా మేము ఒక్కొక్కరం ఒక్కొక్క శాఖ గురించి మాట్లాడాలని అనుకున్నాము . సమయం లేకపోవడం వలన అన్ని శాఖలు కొద్ది సమయంలో పూర్తిచేయాలని నిబంధన పెట్టారు . దానికి ఇబ్బంది వచ్చింది . దయచేసి అర్థం చేసుకోవాలి . అనేక డిపార్ట్‌మెంట్స్‌లో ఆర్ అండ్ బి నిర్మాణాలు చేపడుతున్నారు . అయితే మెయిన్ రోడ్లకే ప్రాధాన్యత ఇస్తున్నారు . ఆర్ అండ్ బి చేపట్టిన మండలాలు కలిపే రోడ్లు నేటికి పూర్తికాని పరిస్థితి ఉంది . దయచేసి మీద్వారా మంత్రిగారికి, ప్రభుత్వానికి మనవి చేసేది ఏమిటంటే, అనేక సంవత్సరాల క్రితం చేపట్టిన ఆర్ అండ్ బి రోడ్లు నేటికి బిటి చేయలేదు . డబ్ల్యు బి ఎం ద్వారా రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది కాబట్టి ఇది చాలా ముఖ్యమైనది . అన్ని ప్రాంతాలలో ఆర్ అండ్ బి రోడ్లు బిటి చేయాలి . గతంలో ఆర్ అండ్ బి కొంత ఇన్‌ఫ్లుయెన్స్ ఉన్న, లేక మంత్రులు ఉన్నచోట అభివృద్ధి చేయడం జరిగింది . అట్లా కాకుండా కొంత వెనుకబడిన ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని అన్ని మండల కేంద్రాలకు ఆర్ అండ్ బి రోడ్ సౌకర్యం కలిగించడానికి సీరియస్‌గా ఆలోచించాలి . మేము చేసిన సూచనలు మీద్వారా మంత్రివర్యులు దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని మనవిచేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ కృష్ణారావు (కొల్లాపూర్): అధ్యక్షా, రాష్ట్రంలో వున్న జనాభాలో నూటికి 70 శాతం గ్రామీణ రైతాంగం . రైతులు చాలా దయనీయమైన పరిస్థితిలో వున్నారు . ముఖ్యంగా తెలంగాణా ప్రాంతం మరీ ముఖ్యంగా పాలమూరు ప్రాంతం లో రైతుల పరిస్థితి తరతరాలు నుండి తాతముత్తాతల నుండి రెక్కాడితేగానీ డొక్కాడని పరిస్థితి ఉంది . ఇటు వరుస కరువులతో వర్షాలు పడక, ప్రాజెక్టులు కట్టక బోరుబావులు తోడితే లాభం లేక అప్పుచేసి పిల్లలను చదివించుకోలేక, ఆడపిల్లల పెండ్లిండ్లు చేయలేక రైతుల పరిస్థితి ఆత్మహత్యల వరకు వచ్చింది . ఈ పరిస్థితికి కారణం ఏమిటి ? మనకు స్వాతంత్ర్యం వచ్చిన రోజు నుండి ఆనాడు నెహ్రూ గారి నుండి ప్రారంభించితే దూరదృష్టితో నాగార్జునసాగర్, శ్రీశైలం, పోచంపాడు, భాక్రానంగల్ లాంటి ప్రాజెక్టులు అనేకం కట్టించారు . కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చివరిగా 1983 లో టిడిపి అధికారంలోకి రాకముందు మహబూబ్‌నగర్ జిల్లాలో 1980 లో ఈ జూరాల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తే, 83లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ 17 సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించి ఆ రోజు రు 100 కోట్ల అంచనాతో చేపట్టి జూరాల ప్రాజెక్టుకు ఈరోజు రు 700 కోట్లకు చేరిన అంచనాతో 17 సంవత్సరాలయినా ప్రాజెక్టు పూర్తిచేయలేక పోయారు . గతంలో చాలాసార్లు విజ్ఞప్తి చేశాము . విమర్శ కోసం కాదు . నేటి ప్రతిపక్ష నాయకుడు 20 సంవత్సరాలలో స్వర్ణాంధ్రప్రదేశ్ అని మాట్లాడేవారు . కాంగ్రెస్‌వారిని మీరు అల్లరి

చేస్తున్నారు . మంచి సూచనలు ఇవ్వండి అని గత అసెంబ్లీలో ఎన్నిసార్లు చెప్పేవారు . ....... వాస్తవాలు మాట్లాడుతున్నాను . ఇటు ప్రతిపక్షం కాకుండా, అటు అధికార పక్షం కాకుండా సర్వస్వతంత్రంగా మాట్లాడుతున్నాము . అధ్యక్షా, గత అసెంబ్లీలో మీరు మంచి సూచనలు చేయండి అని చంద్రబాబు నాయుడుగారు ఎన్నోసార్లు చెప్పారు . ఆరోజు మేము మొర పెట్టుకున్నాము . అయ్యా, మహాప్రభో మీరు పెట్టిన స్కీములు ఇంకుడుగుంతలు, జాలాది గంతలు అని రకరకాల స్కీములు పెట్టారు . మా జిల్లాకు స్కీములు వద్దు, మా జిల్లాకు కేవలం మీ పరిపాలనలో 5 సంవత్సరాలలో రు 5 వేల కోట్లు ఇవ్వండి అన్నాము . వాటికి మాత్రం ఒక్క నయాపైసా కూడా ఖర్చుచేయలేదు . శంకుస్థాపన మాత్రం చేశారు . నిధులు లేక కాదు . ఒకసారి ఆలోచన చేస్తే ప్రభుత్వంలో చిత్తశుద్ధి ఉంటే, వేర్ దేరీజె విల్ దేరీజె వే . గత 9 సంవత్సరాల కాలంలో ప్రపంచబ్యాంకు నుండి తెచ్చిన రు 50 వేల కోట్లు అప్పులే కాకుండా సగటు రాష్ట్ర ఆదాయం ఏదైతే పెరిగిందో అది సంవత్సరానికి రు 7 వేల కోట్లు . ఈ మొత్తం లెక్కకడితే ఒక లక్ష కోట్లు . 9 సంవత్సరాలలో ఏమి చేయగలిగారు ? కాంగ్రెస్‌ప్రభుత్వం వచ్చే 5 సంవత్సరాల కాలంలో 26 ప్రాజెక్టులు పూర్తిచేయడానికి రు 46 వేల కోట్లు అంచనా వేయడం జరిగింది . మీరు ఒక లక్ష కోట్ల ఆదాయం సంవత్సరానికి ఉండి , గోదావరి నదిలో 2 వేల టిఎంసి సముద్రం పాలవుతుంటే, కోటిన్నర ఎకరాలకు పారే నీళ్లు సముద్రరం పాలవుతుంటే, గుడ్లప్పగించి చూసే కార్యక్రమం చేశారు .

రా.7.10

చిత్తశుద్ధి లేకపోవడమే కారణం. నిధులు వుండి, నీరు వుండి, తెచ్చిన సొమ్మునంతా 'అత్త సొమ్మును అల్లుడు దానం చేసినట్లుగా' పచ్చ చొక్కాల వారే కైంకర్యం చేసారు. గత సంవత్సరం మన ముఖ్యమంత్రి గౌరవనీయులైన డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డిగారు ప్రజా ప్రస్థానం కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో పాద యాత్ర చేసినపుడు, రైతుల పరిస్థితి కళ్లకు కట్టినట్లుగా కనపడి, వారి యొక్క బాధను చూడలేక, వున్న వాస్తవ పరిస్థితులను చూసి రైతులు అప్పుల పాలయ్యారు, అటువంటి పరిస్థితులలో వారికి కనీసం ఉచిత విద్యుత్‌ను ఇవ్వాలి, ఉన్న కరెంట్ బకాయిలను మాఫీ చేయాలని మాట్లాడితే, గత ప్రభుత్వం రైతులకు ఉచితంగా కరెంట్ ఇస్తే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, కరెంట్ వైర్ల ద్వారా కరెంట్ ఇవ్వలేకపోవడమే కాకుండా, ఆ వైర్లపై బట్టలు ఉతికి ఆరవేసుకోవాలని అన్నారు. ఈ రోజు ప్రజలు బట్టలు ఉతికి ఆరేసుకున్నారో, తెలుగుదేశం పార్టీని ఉతికి ఆరేసారో ఆలోచించుకోవలసిన అవసరం వుంది.

మీరు తెచ్చిన అప్పులు కాని, వచ్చిన ఆదాయం కాని, ప్రాజక్ట్‌ల పైన ఖర్చు పెట్టి వుంటే, ఈ రాష్ట్రంలో వుండే ప్రాజక్ట్‌లు అన్నీ పూర్తయి, ఈ రోజున రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చేది కాదు. ముఖ్యంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని అప్పగిస్తే, గత ప్రభుత్వం మాత్రం ఈ ప్రభుత్వానికి 'చిప్ప చేతికిచ్చినట్లుగా' అప్పులను మాత్రమే ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా వున్నా కూడా ఈ రైతుల ప్రయోజనాలను దృష్టిలో వుంచుకుని ఈ ప్రాజక్ట్‌లను పూర్తి చేయాలని, వచ్చే 5 సంవత్సరాలలో 50 లక్షల ఎకరాలకు నీరు పారించడానికి ఈ ప్రభుత్వం ముందుకు వచ్చినందుకు ఈ ప్రభుత్వానికీ, మరీ ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రి గారికీ నేను కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

పాలమూరు జిల్లాకు సంబంధించి, కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు ప్రాజక్ట్‌లు పూర్తి కాలేదు, జూరాల ప్రాజక్ట్‌కు కూడా 20 సంవత్సరాలు సమయం పట్టింది. ఏ ఒక్క ప్రాజక్ట్ ప్రారంభం కూడా చేయలేదు. గత 10 సంవత్సరాల నుంచీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగే షన్ స్కీమ్‌కు సంబంధించి కేవలం సర్వే మాత్రమే పూర్తి అయింది. ఎన్నికల ముందు మాత్రమే ఫౌండేషన్ స్టోన్ వేసి పని ప్రారంభం చేసినట్లుగా చూపించడం జరిగింది.

గౌరవ ముఖ్యమంత్రి గారికీ, మంత్రి గారికీ నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లో మెకానికల్ ప్రాబ్లమ్స్, పవర్ ప్రాబ్లమ్స్ వుంటాయి కాబట్టి ఏ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ చేపట్టినా కూడా ఎంత సామర్థ్యం ఆ ప్రాజక్ట్‌కు వుంటుందో,

ఆ సామర్థ్యానికి అనుగుణంగా బ్యాలెన్సింగ్ రిజర్వాయర్స్‌ను ఏర్పాటు చేసుకోవలసిన అవసరం వుంది. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు 25 టి.ఎం.సి.ల సామర్థ్యం గల రిజర్వాయర్ కట్టాలి. బీమా కాని, నెట్టెంపాడు కాని, వాటికి కూడా అదే విధంగా రిజర్వాయర్‌లను నిర్మించాలి. ఈ రోజు వున్న యంత్రాంగం ద్వారా అనేక ప్రాజక్ట్‌లను వచ్చే 5 ఏళ్లలో కట్టవలసిన అవసరం వుంది. దానికి ఒక సి.ఇ. పోస్ట్‌ను ఇవ్వవలసిన అవసరం వుంది. సర్వేల నిమిత్తం, మాన్యువల్‌గా చేస్తే, కాలయాపన జరుగుతుంది కనుక స్పేస్ రీసెర్చ్ సెంటర్స్ ద్వారా సర్వేలను త్వరితగతిన పూర్తి చేయవలసిన అవసరం వుంది.

రిజర్వాయర్‌ల కెపాసిటీని పెంచవలసిన అవసరం వుంది. అధికార గణమేమో, సర్‌ప్లస్ వాటర్ వుంటుంది కాబట్టి రిజర్వాయర్స్ అవసరం లేదని అంటున్నారు. గ్రావిటీ వుండే ప్రాజక్ట్‌లైన 60 టి.ఎం.సి.ల రిజర్వాయర్ కండలేరుకు, 70 టి.ఎం.సి.ల రిజర్వాయర్ సోమశిలకు కట్టుకున్నాము. ఆ ప్రాజక్ట్‌ల కంటే కూడా అధిక ప్రాధాన్యతనిచ్చి వీటికి రిజర్వాయర్‌లను కట్టుకోవాలి. రు.1700 కోట్లు ఖర్చు పెట్టి ఒక ప్రాజక్ట్ కట్టుకుని రు.100, 200 కోట్ల ఖర్చుకు వెనుకాడితే, ఆ ప్రాజక్ట్‌లు మనకు ఉపయోగపడకుండా పోతాయి. మనకు టెక్నాలజీ వుంది. నదులను అనుసంధానం చేయవలసిన అవసరం వుంది.

ముఖ్యంగా గోదావరీ నదీ జలాలకు సంబంధించి, ఇప్పుడు కట్టిన ప్రాజక్ట్‌లను ఏ విధంగా రూపొందించారో, వాటిని వచ్చే 5 సంవత్సరాల కాలంలో త్వరితంగా పూర్తి చేస్తే, కృష్ణా డెల్టాకు గోదావరీ జలాలను పంపించడంవల్ల కృష్ణా వాటర్ మిగులు వుంటుంది. తెలంగాణా ప్రాంతం సస్యశ్యామలం అయ్యే అవకాశం వుంటుంది. పాలమూరు జిల్లా వెనుకబడిన జిల్లా. 20 సంవత్సరాల క్రిందట శ్రీశైలం ప్రాజక్ట్‌లో మునిగిపోయిన రైతు కుటుంబాలకు నష్ట పరిహారం ఇవ్వాలని లోక్ అదాలత్ 10 సంవత్సరాల క్రితం తీర్పును ఇచ్చినా కూడా ఇప్పటికీ వారికి నష్టపరిహారం ఇవ్వలేదు.

గతంలో, అప్పటి గౌరవ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర రెడ్డిగారు, వారి 5 సంవత్సరాల కాలంలో లోక్ అదాలత్ ఇచ్చిన తీర్పు ప్రకారం కొంతమందికి నష్టపరిహారాన్ని ఇవ్వడం జరిగింది. గత 9 సంవత్సరాల తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలనలో, లోక్ అదాలత్ ఇచ్చిన తీర్పు ప్రకారం నష్టపరిహారం ఇవ్వలేదు. ఆర్థిక మంత్రిగారు ఇక్కడే వున్నారు వారితో నేను సవినయంగా మనవి చేసుకుంటున్నాను. ఇప్పటికైనా, మీరైనా దయచేసి ఆ రైతులకు రు.6, 7 కోట్ల రూపాయలు ఇస్తే, వారికి ఇవ్వవలసిన నష్ట పరిహారం కార్యక్రమం పూర్తవుతుంది. ఆ రైతులకు నష్ట పరిహారం ఇచ్చి, వారి కుటుంబాలను ఆదుకోవలసిన బాధ్యత మీ మీద వుంది.

శ్రీశైలం ప్రాజక్ట్‌లో భూములు మునిగిపోయిన రైతు కుటుంబాలకు నష్ట పరిహారం ఇవ్వాలని జి.ఒ. నెం.98 ని 10 సంవత్సరాల క్రిందట ఇవ్వడం జరిగింది. ఆ జి.ఒ. ప్రకారం కర్నూలు జిల్లాలో భూములు మునిగిపోయిన కుటుంబాలలోని నిరుద్యోగులకు ఉద్యోగాలను 300 మందికి ఇవ్వడం జరిగింది. కాని మా మహబూబ్‌నగర్ జిల్లాను గత ముఖ్యమంత్రిగారు తన దత్తత జిల్లాగా చెప్పుకున్నారు. గౌరవ నాగం జనార్థనరెడ్డిగారు రైతుల గురించి చాలా ఆవేశ పడుతూ, రైతులపై వారికున్నంత ప్రేమ మరెవరికీ లేదన్నట్లుగా మాట్లాడారు. గత 15 సంవత్సరాల నుంచీ నిర్వాసితులకు నష్టపరిహారం కాని, ఉద్యోగాలు ఇవ్వడం కాని, ప్రాజక్ట్‌ను పూర్తి చేయడం కాని, గత ప్రభుత్వం చేయనే లేదు.

ఇక పవర్ ఇస్యూకి వస్తే రైతులయొక్క పరిస్థితి దయనీయంగా వుందని ఉచిత విద్యుత్‌ను ఇవ్వడం జరిగింది. ట్రాన్స్‌కో లెక్కల ప్రకారం చూసినా, మరి ట్రాన్స్‌కో వారికి తెలుసో తెలియదో నాకు తెలియదు కాని, గత శాసన సభలో గౌరవ ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ వారి 9 సంవత్సరాల పరిపాలనా కాలంలో రు.10000 కోట్లు ట్రాన్స్‌మిషన్ లాసెస్ ఇంప్రూవ్‌మెంట్ క్రింద, ట్రాన్స్‌ఫార్మర్స్ గురించి ఖర్చు పెట్టామని అన్నారు. ఈ రోజు ట్రాన్స్‌మిషన్ లాసెస్ చూస్తే, వారి

లెక్కల ప్రకారమే 21 % వున్నాయి. మరి మీరు రు.10,000 కోట్లు ఖర్చు చేసినపుడు ట్రాన్స్‌మిషన్ లాసెస్‌ను ఎందుకు తగ్గించలేకపోయారు ? ఇన్ని వేల కోట్ల రూపాయలు ఎక్కడకు పోతున్నాయి ?

వాస్తవంగా చూస్తే, వ్యవసాయ రంగం పైన లాసెస్ క్రింద వారు చూపిస్తున్నవి కేవలం కాకి లెక్కలు మాత్రమే. కేవలం 17 లక్షల వ్యవసాయ బావులు వున్నాయి. వాటిలో మోటార్లు పెట్టుకుంటే, ఎంతవుతుంది అనే దాని మీద ఏదో బ్లైండ్‌గా కాలిక్యులేట్ చేసుకోవడం జరిగింది తప్ప, వాస్తవంగా సరియైన పద్ధతిలో లేవు. ట్రాన్స్‌కోను సమూలంగా మార్చవలసిన అవసరం వుంది. అంతే కాదు, కేవలం రు.400 కోట్లు రైతులకు ఉచిత విద్యుత్‌ను ఇవ్వడానికి ఖర్చు అవుతుందని గతంలో అంచనా వేయగా, 'ఎవడి అబ్బ సొమ్మని' గతంలో మాట్లాడడం జరిగింది. మరి ఎవడి అబ్బ సొమ్మని ప్రజాధనాన్ని కొన్ని వందల, వేల కోట్ల రూపాయల మేరకు ప్రైవేటు ప్రాజక్ట్‌ల క్రింద, అదనపు ఇన్‌వెస్ట్‌మెంట్స్ క్రింద గతంలో అప్పనంగా ఇచ్చే కార్యక్రమాలు చేసారు ?
రా.7.20

వీటన్నింటిని రెవ్యూ చేసి అధికంగా చెల్లించడానికి డబ్బు రాబట్టి తిరిగి ప్రజల ఖజానాకి జమ కట్టే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. రోడ్ల విషయానికివస్తే,, ఈ రోజు నియోజకవర్గంలోకానీ, జిల్లాలో కానీ ఈ ప్రధానమైన రోడ్లను విస్మరించి కేవలం రాజకీయపరంగా వారికి అవసరమైన పద్ధతిలో చేస్తున్నారు. మా నియోజకవర్గంలో అతి ప్రధానమైన రోడ్లు ఇప్పటికీ సైకిల్ కూడా పోలేని పరిస్థితి ఉంది. ఆ రోడ్ల మీద వందల బస్సులు తిరిగే పరిస్థితి ఈనాడు ఉంది. ముఖ్యంగా కొల్లాపూర్ నుండి వనపర్తికి పోయే రోడ్డు కానివ్వండి, నాగర్ కర్నూలు నుండి కొల్లాపూర్‌కకి వచ్చే రోడ్డుకానీ, నాగర్ కర్నూలు నుండి వనపర్తి రోడ్డు కానీ ఇంప్రూవ్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. దానికి కూడా కనీసం అన్ని రోడ్లు కాకున్నా ప్రధానమైన రోడ్లు ప్రజలకు ఇబ్బంది ఉన్న రోడ్లకు, కనీసం బస్సులు తిరగడటానికి ఎందుకంటే, గతంలో ఉన్న ప్రభుత్వం పక్షపాతంతో మేము ఏ ప్రపోజల్ తీసుకుని వెళ్లినా ప్రక్కన పెట్టే కార్యక్రమం చేసింది. వారికి మాత్రం అవసరం లేకున్నా మామూలు గల్లీ రోడ్లను సిసి రోడ్లుగా, బిటి రోడ్లుగా చేసుకోవడం జరిగింది. దీని మీద ఇప్పటికయినా స్పందించి మా ప్రాంతానికి, మా జిల్లాకు న్యాయం చేస్తారని సవినయంగా మనవిచేస్తున్నాను.

శ్రీమతి డి.కె. అరుణ(గద్వాల): ఈ ప్రభుత్వం కష్టాల్లో ఉన్న రైతులందరి దయనీయ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని రైతులకు ఉచిత విద్యుత్‌ని ఇస్తామని చెప్పి, వారు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికిగాను, అధికారంలో వచ్చిన వెంటనే గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే, ఉచిత విద్యుత్ ఫైల్‌పై సంతకం చేయడమే కాకుండా, రైతులకు పాత బకాయిలు రద్దు చేస్తూ, తీసుకున్న నిర్ణయం ఈరోజు రాష్ట్ర రైతాంగం అంతా తబ్బిబ్బయ్యేటట్లుగా చేసింది. రైతులకు ఈ ప్రభుత్వం మీద నమ్మకం పెంచేలా చేసింది. ఈనాడు ఈ ఉచిత విద్యుత్ రోజుకు 12 గంటలూ , ఉదయం 6 గంటలూ, రాత్రి 6 గంటలూ ఇవ్వాలని కోరుతున్నాను. లో వోల్టేజ్ సమస్య కాకుండా అవసరం మేరకు రైతులకు ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాటు చేయాలని తమ ద్వారా కోరుతున్నాను. గతంలో ట్రాన్స్‌ఫార్మర్స్ ఇచ్చిన చోట ఇప్పటికి కూడా వాటికి తగిన మెటీరియల్ ఇవ్వడం లేదు. పోల్స్, వైర్లు, కండక్టర్స్ లేకుండా కేవలం, కట్టెల మీద వైర్లు వేసుకొని కరెంటు తీసుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితిలో ఎంతో మంది రైతులు, ప్రైవేట్ లైన్‌మెన్స్ ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి ఉంది. నియంత్రించడానికి అవసరమైన పోల్స్ ఇచ్చి డిపార్ట్‌మెంటల్‌గా కేబుల్ పనులు చేయించి ఎటువంటి ప్రమాదం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. బడ్జట్‌లో 132 కె.వి సబ్ స్టేషన్‌లు, 210, 33 కె.వి. సబ్ స్టేషన్స్ కొత్తగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా వెనకబడిన జిల్లా. ఈ జిల్లాకు అవసరం మేరకు కొత్త ట్రాన్స్‌ఫార్మర్స్, సబ్ స్టేషన్స్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. గ్రామాలలో విద్యుత్ సరఫరా లేక కాలనీలన్నీ చీకట్లో మగ్గుతున్నాయి. అటువంటి కాలనీలను గుర్తించి వెంటనే విద్యుత్ సదుపాయం కల్పించాలని కోరుతున్నాను. నా నియోజకవర్గంలో ఉన్న జూరాల ప్రాజెక్ట్ దగ్గర 240 మెగావాట్ల జూరాల హైడల్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణంలో ఉంది. గద్వాల్ సమీపంలో గుండాల ఫాల్స్ ఉన్నాయి. ఇంకో 240 మెగావాట్ల హైడల్ పవర్

ప్రాజెక్ట్‌కి అవకాశం ఉంది. దాని మీద ఒక ప్రాజెక్ట్ రిపోర్ట్ ఇదివరకు తయారయిందని తెలిసింది. ఎంతవరకూ అది నిజమో, ప్రభుత్వం ఒక్కసారి దాని మీద దృష్టిని కేంద్రీకరించి ఆ ప్రాజెక్ట్ టేకప్ చేయాలని కోరుతున్నాను. మహబూబ్ నగర్ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్ట్, హైడల్ ప్రాజెక్ట్స్ ద్వారా పవర్ జనరేట్ అయి ఎంతో ఉపయోగపడుతుంది. ఇరిగేషన్ చూసినట్లయితే, మహబూబ్ నగర్ జిల్లా వరుస కరువులను ఎదుర్కొంటోంది. సాగునీటికి ప్రాధాన్యత ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవడానికి, వ్యవసాయ అభివృద్ధిని పెంచడానికి, పెండింగ్‌లో ఉన్న 26 భారీ మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టులకు అధిక బడ్జట్ కేటాయించి వచ్చే 5 సంవత్సరాలలో పూర్తి చేస్తామని గౌరవ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం రాష్ట్ర రైతాంగానికి, రైతు కూలీలకు ఊరట కల్పించింది. సముద్రంలో వృధాగా కలుపుతున్న 3,000 టియంసి నీటిని సద్వినియోగపరచుకునే విధంగా గోదావరి మీద ప్రాజెక్ట్ నిర్మాణం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం ఆహ్వానించదగినదే. మా జిల్లా చాలావరకు వెనకబడిన జిల్లా. దేశంలోనే అత్యధికంగా వలసపోయే జిల్లా. మా జిల్లాలో తుంగభద్ర, కృష్ణా, భీమా నదులు పారుతున్నాయి. అటువంటి జిల్లాను మాజీ ముఖ్యమంత్రి అప్పట్లో 9 సంవత్సరాలు దత్తత తీసుకున్నారు. జిల్లాలో దత్తత తీసుకున్న తరువాత కూడా ఒక్క ప్రాజెక్ట్ టేకప్ చేయలేదు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని మేము ఆ రోజు పాదయాత్ర చేయడం జరిగింది. గతంలో ఆమరణ నిరాహారదీక్షలు చేయడం జరిగింది. అప్పట్లో ముఖ్యమంత్రికి ఎలాంటి కనికరమూ కలగలేదు. ఆనాడు పాదయాత్రలు, ఆమరణ నిరాహారదీక్షలు ఆరోగ్యానికి మంచివని మమ్మలను ఎగతాళి చేశారు. ఆ రోజు మహబూబ్ నగర్ జిల్లాను అప్పటి ముఖ్యమంత్రి దత్తత తీసుకున్నప్పుడు 2 లక్షల వలసలు ఉన్నాయి. వారు దిగిపోయేనాటికి 12 లక్షల వలసలు అయ్యాయి. ఆయన దత్తత తీసుకున్న వేళా వేశేషమేమో, మా జిల్లాలో వలసలు ఎక్కడెక్కడో పోయి ఉరూరూ విడిచిపెట్టే పరిస్థితి వచ్చింది. ఈనాడు 12 లక్షల నుండి 14 లక్షలకు వలసలు పెరిగాయి.

( అంతరాయం )

మేము అధికారంలోకి వచ్చాక పెరగలేదు. వారు ఉన్నప్పుడే పెరిగాయి. మేము వచ్చాక కాదు. ఆకలి చావులు, రైతుల ఆత్మహత్యలు గత ప్రభుత్వ లీలలే. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న మా జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు 5 సంవత్సరాల్లో పూర్తి చేస్తామని చెప్పడం మా జిల్లా వాసులకు ఎంతో ఊరట కల్పించింది. మా కరువు జిల్లా ఇటీవల ఎదుర్కొంటున్న ఈ సమస్యలు 5 సంవత్సరాల్లో కాదు, 3 సంవత్సరాల్లో ప్రాజెక్టులు పూర్తి చేయాలని కోరుతున్నాను. నెట్టెంపాడు ప్రాజెక్ట్‌కి రు.10 కోట్లు కేటాయించారు. దానిని రు.100 కోట్లకు పెంచి వచ్చే సంవత్సరం లోపు ఫస్ట్ ఫేజ్‌లో ఉన్న 27,500 ఎకరాలకు నీరు అందించాలి. ఈ ప్రాజెక్ట్‌వల్ల రైతుల వలసలను కాపాడాలని ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాను. మా జిల్లాలో ఇంకొక ప్రాజెక్ట్ ఆర్.డి.ఎస్. దీని వల్ల 15.9 టియంసి నీరు అలంపూర్, గద్వాల్ తాలూకాలకు రావలసి ఉంది. కనీసం 6.7 టియంసి నీరు కూడా మా జిల్లాకు రావడం లేదు. గతంలో ఉన్న ప్రభుత్వ హయాంలో ఎన్నో విధాల ఉద్యమాలు చేయడం జరిగింది. ఆర్.డి.ఎస్ ప్రాజెక్ట్‌కి మాకు రావలసిన వాటా నీరు కావాలని ఉద్యమాలు, అమరణ నిరాహార దీక్షలు చేయడం జరిగింది. ఒక డిడిఆర్‌సి మీటింగ్‌లో మేము అందరం కలిసి ఉద్యమాలు చేసినప్పుడు ఆ ఆర్.డి.ఎస్ క్రింద ఉన్న కన్‌స్ట్రక్షన్ స్లూయిస్ మూయించాలని కోరితే, రైతులు ఉద్యమాలు చేసినప్పుడు, అప్పటి ప్రభుత్వం మా జిల్లాలోని ముగ్గురు మంత్రులు, ఇన్‌ఛార్జ్ మంత్రి అందరూ కలిసి డిడిఆర్‌సి మీటింగ్‌లో ఉన్నప్పుడు రంధ్రాలు మూయిస్తామని చెప్పడం జరిగింది. ఆ ప్రకారంగా వారు ఇచ్చిన తేదీకి రంధ్రాలు మూయించడానికి రైతులతో అంతా కలిసి అక్కడికి వెళ్లాము. పెద్ద సంగ్రామమే జరిగింది. యుద్ధం జరిగింది. అప్పుడు మా జిల్లా మంత్రిగారు నాగం జనార్ధనరెడ్డిగారు ఆ ఉద్యమాన్ని కళ్లారా చూసినా ఎటువంటి చర్య తీసుకోలేదు. మా జిల్లాకు నీరు ఇవ్వడానికి ఎటువంటి ప్రయత్నం చేయలేదు. కేవలం ఎలక్షన్స్ ముందు ఆ రోజు.......

( అంతరాయం )

శ్రీ నాగం జనార్ధన రెడ్డిః నా పేరు చెప్పారు...

( అంతరాయం )

శ్రీమతి డి.కె. అరుణః నన్ను పూర్తి చేయనివ్వమనండి. నేను మాట్లాడిన తరువాత వారిని మాట్లాడమనండి. ఆ జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు, ప్రక్క జిల్లాకు, మా జిల్లాకు నీటి వాటా కోసం పోరాటం జరుగుతూ ఉంటే, ఒక్కరు కూడా ఉలక లేదు.

( అంతరాయం )

రా.7.30

డా.ఎన్.జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, ఆర్.డి.ఎస్. అనేది హైదరాబాద్ స్టేట్‌లో ఆనాడు నిజాం నవాబు కట్టడం జరిగింది.

(అంతరాయం)

శ్రీమతి డి.కె.. అరుణ :- జనార్ధనరెడ్డి గారూ, నా ప్రసంగాన్ని పూర్తి చేయనీయండి.

ఛైర్మన్ :- జనార్ధనరెడ్డి గారు మీరు కూర్చోండి. ఆవిడ ప్రసంగం పూర్తి అయ్యాక మీకు అవకాశం ఇస్తాను. అప్పుడు మాట్లాడండి.

శ్రీమతి డి.కె.. అరుణ :-అధ్యక్షా, రైతులు ఆ ఆర్.డి.ఎస్. రంధ్రాలు మూయించడానికి వెళ్లినప్పుడు పోలీసు బందోబస్తు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. కానీ, గత సంవత్సరం జూలై 4వ తేదీన పోలీసు బందోబస్తు అక్కడ లేదు. అధికారులు లేరు.

(అంతరాయం)

డా.(శ్రీమతి) జె.గీతారెడ్డి :- అధ్యక్షా, We need your protection. ఒక ఆడపడుచు సభలో మాట్లాడుతూ ఉంటే, ఇంత మంది ఆమెపై దాడికి రావడం అన్యాయం. అది కూడా జనార్ధనరెడ్డి గారి సొంత జిల్లాకు చెందిన ఆడపడుచు ఆమె. ఆమెపై దాడి చేయడం మంచిది కాదు. ఆమె మాట్లాడుతూ ఉంటే, వారు ఎందుకు అడ్డుకోవాలి. వారిని చూస్తుంటే నాకు జాలిగా ఉంది. ఇంత మంది ఆమెపై దాడి చేస్తుంటే ఎట్లా?

డా. ఎన్. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, Point of Order under Rule 284. పంచాయితీరాజ్ శాఖ మంత్రి గారు మీరు రూల్స్‌కి సంబంధించిన పుస్తకాలు చదువుకొని రండి. అధ్యక్షా, అది ఈ రోజు పెట్టింది కాదు. 1956వ సంవత్సరంలో నిజాం నవాబు టైమ్‌లో హైదరాబాద్ స్టేట్‌లో ఆర్.డి.ఎస్. పని ప్రారంభమైంది. ఆనాడే షెటర్స్ పెట్టాల్సి ఉండేది. కన్‌స్ట్రక్షన్ ఆఫ్ షెటర్స్ మూయలేదు. జిల్లా డి.డి.ఆర్.సి. మీటింగ్‌లో మా దృష్టికి తీసుకువస్తే మేము మూస్తామని చెప్పిన కర్నాటక ప్రభుత్వాన్ని క్లోజ్ చేయాలని చెప్పడం జరిగింది. ఆనాడు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు, పెద్దలు నర్శిరెడ్డి గారు, రవీంద్రనాథ్ రెడ్డి, చిన్నారెడ్డి గారు సభ్యులుగా ఉన్నారు. ఈ స్లూయిస్ ఏవైతే ఉన్నాయో, అన్నింటిని తెరవమన్నారు. ఎన్.టి.రామారావు గారి ఆధ్వర్యంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, పది స్లూయిస్ లో 7స్లూయిస్‌ని మూసి వేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే అని తెలియజేస్తున్నాను.

ఛైర్మన్:- కూర్చోండి. అరుణగారు మీరు కంటిన్యూ చేయండి.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, గౌరవనీయులైన జనార్ధనరెడ్డి గారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ 284 క్రింద రెయిజ్ చేస్తున్నామని అన్నారు. రూల్ 284 మీకు చదివి వినిపిస్తాను. " A Member may with the permission of the Speaker make a personal explanation although there is no question before the House but in this case no debatable matter may be brought forward and no debate shall arise" రూల్ 284 అని అంటే ఎట్లా ? కనీసం రూల్ కోట్ చేసే ముందు రూల్ చదివి వినిపిస్తే ఫర్వాలేదు. కానీ, 284 క్రింద పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్, అదీ డిబేట్‌పై రావడానికి వీల్లేదు. మహబూబ్‌నగర్ జిల్లాకి సంబంధించిన సోదరీమణి మాట్లాడుతున్నారు. జనార్ధనరెడ్డి గారు కూడా అదే జిల్లాకు చెందిన వారు. ఆమెకు సహాయం చేసే మాటలు చెపితే, జిల్లా వారికి తోడ్పడ్డట్లు ఔతుంది. అలా కాకుండా అడ్డు తగలడం సరైన పద్ధతి కాదు.

డా. ఎన్. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, రూల్ 284 క్రింద మాట్లాడాను. ఆమె నా పేరు తీసుకొని ఎలిగేషన్ చేసింది. మీరు ఆ రోజుస్లూయిస్ మూస్తామని చెప్పి మూయలేదు. అటువారు (పాలకపక్షం) షేమ్, షేమ్ అంటునారు. ఈ రాష్ట్రంలో 1956లో స్లూయిస్ కన్‌స్ట్రక్షన్ క్లోజ్ చేయాల్సి ఉండగా చేయలేదు. తరువాత, ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చేయలేదు. దానికి చిన్నారెడ్డి, నర్శిరెడ్డి బాధ్యులు. నన్నెందుకు బాధ్యత వహించ మంటారు.

శ్రీమతి డి.కె. అరుణ :- అధ్యక్షా, ఆ రోజు ఆర్.డి.ఎస్. రంధ్రాలు రైతులతో మూయిస్తామని డి.డి.ఆర్.సి. మీటింగ్‌లో నిర్ణయం తీసుకొన్న తరువాత, అఖిల పక్షం ఏర్పాటు చేశారు. దానికి గాను, ఆనాడు మేమూ, టి.ఆర్.ఎస్. తెలుగుదేశం పార్టీల వారం రైతులను తీసుకు వెళ్లాము. అక్కడ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని, జిల్లా కలెక్టర్, ఎస్.పి. తదితరులు వస్తామని అన్నారు. కానీ, మేము అక్కడకి వెళితే పోలీసు బందోబస్తు లేదు, ఎటువంటి సదాపాయాలు లేవు. కేవలం రైతులు చిన్న పార కూడా తీసుకోకుండా శ్రమతోనే వాటిని మూయాలని అనుకొన్నారు. కానీ అక్కడ అవతలవైపు వారు రాళ్లని విసిరారు. బాంబులు వేశారు. కత్తులు కటారులు, బరిసెలతోవచ్చారు. మాకు ప్రొటక్షన్ లేకుండా పోయింది. ఆర్.డి.ఎస్. రంధ్రాలు మూసే సమయంలో నేను అక్కడే ఉన్నాను. అవతల వైపు వారు రాళ్లతో కొట్టగానే అక్కడ ఉన్న తెలుగుదేశం నాయకులు, వారి గన్‌మెన్‌లతో సహా పారిపోయారు. మమ్మల్ని అక్కడే వదిలేశారు. పోలీసులు ఎటువంటి రక్షణ కల్పించలేదు. ఎస్.పి. కలెక్టర్ గార్లు పైనుండి షో చూసినట్లుగా చూశారు. అక్కడకు వచ్చిన వారికి ఎటువంటి రక్షణ కల్పించకుండా, ఆశ్రయం కల్పించకుండా, ఆర్.డి.ఎస్. రంధ్రాలను మూయించడానికి సదుపాయాలు కల్పించకుండా, రైతులతో దాడి చేయించారు. మా జిల్లాకి సబంధించి ముగ్గురు మంత్రులు ఉన్నారు. ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఆర్.డి.ఎస్. రంధ్రాలు మూయించడానికి జనార్ధనరెడ్డి గారు ఎటువంటి సహాయం అందించలేదు. ఆర్.డి.ఎస్. రంధ్రాలకు షెటర్స్ వేయాలని, వీటిని మూయించాలని ఎన్నికల సమయంలో 194 జి.ఓ. ను జారీ చేశారు. కర్నాటక ప్రమేయం లేకుండా ఒక జి.ఓ. జారీ చేశారు. ఈనాడు ఆ జి.ఓ. ని అడ్డు పెడుతూ, మీరు షెటర్స్‌ని మూపించండని అంటున్నారు. కర్నాటక అనుమతి లేకుండా ఆ షెటర్స్‌ని మూసే ప్రశ్నే లేదు. మేము కోరేదేమంటే, ఆర్.డి.ఎస్. చాలా క్లిష్టమైన సమస్య. 87,500 ఎకరాలకు నీరు రావాల్సి ఉండగా, కవలం 25 వేల ఎకరాల ఆయకట్టు మాత్రమే వస్తోంది. ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయి. కర్నాటక వారికి కేవలం ఒక టి.ఎమ్.సి. మాత్రమే అనుమతి ఉంటే, ఎన్నో వేల ఎకరాల పంటలు పండించుకొంటున్నారు.

రా. 7.40

దీని మీద దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది. ఆర్‌డిఎస్‌లు సరైన విధంగా లేకపోవడం మూలంగా రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తున్నది. వాటిని పూర్తి స్థాయిలో నీరు అందించే విధంగా నిర్మించాలని, పాడైపోయిన వాటిని

మూసి వేయాలని కోరుతున్నాను. తుంగభద్ర వద్ద ఆర్‌డిఎస్‌ల దగ్గర పది మీటర్ల ఎత్తున ఒక ఆనకట్టను నిర్మించాలి. దాని కింది భాగానికి కావలసిన స్థాయిలలో నీరు అందకపోవడానికి కారణం పాడైపోయిన స్లూయిస్. వాటిని మూయించాలి. 42 కి.మీ కర్ణాటక పరిధిలోని కెనాల్ లైనింగ్ దెబ్బతిన్నది. సిల్ట్ పెరిగిపోయింది.
ఇందుకు కారణం సిబ్బంది బాధ్యతా రాహిత్యమే అని తెలుస్తున్నది. ఆ నాడు ప్రభుత్వం లోని అధికారులు, నాయకులు బాధ్యతా రహితంగా ఆర్‌డిఎస్‌లను ట్రీట్ చేశారు.

ప్రపంచ బ్యాంకు నుంచి సహాయం, కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చి, కర్ణాటక ప్రాంతంలో చేరే ఆర్‌డిఎస్‌ల ఎత్తు పెంచి వెడల్పు చేయాలి. దాని మూలంగా , రైతులకు వారి పూర్తి వాటా అయిన 650 క్యూసెక్స్ నీటిని వాడుకునే అవకాశం ఉంటుంది. ఆర్‌డిఎస్‌ల ఆధునికీకరణ చేయాలని, అందువల్ల రైతుల ఇబ్బందులను అరికట్టగలుగుతామని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలను అందించి మహబూబ్ నగర్ ప్రజల ఇబ్బందులను తొలగించాలని, వారిని ఆదుకోవాలని తమ ద్వారా కోరుతూ, నాకీ అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. దివాకర్ రావు : అధ్యక్షా, ఈ రాష్ట్రం వ్యవసాయ రంగం మీద ఆధారపడిన రాష్ట్రంలో ఉన్న 70 శాతం జనాభా వ్యవసాయం చేసుకుని బ్రతుకుతున్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేయాలని కోరుకుంటున్న దానిలో భాగంగానే యావత్ ఆంధ్ర రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి గారు, డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు సేద్యపు నీటి రంగానికి 6 వేల కోట్ల రూపాయలకు పైబడి కేటాయించి, రైతాంగాన్ని ఆదుకునే విధంగా మంచి కార్యక్రమాలను తీసుకున్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలుగా ఈ రంగానికి ప్రాధాన్యత కల్పించి ఉన్నట్లైతే ఈ పాటికి రాష్ట్రం ఎంతో సస్య శ్యామలం అయి ఉండేది. ఆనాడు ఈనాడు ఉన్న ఈ ముఖ్యమంత్రి గారే ముఖ్యమంత్రి అయి ఉంటే అనుకున్న విధంగా రాష్ట్రం సస్యశ్యామలం అయి ఉండేదని రాష్ట్ర ప్రజలు అంటున్నారు. గత ప్రభుత్వం సేద్యపు నీటిపై దృష్టి పెట్టలేదు. ఆ ప్రభుత్వం కేవలం తమ ' పబ్లిసిటీ ' కే ప్రాధాన్యత ఇచ్చిందని తెలియజేస్తున్నాను. తెలంగాణా ప్రాంతంలో ఎన్నో ప్రాజెక్టుల కొరకు ఫౌండేషన్స్ వేశారు. ' కల్వకుర్తి ఎత్తిపోతల , నెట్టెంపాడు, బీమా ' పథకాలకు మా జిల్లాలోని మందాకినీ ' పైన ఫౌండేషన్స్ వేశారు. కానీ ఆ ప్రాజెక్టులకు నిధులు కేటాయించి ఆంధ్ర రాష్ట్ర రైతులకు మేలు చేయమని ఈ రోజు ప్రజలు తెలియజేశారని తమ ద్వారా ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా మన రాష్ట్రంలో ఎన్నో నదులున్నప్పటికీ మా జిల్లా విషయం ముందుగా మీ ముందు పెడుతున్నాను. మా ఆదిలాబాద్ జిల్లాలో 'ప్రాణహిత, పెన్‌గంగ, గోదావరి ' మూడు జీవనదులు ప్రవహిస్తున్నాయి. ఈ మూడు జీవ నదులున్న జిల్లాను గురించి గత ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదు. ఆంధ్ర రాష్ట్రంలో అత్యధిక వర్షపాతం గల జిల్లా ఆదిలాబాద్ జిల్లాయే . వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవించే వారు అక్కడ ఎక్కువ మంది ఉన్నారని, గత ప్రభుత్వంలోని ముఖ్య మంత్రి గారు ఈ జిల్లాను దత్తత తీసుకున్నారు. అయినప్పటికీ ఎటువంటి నిధులు మాత్రం మంజూరు చేయలేదు. సేద్యపు నీటిపై దృష్టి సారించలేదు. కానీ వారికి ఆనాడు సలహాదారుగా ఉన్న వారు నీటి కొరకు కొన్ని కార్యక్రమాలను చెప్పారు. అవే 'ఇంకుడు గుంతులు' . వాటిని కట్టారు. నేను అప్పుడే ఆ విషయమై వారితో మాట్లాడాను. వాటిని కట్టడం ద్వారా డబ్బు వృధా అవుతుంది తప్ప లాభం ఉండదని చెప్పాను. కానీ ఆనాడు వారు తమ పబ్లిసిటీనే చూసుకున్నారు. అలాగే చెరువులలో పూడికలు తీశారు. 40 ఎకరాలకు నీరు కావాలంటే , అందులో 2, 3 ఇంకుడు గుంటలను ఏర్పాటు చేయడం కొరకు , చెరువులలో మట్టి తీయడం చేశారు. దాని వల్ల ఎటువంటి లాభం కలుగ లేదు. డబ్బు మాత్రం ఖర్చు అయింది. రాళ్లు కట్టాలనీ, ఇంకా ఏదో చేయాలనీ నాలుగు సంవత్సరాలుగా రూ. 2,450 కోట్లు ఖర్చు పెట్టారు. ఈ డబ్బు ఎవరిది? రాష్ట్ర

ప్రజలది. ఆనాడు  చక్కటి పద్ధతిలో ఆ డబ్బు ఖర్చు పెట్టి ఉంటే ఈ నాడు ప్రజలకు ఎంత లాభం కలిగి ఉండేది. కానీ ఆనాటి సలహాదారుల మూలంగా , వారు పబ్లిసిటీ కోసం ఆ విధంగా చేశారు.  కాబట్టి ఈ నాడు ఈ పరిస్థితి వచ్చిందని తెలియజేస్తున్నాను. ఆలాంటి సలహాదారుల పదవులను రద్దు చేయాలని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయినప్పటికీ ఇంకా కొంత మంది కొనసాగుతూనే ఉన్నారు. తక్షణం అలాంటి వ్యక్తులను పదవి నుంచి తీసి వేయవలసిందిగా నేను తమ ద్వారా కోరుతున్నాను.

మా ప్రాంతంలో దాదాపు 36 ఎల్.ఐ. స్కీమ్స్ ఉన్నాయి.  వీటి మూలంగా 7 లక్షల ఎకరాల భూమి సాగు అవుతుంది. మా జిల్లాలో 36 స్కీమ్స్ ఉన్నాయి. వాటిలో 5 స్కీమ్స్ మాత్రమే నడుస్తున్నాయి.  మిగిలిన 31 స్కీమ్స్ నడవడం లేదు. అయినప్పటికీ మా జిల్లాలో 3,1694 లక్షల ఎకరాలు సాగవుతున్నాయి. కనుక రైతులను ఆదుకోవాలి. వారికి ఎలక్ట్రిసిటీ మాఫీ చేయాలి. రిబేట్ ఇవ్వాలి. ప్రభుత్వం ఈ విషయంలో పట్టించుకోని కారణంగా 31 వేల ఎకరాల భూమి సాగులోకి రాలేదని తెలియజేస్తున్నాను.  ఇంకుడు గుంతలకు గాను ఆనాడు ఆ ప్రభుత్వం రూ. 2,400 కోట్లు  ఖర్చు పెట్టింది. అందులోని డబ్బు కొంతైనా, కనీసం రెండు కోట్ల రూపాయలను ఇక్కడ ఖర్చు పెట్టి వుంటే రైతులకు మంచి జరిగి ఉండేదని తమ ద్వారా తెలియజేస్తున్నాను.  ఈ ప్రభుత్వం ఎల్.ఐ. స్కీమ్స్‌కు ఫ్రీ కరెంటు ఇవ్వాలని గుర్తు చేస్తున్నాను.

' ప్రాణహిత ' మీద 300 టిఎమ్‌సి ల నీరు ఉంది. దానిలో 270 టిఎమ్‌సిల నీటిని మనం వాడుకోగలిగితే 18 లక్షల ఎకరాల భూమి సాగయ్యే అవకాశం మనకు ఉంటుంది. తెలంగాణా ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా కోరుకుంటున్న ' ఎల్లంపల్లి ' ప్రాజెక్టును ఇది వరలో ఎందరో ప్రారంభించారు.  గత 9 సంవత్సరాలుగా ఆ ప్రభుత్వం దీనిపై శ్రద్ధ చూపలేదు.  ఈ నాడు మన గౌరవ ముఖ్య మంత్రి గారు మొన్న ఆ ప్రాజెక్టుకు రూ. 900 కోట్లు కేటాయించారు. మరో రెండు మూడు ప్రాజెక్టులకు ఫౌండేషన్ వేయబోతున్నారు.  దాని వల్ల తెలంగాణా ప్రాంతంలో 5 లక్షల ఎకరాల భూమి ఇరిగేట్ అయ్యే అవకాశం ఉంది. తెలంగాణా ప్రజలంతా మన ముఖ్య మంత్రి గారిని అభినందిస్తున్నారు. ఆ సంగతి నేను ఇక్కడ గుర్తు చేస్తున్నాను.  కొన్ని విషయాలలో బాధ ఉంటుంది. ప్రపంచ బ్యాంకు నుంచి రూ. 58 వేల కోట్లు గత ప్రభుత్వం అప్పు తెచ్చింది. అందులో కనీసం సగ భాగం ఈ రంగానికి ఖర్చు పెట్టినట్లయితే బాగుండేది.

( అంతరాయం )

అధ్యక్షా, నేను వాస్తవాలు చెబుతున్నాను.  వ్యక్తులను గురించి చెప్పడం లేదు. ప్రాజెక్టుల గురించి చెబుతున్నాను.
రా. 7.50

ఈ నాటి ప్రభుత్వం ఏ రకంగా వ్యవసాయరంగానికి, ఇరిగేషన్ రంగానికి పెద్దపీట వేసే ఆలోచనతో దాదాపు 26 ప్రాజెక్టులు ప్రాధాన్యత ఇచ్చిన సంగతి గుర్తు చేయడం జరుగుతుంది. అదే విధంగా ఎన్నో సందర్భాలలో వారి పబ్లిసిటి కోసం మందాకిని కాలువ 8 సంవత్సరాల క్రితం ఫౌండేషన్ వేయడం జరిగింది. అంతేకాకుండా ఆడా ప్రాజెక్టుకు కూడా 109 కోట్లరూపాయలు అంచనాతో ఫౌండేషన్ వేయడం జరిగింది. దానికి అతీగతీ లేదు. ఆనాటి ముఖ్యమంత్రి ప్రాధాన్యతగల కడెం ప్రాజెక్టుకు సంబంధించిన సప్లమెంటరీ స్కీమ్, అది చెల్లంపేట ప్రాజెక్టు అంటే ఎన్నో సందర్భాలలో, స్థానిక సంస్థలు ఎన్నికలప్పుడు, అసెంబ్లీ ఎన్నికలప్పుడు వాగ్దానం చేసినప్పటికి కనీసం దానికి ఏ మాత్రం సర్వే కోసం ఆదేశించలేదు. నేను ఆ ప్రాజెక్టు కావాలని 26-1-2003 సంవత్సరంలో ఒక జంగిల్ ప్రాంతంలో 5 వేల మంది రైతులతో ఉదయం నుంచి అక్కడ నిరాహారదీక్ష చేయడం జరిగింది. ఆ సందర్భంలో ఆ నాటి ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్టు అతి త్వరలో పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. మళ్లీ చేయకపోతే 25-1-2004 మళ్లీ 5 వేల మందితో 25 కిలోమీటర్లు పాదయాత్ర చేయడం జరిగింది. మళ్లీ చేయలేదు. 14-2-04 ఆనాటి ముఖ్యమంత్రి అక్కడ లైనింగ్ కోసం వస్తే ఆనాడు చెప్పడం జరిగింది. ఆ నాడు కూడా

చేయలేదు. 3 సార్లు చెప్పినప్పటికి ఎన్నో సందర్భాలలో మాట్లాడినప్పటికి కనీసం సర్వే కూడా ఆ ప్రభుత్వం చేయలేదు. అంటే వ్యవసాయ రంగం మీద ఏ రకంగా ఆలోచిస్తున్నారో ఆలోచించాలని మనవిచేస్తున్నాను. ఈ నాటి ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి, ప్రభుత్వంలో మేము అంతా ఎన్నికైన తరువాత దానికి సర్వే పూర్తి చేయడం జరిగింది. దాని మీద ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవడం ఇది దృష్టిలో పెట్టుకొని మా జిల్లాకు సంబంధించిన కడెం ప్రాజెక్టులో విషయంలో లైనింగ్ విషయంలో అనుకోండి సబర్‌మట్, సరస్వతి కాలువ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ చూపెట్టి మా అదిలాబాద్ జిల్లాలో జీవనదులు ఉన్నప్పుడు ఎక్కువ నిధులు కేటాయించి ఆ ప్రాంతం అంతా సస్యశ్యామలం చేయాలని నేను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరుగుతున్నది. నేను ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయదల్చుకున్నాను. ఎన్నెన్నో ప్రాజెక్టులు మనం తీసుకొనివస్తున్నాము. మా దగ్గర రాలవాగు ప్రాజెక్టు 2001 సంవత్సరంలో దానిని వారు సి.డబ్ల్యు.సికి రికమెండు చేయడం జరిగింది. 500 ఎకరాలు దానికి ఫారెస్టు క్లియరెన్సు ల్యాండ్ కావాలి 2001 సంవత్సరంలో అనంతపురం, చిత్తూరు జిలాలల్లో భూమి కోసం రాయడం జరిగింది. కాని ప్రభుత్వం శ్రద్ధ చూపెట్టలేదు. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన ఫారెస్టుకు సంబంధించిన అధికారి రెవెన్యూకి సంబంధించిన అధికారి రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో ఒక సెల్ ఏర్పాటు చేసి కేవలం ల్యాండ్ ఎక్విజిషన్ ఫారెస్టు క్లియరెన్సు ల్యాండ్ తీసుకోవాలి దానికి ప్రత్యేకమైన శ్రద్ధ చూపిస్తే కాని ఈ ప్రాజెక్టులు పూర్తి అవుతాయి లేకపోతే మనం డబ్బులు కేటాయించకపోవడం , బడ్జెటు ఖచ్చితంగా మనం ఖర్చు చేయాలి. అంతా డబ్బు ఖర్చు చేయాలంటే వీటి అన్నిటిని క్లియరెన్సు రావాలి. ఈ క్లియరెన్సు రావాలంటే సంబంధింత అధికారులతో సెల్ ఏర్పాటు చేయకపోతే ఈప్రాజెక్టులు పూర్తి కావు. గత ప్రభుత్వం తప్పు చేసింది ఆ తప్పుదొర్లకుండా ఈప్రాజెక్టులు అన్ని పూర్తి కావాలంటే ప్రత్యేకమైన సెల్ ఏర్పాటు చేసి ల్యాండ్ ఎక్విజిషన్, ఫారెస్టు క్లియరెన్సు విషయంలోచూస్తే మనకు వచ్చిన బడ్జెటు పూర్తి అవుతుంది. మనం అనుకున్న ప్రాజెక్టులు పూర్తి అవుతాయి. అప్పుడు రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతుంది. ఆ కార్యక్రమం ఈ ప్రభుత్వం చేస్తుందనే నమ్మకంతోటి మీరు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.శ్రీనివాసులురెడ్డి(కోవూరు): అధ్యక్షా, పెద్దతరహా, చిన్నతరహా నీటి పారుదల శాఖ మాత్యులు గౌరవనీయులు పొన్నాల లక్ష్మయ్యగారు, మారప్పగారు సమర్పించిన బడ్జెటును స్వాగతిస్తున్నాము. ఈ రోజు డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు ఆధ్వర్యంలో రైతు సంక్షేమ ప్రభుత్వం రావడం, గత దశాబ్ద కాలంగా రైతులు అందరు కూడా ఎప్పుడెప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందా, ఈ వ్యవసాయదారులకు, రైతుల కుటుంబాలకు చారిత్రాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారు. 2 సంవత్సరాల లోపల 8 ప్రాజెక్టులు, 5 సంవత్సరాల లోపల 26 ప్రాజెక్టులు పూర్తి చేయాలని నిర్ణయం తీసుకొన్నందుకుఈ ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తూ అందరికి కూడా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. సాగునీరు, ఆయకట్టు ప్రాంత అభివృద్ధికి ఈ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయం . అదే విధంగా సమర్ధవంతమైన నీటి యాజమాన్యం,సాగునీటి సామర్ధ్యాన్ని కట్టించుటతో ప్రాధాన్యతను కట్టించడం, వెనుకబడిన ప్రాంతాలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడం, నాణ్యతావ్యయ ప్రభావకతపై ప్రాధాన్యతను కేంద్రికరించడంలో, సాగునీటి శాఖ సిబ్బంది నైపుణ్యత అభివృద్ధి సామర్ధ్యం పెంపుదలకు తీసుకొన్న నిర్ణయాలు, మరియు నెల్లూరు జిల్లా లో ఉన్న కొన్ని సాగునీటి సమస్యలను తమ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియచేస్తున్నాను. గౌరవ శాసన సభ్యులు ఆనం రామనారాయణరెడ్డిగారు చాలా విషయాలు సభ దృష్టికి తీసుకొచ్చారు. గత ప్రభుత్వంలో అడ్వైజర్లను కొంతమందిని నియమించారు. వారి ఆలోచన విధానంవలన ఈరాష్ట్రానికి అటు నీటిపారుదల శాఖకు భారీ నష్టం వాటిల్లుతుంది కాబట్టి వారిని వెంటనే తొలగించాలని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. పెన్నానదికి సంగం నుండి ముదివర్తి వరకు గల పొర్లు కట్టలను పునరుద్దరించవలసి వున్నది . అందులకై 10 కోట్ల రూపాయలు ప్రతిపాదనలు సమర్పించడమైనది. తక్షణమే దీని మీద చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. పైడేరు లో లెవల్ ఛానల్, పెయ్యలపాళెం చవట పుత్తేడు గ్రామాలకు నీటిపారుదల చేయు పైడేరు లో లెవల్ ఛానల్‌కు లైనింగ్ నిర్మాణపు పనులకు నిధులు మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. 1994 సంవత్సరంలో పెన్నా డెల్టా ఆదునీకరణ కొరకు 128 కోట్ల రూపాయలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుట జరిగింది. దాంట్లోభాగంగా నెల్లూరు ఆనకట్ట, రిపేర్ల అభివృద్దికి 12.10 కోట్లు , సంగం ఆనకట్ట, రిపేర్ల అభివృద్దికి 22 కోట్ల రూపాయలు,

కనిగిరి మెయిన్ కెనాల్ రిపేర్ల కొరకు 50 లక్షలరూపాయలు, కట్టడముల రిపేర్లు, కాలువల లైనింగ్ పనులకు 104 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం కూడా జరిగింది. సోమశిల డ్యామ్ స్పిల్‌వే 7 లక్షల 50 వేలు క్యూసెక్కుల వరద ప్రవాహానికి డిజైన్ చేయడం జరిగింది. 1991 సంవత్సరంలో 4 లక్షల 75వేల క్యూసెక్కుల వరద నీటితో ఫ్లడ్ బ్యాంక్స్ పొర్లి పెన్నానది ప్రక్క గ్రామాలు ముంపునకు గురి అయ్యే పరిస్థితి ఏర్పడినది. ప్రస్తుతం సోమశిల పూర్తి సామర్థ్యం మేరకు , నీరు నింపినపుడు పెన్నానది ప్రక్కగ్రామాలు ముంపుకు గురికాకుండా ఫ్లడ్ బ్యాంక్సు అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా వున్నది. ముఖ్యంగా కొవ్వూరు నియోజకవర్గంలో ఈయొక్క 5 సంవత్సరాలలో ప్రాజెక్టులు పూర్తి చేయాలనుకున్నపుడు ఒక ప్రాజెక్టుని విస్మరించారు. 1882-86 మధ్యలో ఆర్దర్ కాటన్‌గారి ఆధ్వర్యంలో సంగం ఆనకట్ట నిర్మించడం జరిగింది. ఆ ఆనకట్ట క్రింద 2 లక్షల 50 వేల ఎకరాలలో పంటలు పండుతున్నాయి. ఈ ఆనకట్టతోపాటు కట్టిన అన్ని స్థానాల్లో రిప్లేస్‌మెంటు జరిగింది. ఇది ఏ మాత్రం కూడా అభివృద్ధికి నోచుకోకుండా ఉన్నది. ఇది సముద్ర మట్టానికి 110 అడుగుల ఎత్తున వున్నది. ఈ ఆనకట్టలో నీరు నిల్వచేసింది లేదు. ఈ ఆనకట్ట క్రింద సర్వేపల్లి రిజర్వాయర్‌కి, కనిగిరి రిజర్వాయర్‌కి, కావలి కాలువకు దువ్వూరు కాలువకు, నెల్లూరు చెరువుకు నీరు అందిస్తున్నది. సోమశిలలో నీరు నిల్వచేసుకోవడం తప్ప, మొత్తం జిల్లాలో నీరు డిస్ట్రిబ్యూషన్ అంతా కూడా ఈ ఆనకట్టనుంచే జరుగుతున్న విషయాన్ని గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తున్నాను. ప్రభుత్వ లెక్కల ప్రకారం కూడా ఇది పురనావ్యవస్థ పరిస్థితుల్లో వున్నది. 1995 నుంచి ఈ ఆనకట్ట పై తాత్కాలికంగా కొన్ని నెలలు పాటు ఒక్క అడుగు నీటిమట్టం పెంచేదానికోసం ప్రతి సంవత్సరం 30 వేల ఇసుక బస్తాలు వేస్తున్నారు. దీని వల్ల ఆనకట్ట అడుగు భాగం నుంచి స్వీపేజి ఎక్కువై డిమాలిషన్ పరిస్థితుల్లో అంటే గాలిలో పెట్టిన దీపం మాదిరి రైతుల పరిస్థితి ఆందోళనకరంగా వుంది.
రా.8.00

ఈ ఆనకట్ట వ్యవస్థలోని అన్ని కాలువలు పూడిపోయి ఉన్నాయి. ఇందులో ప్రధానమైనది ఆనకట్ట రిజర్వాయర్. ఈ ఆనకట్టతోపాటు కనిగిరి రిజర్వాయర్ కూడా నిర్మించటం జరిగింది. దాని ఒరిజినల్ కెపాసిటి అప్పటి పరిస్థితుల్లో 6 టి.ఎం.సి.లు అయితే ఇప్పటి పరిస్థితుల్లో 2 టి.ఎం.సి.ల నీరు కూడా ఉండటంలేదు. దీంట్లో పూడిక తీయాలన్నా ఇప్పుడు సాధ్యపడే పరిస్థితి లేదు. వీటన్నింటి కోసం ప్రత్యామ్నాయంగా సంగం బ్యారేజ్‌ను నిర్మించవలసిన అవసరం ఉన్నది. ఇదే సమయంలో సోమశిల జలాశయం మరియు ఆనకట్టల మధ్యన బీరాపేరు, బొగ్గేరు అనే రెండు పెద్ద వాగులు ఉన్నాయి. ఇవి సంగం ఆనకట్టవద్ద పెన్నా నదిలో కలుస్తున్నాయి. చేజెర్ల మండలంవద్ద పందులవాగు పెన్నా నదిలో కలుస్తోంది. వీటన్నింటివల్ల సుమారు 5 టి.ఎం.సి.ల వర్షపునీరు లభిస్తుంది. సంగం బ్యారేజ్ నిర్మిస్తే ఈ నీటిని నిల్వచేసుకోవచ్చు. ప్రస్తుతం సోమశిలనుండి డెల్టాకు నీటిని విడుదలచేస్తే సంగం ఆనకట్ట రావటానికి ఎక్కువ రోజులు పట్టటమేకాకుండా నీటి వృథా కూడా ఎక్కువ అవుతుంది. సంగం బ్యారేజ్ నిర్మిస్తే సోమశిలనుండి ఒకేసారి ఎక్కువ మొత్తంలో నీరు విడుదలచేసి సంగం బ్యారేజ్‌లో నిల్వచేసుకోవటానికి ఆస్కారం ఉంది. ప్రధానంగా దీంట్లో భూసేకరణ సమస్య కూడా లేదు, ముంపుకు గురయ్యే అవకాశం లేదు. ఉన్నటువంటి ఆనకట్ట మట్టంకంటే 7, 8 అడుగుల అధిక మట్టానికి పెన్నా నదికి వరదలు వచ్చినప్పుడు కూడా ఎక్కడా ముంపు సమస్య తలెత్తలేదు. బ్యారేజ్ నిర్మాణం జరిగితే ఇప్పుడున్న ఆనకట్ట మొత్తం మరో మూడు అంగుళాలు మాత్రమే పెరుగుతుంది. కాబట్టి ఏమాత్రం అభ్యంతరం లేకుండా ఈ బ్యారేజ్‌ను నిర్మించవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. దీనిని నిర్మిస్తే సుమారు ఒకటిన్నర లక్షల ఆయకట్టు పెరిగే అవకాశం ఉంది. అదేవిధంగా భూగర్భ జలాల నిల్వలు పెరుగుతాయి. నెల్లూరు జిల్లాలో త్రాగునీటి సమస్య చాలా ఎక్కువగా ఉన్నది. ఈ సమస్య శాశ్వతంగా తీరాలంటే సంగం బ్యారేజ్ నిర్మించవలసిన అవసరం ఉన్నది. ఈనాడు నెల్లూరుకు మంచినీటి కొరత తీర్చడం కోసం కండలేరు జలాశయంనుండి ప్రత్యామ్నాయ పథకాన్ని యోచిస్తున్నారు. ఇది ఎంతో భారీ ఖర్చుతో కూడుకున్న పథకం. సంగం బ్యారేజ్ నిర్మాణం జరిగితే కలకత్తా, చెన్నై జాతీయ రహదారికి ప్రత్యామ్నాయంగా రహదారుల నిర్మాణం కూడా చేపట్టటానికి అవకాశం ఉంది. చెన్నై నుండ సంగం మీదుగా రాయలసీమ ప్రాంతానికి, కర్ణాటకకు, హైదరాబాద్‌లకు కూడా రవాణా సౌకర్యం ఏర్పడుతుంది. వ్యయం కూడా చాలా తక్కువ అవుతుంది కాబట్టి గౌరవ మంత్రిగారు దృష్టిలో ఉంచుకుని దీనిని త్వరితగతిన టేకప్ చేయాలి. సాగునీరు, త్రాగునీరు, భూగర్భ జలాలు పెరగటంతోపాటు రవాణా

సౌకర్యం కూడా పెరుగుతుంది కాబట్టి దీనిని దృష్టిలో ఉంచుకోవాలి. గత ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకున్నదని అప్పుడు ఉన్న శాసనసభ్యుడు ఈ సంగం బ్యారేజ్‌నుండి పాదయాత్రద్వారా హైదరాబాద్ రావటానికి బయలుదేరి 60, 70 కిలోమీటర్లు వచ్చిన తరువాత కాళ్లువాచి నిలబడిపోయారు. అటువంటి వ్యక్తులు గత ప్రభుత్వంలో కనీసం అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కూడా చేపించకుండా ఈ ప్రాజెక్టును విస్మరించి మా చంద్రబాబునాయుడుగారు వస్తున్నారు, హోంమినిస్టర్‌గారు వస్తున్నారని అనేక ఉపన్యాసాలు ఇస్తూ ఆ నియోజకవర్గ ప్రజలను మోసం చేశారు. ఇప్పుడు రైతు సంక్షేమ ప్రభుత్వం వచ్చింది కాబట్టి, రైతు బాంధవుడైన డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారి ఆధ్వర్యంలో ఈ సంగం బ్యారేజ్‌ను 5 సంవత్సరాలలోపు నిర్మించబోయే ప్రాజెక్ట్‌లలో 27వ ప్రాజెక్ట్‌గా ఈనాడు సభాముఖంగా ఈ సభలో గౌరవ మంత్రిగారు ప్రకటిస్తారని నెల్లూరు జిల్లా రైతాంగం ఎదురుచూస్తోందని తెలియచేస్తూ ఈ అవకాశం ఇచ్చిన తమకు ప్రత్యేకమైన అభినందనలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

CHAIRMAN: The House is adjouned to meet again at 8.30 a.m. tomorroy, i.e., Tuesday, the Twentieth day of July, 2004.

(Then the House adjouned at 8.03 p.m. to meet again at 8.30 a.m. tomorroy, i.e., Tuesday, the Twentieth day of July, 2004.)